04-10Pg1exHMNWJQEC:Layout 1 1/1/02 6:27 AM Page 1

సాహిత్యం నేటి వార్తల సమీక్షలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

4-10-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 245, పేజీలు : 10+6 వెల : 6.50

14న అమెరికాలో భారీ అంబేద్కర్ విగ్రహావిష్కరణ 5లో

ఉత్తరాదిని వణికించిన భారీ భూకంపం

## జగనన్న కాలనీల్లో సకల సౌకర్యాలు

ఇంటింటికి ఉచిత విద్యుత్తు అందుబాటులో

లైబ్రరీ,అంతర్జాలం

అన్ని ఇళ్లకు మంచినీటి కొళాయి

భూగర్భ మురుగు నీటి పారుదల: సిఎం జగన్



**విజయవాడ,అక్టోబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** జగనన్న కాలనీల్లో అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంటాయని ఏపీ సీఎం జగన్ స్పష్టం చేసారు. కాలనీలన్నింటిలోను ఒక ఊర్లులో ఎటువంటి సదుపాయాలు ఉండాలనుకుంటామో అవన్ని ఉంటాయన్నారు. విలేజీక్లినిక్‌లు,డిజిటల్ లైబ్రరీలు,అంతర్జాల వ్యవస్థ ఉంటాయన్నారు. అయిదు లక్షలకుపైగా పేదలకు ఈ ఏడాది అంతంలోపు నిర్మించిన ఇళ్ళను అప్పగిస్తామన్నారు.జగనన్న కాలనీలో ప్రతి ఇంటికి ఉచిత విద్యుత్తు అందిస్తున్నట్లు ఈ విషయంలో అధికారులు అత్యంత శ్రద్ధ పెట్టాలన్నారు.ఇంటింటికి మంచి నీటి కుళాయిలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర సమాచార.పౌరసంబంధాల శాఖ అందించిన సమాచారాన్ని అనుసరించి నిర్దేశిత వ్యవధిలోనే జగనన్న కాలనీల మొదటి విడుతలో 15లక్షలకుపైగా ఇళ్ళను లబ్దిదారులకు అప్పగించాలని సీఎం జగన్ అధికారులకు ఆదేశించారు.కాలనీల్లో నివాశితులకు మౌలిక సదుపాయాల కల్పనతో పాటుగా రోడ్లు.డ్రైనేజీ వ్యవస్థ.వీధి లైట్ల వ్యవస్థ తక్షణ ప్రతిపాదికన అందుబాటులోకి రాఇవాలన్నారు. మనం అనుకున్నట్లుగానే ఇళ్ళను నిర్మిస్తున్న ఆవాశిత ప్రాంతాలైన జగనన్న కాలనీలను ఊళ్ళు మాదిరిగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఇళ్ళ నిర్మాణానికి సంబంధించి తొలివిడతగా 8900 లేఅవుట్లుల్లో 11.26లక్షల ఇళ్ళ నిర్మాణాలకు మొత్తం 17,005 వైఎస్సార్ జగనన్న కాలనీల్లో రూ.4,128కోట్లు వ్యయంతో మంచినీరు,రూ.22,587కోట్ల వ్యయంతో సిమెంటు రోడ్లు, కాలనీ సైజును బట్టి భూగర్భ మురుగు నీటిసదుపాయం కల్పిస్తామన్నారు. రూ.4,986 కోట్లు వ్యయంతో అండర్ గ్రౌండ్ విద్యుత్తు సౌకర్యం కల్పిస్తామన్న మన కార్యచరణ ప్రణాళికకు అనుగుణంగా పనులు సత్వరం జరగాలన్నారు. రూ.627కోట్ల వ్యయంతో ఇంటర్నెట్ సదుపాయం కల్పిస్తామన్నారు.ఇతరసదుపాయాలకోసం రూ. 567కోట్లు వ్యయం చేస్తామన్నారు.ఇంటి స్థలం విలువ ప్రాంతాన్ని బట్టిసగటున కనీసం రూ.రెండు లక్షలనుండి రూ.7లక్షలు దాకా ఉం టుందన్నారు. ఇంటినిర్మాణం విలువరూ. 1,80,000,ఇంటి మౌలిక వసతులవిలువ రూ. 1,50,00 ప్రతి అక్క చెల్లెమ్మకు కనీస లబ్ది చేకూరుతుందన్నారు. జగనన్న కాలనీల్లో ప్రత్యే కవిద్యుత్ లైన్ల ఏర్పాటుకు రూ.6,475.41కోట్లు ఖర్చు ≫2



## 'సుప్రీం'లో చంద్రబాబు 'క్వాష్'

### విచారణ 9కి వాయిదా

### ఇప్పటికే హైకోర్టు కొట్టివేసిన కేసు

**విజయవాడ, అక్టోబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ విపక్షనేత చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై సుప్రంకోర్టులో విచారణ వాయిదా పడింది.వచ్చే సోమవారం అంటే ఈ నెల 9వ తేదికి వాయిదా వేసింది.స్కిల్ స్కామ్‌లో ఆరోపణలు ఎదుర్కొంటున్న చంద్రబాబు ప్రస్తు తం రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్నారు.ఆయన తనపై సీఐడీ అభియోగించిన కేసులపై ఏపీ హైకోర్టును ఆశ్రయించగా ఆయన క్వాష్ పిటిషన్ న్యాయస్థానం కొట్టివేసింది. దాంతో ఆయన సుప్రీంకోర్టులో హైకోర్టు నిర్ణయాన్ని సవాల్ చేసారు.ఈ కేసును సు ప్రీంకోర్టులో న్యాయమూర్తులు జస్టిస్ బోస్, జస్టిస్ బేలా,ఎం.త్రివేదిలతో కూడిన ధర్మాసనం విచారించింది.ఈ రోజు విచారణలో చంద్రబాబు తరపున సీనియర్ న్యాయవాదులు హారీశ్ సాల్వే. అభిషేక్ సింఘ్వి, సిద్దార్ధ లూథ్రా వాదనలు వినిపించారు.సీఐడీ తరపున సుప్రీం సీనియర్ న్యాయవాది ముకుల్ రోహిత్గీ వాదనలు విన్పించారు.చంద్రబాబుపై రాజకీయ ప్రతీకారం కోసమే సెక్షన్17ఏ తీసుకొచ్చారని.ఈ కేసులో ఆ సెక్షన్ వర్తిస్తుందా?అనే అంశాన్ని కీలకంగా తీసుకోవాలని బాబు తరపు న్యాయవాది హారీశ్ స్వాలే వాదనలు విన్పించారు.అవినీతి నిరోధక చట్ట సవరణలో ప్రతిపదం సునిశితంగా పరిశీలించి నిర్ధారించారని కోర్టు దృష్టిలో పెట్టారు. కేబినేట్ నిరణయాలకు సీఎం ఒక్కరే బాధ్యులు కాలేరన్నారు.ఆనిర్ణయాలుఅధికార నిర్వహణలో ≫2

## రాష్ట్రంలో పులివెందుల తరహా రాజకీయం సహించం

### 'సంక్షేమం' పదాన్ని ప్రచారానికే పరిమితం చేసిన సిఎం జగన్

### బందరు 'జనవాణి'లో పవన్ నిశిత విమర్శ

### పలువురి నుంచి అర్జీలు స్వీకరించిన జనసేన అధినేత

**విజయవాడ,అక్టోబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** సంక్షేమం అన్న పదాన్ని సీఎం జగన్ ప్రచారానికే పరిమితం చేసారని జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఆరోపించారు.ఆయన మాటల్లో తప్ప ఎక్కడ ప్రజాభ్యుదయం లేదన్నారు. పేదల కడపు కొడుతూ క్లాస్ వార్‌ను ఆయన చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో పులివెందుల తరహా రౌడీ రాజకీయాన్ని సహించమన్నారు. ముఖ్యమంత్రి జగన్ క్రిమినల్ మైండ్‌తో వారాహియాత్రలో అల్లర్లు సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారన్నారు.పెడనలో బుధవారం జరిగే వారాహి విజయయాత్ర సందర్భంగా గొడవలు చేయడానికి కుట్రలు జరుగుతున్నాయన్నారు. వైకాంగ్రెస్ నాయకుల కవ్వింపు చర్యలకు జనసేన,టీడీపీ కార్యకర్తలు సహనంతో తట్టుకోవాలన్నారు.వారాహి విజయయాత్రలో ఏమీ జరిగినా అందుకు సీఎం జగన్ బాధ్యుడన్నారు. పవన్ కల్యాణ్ నాలుగవ విడుత వారాహి యాత్ర కొనసాగుతుంది.ఈ యాత్రలో భాగంగా ఆయన మంగళవారం మచిలీపట్టణం సువర్ణ కల్యాణ్ మండపంలో జనవాణి కార్యక్రమం పవన్ నిర్వహించారు.పెద్ద సంఖ్యలో ప్రజలు ఆయన పలుసమస్యలపై పవన్ అర్జీలను అందజేసారు.ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ ప్రజలనుంచి స్వీకరించిన ప్రతి అర్జీని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్తామన్నారు.వాటి పరిష్కారానికి కృషిచేస్తామ న్నారు.ప్రజల సమస్యలపపై తాము ప్రభుత్వంతో పోరాడతామన్నారు.ఎంతో అభివృద్ధి జరిగిందని సీఎంజగన్ చెబుతున్నారన్నారు. రాష్ట్రంలో నాలుగేళ్లలో ఎటువంటి అభి ≫2



మంగళవారం మచిలీపట్టణంలో నిర్వహించిన జనవాణిలో అర్జీలను స్వీకరిస్తున్న పవన్



## భౌతిక శాస్త్రంలో ముగ్గురికి నోబెల్

### అమెరికా, జర్మనీ, స్వీడన్ శాస్త్రవేత్తలకు అత్యున్నత పురస్కారం

**స్టాక్‌హోం, అక్టోబరు 3:** భౌతిక శాస్త్రంలో ప్రతిష్ఠాత్మక నోబెల్ పురస్కారాన్ని రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ మంగళవారం ప్రకటించింది. ఈ యేడా ముగ్గురిని ఈ అవార్డు వరించింది. అమెరికాకు చెందిన ఫెర్రీ అగోస్తిని, జర్మనీకి చెందిన ఫెరెన్స్ క్రౌజ్, స్వీడన్‌కు చెందిన అన్నె ఎల్ హ్యులియర్‌కు ఈ సంవత్సరం నోబెల్ పురస్కారాన్ని ప్రకటించారు. అణువుల్లో ఎలక్ట్రాన్ డైనమిక్స్‌ను అధ్యయనం చేయడం, కాంతి తరంగాల ఆటో సెకెండ్ పల్స్‌ను ఉత్పత్తి చేసే పరిశోధనలకు గాను ఈ ముగ్గురిని నోబెల్ బహుమతికి ఎంపిక చేసినట్లు రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ సెక్రటరీ జనరల్ హన్స్ ఎలెగ్రెన్ తెలిపారు. ఈ అవార్డు కింద 11 మిలియన్ల స్వీడిష్ క్రోనార్లు అందజేయనున్నారు. వైద్య శాస్త్రంలో ఇద్దరికి సోమవారం నోబెల్ బహుమతి ప్రకటించగా, ఈ బుధవారం రసాయనశాస్త్రంలో, గురువారం సాహిత్య విభాగంలో, శుక్రవారంనాడు 2023నోబెల్ శాంతి పురస్కారం విజేతలను ప్రకటిస్తారు. డిసెంబర్ 10న విజేతలకు అవార్డులను ప్రదానం చేయనున్నారు.

## చంద్రబాబు ముందస్తు బెయిలుపై హైకోర్టు తీర్పు రిజర్వు 2లో

## ఐఆర్ఆర్ కేసు: లోకేష్ సిఐడి విచారణ 10కి వాయిదా

**విజయవాడ,అక్టోబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి రింగ్‌రోడ్డు కేసులో బుధవారం జరగాల్సిన నారా లోకేష్ సీఐడీ విచారణ ఈ నెల10కి వాయిదా పడింది.అమరావతి ఇన్నర్‌రింగ్ రోడ్డు కేసులో మాజీ మంత్రి నారా లోకేష్‌ను సీఐడీ నిందితునిగా అభియోగించింది.ఈ కేసులో ఆయన ఏ14గా నిందితునిగా ఉన్నారు.ఆయనకు ఆ మేరకు ఇటీవల ఢిల్లీ వెళ్ళి సీఐడీ అధికారులు వ్యక్తిగతంగా 41సీఆర్పీసీ నోటీసులు అందించారు,ఈ నోటీసులను అనుసరించి ఆయన ఈ నెల4న విచారణకు హాజరు కావాల్సి వుంది.అయితే ఈ విచారణపై లోకేష్



హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ వేసారు. హెరిటేజ్‌సంస్థలో తాను భాగస్వామి(షేర్ హోల్డరు)ను మాత్రమేనని,తనకు తీర్మానాలు ≫2

## అంగళ్ల కేసు: బెయిల్ రద్దుకు 'సుప్రీం' నిరాకరణ

**విజయవాడ,అక్టోబరు3,ప్రభాతవార్త ప్రతినిధి:** అంగళ్ల కేసులో టీడీపీ నాయకులు, కార్యకర్తలకు హైకోర్టు ఇచ్చిన బెయిల్ ఉత్తర్వుల విషయంలో జోక్యానికి భారత అత్యున్నత న్యాయస్థానం(సుప్రీంకోర్టు) నిరాకరించింది.సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధబేరీ ఆందోళన పేరిట ఆగస్టు 4న అన్నమయ్య జిల్లాలో విపక్షనేత చంద్రబాబు పర్యటించారు. అంగళ్ళు మీదుగా ఆయన వెళ్తున్న సందర్భంలో టీడీపీ, వైకాంగ్రెస్ నేతల నడుమ పరస్పర వాగ్వాదం, ఘర్షణలు చోటు చేసుకున్నాయి.వీటిని నియంత్రించే దిశలో పోలీసులుపై దాడులు జరిగాయి.పలువురు కానిస్టేబుళ్ళు గాయపడ్డారు.ఒక కానిస్టేబుల్ తీవ్రంగా గాయపడ్డారు.ఈ ఘటనలో చంద్రబాబుతో సహా తెలుగుదేశం నేతలు, కార్యకర్తలు 179మందిపై కేసులు నమోదయ్యాయి.పలువురు టీడీపీ నేతలను ఈ కేసుల్లో అరెస్ట్ చేసారు. దాంతో వారు హైకోర్టును ఆశ్రయించారు.వారిలో కొందరికి హైకోర్టు షరతులతో బెయిల్ మంజూరు చేసింది. హైకోర్టు ఇచ్చిన బెయిల్ ఉత్తర్వులపై ఏపీ ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. టీడీపీ నేతలు దేవినేని ఉమామహేశ్వర రావు, చల్లా రామచంద్రరెడ్డి అలియాస్ ≫2

## రైతుల త్యాగాలు వృథా కావు..

### అమరావతి నిర్మాణం జరిగి తీరుతుంది, ప్రభుత్వం అడ్డదారిలో వస్తుంది..మనం ధైర్యంగా అన్నింటిని ఎదుర్కోవాలి

### క్లిష్ట సయయంలో ప్రజల మద్దతు మాకు కొండంత ధైర్యాన్ని ఇస్తోంది: అమరావతి నుంచి వచ్చి సంఘీభావం తెలిపిన రైతులతో నారా భువనేశ్వరి



మంగళవారం రాజమహేంద్రవరంలో నారా భువనేశ్వరిని కలిసిన అమరావతి ప్రాంత రైతులు

**ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా బ్యూరో,అక్టోబర్ 3, ప్రభాతవార్త:** రాష్ట్రానికి రాజధాని ఏర్పాటు చేయడం కోసం అమరావతి రైతులు చేసిన త్యాగాలు వృథా కావని అమరావతి నిర్మాణం జరిగి తీరుతుందని నారా భువనేశ్వరి అన్నారు. రాజధాని కోసం రైతులు చేసిన త్యాగం గురించి చంద్రబాబు ఎప్పుడూ చెపుతుండేవారని ఎప్పటికైనా మీకు న్యాయం జరుగుతుందని భువనేశ్వరి రైతులకు భరోసా ఇచ్చారు. చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ రాజధాని ప్రాంత మహిళలు, రైతులు పెద్దఎత్తున తరలివచ్చి భువనేశ్వరికి సంఘీభావం తెలిపారు. ప్రభుత్వం రాజకీయ కక్ష్యతోనే చంద్రబాబుపై అక్రమ కేసు పెట్టి జైల్లో పెట్టిందని వారు అన్నారు. ధైర్యంగా ఉండాలని చంద్రబాబు త్వరలో బయటకు వస్తారని రైతులు భువనేశ్వరికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా అమరావతి నిర్మాణం, భూములు ఇచ్చిన రైతుల నేటి పరిస్థితి, ప్రభుత్వ కుట్ర పూరిత చర్యలపై మాట్లాడారు. మూడు రాజధానులు అంటూ ప్రభుత్వం రాజధాని లేకుండా చేసిందన్నారు. రాజధాని కోసం తాము చేస్తున్న పోరాటంలో ప్రభుత్వం ఎన్ని కేసులు, ఇబ్బందులు పెట్టిందో వివరించారు. తనకు అన్నీ తెలుసునని, రైతులు ధైర్యంగా నిలబడాలని మళ్లీ మంచి రోజులు వస్తాయని భువనేశ్వరి అన్నారు. రాజధాని విధ్వంసం కంటే చంద్రబాబును జైల్లో పెట్టిన ఘటనే తమకు ఎక్కువ బాధ కలిగించిందని రైతులు చెప్పారు. ఈ సందర్భంగా కొందరు ఉద్వేగానికిలోనై కంటతడి పెట్టగా భువనేశ్వరి వారిని ఊరడించారు. అమరావతి నుంచి ఉదయం బయలుదేరి రాజమహేంద్రవరం వస్తున్న తమను పోలీసులు వీరవల్లి టోల్‌గేట్ వద్ద అడ్డుకుని ఇబ్బందులకు గురిచేశారని మహిళలు, రైతులు భువనేశ్వరికి తెలిపారు. సుమారు గంటసేపు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేసినా కనికరించలేదని మహిళలు అన్నారు. అన్నవరం సత్యనారాయణ స్వామి దేవాలయానికి వెళ్తున్నామని చెప్పిన తర్వాతే తమను అనుమతించారని పేర్కొన్నారు. తాము ఎక్కడికి వెళ్తున్నామో తెలుసుకునేందుకు పోలీసులు తమను అనుసరించారన్నారు. అమరావతి ఉద్యమం నాటి నుంచి ప్రభుత్వం తమను వేధిస్తూనే ఉందన్నారు. చంద్రబాబుపై నమ్మకంతోనే తమ భూములు రాజధానికి ఇచ్చామని రైతులు గుర్తు చేశారు. 3 రాజధానుల నిర్ణయంతో రైతుల పరిస్థితి అగమ్యగోచరమవ్వడంతోపాటు, రాష్ట్ర ప్రజలు కూడా రాజధాని ఏదో చెప్పుకోలేని దుస్థితిలో ఉన్నారన్నారు. 3 రాజధానులకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న తమను ఈ ప్రభుత్వం పెట్టని ఇబ్బందులంటూ లేవని మహిళా రైతులు భువనేశ్వరి వద్ద వాపోయారు. రాజధాని ఉద్యమానికి సహకరించి, రెండు బంగారు గాజులు విరాళంగా ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా రైతులు భువనేశ్వరికి గుర్తు చేశారు. మందడంలో రామకోటి స్థూపాన్ని నిర్మిస్తున్నామన్న రైతులు రామకోటి రాసే పుస్తకాన్ని భువనేశ్వరికి అందించారు. అనంతరం భువనేశ్వరి మాట్లాడుతూ రాజధాని రైతుల గొప్పతనం గురించి చంద్రబాబు నాతో ఎప్పుడూ అంటుండేవారని తనపై నమ్మకంతో రైతులు భూములిచ్చారని చంద్రబాబు గొప్పగా చెప్పుకునే వారని తెలిపారు. రాజమహేంద్రవరంకు వస్తుంటే మిమ్మల్ని పోలీ సులు చాలా ఇబ్బందులు పెట్టారని తెలిసి బాధే సింది. ఎన్నికల్లో తెలివిగా వ్యవహరించి, ప్రతీ ఒక్కరితో ఓటు వేయించాలని కోరుతున్నా. మీరంతా అండగా ఉన్నందుకు సంతోషంగా ఉంది. ఈ ప్రభుత్వానికి మహిళల శక్తి తెలియడంలేదు. చంద్రబాబు జైల్లో ఉన్నా మానసికంగా ధృడంగా ఉన్నారు. మీరు కూడా ధైర్యంగా ఉండండి. చంద్ర బాబు మచ్చ లేకుండా బయటకు వస్తారు. గెలిచేం దుకు ప్రత్యర్థులు ఎన్నో ఎత్తులు వేస్తారు. వాటిని మనం ఎదుర్కోవాలి అని భువనేశ్వరి ధైర్యం చెప్పారు. రైతులతో కలిసి భువనేశ్వరి జై అమ రావతి అంటూ నినాదాలు చేశారు.

### మాజీ మంత్రి నారాయణ పిటిషన్‌పై విచారణ 16కు వాయిదా

**విజయవాడ,అక్టోబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి ఇన్నర్‌రింగ్ రోడ్డు కేసులో తనపై సీఐడీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలని, ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ మాజీ మంత్రి పి,నారాయణ ఏపీ హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ వాయిదా పడింది.మంగళవారం హైకోర్టు ఈ విచారణ సందర్భంలో ఈ కేసును ఈ నెల 16కు హైకోర్టు వాయిదా వేసింది.అంతేకాకుండా ఈ కేసులో ఆయనను అరెస్ట్ చేయవద్దన్న గత ఉత్తర్వులను హైకోర్టు మరో రెండు వారాలు పొడిగించింది.ఆ నాటికి ఈ కేసుకు సంబంధించిన పూర్వావరాలు విచారించి నిర్ణయం తీసుకుంటామని తెలిపింది. ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో ఈ నెల 4న లోకేష్‌తో పాటు మరో సారి విచారణకు హాజరు కావాలంటూ సీఐడీ సోమవారం నారాయణకు నోటీసులు ఇచ్చింది.దీనిపై ఆయన హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసారు.ఆరోగ్య కారణాల రీత్యా గుంటూరులో విచారణకకు హాజరుకాలేనని తెలిపారు.ఇంటి వద్దనే తన ను విచారించేలా సీఐడీని ≫2

## 'బండారు'కు బెయిల్

### రూ.25వేల పూచీకత్తుపై మొబైల్ కోర్టు మంజూరు

### ధర్మం, న్యాయం గెలుస్తాయని 'బండారు' వ్యాఖ్య



**అమరావతి, అక్టోబర్ 3, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి సీనియర్ నేత, మాజీ మంత్రి బండారు సత్యనారాయణకు పూచీకత్తుపై బెయిల్ మంజూరైంది. రూ.25వేల పూచీకత్తుతో మంగళవారం రాత్రి గుంటూరు మొబైల్‌కోర్టు ఆయనకు బెయిల్ మంజూరుచేసింది. సిఎం జగన్, మంత్రి రోజాపై బండారు అసభ్యకర వ్యాఖ్యలు చేశారంటూ వైకాపా నేతలు పోలీసులుకు ఫిర్యాదు చేశారు. వైకాపా నేతల ఫిర్యాదుతో ఇక్కడి నగరంపాలెం పోలీసులు ఆయనపై కేసు నమోదుచేశారు. ఈనెల 2వతేదీన ఆయన్ని అరెస్టు చేశారు. కాగా మంగళవారం ఉదయం బండారుకు మధ్యాహ్నం జిజిహెచ్‌లో వైద్యపరీక్షలు జరిపించి అనంతరం మొబైల్ కోర్టులో హాజరుపరిచారు. బండారుకు పూచీకత్తుతో మొబైల్ కోర్టు బెయిల్ మంజూరుచేసింది.

**రాజ్యాంగం ప్రకారం న్యాయస్థానంలో న్యాయం జరిగింది: బండారు:** ఈసందర్భంగా మీడియాతో బండారు మాట్లాడుతూ, అంబేద్కర్ రాజ్యాంగం పట్ల తనకు గౌరవం ఉందని అన్నారు. రాజ్యాంగం ప్రకారం న్యాయస్థానంలో న్యాయం జరిగిందని పేర్కొ న్నారు. ఎప్పటికైనా ధర్మం, న్యాయం గెలు స్తాయని వ్యాఖ్యానించారు. తమ పార్టీ అధి నేత చంద్రబాబుకు కూడా త్వరగా బెయిల్ రావాలని కోరుకుంటున్నానని చెప్పారు. తన అరెస్టు సమయం నుంచి తమ యువనేత లోకేష్ తనకు అండగా నిలిచారని పేర్కొన్నారు.

**నాటకీయ కోణంలో అరెస్టు: తండ్రిని చూడటానికి వచ్చిన అప్పలనాయుడును అనుమతించని ఖాకీలు పోలీసుస్టేషన్ పరిసరాల్లో పోలీసు ఆంక్షలు:** గాంధీ ≫2

04-10Pg2exHMNWJQE:Layout 1 1/1/02 6:28 AM Page 1





డొమినికన్ రిపబ్లిక్ ఉపాధ్యక్షురాలు రాకెల్‌పెనా మంగళవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్మును కలిసిన దృశ్యం

## రాష్ట్రంలో పులివెందుల తరహా రాజకీయం సహించం

≫ వృద్ధి జరుగలేదన్నారు. ఏ ఒక్క వర్గానికి, వృత్తికార్మికులకు న్యాయం జరుగలేదన్నారు. జగన్ అధికారం కోసం పాదయాత్రలో ఇష్టం వచ్చినట్లు వాగ్దానాలు చేసారన్నారు.నోటికి ఏదొస్తే అది వాగ్దానం చేసారన్నారు.ఇప్పుడు వాటిని అమలు చేయకుండా అందరిని మోసం చేసారన్నారు. క్లాస్ వార్ అని మాట్లాడే జగన్ అసలు ఉద్దేశం ఏంటి? నిజంగా క్లాస్ వార్ చేస్తుంది జగనే అన్నారు.పేదలకు అండగా ఉండకుండా మాటలతో మోసం చేస్తున్నారన్నారు. స్మార్ట్‌మీటర్ల వల్ల ప్రజలకు భారం తప్ప ప్రయోజనం లేదు. కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేసే బాధ్యత జనసేన తీసుకుంటుందన్నారు.వారికి న్యాయం జరిగేలా తన వంతు కృషి చేస్తానన్నారు.తాము పేదల పక్షాన నిలిచి వారి మంచి కోసం యుద్ధం చేస్తున్నామని,జగన్ వారిని సంక్షేమం పేరిట మోసం చేస్తున్నారన్నారు.పేదలకు ఉన్నత విద్యను,నాణ్యమైన విద్యను అందిస్తామంటూ వారిని మోసం చేస్తున్నారన్నారు.జగన్ ప్రభుత్వం వచ్చాక ఎన్నో ఎయిడెడ్ విద్యాసంస్థలు రద్దు చేసారన్నారు.అభివృద్ధి చేయాల్సిన ప్రభుత్వ కళాశాలల భూములను రియల్ ఎస్టేట్ కోణంలో చూస్తున్నారన్నారు.విద్యకు ప్రాధాన్యత అనేది జగన్ మాటలకే పరిమితమైందన్నారు.విభిన్న ప్రతిభావంతుల కోసం రూ. కోట్లు ఖర్చు చేస్తున్నట్లు ప్రభుత్వం చెబుతున్నా,వారికి మేలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.ఇంట్లో ఇద్దరు,ముగ్గురుంటే ఒకరికే పెన్షన్ అంటే ఎలా?అని ప్రశ్నించారు.ఈ ప్రభుత్వానికి మానవతా దృక్పథంలేదన్నారు. విభిన్న ప్రతిభావంతులకు జనసేన అండగా ఉంటుందన్నారు.సెస్ ల్యాండ్ విధానాన్ని ప్రతి కార్యాలయంలో ఉండేలా చేస్తామన్నారు.బడ్జెట్‌లో కూడా అధిక నిధులు కేటాయించి అండగా ఉంటామన్నారు.తెలుగుదేశం -జనసేన సంకీర్ణ ప్రభుత్వం వచ్చాక చేనేతలకు మంచి రోజులు వస్తాయన్నారు.ప్రతి వృత్తి కార్మిక కుటుంబానికి అండగా ఉంటామన్నారు.వచ్చే ఎన్నికల్లో మా పార్టీ టీడీపీ కలిసి పొత్తుతో ఎన్నికల్లోకి వస్తున్నాం. సంకీర్ణంలోకి రావాలని అన్ని విపక్షాలకు విజ్ఞప్తి చేసామన్నారు.టీడీపీ - జనసేన ప్రభుత్వం ఏర్పడటం ఖాయమన్నారు.తనకు పదవులపై వ్యామోహం లేదని పునరుద్ఘాటించారు.సీఎం అవుతానా,కానా అనే అంశంతో తనకు పెద్ద వ్యామోహం లేదని స్పష్టం చేసారు.జగన్ ప్రభుత్వం అధికారంలోకి రాకుండా ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదన్నారు.పనికి మాలిన వాళ్ళు తన ఆలోచనా విధానంపై కువిమర్శలు చేస్తున్నారన్నారు.అవి పట్టించుకోనన్నారు.తాను పదేళ్లకుపైగా రాజకీయాల్లో ఉన్నానన్నారు.తమ పార్టీ ఆశయాలకు అనుగుణంగా అడుగులు వేస్తున్నామన్నారు.అప్పటికి ఎప్పటికి తమ ప్రభుత్వం ప్రజల పక్షానే నిలిచి పోరాడుతుందన్నారు.రాష్ట్రంలో జగన్ పరిపాలన పోవాలన్నదే తమ లక్ష్యమన్నారు.కక్ష సాధింపుచర్యలతో జగన్ ప్రభుత్వం ఎవ్వరిని భయపెట్టలేదన్నారు.మేము ప్రజల మంచి కోరుతున్నామన్నారు,ఆడబిడ్డలకు జగన్ పాలనలో తీరని అన్యాయం జరుగుతుందన్నారు.క్రైమ్ ఎగెన్స్ట్ విమెన్ అధికంగా ఉందన్నారు.ఇటువంటి దుర్మార్గమైన పాలనను ఎంత కాలం భరించాలన్నారు.మరో ఆరునెలల్లో ఇప్పటి ప్రభుత్వం గద్దె దిగడం ఖాయమన్నారు.భూదందాలు,ఇసుక అక్రమ రవాణా అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు.జగన్ లాంటి దోపిడి దారుని మద్దతు ఇవ్వడం సరికాదని ప్రజలు గుర్తి ంచాలన్నారు.పోలీసులు ప్రజల కోసం పనిచేయాలి తప్ప అధికార పార్టీ అరాచకాలను ప్రోత్స హించే దిశలో వ్యవహరించకూడదన్నారు.ఎవ్వరెన్ని కవ్వింపు చర్యలకు పాల్పడినా భయపడేది లేదన్నారు.జగన్ అరాచకాలను ఎదుర్కొనే ఆత్మస్థయిర్యం తనకుందన్నారు.పార్టీ రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జి నాదెండ్ల మనోహర్,జెఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రామకృష్ణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జగనన్న కాలనీల్లో సకల సౌకర్యాలు

≫ కానుందని అంచనా వేశారు. 500 ఇళ్ల కన్నా ఎక్కువ ప్లాట్లు ఉంటే లే అవుట్లలో మినమా పెద్దగా విద్యుత్ పోల్స్ అవసరం ఉండదు. భూగర్భ విద్యుత్ వ్యవస్థ వల్ల ప్రకృతి వైపరీత్యాల సమయాల్లోను అంతరాయాలు చోటు చేసుకునే అవకాశం ఉండదని ఉన్నతాధికారులు తెలిపారు. తక్కువ ఇళ్లు ఉండే లే అవుట్లలో మాత్రం విద్యుత్ లైన్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కోర్టు వివాదాల్లో ఉన్నవి, వ్యక్తిగతంగా ఇంటి స్థలం ఉన్నవారిని మినహాయిస్తే ఇప్పటివరకు 17,005 లే అవుట్లకు సంబంధించి 17,77,263 ఇళ్ల విద్యుదీకరణపై అధికారులు దృష్టి పెట్టారు. 17,92,225 ఇళ్లకు సంబంధించి 14,734 లే అవుట్ల పరిధిలో విద్యుధీకరణకు సమగ్ర నివేదికలు (డిపిఆర్) రూపొందించారు. ఇందులో భూగర్భ విద్యుత్ సరఫరా చేసే లేఅవుట్లు 432, ఇళ్లు 8,36,705 ఉన్నాయి. మరో 2,271 లే అవుట్లకు సంబంధించి 85,038 ఇళ్లకు విద్యుదీకరణ. జగనన్న కాలనీల్లో రూ.34వేల కోట్లుతో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్ వెల్లడించారు.ఇళ్ళ స్దలాలు ఉచితంగా అందించడం,ఇళ్ళు నిర్మించడం ఒక నిరంతర ప్రక్రియగా జరుగుతుందన్నారు.ప్రజా సంకల్ప పాదయాత్ర సందర్భంలో ప్రజలకు అనేక వాగ్దానాలను చేసామన్నారు.అవన్నీ వారి కష్టనష్టాలను నేరుగా చూసి ఇచ్చిన హామీలన్నారు.అధికారంలోకి వచ్చిన తరువాత గృహ నిర్మాణం, జగనన్న కాలనీల్లో పటిష్టంగా విద్యుత్ పంపిణీకి అని చర్యలు చేపట్టారు. లే అవుట్లలో ఇళ్ల సంఖ్య, వినియోగించే విద్యుత్ ఆధారంగా ముందే లోడ్‌ను అంచనా వేశారు. భవిష్యత్‌లో లోడ్ పెరిగినా తట్టుకునేలా ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేయనున్నారు. పేదలకు నిర్మించి అందించే ఇళ్ళ నిర్మాణాలపై ప్రత్యేక శ్రద్ద తీసుకుంటున్నారు.ఇందుకు సంబంధించి ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్లు,పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ది శాఖ,గృహనిర్మాణశాఖల అధికారులతో తరచు అప్డేట్ సమాచారాన్ని తీసుకుంటున్నారు.జగనన్న కాలనీల్లో ఉచిత ఇళ్ళ నిర్మాణాల కోసం గృహాలు మంజూరైన లబ్దిదారులు ప్రభుత్వం నిర్దేశించిన మూడు పద్ధతుల్లో తమకిష్టమైన పద్ధతిని వారే ఎంచుకుని వెసులుబాటు కుడా కల్పిస్తున్నామన్నారు. ఇందులో మొదటి పద్దతిలో ప్రభుత్వం ఇచ్చిన నమునా ప్రకారం ఇళ్ళు నిర్మించుకోవటానికి అవసరమైన నాణ్యమైన నిర్మాణ సామాగ్రిని ప్రభుత్వమే సరఫరా చేసి లేబర్ చార్జీలకు డబ్బు ఇస్తుందన్నారు.లబ్దిదారులే ఇల్లు నిర్మించుకోవచ్చునన్నారు. రెండవ పద్దతిలో ఇంటి నిర్మాణానికి అవసరమైన నిర్మాణ సామాగ్రిని లబ్దిదారులు తామే తెచుకుంటామంటే,తమకు నచ్చిన చోటు నుండి కొనుక్కొని ఇళ్ళు నిర్మించుకుంటే, దశలవారీగా పురోగతిని బట్టి ప్రభుత్వం అక్కచెల్లెమ్మలకు బ్యాంకు ఖాతాలకు చెల్లింపులు చేస్తోందన్నారు.రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటి నిర్మాణం చేసి అందించే దిశలో ఏపీ రాష్ట్ర ప్రభుత్వం కార్యచరణను వేగవంతం చేసింది.ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా పేదలకు ఇస్తున్న ఇళ్ళను సాముహికంగా ఒకే నమునాలో ప్రభుత్వం నిర్మిస్తోంది.జగనన్న కాలనీల పేరిట నిర్మించే ఆవాసిత ప్రాంతాల్లో ప్రతి ఇంటికి ప్రభుత్వ విద్యుత్తును ఉచితంగా అందుబాటులోకి తీసుకుని వస్తోంది.ఇందు కోసం రాష్ట్ర వ్యాప్తంగా నిర్మాణమయ్యే జగనన్న కాలనీల్లో ప్రత్యేక విద్యుత్తు లైన్ల ఏర్పాటుకు రూ.6,475.41కోట్లును కేటాయించింది, గృహనిర్మాణంగా ముమ్మరంగా,వేగవంతంగా చేయాలని అధికారులను ఆదేశిస్తున్నారు. లబ్దిదారులు తాము ఇళ్ళు కట్టుకోలేమని చెబితే ఆ బాధ్యత అంతా ప్రభుత్వమే తీసుకుని కట్టించమంటే,ప్రభుత్వం నిర్దేశించిన నమూనా ప్రకారం ఇల్లు నిర్మించేందుకు అవసరమైన నిర్మాణ సామాగ్రిని సరఫరా చేస్తామన్నారు. దీంతో పాటుగా ఇల్లు నిర్మించేకునేందుకు అవసరమైన పూర్తి సహాయ సహకారాలు ప్రభుత్వమే దగ్గరుండి అందించి కట్టిస్తుందన్నారు.

# విచారణ 10కి వాయిదా

≫ ఇవ్వాలన్నా, బ్యాంకు ఖాతా పుస్తకాలు ఇవ్వాలన్న కంపెనీ ప్రోసీజర్ ఉంటుందని లోకేష్ పిటిషన్‌లో పేర్కొన్నారు.ఈ అంశాలను ఆయన తరపు న్యాయవాది పోసాని వెంకటేశ్వరరావు కోర్టుకు వివరించారు.సీఐడీ లోకేష్‌ను డాక్యుమెంట్లు అడగటం సరికాదని పోసాని వాదించారు. ఆయనపై డాక్యుమెంట్లు కోసం వత్తిడి చేయమని సీఐడీ తరపు న్యాయవాదులు హైకోర్టుకు తెలి పారు.ఇరుపక్షాల వాదనలు విన్న హైకోర్టు సీఐడీని విచారణను ఈ నెల 10కి వాయిదా వేయాలని ఆదేశించింది.



అమృత్‌సర్‌లోని స్వర్ణాలయంలో మంగళవారం సేవా కార్యక్రమంలో పాల్గొన్న రాహుల్

# 'సుప్రీం'లో చంద్రబాబు 'క్వాష్'

≫ భాగమన్నారు.అధికార నిర్వహణలో తీసుకున్న నిర్ణయాలపై ప్రతీకార చర్యల నుంచి 17ఏ రక్షణ కల్పిస్తుందన్నారు.సీఐడీ తరపు న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు.2018 జులైలో చట్ట సవరణ వచ్చిందని,2021లో ఎఫ్ఐఆర్ నమోదైందన్నారు.2017లోనే కేసు మూలాలు ఉన్నందున 17ఏ వర్తించదన్నారు.కేసు విచారణ ముందే జరిగిందనడానికి ఆధారాలు,పత్రాలు ఏమైనా ఉన్నాయా? అని జస్టిస్ అనిరుద్ధ బోస్ ప్రశ్నించారు.దీనిపై రోహత్గీ స్పందిస్తూ 10శాతం ప్రభుత్వ సంస్థ,90శాతం ప్రైవేటు సంస్థ పేరుతో రూ.100ల కోట్లు దుర్వినియోగం జరిగిందన్నారు.పిటిషనర్ కౌంటర్ కుడా వేయలేదని రోహత్గీ కోర్టుకు తెలిపారు,బెయిల్ కోసం వెళ్ళకుండా చంద్రబాబు న్యాయవాదులు క్వాష్ పిటిషన్‌పైనే వాదిస్తున్నారని సీఐడీ న్యాయవాది ముకుల్ రోహిత్గీ, అఫిడవిట్ వేసేందుకు సమయం కావాలని కోరారు.వచ్చేసోమవారంలోపు కోర్టులోఅన్నిపత్రాలు సమర్పించాలని ధర్మాసనం ఆదేశించింది.

## చంద్రబాబు ముందస్తు బెయిలుపై హైకోర్టు తీర్పు రిజర్వు

**విజయవాడ,అక్టోబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి ఇన్నర్‌రింగ్ రోడ్డు కేసులో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది.చంద్రబాబు తరపున ఈ కేసులో సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది సిద్దార్ధ లూథ్రా వర్చువల్‌గా వాదనలు విన్పించారు,కేవలం రాజకీయ దురుద్దేశంతో చంద్రబాబుపై సీఐడీ అధికారులు ఈ కేసు నమోదు చేసారని కోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళారు. తరువాత సీఐడీ తరపున ఏజీ రామ్ వాదనలను కొనసాగించారు.చంద్రబాబు పాత్ర స్పష్టంగా ఉందని,సీఐడి పూర్తి ఆధారాలు న్నాయని ఏజీ కోర్టుకు వివరించారు.ఏజీ వాదనలకు తీవ్రస్థాయిలో ప్రతి వాదన చేసారు చంద్రబాబు న్యాయవాది లూథ్రా.ఆయనకు ముందస్తు బెయిల్ ఇవ్వకపోతే అరెస్ట్ చేసి ఇబ్బందుల పాలు చేస్తారని తెలిపారు.చంద్రబాబు ఇన్నర్‌రింగ్ రోడ్డు వ్యవహారంలో పాల్పడిన అక్రమాల రీత్యానే సీఐడీ స్పష్టమైనన విచారణ జరిపిందన్నారు.ఆయనకు ముందస్తు బెయిల్ ఇస్తే సాక్షులను ప్రభావితులను చేసే అవకాశం ఉందన్నారు.రాజధాని నగరానికి సంబందించిన మాస్టర్ ప్లాన్ డిజైనింగ్, ఇన్నర్ రింగ్ రోడ్డు ,దాన్ని అనుసంధానించే రహదారులఎలైన్‌మెంట్‌లో అక్రమాలు చోటు చేసుకున్నాయని వైకాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే ఆళ్ళ రామ కృష్ణారెడ్డి 2022 ఏప్రిల్ 27న ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా అదే ఏడాది మే 9న సీఐడీ పలువురిపై కేసు నమోదు చేసింది.చంద్రబాబును మొదటి నిందితుడిగా అభియోగం చేస్తూ కేసును నమోదు చేసింది.ఈ కేసులో తనకు బెయిల్ మంజూరు చేయాలని చంద్రబాబు హైకోర్టులో పిటిషన్ వేసారు.చంద్రబాబు తరపున వర్చువల్‌గా సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది సిద్దార్ధ లూథ్రా ఇన్నర్ రింగ్ రోడ్డు కేసు పూర్వాపరాలను హైకోర్టు దృష్టికి తెచా ్చరు. తమ క్లయింట్‌ను ఇతరులపైన ఉద్దేశం పూర్వకంగానే సీఐడీ కేసులు నమోదు చేస్తోందన్నారు.ఈ కేసులో చంద్రబాబుకు ముందస్తు బెయిల్ ఇవ్వాల్సి న అవసరాన్ని వివరించారు.సీఐడీ తరుపున ఏజీ శ్రీరామ్ చంద్రబాబుకు బెయిల్ ఇవ్వొదని గట్టిగా వాదించారు.ఈ కేసులోవాద,ప్రతివాదనలు విన్నహైకోర్టు తీర్పును రిజర్వుచేసినట్లు వెల్లడించింది.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:03/10/23

DAY - SINGAM SERIES Dr No:207
1st Prize Rs.100000/- 427879
2nd Prize Rs.7000/- 93196
3rd Prize Rs.3500/-
05866 12953 44747 53641 56346
62107 64529 66762 79730 92802
4th Prize Rs.200/-
0824 1058 1209 4050 5072 6308 6515
7517 8286 8380
5th Prize Rs.100/-
0058 0643 2245 3635 3778 5380 5398
6206 6591 9529
6th Prize Rs.50/-
0064 1740 3385 4692 6036 7995 9636
0269 2000 3400 4873 6278 8003 9792
0322 2031 3422 4912 6687 8015 9813
0672 2193 3436 4973 6692 8021 9815
0681 2267 3529 5048 6989 8353 9824
0799 2533 3550 5092 7026 8371 9853
0933 2562 3634 5139 7065 8436 9906
0947 2799 3921 5250 7066 8579 9924
0952 2866 3933 5485 7105 8580 9994
1171 2872 3965 5645 7180 8997 9998
1292 2936 3983 5737 7201 9104
1306 3105 4177 5768 7337 9342
1431 3111 4327 5914 7613 9429
1671 3131 4526 5983 7702 9438
1689 3177 4580 6033 7899 9504

DAY - KUIL SERIES Dr No:207
1st Prize Rs.100000/- 677375
2nd Prize Rs.7000/- 29990
3rd Prize Rs.3500/-
06387 14450 15298 23267 49299
69684 71430 72232 76531 88715
4th Prize Rs.200/-
0577 0793 1034 1256 2500 7958 7994
8019 8372 9003
5th Prize Rs.100/-
0644 1280 1432 2357 4160 4891 5418
5468 8407 9444
6th Prize Rs.50/-
0122 1826 2968 4215 5850 7785 9230
0219 1834 2978 4216 5979 8037 9261
0406 1985 3086 4326 6115 8170 9331
0409 2175 3165 4443 6175 8436 9344
0477 2223 3181 4518 6186 8462 9370
0555 2338 3202 4701 6216 8555 9411
0669 2361 3261 4748 6231 8556 9442
0800 2520 3330 4915 6509 8597 9518
0917 2575 3416 5057 6550 8630 9527
1202 2596 3427 5156 6571 8717 9585
1374 2677 3477 5157 6678 8782
1426 2701 3868 5190 6697 8911
1438 2772 3871 5254 7364 8920
1516 2842 4162 5511 7578 9017
1725 2897 4212 5512 7782 9049

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:03/10/23

DAY - ROSA SERIES Dr No:207
1st Prize Rs.100000/- 194436
2nd Prize Rs.7000/- 65453
3rd Prize Rs.3500/-
36541 36898 41444 51155 67876
72467 82738 94658 95584 95618
4th Prize Rs.200/-
0127 0424 0684 0754 4011 4139 6317
6687 8847 9804
5th Prize Rs.100/-
0989 1125 1539 2499 4014 6105 6829
6900 8123 9212
6th Prize Rs.50/-
0019 1863 3382 4453 5793 7312 8880
0041 1943 3488 4619 5829 7489 8923
0608 2012 3515 4662 6127 7579 8985
0611 2014 3565 4673 6329 7797 9249
0671 2087 3569 4687 6458 7808 9398
0868 2213 3612 4739 6619 8083 9441
0876 2249 3616 4876 6621 8090 9544
1095 2321 3794 4927 6655 8097 9729
1112 2485 3803 4956 6693 8175 9746
1161 2629 3897 5311 6729 8200 9815
1192 2719 3990 5349 6968 8428
1301 2816 4030 5617 7047 8441
1413 2879 4101 5657 7152 8496
1517 3254 4242 5690 7196 8783
1663 3315 4433 5778 7219 8855

DAY - DEAR SERIES Dr No:207
1st Prize Rs.100000/- 583182
2nd Prize Rs.7000/- 56477
3rd Prize Rs.3500/-
14992 15931 23220 24707 39815
47771 65538 79417 89176 93904
4th Prize Rs.200/-
0489 1488 1845 2271 2424 3466 3614
5824 8720 8792
5th Prize Rs.100/-
0371 0927 0967 2153 3287 3770 4969
5631 9525 9657
6th Prize Rs.50/-
0026 1742 3097 4983 6494 7503 9552
0401 1928 3157 5123 6523 7709 9669
0422 1980 3306 5157 6570 7747 9751
0427 2025 3309 5208 6589 7756 9788
0455 2090 3416 5403 6618 8147 9798
0620 2126 3668 5411 6638 8220 9801
0651 2139 3816 5521 6648 8394 9827
0694 2423 3969 5691 6693 8721 9851
0712 2425 4120 5768 6732 8760 9876
0719 2508 4167 5789 6798 8817 9901
0804 2606 4180 5839 6862 8821
1007 2690 4372 5925 7200 8881
1044 2838 4466 5987 7212 9039
1210 2867 4814 6125 7346 9159
1307 3014 4911 6469 7502 9541

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:03/10/23

DAY - THANGAM SERIES Dr No:207
1st Prize Rs.100000/- 939947
2nd Prize Rs.7000/- 52379
3rd Prize Rs.3500/-
18935 25848 29370 39510 43261
45398 58433 58469 66228 79951
4th Prize Rs.200/-
0054 2188 2366 2728 5232 5421 5504
6607 7239 8193
5th Prize Rs.100/-
0116 1846 1856 2802 4558 4795 5015
6267 6982 9624
6th Prize Rs.50/-
0020 1865 3197 5032 6523 8366 9465
0028 1872 3250 5114 6646 8388 9514
0187 1940 3376 5166 6680 8500 9531
0383 2160 3394 5268 6892 8503 9594
0739 2221 3410 5287 6942 8750 9645
0761 2397 3792 5303 7183 8759 9711
0849 2583 3991 5518 7195 8781 9772
0872 2787 4042 5606 7213 8816 9915
1127 2839 4080 5662 7366 8830 9933
1454 2860 4191 5707 7415 8878 9976
1620 2908 4648 6084 7640 8941
1637 3047 4681 6175 8013 8996
1777 3082 4827 6226 8114 9325
1792 3083 5018 6320 8146 9383
1839 3094 5022 6445 8195 9393

DAY - VAIRAM SERIES Dr No:66
1st Prize Rs.50000/- 321694
2nd Prize Rs.7000/- 89707
3rd Prize Rs.3500/-
05395 13574 19771 43475 43802
49912 77221 78394 84919 95505
4th Prize Rs.200/-
0743 1150 1760 5703 6183 8262 8319
9005 9372 9491
5th Prize Rs.100/-
0118 0449 0865 1246 1921 4466 5532
6584 9014 9111
6th Prize Rs.50/-
0001 1376 2880 4749 5639 7645 9109
0020 1538 2925 4835 5753 7713 9406
0214 1551 3044 4854 5931 7786 9412
0376 1570 3253 4909 6019 7890 9657
0470 1661 3254 4956 6155 8429 9688
0696 1733 3383 4977 6365 8451 9739
0767 1801 3655 5037 6682 8579 9747
0781 1807 3787 5110 6801 8652 9856
0856 1937 3870 5154 6875 8661 9860
0879 1938 3903 5177 6936 8778 9898
0974 2150 3984 5258 7002 8825
1186 2432 4130 5259 7190 8829
1219 2439 4382 5330 7302 8904
1242 2595 4636 5350 7332 9026
1320 2722 4699 5391 7417 9031

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:03/10/23

DAY - NALLANERAM SERIES Dr No:207
1st Prize Rs.50000/- 947943
2nd Prize Rs.7000/- 62062
3rd Prize Rs.3500/-
03711 07829 15402 27526 27790
36037 39674 49593 82068 97008
4th Prize Rs.200/-
1179 1297 2917 3453 5569 6104 6340
6689 8333 8637
5th Prize Rs.100/-
0131 1964 2051 3641 4614 5583 6021
9049 9515 9888
6th Prize Rs.50/-
0042 1862 3214 4769 6437 7831 9189
0210 1999 3281 4807 6542 8018 9258
0262 2029 3380 4828 6584 8158 9270
0296 2125 3482 4849 6964 8251 9358
0366 2203 3591 4892 6986 8267 9468
0531 2301 3607 5060 7089 8492 9563
0674 2478 3642 5190 7174 8547 9568
0802 2639 3655 5219 7251 8699 9929
0832 2700 3715 5280 7284 8706 9947
1361 2757 3732 5382 7291 8831 9949
1471 2766 4053 5811 7304 8848
1585 2968 4196 5825 7338 8851
1746 3008 4208 5861 7341 9074
1782 3066 4764 5913 7485 9080
1820 3212 4766 6348 7504 9092

DAY - MANI SERIES Dr No:66
1st Prize Rs.50000/- 657120
2nd Prize Rs.7000/- 07588
3rd Prize Rs.3500/-
03751 05136 12474 49962 61017
61040 67432 68587 73090 80612
4th Prize Rs.200/-
0484 0806 3634 3871 4635 6130 7429
7880 7970 9367
5th Prize Rs.100/-
0710 1042 2444 2463 3165 3400 4262
5235 7320 8288
6th Prize Rs.50/-
0044 1991 3310 4708 6382 8341 9274
0192 2314 3639 4944 6448 8358 9332
0453 2349 3646 5344 6616 8441 9409
0481 2364 3702 5382 6909 8606 9441
0492 2431 3750 5389 7267 8664 9494
0560 2516 3790 5419 7319 8797 9591
0679 2585 3898 5433 7338 8830 9638
0816 2599 4086 5490 7370 8865 9808
0830 2671 4141 5564 7375 8957 9863
0978 2899 4415 5651 7498 8991 9983
1354 2916 4426 5906 7860 9026
1376 2935 4640 5949 7965 9027
1383 3013 4651 6093 8076 9117
1466 3026 4667 6145 8251 9135
1695 3175 4674 6202 8303 9220

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:03/10/23

DAY - KUMARAN SERIES Dr No:207
1st Prize Rs.50000/- 739543
2nd Prize Rs.7000/- 26901
3rd Prize Rs.3500/-
05894 07137 12424 45277 72876
78951 83294 83437 86597 94646
4th Prize Rs.200/-
2138 3286 3937 4623 4749 5029 6148
7024 8193 8664
5th Prize Rs.100/-
2564 4277 5183 5633 7286 7492 7615
8483 8906 9195
6th Prize Rs.50/-
0202 2239 4284 5049 6679 7444 9412
0256 2544 4288 5162 6705 7485 9415
0309 2746 4396 5232 6746 7490 9436
0332 2755 4450 5287 6747 7675 9605
0411 3200 4470 5333 6788 7956 9689
0768 3214 4492 5544 6847 7999 9705
0798 3230 4501 5552 6866 8003 9749
0904 3237 4595 5591 6996 8130 9860
0919 3255 4706 5780 7072 8211 9882
0982 3531 4776 6111 7089 8250 9998
1287 3576 4785 6390 7109 8439
1362 3732 4828 6551 7118 8654
1444 3745 4859 6600 7370 8809
1646 4108 4948 6617 7417 9108
1920 4267 5021 6651 7439 9217

DAY - VISHNU SERIES Dr No:207
1st Prize Rs.50000/- 245211
2nd Prize Rs.7000/- 36713
3rd Prize Rs.3500/-
02221 05622 08966 37299 37481
43307 46772 47434 63192 66360
4th Prize Rs.200/-
1411 1770 2151 3779 3968 6790 7402
7705 8138 9991
5th Prize Rs.100/-
0021 3417 3691 4793 5176 5178 6059
6121 6565 6642
6th Prize Rs.50/-
0062 1654 3024 4594 6204 7415 9136
0118 1660 3043 4598 6272 7443 9265
0188 1669 3431 4975 6451 7794 9275
0286 1881 3450 5224 6544 7806 9372
0332 2003 3485 5545 6555 7876 9506
0347 2027 3487 5575 6563 7965 9581
0414 2050 3496 5579 6746 8128 9785
0457 2235 3592 5588 6825 8167 9868
0542 2363 3743 5604 6827 8251 9902
0686 2580 3833 5686 6848 8341 9936
0736 2608 3884 5851 6851 8405
0798 2625 3978 5866 7315 8495
0816 2732 4136 5873 7350 8590
1143 2738 4282 5897 7358 8817
1237 2881 4430 6067 7368 9005

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:03/10/23

SWARNALAXMI SERIES Dr No:207
1st Prize Rs.50000/- 913830
2nd Prize Rs.7000/- 24837
3rd Prize Rs.3500/-
24292 35820 46422 57496 68549
79289 81295 81485 92104 92601
4th Prize Rs.200/-
1659 2630 2857 4975 5221 5345 6763
6783 8064 9796
5th Prize Rs.100/-
0646 2967 4424 4480 6211 6607 8289
9493 9664 9809
6th Prize Rs.50/-
0444 1661 3394 4899 5825 7842 9331
0538 2019 3401 4976 5858 7879 9381
0640 2061 3488 4980 6220 8059 9512
0648 2149 3776 5064 6574 8076 9514
0660 2226 3786 5066 6707 8116 9591
0761 2246 3957 5111 6744 8173 9614
0825 2370 4108 5122 7005 8178 9669
0872 2747 4139 5205 7099 8313 9678
0898 2769 4233 5298 7497 8571 9747
1210 2880 4237 5313 7499 8631 9749
1410 2906 4293 5394 7603 8767
1490 3012 4303 5524 7637 8944
1507 3104 4402 5570 7758 9095
1607 3248 4799 5685 7807 9153
1660 3366 4818 5703 7817 9239

DAY - LION SERIES Dr No:66
1st Prize Rs.50000/- 967250
2nd Prize Rs.7000/- 91513
3rd Prize Rs.3500/-
12468 12913 23538 34897 45170
45687 56801 67691 78891 89292
4th Prize Rs.200/-
0908 2308 2365 2649 3125 5435 8208
8410 9342 9590
5th Prize Rs.100/-
2286 2299 3183 3411 4422 4752 5119
6678 8897 9360
6th Prize Rs.50/-
0208 1866 3344 5102 6408 7084 8731
0218 1927 3541 5114 6428 7136 8796
0725 1955 3846 5115 6441 7237 8890
0741 2078 3970 5193 6511 7581 8958
0771 2097 4119 5240 6621 7656 9041
0830 2249 4190 5292 6666 7793 9202
0982 2271 4191 5436 6731 8141 9224
1035 2579 4352 5499 6733 8166 9405
1081 2595 4369 5802 6736 8281 9718
1129 2672 4413 5955 6774 8331 9722
1384 2910 4461 6057 6779 8430
1399 3146 4574 6111 6792 8457
1529 3154 4611 6132 6858 8684
1640 3198 4860 6208 6863 8692
1847 3220 4868 6400 6938 8710

# 'బండారు'కు బెయిల్

≫ జయంతి రోజున రాష్ట్రవ్యాప్తంగా ఒకింత సంచలనం రేపిన తెదేపా నాయ కుడు, మాజీ మంత్రి బండారు సత్యనారాణ అరెస్టు నాటకీయం కోణంలో జరిగింది. సిఎం జగన్, మంత్రి రోజాపై అభ్యంతరకర వ్యా ఖ్యలు చేశారని పోలీసులు ఆయనపైకేసు నమోదుచేసిన సంగతి తెలిసిందే. మంగళ వారం తెల్లవారుజామున అనకాపల్లి జిల్లా వెన్నెలపాలెం నుంచి బండారును గుంటూరుకు తీసుకొచ్చారు. అప్పటి నుంచి సిటీలోని నగరంపాలెం పోలీసుస్టేషన్‌లోవిచారణ జరిపారు. వైద్యపరీక్షల నిమిత్తం ఆయన్ని గుంటరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రికి తరలించటంతో అక్కడకు వచ్చిన లాయర్లను పోలీసులు అడ్డుకోవటంతో వాగ్వాదం జరిగింది. అంతేకాదు ఒకదశలో తోపులాట చోటుచేసుకుంది. కాగా బండారుకు పరీక్షలు జరిపిన వైద్యులు ఆయనకు బిపి ఎక్కువగా ఉండటంతో బండారును ఆసుపత్రిలో అడ్మిట్ చేయాలని సూచించారు.మాజీ మంత్రి బండారు సత్యనారాయణ కుమారుడు అప్పలనాయుడు తన తండ్రిని చూడటానికి పోలీసుస్టేషన్ రాగా,అందుకు పోలీసులు అనుమతివ్వలేదు.తన తండ్రికి హైబిపి, షుగరు ఉన్నాయని మందులు ఇవ్వటానికి అనుమతించాలని కోరినా పోలీసులు ససేమిరా అన్నారు.గుంటూరు సిటీలోని నగరంపాలెం పోలీసు స్టేషన్ వద్ద పోలీసులు ఆంక్షలు విధించారు.

## మాజీ మంత్రి నారాయణ పిటిషన్‌పై విచారణ16కు వాయిదా

≫ఆదేశించాలని నారాయణ తన పిటిషన్‌లో హైకోర్టును అభ్యర్ధించారు.నారాయణ మంత్రిగా చేస్తున్న సమయంలో తనకు,తన బంధువులకు ప్రయోజనం కలిగే రీతిలో అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు వ్యవహారంలో అవినీతికి పాల్పడ్డారని సీఐడీ అభియోగిస్తుంది.ఈ కేసులో ఆయన హైకోర్టును ఆశ్రయించారు.

## అంగళ్ల కేసు: బెయిల్ రద్దుకు 'సుప్రీం' నిరాకరణ

≫ బాబు, నల్లా కిశోర్‌కుమార్ రెడ్డిలకు మంజూరు చేసిన బెయిల్ రద్దు చేయాలని కోరింది.ఈ అంశంపై విచారించిన సుప్రీం కోర్టు ఏపీ హైకోర్టు ఇచ్చిన బెయిల్‌ను సమర్ధించింది.ఈ విషయంలో జోక్యం చేసుకునేది లేదని స్పష్టం చేసింది.

# ఎన్డీయేలో చేరుతానన్న కెసిఆర్

బహిరంగసభలో ఓ 'రహస్యం' బట్టబయలు చేసిన ప్రధాని మోడీ

ముస్సిపల్ ఎన్నికల్లో మద్దతు అడిగారు.. ఇవ్వనని తెగేసి చెప్పాను..

తర్వాత మళ్లీ ఢిల్లీ వచ్చి కలిశారు..కెటిఆర్‌ను సిఎం చేస్తానంటే వద్దన్నా..

నిజామాబాద్‌లో మోడీ సంచలన ప్రసంగం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్3:** తెలంగాణలో రాజకీయ వేడి పెరిగింది. మూడు రోజుల వ్యవధిలో ప్రధాని నరేంద్రమోడీ రెండోసారి తెలంగాణలో పర్యటించారు. మంగళవారంనాడు నిజామాబాద్ ఇందూరు వేదికగా జరిగిన బిజెపి జనగర్జన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ అధికార బిఆర్ఎస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. ఇంతకు ముందు ఎప్పుడూ చెప్పని ఓ రహస్యం ఇవాళ మీకు చెబుతున్నానని, ఎన్డీఏలో చేరతానని సిఎం కెసిఆర్ వెంటపడ్డారని, కానీ ఆ ప్రతిపాదనను తాను ఒప్పుకోలేదని ప్రధానమంత్రి నరేంద్రమోడీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ రోజు మీకు వంద శాతం వాస్తవాన్ని చెప్పడానికే వచ్చానని ఓ సీక్రెట్‌ను బయట పెట్టారు. జిహెచ్ఎంసీ ఎన్నికల తర్వాత కెసిఆర్ ఢిల్లీ వచ్చి కలిసిన విషయం తెలిపారు. కెసిఆర్ గతంలో నా దగ్గరకొచ్చి తాను చాలా చేశానని, అలిసిపోయానని, తన బాధ్యతలన్నీ మంత్రి కెటిఆర్‌కు ఇస్తానని, ఈమేరకు కెటిఆర్‌ను ఆశీర్వదించాలని కెసిఆర్ కోరిన విషయాన్ని వెల్లడించారు. దీనికి తాను స్పందిస్తూ ఇది రాజరికం కాదు. ప్రజాస్వామ్యమని కెసిఆర్‌తో చెప్పా, మీరేమైనా రాజులా,యువరాజుని సిఎం చేయడానికి అని ప్రశ్నించాని మోదీ తెలిపారు. ఇది ప్రజాస్వామ్యంలో సరైంది కాదని చెప్పానని, ప్రజలు ఆశీర్వదిస్తేనే పాలకులు అవుతారని, ఎవరు అధికారంలో ఉండాలో ప్రజలే నిర్ణయిస్తారని చెప్పానని మోదీ పేర్కొన్నారు. కెసిఆర్ అవినీతి భాగోతాన్ని నేను చెప్పానని, అదే ఆఖరు రోజు అని, నాటి నుంచి మళ్లీ నా కళ్లలోకి కళ్లు పెట్టి చూడ్డానికి సిఎం కెసిఆర్‌కు ధైర్యం చేయలేదని పేర్కొన్నారు. కెసిఆర్ గతంలో జిహెచ్ఎంసీ ఎన్నికల తర్వాత నాతో అప్యాయంగా ఉన్నాడని, డిల్లీకి వచ్చి నాపై ప్రేమ కురిపించారని ప్రధాని మోడీ తెలిపారు. నా కోసం పెద్ద పెద్ద పూలమాలు తీసుకొచ్చేవారని, కెసిఆర్ గతంలో ఎన్నడూ అంత ప్రేమ చూపలేదని, అది ఆయన వ్యక్తిత్వంలోనే లేదని పేర్కొన్నారు. నా నేతృత్వంలోనే దేశం దూసుకుపోతోందని కెసిఆర్ భజన చేశారని పేర్కొన్నారు. జిహెచ్ఎంసీ మేయర్ ఎన్నికల్లో మద్దత్వివాలని కోరారని, కానీ నేను మద్దతు ఇవ్వనని గట్టిగా చెప్పానని, ఆ రోజు బిజెపి 48 సీట్లు గెలిచిందని, అయినా విపక్షంలో కూర్చున్నామని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలకు ద్రోహం చెయ్యమని కెసిఆర్‌కు స్పష్టం చేశానని, మా కార్యకర్తలను ఎన్ని రకాలుగా వేధించినా భయపడేది లేదని తేల్చి చెప్పామని పేర్కొన్నారు. జిహెచ్ఎంసీ ఎన్నికల తర్వాత సీన్ మొత్తం మారిపోయిందని, జిహెచ్ఎంసీ తర్వాత తెలంగాణ తరఫున గట్టిగా పోరాడాలని బిజెపి నిర్ణయించిందన్నారు. తెలంగాణను కెసిఆర్ కుటుంబం దోచుకుంటోంది. ఎంతో మంది బలిదానాలతోనే తెలంగాణ సాకారమైంది. తెలంగాణ వచ్చాక ఒక కుటుంబం బాగుపడింది. కెసిఆర్ పాలనలో అవినీతి పెరిగింది. కెసిఆర్, ఆయన కుమారుడు... ఆయన కుమార్తె, అల్లుడు మాత్రమే ధనికులయ్యారు. వీరలంతా కలిసి ప్రజాస్వామ్యాన్ని లూటీ స్వామ్యంగా మార్చేశారని, భారత్ లాంటి దేశంలో ప్రజాస్వామ్యానికి ప్రాముఖ్యత ఉండాలి కానీ కుటుంబ పాలనకు ప్రాముఖ్యత ఉండకూడదని అన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 04-10-2023, బుధవారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, బహుళపక్షం
పంచమి ఉ.10.45, రోహిణి సా.6.29,
వ.ఉ.10.20-11.58,
2) రా.12.21-2.02,
దు.ఉ.11.32-12.20,
శుభసమయం - లేదు, హస్త కార్తె
రాహుకాలం-మ.12.00-1.30 వరకు

## వార్తాఫలం

**మేషం:** ధనమును బాగా ఖర్చు చేస్తారు. ఉమ్మడిగా ఏ కార్యకలాపాలను చేపట్టకండి.

**వృషభం:** సంతానం మీ ప్రతిష్టను మరింత పెంపొందింప చేస్తారు. బంధువులతో స్నేహం చేస్తారు.

**మిథునం:** మీ నేర్పుతో ప్రతిభాపాటవాలతో అందరినీ ఆకట్టుకుంటారు.

**కర్కాటకం:** వృత్తి యందు మీకు అవసరమైన వసతులను ఏర్పరచుకుంటారు.

**సింహం:** కోర్టు వ్యవహారాలు వాయిదా పడతాయి. పనులు నిదానంగా సాగుతాయి.

**కన్య:** ముఖ్యమైన కార్య క్రమాలలో ఆటంకాలు తొలగిపోతాయి. మీకు తగిన గుర్తింపు లభిస్తుంది.

**తుల:** పనులు నిదానంగా సాగినప్పటికీ చెప్పుకోదగిన ఒడిదుడుకులు ఏర్పడవు.

**వృశ్చికం:** వృత్తి,ఉద్యోగ వ్యాపారాలలో మార్పులు గోచరిస్తున్నాయి. ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది.

**ధనుస్సు:** ఆరోగ్య విషయమై శ్రద్ధను కనబరుస్తారు. దైనందిన కార్యక్రమాలలో మార్పులను చేస్తారు.

**మకరం:** రాజకీయ నాయకులతో సంబంధాలు బలపడతాయి. కీలకమైన పత్రాలు చేతికందుతాయి.

**కుంభం:** రవాణా సమాచార సంబంధిత ఆధునిక సామాగ్రిని ఏర్పరచుకుంటారు.

**మీనం:** మీరు ఆశించిన విధంగా పనులను చక్కబరచుకో గలుగుతారు. బిల్స్ అందుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కో., హైదరాబాద్

04-10Pg3exHMNWJQE:Layout 1 1/1/02 6:29 AM Page 1



# జనం సొమ్ముతో 'ఐప్యాక్' సోకులు

## సర్కారు ఖజానా నుంచి నిధులు చెల్లింపుపై సిఎం నోరువిప్పాలి

### నిబంధనల ప్రకారమే టెండర్లు జరిగాయా?

### రూ.274 కోట్ల చెల్లింపులకు అసెంబ్లీ, కేబినెట్ అనుమతి ఉందా?

### రామ్‌ఇన్‌ఫో సిబ్బంది, ఐప్యాక్ సిబ్బంది ఒకటేనని ప్రభుత్వానికి తెలియదా?

### విడియో ప్రదర్శన ద్వారా టిడిపి అధికార ప్రతినిధి విజయ్‌కుమార్ విమర్శనాస్త్రాలు



మంగళవారం టిడిపి కార్యాలయంలో వీడియో ప్రదర్శన నిర్వహించిన విజయ్‌కుమార్

**అమరావతి, అక్టోబర్ 3, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎవరికీ తెలియకుండా, ఎంతో తెలివిగా యేడాదికి రూ.68 కోట్లచొప్పున నాలుగేళ్లలో వలంటీర్ల పేరుతో జగన్‌రెడ్డి రూ.274 కోట్ల ప్రజలసొమ్మును దారిమళ్లించారని టిడిపి అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్‌కుమార్ ఆరోపించారు. సొంతపార్టీ ప్రచారం కోసం పనిచేస్తున్న ఐప్యాక్ సంస్థకు ఆ మొత్తం నిధులను సిఎం అప్పనంగా దోచిపెట్టారని పేర్కొన్నారు. ఈమేరకు మంగళవారం ఇక్కడి పార్టీ జాతీయకార్యాలయంలో వీడియో ప్రదర్శన నిర్వహించారు. వలంటీర్లపై పర్యవేక్షణ పేరుతో పొలిటికల్ కన్సల్టెన్సీ అయిన ఐప్యాక్ సంస్థ సిబ్బందిని రాష్ట్రవ్యాప్తంగా జగన్‌రెడ్డి సర్కార్ నియమించిందని, ఇందుకోసం మూడు షెల్ కంపెనీల్లో ప్రధానంగా వ్యవహరించిన కంపెనీకి ప్రభుత్వం నుంచి నేరుగా నిధులు అందించారని అన్నారు. మరలా అవే నిధులను ఐప్యాక్ సిబ్బందికి జీతాల రూపంలో చెల్లించారని అన్నారు. మూడు షెల్ కంపెనీల్లో ముందుండి ఈ వ్యవహారం నడిపిన సంస్థ పేరు రామ్ ఇన్ఫో అన్నారు. ఆ సంస్థకు జీవో ఇచ్చి మరీ ప్రభుత్వ ఖజానా నుంచి జగన్ సర్కార్ నిధులు చెల్లించిందన్నారు. ఇలా నాలుగేళ్లలో రూ.274కోట్లు, అంటే ఏటా రూ.68 కోట్లచొప్పున చెల్లించిందన్నారు.

**ప్రభుత్వ డబ్బుతో ఐప్యాక్ సోకులు:** తెరచాటున జరిగిన ఈ వ్యవహారం మొత్తం గమనిస్తే, ప్రభుత్వ సొమ్ముతో ఐప్యాక్ సోకులు అని చెప్పొచ్చన్నారు. ఐప్యాక్ సంస్థ అనేక రాష్ట్రాల్లో రాజకీయపార్టీల కోసం డబ్బులు తీసుకుని పనిచే స్తోందన్నారు. అలాగే ఏపీలో జగన్‌రెడ్డి సొంత పార్టీ వైకాపా కోసం క్షేత్రస్థాయి నుంచే పనిచేస్తోందని పేర్కొన్నారు. అలాంటి సంస్థకు ప్రభుత్వంలో ఉన్నామనే ధైర్యంతో జగన్‌రెడ్డి అండ్ కో అప్పనంగా ప్రజల సొమ్ముని దోచిపెట్టారని దుయ్యబట్టారు. వలంటీర్లపై పర్యవేక్షణ పేరుతో జిల్లాలవారీగా నియమించిన ఐప్యాక్ సిబ్బందికి ఈ విధంగా చెల్లింపులు చేశారన్నారు. ఈ నిదులుచెల్లించటం కోసం ప్రభుత్వం చెప్పిన మూడు షెల్ కంపెనీల్లో ఒక్కటే ప్రధానమైందని, రామ్ ఇన్ఫో అనే సంస్థ మొత్తం వ్యవహారాలు చక్కబెడుతుంటే,, ఉపాధి ఇన్ఫో టెక్, మార్క్స్ డిటెక్టివ్ సర్వీసెస్ అనే రెండూ సంస్థలు డొల్ల కంపెనీలే అనానరు. ఐప్యాక్ సిబ్బందికి డిటెక్టివ్ సర్వీసెస్ సంస్థ అయిన మార్క్స్ సంస్థకు సంబంధమేంటని ప్రశ్నించారు.. ఐప్యాక్ సిబ్బందిని వలంటీర్లపై పర్యవేక్షణ నిమిత్తం ప్రభుత్వం విడుదల చేసిన జీవోల్లో చాలా స్పష్టంగా ప్రభుత్వ వలంటీర్లపై పెత్తనాన్ని ప్రైవేటు కంపెనీలకు అప్పగిస్తున్నట్టు చెప్పారన్నారు. 2020 జూనర్ నుంచి ఇప్పటి వరకు మొత్తం ఆసంస్థ ఉద్యోగులని చెప్పబడుతున్న ఐప్యాక్ విభాగం ఉద్యోగులకు రూ.200 కోట్ల వరకు ప్రభుత్వమేచెల్లించిందన్నారు. ఈఏడాది చెల్లించాల్సి ంది కూడ కలిపితే మొత్తం రూ.274 కోట్లు అవు తుందన్నారు. ప్రభుత్వ వ్యవస్థ అయిన వలంటీర్ల పర్యవేక్షణ బాధ్యతను ప్రైవేటు సంస్థకు అప్పగించటం ముమ్మాటికీ చట్టవిరుద్ధమే అన్నారు. వాలంటీర్లపై పర్యవేక్షణకు , వారికి శిక్షణ ఇచ్చేందుకు , ప్రత్యేకంగా ఒక సంస్థను నియమిస్తున్నట్టు ఆ సంస్థ ఉద్యోగులు ఇకపై వలంటీర్లపై నిఘా ఉంచుతారని తెలియజేస్తూ 2021 జూలై 29న అజయ్‌జైన్ ఒక జీఓ ఇచ్చారన్నారు.ఆ జీవో ఇవ్వకముందే ప్రభుత్వం నోటిమాటగా రామ్‌ఇన్ఫో సంస్థ సేవలను వలంటీర్ల కోసం వినియోగించనున్నట్టు చెప్పిందన్నారు. తాము ఆధారాలతో సహా ప్రజల ముందు ఉంచామన్నారు. రామ్ ఇన్ఫో సంస్థ సిబ్బందిగా చెప్పబడుతున్న ఐప్యాక్ సిబ్బంది సేవలను వలంటీర్లపై పర్యవేక్షణ నిమిత్తం నియమిస్తూ జగన్‌రెడ్డి ప్రభుత్వం అధికారికంగా ఇచ్చిన జీవోలకు ముందే కొన్ని జిల్లాల్లో కలెక్టర్ల కొన్ని ఉత్తర్వులు ఇవ్వడం ఏంటన్నారు.

**రామ్‌ఇన్ఫో సిబ్బంది.. ఐప్యాక్ సిబ్బంది ఒక్కరే:** రామ్‌ఇన్‌ఫో సంస్థ సిబ్బందిగా చెప్పబడుతున్న సిబ్బందిలో ఎక్కువ మంది ఐప్యాక్ సంస్థలో పనిచేస్తున్నట్టు విజయ్‌కుమార్ తెలిపారు. వారిలోతూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ చెప్పిన దినేశ్ మోరే ఒకరని అన్నారు. వీళ్లంతా చాలా ఒక సంస్థలోఉంటూ మరోసంస్థలో పనిచేస్తున్నట్టు లింక్డ్ ఇన్ వెబ్‌సైట్ సమాచారం ద్వారా తెలిసిందన్నారు. దినేశ్ మోరే మాదిరే చైతన్య, ప్రవీణ్ లాంటి వారుకూడా ఉన్నారన్నారు. ప్రజల సొమ్ముని ఐప్యాక్ సంస్థకు దోచిపెట్టి, సదరు సంస్థ ద్వారా ఆయన,తనపార్టీ తన ప్రభుత్వం పొందిన లబ్ధి ఏంటోజగన్‌రెడ్డి ప్రజలకు చెప్పాలనానరు. మూడు సంస్థలను ఎఫ్ఓఏగా చెప్పిన జగన్‌సర్కార్ వాటి సేవల వినియోగం కోసం నిబంధనల ప్రకారం టెండర్లు పిలిచిందా? అని ప్రశ్నించారు. టెండర్లు పిలిస్తే ఎల్1, ఎల్2,ఎల్3 ఎవరు అని నిలదీశారు. రూ.274 కోట్లచెల్లింపులకు అసెంబ్లీ, కేబినేట్ అనుమతి ఉందా? అని ప్రశ్నించారు.రామ్‌ఇన్ఫో సిబ్బంది, ఐప్యాక్ సిబ్బంది ఒక్కటేనని ప్రభుత్వానికి తెలియదా?అని అన్నారు. ప్రభుత్వం జీఓ ఇవ్వకుండానే జిల్లా యంత్రాంగం రామ్‌ఇన్ఫో సిబ్బందికి ప్రభుత్వాధికారులు సహకరించాలని ఎలా ఆదేశాలిచ్చిందని నిలదీశారు. ప్రభుత్వ ఉద్యోగులు రామ్‌ఇన్ఫో సంస్థ సిబ్బందికి ఎలాంటి సమాచారం అందించారు? ఆ సమాచారం ఎటుపోతుంది? ఎవరి చేతుల్లోకి వెళ్లింది? ఆ సమాచారం మొత్తం ప్రైవేటుసర్వర్లలో ఉందా? లేక ప్రభుత్వ సర్వర్లలో ఉందా? ఈ ప్రశ్నలన్నింటిపై సిఎం తక్షణమే నోరువిప్పాలని టిడిపి డిమాండ్ చేస్తోందని అన్నారు. ఇపుడు ప్రజలకు చెప్పింది ప్రజల సొమ్ముతో ఐప్యాక్ సంస్థ చేసిన షోకుల గురించేనని,త్వరలో చెప్పబోయేది డిజిటల్ కార్పొరేషన్ సొమ్ములు,.వైకాపా సోషల్ మీడియా షోకుల వ్యవహారం ఉంటుందని విజయ్‌కుమార్ తెలిపారు.

# మాచర్ల టిడిపి నేత బ్రహ్మారెడ్డిపై హత్యాయత్నం కేసు దుర్మార్గం

### గొట్టిపాళ్ల ఘటన తరుణంలో తిరుపతిలో ఉంటే కేసు ఎలా పెడతారు

### టిడిపి నేతలపై కక్షసాధింపులే లక్ష్యంగా పాలన

### ఎపి టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు నిలదీత

**అమరావతి, అక్టోబర్ 3, ప్రభాతవార్త ప్రతినిధి:** పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం గొట్టిపాళ్లలో టిడిపి కార్యకర్తలపై వైకాపా కార్యకర్తలు దాడి ఘటనకు సంబంధించి టిడిపి ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డిపై హత్యాయత్నం కింద అక్రమ కేసు నమోదు చేయటాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని ఎపి టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. గొట్టిపాళ్ల సంఘటన సమయంలో జూలకంటి బ్రహ్మారెడ్డి తిరుపతిలో ఉంటే ఆయనపై కేసు ఎలా నమోదు చేస్తారని ప్రశ్నించారు. రాష్ట్రంలో విధ్వంస, అరాచక పాలనకు అక్రమ కేసు నమోదే నిదర్శనమన్నారు. స్థానిక వైకాపా ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రోద్బలంతోనే పోలీసులు ఈ అక్రమ కేసు నమోదుచేశారన్నారు. సెక్షన్ 307 కింద నమోదు చేసిన ఈ కేసులో బ్రహ్మారెడ్డి పేరు చేర్చటం ముమ్మాటికీ రాజకీయ కక్ష సాధింపులో భాగమే అన్నారు. వైకాపా నాయకులపై నామమాత్రపు కేసులు పెట్టి బాధితులైన టిడిపి నేతలు,కార్యకర్తలపై హత్యాయత్నం కిందకేసు నమోదు చేయటం దుర్మార్గం అన్నారు. రాష్ట్రంలో టిడిపినేతల పట్ల కక్షసాధింపులే లక్ష్యంగా పాలన సాగిస్తున్నారని విమర్శించారు. పోలీసులు చట్ట ప్రకారం నడుచుకోవాలని, బ్రహ్మారెడ్డి, ఇతర టిడిపి కార్యకర్తలపై అక్రమంగా నమోదు చేసిన హత్యాయత్నం కేసును తక్షణమే ఉపసంహరించుకోవాలని,లేనిపక్షంలో ప్రజాపోరాటంతప్పదని ఆయన పేర్కొన్నారు.

## మాజీ మంత్రి ఆనంద్‌బాబు హౌస్ అరెస్టు

**అమరావతి, అక్టోబర్ 3, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి పొలిట్ బ్యూరోసభ్యుడు, మాజీమంత్రి నక్కా ఆనంద్‌బాబును మంగళవారం గుంటూరులో హౌస్ అరెస్టు చేశారు. మాజీమంత్రి బండారు సత్యనారాయణమూర్తి అరెస్టు నేపథ్యంలో పోలీసులు ముందస్తు చర్యల్లో భాగంగా ఆనంద్‌బాబు ఇంటి వద్ద పోలీసులు పహారా కాచారు. టిడిపి నేతలుఎవ్వరూ గుంటూరు సిటీలోని నగరంపాలెం పోలీసుస్టేషన్ వద్దకురాకుండా ఎక్కడికక్కడ హౌస్ అరెస్టులు చేశారు. నగరంపాలెం పోలీసుస్టేషన్ వద్ద భారీగా పోలీసులు మోహరించారు టిడిపి నేతలు కనపర్తి శ్రీనివాసరావు, వేమలపల్లి బుజ్జిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మాజీ మంత్రి బండారును కలవటానికి వీరు స్టేషన్‌కు రాగానే పోలీసులు అడ్డుకున్నారు. స్టేషన్ పరిసర ప్రాంతాల్లోకి ఎవ్వరినీ రాకుండా పోలీసులు ఆంక్షలు విధించారు.

## వ్యవస్థలను మేనేజ్ చేస్తే చంద్రబాబు జైల్లో ఎందుకు?

### రాష్ట్ర టిడిపి ఎస్టీసెల్ అధ్యక్షుడు ధారునాయక్



ఎం. ధారునాయక్

**అమరావతి, అక్టోబర్ 3, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీపై జగన్‌రెడ్డి, ఆయన పేటిఎం బ్యాచ్ విషంకక్కుతూ పచ్చిఅబద్ధాలు ప్రచారం చేస్తున్నారని, నిన్న మొన్నటి వరకు చంద్రబాబునాయుడు వ్యవస్థలను మేనేజ్‌చేశారని దుష్ప్రచారం చేశారని ఎపి టిడిపి ఎస్టీవిభాగం అధ్యక్షుడు ఎం.ధారునాయక్ విమర్శించారు. పాలన చేతగాక జగన్‌రెడ్డి తీసుకున్న తప్పుడు నిర్ణయాలపై కోర్టులో ఎదురుదెబ్బ తగిలితే చంద్రబాబు వ్యవస్థలను మేనేజ్ చేస్తున్నారని తప్పుడు ప్రచారం చేశార న్నారు. మా నేత వ్యవస్థలను మేనేజ్ చేస్తే స్కిల్ కేసులో నేటికీ రిమాండ్ విధించి 25 రోజులైనా ఎందుకు జైల్లోనే ఉన్నారని అన్నారు. వైకాపా ప్రభుత్వం, సిఐడి స్కిల్‌కేసు క్వాష్ కాకూడదనే దురుద్దేశ్యంతో అబద్ధాలతో కోర్టులను అయోమయానికి గురిచేస్తున్నారని విమర్శించారు. మా అధినేతను 25 రోజులుగా అన్యాయంగా,అక్రమంగా జైలులో పెట్టటాన్ని సైతం జగన్‌రెడ్డి కోర్టును, న్యాయ వ్యవస్థను మేనేజ్ చేస్తున్నారని అనుకోవాలా?అనిఅన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఎటువంటి ఆధారాలు లేకపోయినా,సిఐడి అధికారులు ఈ కేసును ఏదో ఒకరకంగా లాగి చంద్రబాబును ఎక్కువరోజులు జైల్లోనే ఉంచాలని దుర్మారపు ఆలోచన చేస్తున్నారని అన్నారు. రాజ్యాంగంపై, న్యాయవ్యవస్థపై అపారమైన నమ్మకం ఉన్న పార్టీ టిడిపి అనిఅన్నారు. జగన్‌రెడ్డి ఆడమన్నట్టు ఆడుతున్న అధికారులు రేపు చట్టంముందు దోషులుగానిలబడతారనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.



## రైతునేస్తం పురస్కారానికి బంగారు ఝాన్సీ ఎంపిక

### విజయవాడలో ప్రదానం చేయనున్న పూర్వ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు

**విశాఖపట్నం- ప్రభాతవార్త:** ప్రతిష్టాత్మకమైన పద్మశ్రీ డాక్టర్ ఐ.వి.సుబ్బారావు రైతునేస్తం పురస్కారానికి యువకర్షక నేస్తం ఝాన్సీ బంగారు ఎంపికయ్యారు. రైతునేస్తం ఎడిటర్ యడ్లపల్లి వెంకటేశ్వరావు ఈ విషయాన్ని ప్రకటించారు. అక్టోబర్ 14వ తేదీన స్వర్ణభారత్ ట్రస్ట్, ఆత్కూరు, గన్నవరం, కృష్ణాజిల్లాలో ఈ పురస్కారాన్ని భారత పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు చేతుల మీదుగా బంగారు ఝాన్సీ రాణి అందుకోనున్నారు. రైతు విభాగంలో 15మంది, శాస్త్రవేత్తల విభాగంలో 14 మంది విస్తరణ విభాగంలో 15 మందిని పురస్కార గ్రహీతలుగా రైతునేస్తం వారు ప్రకటించారు. గత ఎనిమిదేళ్లుగా నగరానికి చెందిన పలువురు ప్రముఖులందరూ మిద్దె తోటను సందర్శించి ప్రశంసించారు. అలాగే పలు పత్రికలు, జాతీయ, అంతర్జాతీయ న్యూస్ ఛానెల్స్‌లో కథనాలు కూడా వచ్చాయి. దీంతో అనేక మంది అమె నిర్వహిస్తున్న మిద్దె తోటను సందర్శించి ప్రోత్సహిస్తున్నారు. సేంద్రియ విధానంలో పండించే కూరగాయలు, పండ్లు ఆకుకూరలు, పువ్వులను చుట్టపక్కల వారికి అందరికీ అందించడంతో పాటు మిద్దె తోట పెంపకంపై శిక్షణ ఇస్తూ మరోవైపు పర్యావరణానికి అవసరమైన పచ్చని చెట్లు పెంచుతూ వృక్షో రక్షతి రక్షితః అనే నినాదాన్ని అందరికి తెలియజేస్తున్నారామె. ఈ తరుణంలో బంగారు ఝాన్సీకి రైతునేస్తం పురస్కారం ప్రకటించడం పట్ల పలువురు ఆమెకు అభినందనలు తెలిపారు.

# చంద్రబాబు ఉదయించే సూర్యుడిలా తిరిగి వస్తారు

### మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు వెల్లడి



మంగళవారం విశాఖలో చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా రిలే నిరాహారదీక్ష చేస్తున్న గంటా శ్రీనివాసరావు తదితరులు

**విశాఖపట్నం, అక్టోబర్ 3, ప్రభాతవార్త:** జాతీయ తెలగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు నిరసనగా మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు మంగళవారం విశాఖ ఉత్తర నియోజకవర్గం 42వ వార్డులో రైల్వే న్యూకాలనీ వినాయకుని గుడి వద్ద ఆ వార్డుసీనియర్ నాయకులు, కార్పొరేటర్ అభ్యర్థి జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అక్కిరెడ్డి జగదీష్ వార్డు ప్రెసిడెంట్ కన్నం వెంకటరమణరావు సెక్రటరీ ముక్కి రామకృష్ణల అధ్యక్షతన రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా గత కొద్దిరోజులుగా నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నది. దీనిలో భాగంగా మంగళవారం 42వ వార్డులో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్న అందరికీ ధన్యవాదాలు తెలిపారు. అక్రమంగా పెట్టిన కేసులు చేసు_న్న అరెస్టులు పెడుతున్న ఇబ్బందులు ప్రజలందరికీ తెలిసినవేనని ఎక్కడా అవినీతి అక్రమాలు చేయని చంద్రబాబునాయుడు పై జగన్ తాను అవినీతికి పాల్పడి 16నెలలు జైలు శిక్షఅనుభవించి బయటకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి అయ్యి కేవలం రాజకీయ కక్షతో దురద్దేశంతో చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు పెట్టి అన్యాయంగా జైలు పాలు చేశారని తప్ప ఇందులో ఎటువంటి ఈ కేసులో స్కిల్ డెవలప్మెంట్ కేసులు ఎటువంటి విషయం లేదు అన్నారు. సూర్యుడికి అప్పుడప్పుడు మేఘాలు కప్పి కనుమరుగైనట్లు చంద్రబాబు నాయుడుకి కూడా ఈ అక్రమ కేసుల వలన ఇప్పుడు తాత్కాలికంగా ఇబ్బంది పడొచ్చు గానీ మళ్లీ ఉదయించే సూర్యుడిలా చంద్రబాబునాయుడు తిరిగి వస్తారని మళ్లీ ముఖ్యమంత్రి అయి తీరుతారని అన్నారు. అనంతరం చంద్రబాబునాయుడు కి మద్దతుగా సంతకాలు చేశారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిశీలకులు రాజా రమేష్, నియోజకవర్గం ఇన్చార్జ్ బాబు జనసేన నాయకులు పాల్గొని మాట్లాడారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గం మహిళా ప్రెసిడెంట్ తోట శ్రీదేవి పార్లమెంటరీ పార్టీ వాణిజ్య విభాగం కార్యదర్శి దువ్వి కాళీప్రసాద్ ఎన్టీఆర్ సేవా సంఘం సభ్యులు శ్రీకృష్ణ ఎమ్ ఎల్ ఎన్ రావు, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కుట్టా కార్తీక్, జిల్లా పార్లమెంటరీ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ పార్టీ అదికార ప్రతినిధి సనపల వరప్రసాద్, జిల్లా పార్లమెంటరీ పార్టీ కార్యదర్శులు బొడ్డేపల్లి లలిత, జాన్, మాజీ కార్పొరేటర్ పొలిమరశెట్టి శ్రీనివాసరవు నియోజకవర్గం బీసీ సెల్ ప్రెసిడెంట్ కోలా రామారావు, 14వ వార్డు ప్రసిడెంట్ గొంప ధర్మారావు, 24వ వార్డు ఐటీడీపీ గంటా శ్రీను, 26వ వార్డు ప్రెసిడెంట్ ముక్కా కిషోర్, 43వ వార్డు కాళ్ళ శ్రీనివాస్, 44వ వార్డు ప్రెసిడెంట్ కాళ్ళ గౌరీ శంకర్‌నాయుడు, మహిళా అధ్యక్షురాలు మల్ల లక్ష్మీ, సతీష్, 45వ వార్డు ప్రెసిడెంట్ భరణికాన రాజు, 46వ వార్డు ప్రెసిడెంట్ పుక్కల్ల పైడికొండ జోష్ యాదవ్, 47వ వార్డు ప్రెసిడెంట్ చెంగల శ్రీనను, సెక్రటరీ సత్యనారాయణరాజు, ఏడుకొండలు, నూకరాజు, 48వ వార్డు ప్రెసిడెంట్ గొర్లెఅప్పారావు, 42వ వార్డు కార్యకర్తలు, మహిళలు నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## బాబుతో మేము...తిరుపతిలో న్యాయవాదుల రిలేదీక్షలు

**తిరుపతి, అక్టోబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నిరంకుశ పాలన సాగుతోందని, వైసిపి కుట్ర,కక్షతో టిడిపి అధినేత చంద్రబాబునాయుడుపై తప్పుడు కేసు పెట్టి జైలుకు పంపడం దారుణమని నిరసిస్తూ తిరుపతిలో న్యాయవాదులు రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. టిడిపికి చెందిన న్యాయవాదులు చేపట్టిన రిలేనిరాహారదీక్షకు టిడిపి నేతలు సంఘీభావం తెలిపారు. ఈ దీక్ష చంద్రబాబుకు న్యాయం జరిగే వరకు కొనసాగుతుందని న్యాయావాదులు తెలిపారు. జగన్ సర్కారు తీరు మార్చుకోవాలని, తప్పుడు కేసులతో ప్రతిపక్షాలను అణగదొక్కాలని చూడటం మంచిదికాదన్నారు.

# సుబ్రమణ్యం స్వామికి విశేషాభిషేకాలు:చెంగల్వరాయునికి సేవలు



తిరుగుడుమల్లాం సుబ్రమణ్యం స్వామి ఆలయానికి సారె అందిస్తున్న ఎఇఓ ధనపాల్

## తిరుగుడుమల్లం స్వామికి పట్టు వస్త్రాలు

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 3 ప్రభాతవార్త:** ఆధ్యాత్మిక నిలయంగా ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి చుట్టూపక్కల ఉన్న ఆలయాల్లో జరిగే ఉత్సవాలకు దేవస్థానం నుంచి సారె అందించే సత్ సంప్రదాయాన్ని ప్రస్తుత ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా అంజూరు తారక శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టిన తరువాత ప్రవేశ పెట్టారు.ఈ నేపథ్యంలో మంగళవారం తిరుపతి జిల్లా తిరుగుడుమల్లాంలో సుబ్రమణ్యం స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం కళ్యాణోత్సవం' సందర్భంగా పట్టు వస్త్రాలను అలయం నుంచి బహూకరించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ఎఇఓ ఏ.కే ధనపాల్,ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్,టెంపుల్ సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్,మునిరెడ్డి,హరిలు సారెను ఆలయం తరఫున తీసుకెళ్ళి సుబ్రమణ్యం స్వామి ఆలయ చైర్మెన్‌కు అందించారు.

**ఆధ్యాత్మిక చింతన వెల్లి విరిసిన వేళ** : శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అధ్యాత్మిక చింతన వెల్లి విరుస్తుంది.ధార్మిక దివ్యక్షేత్రంలో ప్రతి రోజూ ధార్మిక కార్యక్రమాలతో తులతూగుతుంది.స్థానిక భక్తులే కాకుండా దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కూడా ఆధ్యాత్మిక చింతతనలో తన్మ యత్వం పొందుతున్నారు.మంగళవారం శ్రీకాళహస్తీశ్వరాలం లో వెలసిన చెంగల్వరాయస్వామి,తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడాయి. ఇసుకేస్తే రాలనంత రద్దీ చోటు చేసుకుంది,స్వామి వారికి షోడశాభిషేకాలు నిర్వహించారు. పట్టణానికి ఓ వైపు దుర్గంబా కొండ మరో వైపు సుబ్రమణ్యం స్వామి ఆలయం కుమారస్వామి తిప్పగా వెలసి భక్తుల కొంగుబంగారంగా విరాలజిల్లుతుంది.మంగళవారం పట్టణంలోని సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి.ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం అలాగే శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం,శ్రీకాళహస్తీశ్వరాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి,ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలో విశేషాభిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా తేరువీధిలో వెలసినో షణ్ముఖ స్వామి' ఆలయంలో స్వామికి షోడశాభిషేకాలు నిర్వహిం చారు.వందలాది లీటర్లపాలు, పెరుగు,తేనే,విభూది, గంధం, కుంకుమ, పసుపు,సకల సుగంధ ద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు.చూపరులను ఇట్టు ఆకట్టుకునే రీతిలో అర్చకులు ప్రసాద్,మురళిలు తీర్చి దిద్దుతున్నారు.

**కుమారస్వామి ఆలయాలకు పోటెత్తున్న భక్తులు:** శ్రీకాళహస్తి పట్టణంలోనూ, ఆలయంలో పలు సుబ్రమణ్యం స్వామి ఆలయాలున్నాయి. అయితే తేరువీధిలో ఆలయప్రధానార్చకులు స్వర్గీయ బాబు గురుకుల్స్‌కు చెందిన ఆలయం షణ్ముఖ స్వామి ఆలయం. ఇక్కడ సుబ్రమణ్యం స్వామి ఆరుముఖాలతో వెలసి దర్శనమిస్తున్నారు.ఈ ఆలయం పట్టణ నడిబొడ్డులో ఉండటంతో ఇక్కడకు పట్టణ నలు మూలల నుంచి భక్తులు తండోపతండాలుగా కదలి వసు_న్నారు. భక్తులు ప్రతి ఒక్కరు పాలను, పెరుగును అందిస్తున్నారు. వాటితో అభిషేకాలు నిర్వహిస్తున్నారు.ఇక ఇక్కడ స్వాములు నిర్వహిస్తున్న అలంకారాలు ఇట్టే ఆకట్టుకుంటున్నాయి.ఇక భక్తులు వచ్చిన వారికి దాన ధర్మాలు చేస్తున్నారు. ఇక్కడ వెలసిన వినాయకుడు మహిమాన్వితుడని చెబుతారు. ఉదయం సూర్యోదయం నుంచి రాత్రి 9గంటల వరకు ఈ ఆలయంలో విశేష పూజలు, అలంకారాలు నిర్వహిస్తున్నారు.కాగా ఆలయంలోని రంగుల గోపురం పక్కనే వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ముఖ్యంగా ఇక్కడి ఆలయాల్లో కణితలు వచ్చిన వారు స్వామికి బెల్లం ముద్దలను నైవేద్యంగా పెట్టి పట్టణ నడిబొడ్డులోని నారద పుష్కరణిలో వేస్తున్నారు. కొన్ని వారాలకు వారికి నయం అవుతుందనే నమ్మకం ఉంది

## కొనసాగుతున్న భక్తుల రద్దీ

### ఆరురోజులు ఎస్ఎస్‌డి టోకెన్లు రద్దు

**తిరుమల, అక్టోబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన పెరటాసి మాసం...వరుసగా రానున్న శనివారం(పెరటాసి మూడవవారం),ఆదివారం తో భక్తుల రద్దీ తిరుమలకు పోటెత్తే అవకాశం ఉంది. ఈ కారణంగా తిరుమలకు వచ్చే సామాన్యభక్తులను దృష్టిలో ఉంచుకుని ఆఫ్‌లైన్‌లో తిరుపతిలో జారీచేసే ఉచిత సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లను టిటిడి రద్దుచేసింది. ఈనెల 6,7,8,13,14,15 తేదీలలో ఈ టోకెన్ల జారీని నిలుపుదలచేస్తున్నట్లు టిటిడి తెలిపింది. ఇదిలా ఉండగా ఇప్పటికే తిరుమలలో భక్తుల రద్దీ విపరీతంగా ఉంది. సామాన్యభక్తుల క్యూలైన్లు ఆలయం వెలుపలకు చేరాయి.

# టిటిడి విద్యుత్‌బస్సు చోరీ కేసులో నిందితుడు అరెస్టు

**తిరుమల, అక్టోబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో భక్తులను ఉచితంగా రవాణాచేసేందుకు టిటిడి విద్యుత్ ధర్మరథాలు(ఉచితబస్సు)లో పనిచేసే సిబ్బందితో నమ్మకంగా వ్యవహరిస్తూ ఉచిత బస్సులో తిరుగుతూ చివరకు ఆ విద్యుత్ ఉచిత బస్సునే నడుపుకెళ్ళిన నిందితుడిని తిరుమల పోలీసులు అరెస్టు చేశారు. దాదాపు వారం రోజుల వరకు మిస్టరీగా ఉన్న ఈ కేసులో నిందితుడు మహారాష్ట్ర నాందేడ్‌కు చెందినప్రస్తుతం హైద రాబాద్‌లో ఉంటున్న నిలావర్ విష్ణు(20)ను పట్టుకు న్నారు. విద్యుత్‌బస్సును తిరుమల నుండి గతనెల 24వతేదీ వేకువజామున తిరుమల టిటిడి గ్యారేజీ వద్ద నుండి చోరీ చేసుకెళ్ళాడు. విద్యుత్ ధర్మరథం బస్సుకు జిపిఎస్ విధానం ఉండటంతోబాటు విద్యుత్ లేకపోవడంతో తిరుపతి జిల్లా నాయుడుపేట సమీపంలో ఆగిపోయింది. ఈ బస్సును వదలిపెట్టి నిందితుడు పరారయ్యాడు. అప్పటికే టిటిడి అప్రమత్తమై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నాయుడుపేట వద్ద పోలీసులు బస్సును స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో నిందితుడు నిలావర్ విష్ణును మంగళవారం అరెస్టుచేసినట్లు తిరుమల క్రైమ్ అదనపు ఎస్‌పి విమలకుమారి తెలిపారు. నిందితుడు చిన్న వయస్సునుండే చిన్నచిన్న దొంగతనాలకు అలవాటు పడ్డాడని, 2015లో తల్లిని హత్యచేసి బెయిల్‌పై బయట తిరుగుతూ నేరాలకు పాల్పడుతున్నాడని తెలిపారు. ఈ నేపథ్యంలో తిరుమలకు వచ్చి ఉచిత బస్సులో తిరుగు తూ చివరకు విద్యుత్ ధర్మరథాన్ని చోరీచేసుకెళ్ళడంతో తిరుమల క్రైమ్ పోలీసులు, 1టౌన్ సిఐ పి.జగన్మోహన్‌రెడ్డి, క్రైమ్ సిఐ అమరనాథరెడ్డి చాకచక్యంగా నింది తుడుని పట్టు కోగలిగారని అదనపు ఎస్‌పి విమలకుమారి తెలిపారు.



వివరాలు వెల్లడిస్తున్న అదనపు ఎస్‌పి విమలకుమారి



## నరసాపురంలో దున్నపోతును ఊరేగించి నిరసన

**నరసాపురం అక్టోబర్ 3 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వాన్ని దున్నపోతుతో పోలుస ఈ ప్రభుత్వం దున్నపోతు మాదిరిగా పాలనవున్నదని ప్లకార్డులు తగిలించి ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జ్ పొత్తూరి రామరాజు, కొవ్వలి రామ్మోహనరావునాయుడు, వాతాడి ఉమామహేశ్వరరావు, జక్కం శ్రీమన్నారాయణ,కొల్లు పెద్దిరాజు, రేవు ప్రభుదాసు తదితరులు పాల్గొన్నారు. 23వ రోజు నిరవధిక రిలే నిరాహరదీక్ష సందర్భంగా పాల్గొన్నవారికి నిమ్మరసం ఇచ్చి విరమింప చేసారు.

## పేదలకు మెరుగైన వైద్యమే ప్రభుత్వధ్యేయం

**నరసాపురం రూరల్ అక్టోబర్ 3 ప్రభాతవార్త :** నరసాపురం రూరల్ మండలం, నవరసపురం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు సరైన వైద్యం అందించేందుకు మరిన్ని సదుపాయాలతో ఆరోగ్య పథకాన్ని విస్తృత పరిచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, జెడ్పీటిసి బొక్కా రాధాకృష్ణ, దొంగ మురళి, తిరుమాని జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



జగనన్న ఆరోగ్య సురక్షలో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ ప్రసాదరాజు

4-10Pg4 :Layout 1 1/1/02 6:29 AM Page 1



వార్త

విశ్వగమనాన్ని ఎదిరించగల శక్తి ఒక్క ప్రేమకు మాత్రమే ఉంది

-అరవింద

# వైద్యానికే దక్కని చికిత్స

జనారోగ్యమే జాతి మహాభాగ్యం. ఆ ఆశయం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని దేశ ప్రజలందరికి వైద్య సేవలు అందుబాట్లోకి తెస్తామని పాలకులు గత ఏడున్నర దశాబ్దాలకు పైగా చెబుతున్నా, లక్షలాదికోట్ల రూపాయలు వెచ్చిస్తున్నా ఆశించిన ఫలితాలు చేకూరడం లేదు. దేశానికి పట్టుకొమ్మలైన గ్రామసీమల్లో ఆరోగ్య వ్యవస్థ పరిస్థితి ఆందోళనకరంగా ఉందని చెప్పవచ్చు. ఇన్నేళ్ల తరువాత కూడా భారత్‌లో దాదాపు నలభైఏడు కోట్ల మందికి పైగా అత్యవసర మందులు అందుబాట్లో లేవని అనేక సర్వేలు వెల్లడిస్తున్నాయి. అన్నిటికంటే ముఖ్యంగా దేశంలో దిగువ మధ్యతరగతి ప్రజలు పెట్టే ఖర్చులు దాదాపు డెబ్బై శాతానికి పైగా మందుల కొనుగోళ్లకే ఖర్చవుతున్నాయి. మందుల్లో నాసికరం, నకిలీవి కూడా జనారోగ్యాన్ని పతనపు అంచుకు తీసుకుపోతున్నాయి. దేశవ్యాప్తంగా దాదాపు ఇరవైఐదువేలకు పైగా మందులు నమోదై వుంటే అంతకు రెట్టింపుస్థాయిలో మందులు విచ్చలవిడిగా సరఫరా అవుతున్నాయి. భారత్‌లో నకిలీ, నాసికరంమందుల వ్యాపారం యేటా పదిహేను వేల కోట్ల రూపాయలకు పైగా ఉండొచ్చని అంచనా. ప్రజారోగ్యాన్ని గుల్ల చేస్తున్న ఈ నకిలీ మందులు మార్కెట్‌లోకి ఒక వ్యూహం ప్రకారం ప్రవేశపెడుతున్నారు. పాలకులు తీసుకుంటున్న చర్యలేవీ వీటిని నిరోధించలేకపోతున్నాయి. ఈ నకిలీ వ్యాపారం ఇప్పటికిప్పుడు మొదలుకాకపోయినా ఏనాటినుంచో వున్నా రాను రాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. మందుల్లో ప్రామాణికత దెబ్బతినడం వల్ల జరుగుతున్న అనర్థాలు అన్నీ ఇన్నీ కావు. గతంలో ఒకసారి ముంబైలోని ఒక హాస్పిటల్‌లో 'మానిటాల్' అనే మెదడు వ్యాపుకు వాడే మందులో కల్తీజరగడంతో ఏకంగా పధ్నాలుగు మంది మరణించారు. అప్పుడు పెద్దఎత్తున నిరసనలు,ఆందోళనలు పెల్లుబికాయి. ఆనాటి పాలకులు జస్టిస్ లెంటిన్ కమిషన్‌ను నియమించింది. మంత్రిత్వ స్థాయి నుండి మొదలు దిగువస్థాయివరకు ఆరోగ్యఔషధ విభాగాల్లోని లొసుగులను, వైఫల్యాలను, అవినీతిని ఎత్తి చూపుతూ లెంటిన్ తననివేదికలో స్పష్టంగా పేర్కొన్నారు. ఆ నివేదికలోని ప్రతిపాదనలను, సిఫారసులను ప్రభుత్వం పట్టించుకోలేదనే చెప్పవచ్చు. ఈ నకిలీ మందుల వల్ల కలిగేదుష్ప్రభావాలు అటుంచి జబ్బు తగ్గకపోతే వైద్యుడి వైఫల్యమా? ఉపయోగించిన మందులు కారణమా? అర్థంకాక మళ్లీమళ్లీ పరీక్షలమీద పరీక్షలు చేయిస్తూ ఇతర మందులతో రోగులపై ప్రయోగాలు చేస్తున్నారు. దీంతో రోగిఆరోగ్యంతో పాటు ఆర్థికంగా కూడా తీవ్ర భారం పడుతున్నది. అసలు వైద్య ఆరోగ్య విషయంలో ఒక నిర్దిష్టమైన విధానం, ప్రణాళిక లేకపోవడం వల్లనే ఈపరిస్థితులు దాపురిస్తున్నాయి. పాలకపెద్దలకు ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రజారోగ్య విషయంలో సవతితల్లి ప్రేమ చూపెడుతున్నదనే విమర్శలు ఏనాటి నుంచో వున్నాయి. మాటలు ఎంత గొప్పగా చెబుతున్నా నిధులు కేటాయింపుల విషయంలో మాత్రం న్యాయం చేయలేక పోతున్నది. భారత్‌లో ఆరోగ్యసంరక్షణపై ప్రభుత్వవ్యయం స్థూల దేశీయోత్పత్తిలో(జిడిపి)కేవలం 1.3శాతమే. గ్రామాల్లో 14.1శాతం, పట్టణాల్లో 19.1శాతం ప్రజలకు మాత్రమే ఏదో ఒక ఆరోగ్య బీమా సదుపాయం వుందని జాతీయ సర్వే కార్యాలయం ఇటీవల ప్రకటించింది. ఇప్పటికీ ఆ సర్వే చెప్పిన లెక్కల ప్రకారం ప్రజలు తమ వైద్య ఖర్చులను దాదాపు అరవై మూడు శాతాన్ని సొంతంగానే భరిస్తున్నారు. అదే జపాన్‌లో 12.75 శాతం, న్యూజిలాండ్‌లో 12.91 శాతం, ఆస్ట్రేలియాలో 17.72 శాతం, అమెరికాలో అయితే కేవలం 10.1 శాతమేనని గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. లండన్‌కు చెందిన బ్లూమ్‌బర్గ్ రూపొందించిన ప్రపంచ ఆరోగ్య సూచి 2019 ప్రకారం కొన్ని ఆగ్నేయాసియా దేశాలు భారత్ కంటే ఎంతో మెరుగ్గా ఉన్నాయి. 169 దేశాలలో భారత్ 120వ స్థానంలో ఉండగా శ్రీలంక66, బంగ్లాదేశ్91, నేపాల్ 110స్థానాల్లో ఉన్నాయి. ప్రపంచ వ్యాధుల భారం (గ్లోబుల్ డిసీజ్ బర్డన్) అధ్యయన నివేదికలో వెల్లడించిన విషయాలు ఆందోళన కలిగిస్తున్నాయి. అంతెందుకు, మొన్న కరోనా రక్కసి విజృంభణతరుణంలో భారత్ ఆరోగ్యవ్యవస్థ ఎంత అస్తవ్యస్తంగా లోపభూయిష్టంగా బలహీనంగా ఉందో బయటపడింది. అవసరం మేరకు మందులు, డాక్టర్ల సంగతి అటుంచీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కూడా లేదనే విషయం కూడా వెలుగుచూసింది.. కనీసం రోగులకు వెంటిలేటర్లు, మాస్కులు లాంటి అత్యవసరాలు కూడా తీర్చలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. చివరకు సకాలంలో వెంటిలేటర్ల సౌకర్యం లేక ప్రాణవాయువు అందకప్రాణాలు కోల్పోయిన వారెందరో ఉన్నారు. అప్పుడే కాదు నేటికి కూడా దారిద్ర్యదిగువన వున్న కోట్లాది మంది బడుగువర్గాలు కుటుంబాలకు సరైన వైద్యం అందుబాట్లో లేదనే చెప్పవచ్చు. ముఖ్యంగా గ్రామాల్లో పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. వచ్చీ రాని వైద్యంతో డాక్టర్లుగా చలామణి అవుతున్న కొందరు తోచిన మందులు ఇచ్చి ప్రజల ఆరోగ్యానికి హాని కలిగిస్తున్నారు. అర్హతలేని ఇలాంటి వైద్యులు చేసే చికిత్స ల్లో కొందరి ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. మరొక పక్క ఊహించనివిధంగా రకరకాల వ్యాధులు విజృంభిస్తు న్నాయి. ప్రస్తుత సీజన్ డెంగ్యూ, చికెన్‌గున్యా, సైన్‌ఫ్లూ తదితర విషజ్వరాలు ప్రజారోగ్యంపై దాడిచేస్తూనే ఉన్నాయి. ఇంకొకపక్క కేన్సర్, గుండె జబ్బులు, ఉదరకోశవ్యాధు ల్లాంటివి విజృంభణ కొనసాగుతూనే ఉంది. భవిష్యత్‌లో ప్రజారోగ్యంలో అత్యంత క్లిష్ట పరిస్థితులు ఏర్పడబోతు న్నట్లు వైద్యరంగ నిపుణులే అభిప్రాయపడుతున్నారు. పాలకులు వాస్తవ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని గతానుభవాలతోనైనా పాఠాలు నేర్చుకొని ప్రజారోగ్యం ఎదుర్కోబోతున్న సవాళ్లకు అనుగుణంగా సమాయత్తం కావాల్సిన తరుణమిది.



ఆత్మీయులకు దూరంగా ఉండటం మరణంకన్నా బాధాకరం.

విలియం కూపర్



బంగారం వల్లనే సోదరుల మధ్య అసహనం, కుటుంబాలలో వివాదాలు, స్నేహితుల మధ్య వేర్పాట్లు, దేశాల మధ్య యుద్ధాలు కలుగుతాయి.

అబ్రహాం లింకన్

## ప్రజావాక్కు



### వికలాంగుల విన్నపం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పథకంలో రాష్ట్రంలోని 119 నియోజక వర్గాలలో ప్రతి నియోజకవర్గానికి 3వేల ఇండ్లను మంజూరు చేస్తుంది. అందులో 5 శాతం వికలాంగులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకున్న ప్రతి నియోజకవర్గంలో 150గృహలక్ష్మి వికలాంగుల దరఖాస్తు దారులు తప్పకుండా ఉండేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. వికలాంగుల కుటుంబాలకు సదరం సర్టిఫికెట్ కలిగిన ప్రతి వికలాంగుల కుటుంబాలకు గృహలక్ష్మి దరఖాస్తులు పరిశీలించాలి. నిబంధనలు సవరించి వికలాంగులైన మహిళలతో పాటు పురుషులకు కూడా వికలాంగులకు న్యాయం చేయాలి. వికలాంగులకు సొంత ఇంటి కల నెరవేర్చాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవ శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారికి మనవి.

- డాక్టర్. ఈదునూరి వెంకటేశ్వర్లు

### మార్కెట్ కమిటీలు

తెలంగాణ రాష్ట్రంలో కొన్ని సంవత్సరాలుగా వ్యవసాయ మార్కెట్ కమిటీలకు పాలకవర్గం ఎన్నికల్లో కొన్ని సంవత్సరాలుగా జాప్యం జరుగుతుంది. దీనివల్ల అభివృద్ధి కుంటుపడుతుంది. నిర్వహణ కష్టమవుతుంది. కావున వ్యవసాయ శాఖ ఖాళీగా ఉన్న మార్కెట్ కమిటీలను నియమించాలి. విద్యావంతులకు అవకాశం ఇవ్వాలి.

- రాపాక రవీందర్ జనగాం

### చిత్రపటాలు అందచేయాలి

స్వాతంత్ర్య సమరయోధులు, రాజ్యాంగ నిర్మాతలు, దేశ నాయకులు, గొప్ప కవులు, శాస్త్రవేత్తల చిత్రపటాలను రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు సమగ్ర శిక్ష ద్వారా సరఫరా చేయాలి. పాఠశాలల్లో వివిధ కార్యక్రమాల నిర్వహణకు చిత్రపటాలు ఎంతగానో ఉపయోగపడతాయి. కొన్ని ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణ సందర్భంలో చిత్రపటాలు పాఠశాలల్లో అందుబాటులో లేక ప్రధానోపాధ్యాయులు ఇబ్బంది పడుతున్నారు. గాంధీజీ, అంబేద్కర్, సర్వేపల్లిరాధాకృష్ణన్, శ్రీనివాస రామానుజన్ మొదలైన వారి చిత్రపటాలను ప్రతి తరగతి గదిలో వేలాడదీయాలి. వారి ఫోటోలను విద్యార్థులు ప్రతి రోజు చూస్తూ ఉండడం ద్వారా ఎంతో స్ఫూర్తి పొందు తారు. నేడు పాఠశాలలను అన్ని సౌకర్యాలతో ఎంతో అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వం దేశ నాయకుల చిత్రపటాలు కూడా అందచేస్తే బాగుంటుంది.

- చల్లా చంద్రశేఖర్ రెడ్డి, నెల్లూరు జిల్లా

### గణేష మండపాలు తొలగించాలి

రాష్ట్రంలో, గ్రేటర్ హైదరాబాద్ మహానగరంలో గణేష్ నిమజ్జనం గురువారం పూర్తయింది. నవరాత్రులు పూజలు చేసి నిమజ్జనం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అయితే గణనాథుల కోసం వివిధ ఆకృతుల్లో మండపాలను రాష్ట్రంలో, జిహెచ్ఎంసిలో ఏర్పాటు చేశారు. ముఖ్యంగా హైదరాబాద్‌లో వీధి వీధికి, గల్లిగల్లికి పెట్టిన మండపాల తొలగింపు ఇంకా మొదలుపెట్టలేదు. దాంతో ఆయా వీధుల్లో స్థానిక ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, వీధుల్లో తిరిగేకార్లు, ద్విచక్ర వాహనదారులు చుట్టూర తిరగాల్సి వస్తోంది. దాంతో దూరభారం పెరుగుతోంది. ఇలాంటివి దృష్టిలో పెట్టుకొని వాటిని వీలైనంత త్వరలో తొలగిస్తే బాగుంటుంది. అదేవిధంగా విద్యుత్ సరఫరా తీగల తొలిగింపును చేపట్టాలి. ఈ విషయంలో సంబంధిత విద్యుత్ శాఖ అధికారుల సాయం తీసుకుని డిస్ కనెక్షన్ చర్యలు చేపట్టాలి.

-తలారి గణేష్ యాదాద్రి జిల్లా

### ప్రకృతిని కాపాడుకుందాం

ఇటీవల లిబియాలో వరదల కారణంగా రెండు డ్యాములు ధ్వంసం కావడంతో వేలాది మంది వరదలో కొట్టుకునిపోయారు. ఇప్పటికీ 20వేల మంది ప్రజల జాడ తెలియడం లేదు. వేకువ జామున 3గంటల సమయంలో ఇండ్లలోకి ఒక్కసారిగా వరద నీరు రావడంతో నిద్రలోనే అనేకులు కొట్టుకునిపోయారు. ఇండ్లలో వరదవల్ల బురదలు వచ్చి చేరుకుంది. దీంతో ప్రజల ఇబ్బందులు వర్ణనాతీతం.మొరాకో దేశంలో భూకంపం వల్ల అనేకులు మరణించారు. వేలాదిమంది నిరాశ్రయులైయ్యారు. ఇదంతా ప్రకృతిమనపై చూపిస్తున్న వికృతంగా చెప్పవచ్చు. మనం ప్రకృతిని కాపాడితే అది మనల్ని కాపాడుతుంది. అయితే స్వార్థపరులుచెట్లను నరకడం, పరిశ్రమలుపెరగడం, ప్లాస్టిక్ వినియోగం పెరగడంవల్ల వాతావరణకాలుష్యం పెరుగుతున్నది. దీంతో పంచభూతాలు తమఅదుపుతప్పి, ప్రళయాన్ని సృష్టిస్తున్నాయి.

- ఎ.శోభారాణి, ఉప్పల్

### ప్రజాసమస్యల్ని పట్టించుకోండి..

తెలుగురాష్ట్రాల్లో రాజకీయాలు రోజుకో కొత్తమలుపులు తిరుగుతున్నాయి. ప్రేత్యకంగా ఆంధ్రప్రదేశ్‌లో మాజీముఖ్యమంత్రి అరెస్టుతో అక్కడి రాజకీయాలు మరింతగా వేడెక్కాయి. నిత్యం అధికారపార్టీలు, ప్రతిపక్షాలు విమర్శలు, ప్రతివిమర్శలతోనే అమూల్యమైన సమయాన్ని వృధా చేస్తున్నారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశాలు జరిగాయి. ఇందులో ప్రజల సమస్యలకు గురించి కాకుండా, ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడంతోనే ఉన్న సమయాన్ని వృధా చేశారు.

- పప్పి, నంద్యాల

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# కలవరపెడుతోన్న విద్యార్థుల ఆత్మహత్యలు!

విద్యార్థులు ఎదుర్కొనే వివిధసమస్యలకు వారు చేస్తోన్న చెడు స్నేహాలు కారణంకావచ్చు. అలానే కొంత మంది మంచి స్నేహితుల వలన ఆందోళన, ఒత్తిడి, నిస్పృహల నుండి ఉపశమనం లభించినా, స్నేహితుల విషయంలో జాగ్రత్త అవసరం. కుటుంబపరంగా, వారు చదువుకునే సంస్థలలో విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై శిక్షణా కార్యక్రమాలు ఉండాలి. వారు వారి ప్రయోజనాలతో పాటు వారి స్నేహితుల ప్రయోజనాల కోసం పాటుపడేలా చెప్పాలి. ఆధ్యాత్మిక భావాలు, యోగా, మెడిటేషన్ లాంటి వాటిపై అవగాహన కల్పించాలి. వ్యక్తిత్వ వికాసానికి సమగ్ర విధానాన్ని ప్రతిబింబించాలి. క్రీడలలో పాల్గొనేలా ప్రోత్సహించాలి. సామాజిక, ఆర్థిక సమస్యలపై అవగాహన కల్పించాలి. సైబర్ సెక్యూరిటీపై కచ్చితంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పర్యవేక్షణ ఉండాలి. సోషల్ మీడియా అవసరం మేరకు మాత్రమే ఉపయోగించాలి. మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలు, ఆల్కహాల్‌పై అవగాహన కల్పించాలి. సమాజంలో సాటివారిపై ప్రేమ, దయ లాంటి సంబంధాలను పెంపొందించేలా చెప్పాలి.

నూతలపాటి రవికాంత్

విద్యార్థులు తమ దైనందిన జీవితంలో ఎదురయ్యే అనేక సమస్యలను ఎదుర్కోవడానికి వారికి సరైన మార్గదర్శకత్వం, సలహాలు కచ్చితంగా అవసరం.భారతదేశంలో 25 సంవత్సరాలకంటే తక్కువ వయస్సు ఉన్నవారు మొత్తం జనాభాలో 53.7 శాతం ఉన్నారు. అయితే ఇటీవల చాలా ఆందోళన కలిగించే విషయం దేశవ్యాప్తంగా విద్యార్థుల ఆత్మహత్యలు. ఈ ఏడాది 2023లో గడిచిన ఏడు నెలల్లో కేంద్ర ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థులు 20 మంది ఆత్మహత్య చేసుకుని మరణించారని ప్రభుత్వం పేర్కొన్నది. ప్రభుత్వం దృష్టిలో ఇంకా నమోదు కాని మరణాలు ఎన్ని ఉన్నాయో ఆందోళన కలిగిస్తోన్న విషయం. ఎన్.సి.ఆర్.బి., ఎ.డి.ఎస్.ఐ. నివేదిక ప్రకారం భారతదేశంలో 1997 నుండి 2021 వరకు సుమారు 64,114 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారని, వీళ్లం దరూ 30 సంవత్సరాలలోపు వాళ్లేనని తెలియజేస్తోంది. కేవలం 2021 సంవత్సరంలోనే దేశంలో 13,089 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవటం బాధాకరం. అంటే ప్రతిరోజూ 35 మందికి పైగా మరణించారని అర్థం. ఇందులో ప్రాథమిక స్థాయి 15.8శాతం, మధ్య స్థాయి 19.1శాతం, సెకండరీ స్థాయి 24.0శాతం, హయ్యర్ సెకండరీ స్థాయి 16.2శాతం, డిప్లొమా 1.2శాతం, గ్రాడ్యుయేట్ 4.6శాతం, ప్రొఫెషనల్ 0.3శాతం, నిరక్షరాస్యులు 11.0శాతం, అక్షరాస్యత/నిరక్షరాస్యత ధృవీకరించని వాళ్లు 7.8శాతంగా వున్నారు. ఎక్కువగా మహారాష్ట్రలో(1834), మధ్యప్రదేశ్‌లో(1308), తమిళనాడులో(1246), కర్ణాటకలో(855), ఒడిశా(834) రాష్ట్రాల్లో ప్రాణ నష్టం అధికంగా వున్నది. ఈ ఆత్మహత్యలకు ప్రధాన కారణాలు శృంగార సంబంధాలు, ప్రేమ వైఫల్యాలు, చదువుకు మధ్యలో అంతరాయం, పరీక్షల్లో ఫెయిల్ కావడం. కార్పొరేట్ చదువుఒత్తిడి, ఒంటరితనం, మానసిక ఒత్తిడి, ఆరోగ్య సమస్యలు, ప్రాణ స్నేహితుల మరణం, సైబర్ బెదిరింపులు, నేరాలు, కుటుంబ సభ్యుల సరైన మద్దతు లేకపోవడం, చెడు స్నేహాలు, డ్రగ్స్, ఆల్కహాల్, ఆర్థిక సమస్యలు వంటివి అనేక కారణాలు వున్నాయి. ఈ విచారకరమైన పరిస్థితులకు దారి తీసిన ముఖ్య కారణం వీరిక సరైన సమయంలో 'కౌన్సెలింగ్', 'మార్గదర్శకత్వం' లేకపోవడమే.విద్యార్థులకు వారి దైనందిన జీవితంలో చాలా సమస్యలు ఎదురవుతుంటాయి. ఆ సమస్యలను ఎదుర్కోవటానికి వారికి మార్గదర్శకత్వం, కౌన్సెలింగ్ చాలా అవసరం. ఎందుకంటే ఆ సమస్యలని వాళ్లు ఒంటరిగా ఎదుర్కోవడం కొన్ని సార్లు కష్టం. అందుకే సరైన మార్గదర్శకత్వం, కౌన్సెలింగ్ తప్పనిసరిగా మొదట వారి కుటుంబాల నుండి ప్రారంభమవ్వాలి. అంతేకాకుండా కుటుంబ(పిల్లల) ఆ విద్యార్థుల మానసిక ఆరోగ్య సమస్యలను పరిష్కరించడంలో ప్రముఖ పాత్ర పోషించాలి. వారిని ఇబ్బంది పెడుతున్న సమస్యలను పరిష్కరించడానికి వారికి ప్రోత్సాహకరమైన వాతావరణాన్ని ఆ కుటుంబం విద్యార్థులకు అందించాలి. కానీ ఈ ఆధునిక జీవితం(హైటెక్ టెక్నాలజీ) సృష్టించిన ఒత్తిడి కారణంగా విద్యార్థులకు వారి కుటుంబాల నుండి కౌన్సెలింగ్ పొందడం చాలా కష్టంగా ఉన్నది. అంతేకాకుండా వారి తల్లిదండ్రులు కూడా వారి సామాజిక, కుటుంబ బంధంపై ఒత్తిడి, ఆందోళనకు గురవుతున్నారు. అసలు ఒక విధంగా చూస్తే విద్యార్థుల ఆత్మహత్యలకు వాళ్ల కుటుంబమే ప్రధాన కారణమని తెలుస్తుంది. అటువంటి సందర్భాలలో మంచి స్నేహితులు, విద్యా సంస్థలు తప్పనిసరిగా ఆ ఖాళీని పూరించాలి. విద్యార్థులకు అవసరమైన మానసిక సహాయం అందించాలి. విద్యార్థులు ఎదుర్కొనే వివిధసమస్యలకు వారు చేస్తోన్న చెడు స్నేహాలు కారణంకావచ్చు. అలానే కొంత మంది మంచి స్నేహితుల వలన ఆందోళన, ఒత్తిడి, నిస్పృహల నుండి ఉపశమనం లభించినా, స్నేహితుల విషయంలో జాగ్రత్త అవసరం. కుటుంబపరంగా, వారు చదువుకునే సంస్థలలో విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై శిక్షణా కార్యక్రమాలు ఉండాలి. వారు వారి ప్రయోజనాలతో పాటు వారి స్నేహితుల ప్రయోజనాల కోసం పాటుపడేలా చెప్పాలి. ఆధ్యాత్మిక భావాలు, యోగా, మెడిటేషన్ లాంటి వాటిపై అవగాహన కల్పించాలి. వ్యక్తిత్వ వికాసానికి సమగ్ర విధానాన్ని ప్రతిబింబించాలి. క్రీడలలో పాల్గొనేలా ప్రోత్సహించాలి. సామాజిక, ఆర్థిక సమస్యలపై అవగాహన కల్పించాలి. సైబర్ సెక్యూరిటీపై కచ్చితంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పర్యవేక్షణ ఉండాలి. సోషల్ మీడియా అవసరం మేరకు మాత్రమే ఉపయోగించాలి. మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలు, ఆల్కహాల్‌పై అవగాహన కల్పించాలి. సమాజంలో సాటివారిపై ప్రేమ, దయ లాంటి సంబంధాలను పెంపొందించేలా చెప్పాలి. అన్నిటికన్నా కుటుంబసభ్యుల పర్యవేక్షణ అన్ని విషయాలలో శ్రద్ధ వహించాలి. తద్వారా విద్యార్థుల ఆత్మహత్యలను అరికట్టవచ్చు. ఈ ఆత్మహత్యల నివారణకు అన్ని పాఠశాలలు/సంస్థలు వారి విద్యార్థుల మానసిక ఆరోగ్య సవాళ్ల గురించి ప్రతిరోజు వాళ్లకి ఒక పీరియడ్ 30 నిమిషాలు మానసిక ఆరోగ్య సలహాదారునితో విద్యార్థుల మానసిక క్షేమాన్ని బలపరచటానికి కౌన్సెలింగ్ ఇవ్వాలి. 45 నిమిషాలు క్రీడలకు ప్రోత్సహించాలి. కానీ చాలా పాఠశాలల్లో/సంస్థలలో ఎలాంటి కౌన్సెలింగ్ సర్వీస్, క్రీడలకు అవకాశం లేదు. కనీసం మానసిక ఆరోగ్య నిపుణులు పని చేసే సంస్థలతోనైనా దేశంలోని ప్రతి పాఠశాలలోని ఉపాధ్యాయులకు శిక్షణ ఇప్పించి, తద్వారా వారు తమ విద్యార్థులకు సలహాదారులుగా పని చేసేలా అయినా చేయాలి. ఈ విధానం ప్రభుత్వ ఉపాధ్యాయులతో చేయించవచ్చు. కానీ ప్రైవేట్ సంస్థలలో పని చేస్తున్న ఉపాధ్యాయులు తక్కువ వేతనంతో ఉన్నారు. మరలా మానసిక ఆరోగ్య సలహాదారులుగా వ్యవహరించడం వల్ల వారికి అదనపు ఒత్తిడి చాలా ఎక్కువ కావచ్చు. కానీ ఇలాంటి ఆచరణల వలన విద్యార్థులలో మానసిక ఉల్లాసాన్ని నింపవచ్చు. ఈ విచారకరమైన పరిస్థితి మారాలని, ఈ ఆత్మహత్యలను నిరోధించడానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ 2003వ సంవత్సరంలో ఐ.ఎ.ఎస్.పి.(ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఫర్ సూసైడ్ ప్రివెన్షన్) ఏర్పాటు చేసి ప్రపంచ ఆత్మహత్యల నిరోధక దినోత్సవంగా ప్రతి సంవత్సరం సెప్టెంబరు 10న, అక్టోబరు 10న ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా ఆయా ప్రభుత్వాలతో, ప్రజలతో కలిసి ఆత్మహత్యల నివారణకు అవగాహన కల్పిస్తూ ఆత్మహత్యకు ప్రత్యామ్నాయం వున్నదని ఆత్మవిశ్వాసం అనే వెలుగును నింపడమే లక్ష్యంగా ఈ సంస్థ పని చేస్తుంది. అంతేకాకుండా భారతప్రభుత్వం కూడా ఎంతో ప్రతిష్టాత్మకంగా మునుపెన్నడూ లేని విధంగా మెంటల్ హెల్త్ చట్టాన్ని 2017న పొందుపరిచి తద్వారా మానసికంగా బాధపడుతున్న వారికి మానసిక ఆరోగ్య సంరక్షణ సేవలను అందించేందుకు దోహదపడుతున్నారు. అంతేకాకుండా కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వశాఖ ద్వారా ఆందోళన,ఒత్తిడి, నిరాశ,ఆత్మహత్య ఆలోచనలు తదితర మానసిక సమస్యలు ఎదుర్కొంటున్న వ్యక్తులకు అండగా 'కిరణ్' అనే 24/7 పని చేసే హెల్ప్ లైన్ నంబర్ 1800-599-0019ను పొందుపరిచి అనేక సమస్యలకు పరిష్కారం చూపుతున్నారు. కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ చొరవతో ఆత్మ నిర్భర్ అభియాన్‌కింద 'మనోదర్పణ్' ప్రారంభించారు. దీని లక్ష్యం కోవిడ్ పరిణామాల తరువాత విద్యార్థులలో, కుటుంబసభ్యులలో, ఉపాధ్యాయులలో వారి మానసిక ఆరోగ్యం, శ్రేయస్సు కోసం మానసిక, సామాజిక సహాయాన్ని అందిస్తున్నారు. ఇంతేకాకుండా నవంబరు 21, 2022న జాతీయ ఆత్మహత్య నివారణ వ్యూహం (ఎస్.ఎస్.పి.ఎస్) ప్రకటించింది. ఈ పాలసీ దేశంలోనే మొట్టమొదటిసారిగా భారత ప్రజలు ఆత్మహత్య చేసుకోకుండా నిరోధించేందుకు దోహదపడుతుంది. దీనిలక్ష్యం 2020తో పోలిస్తే 2030 నాటికి ఆత్మహత్యల మరణాలను 10 శాతం తగ్గించడానికి భారత ప్రభుత్వం కృషి చేస్తోంది. విద్యార్థుల, యువత భారాన్ని తగ్గించడానికి వారి సమస్యలను వారి కుటుంబ సభ్యులు శ్రద్ధగా విని సమిష్టిగా ఆలోచించడం ద్వారా వారి ఆందోళనలను, సమస్యలను పరిష్కరించవచ్చు. ఇకపై ఆత్మహత్యలు జరగకుండా నిరోధించడానికి వారికి సరైన కౌన్సెలింగ్ ఇవ్వవచ్చు. విద్యార్థులకి, ఉపాధ్యాయులు మానసిక శిక్షణ ఇవ్వడం, విద్యాసంస్థలకు కౌన్సెలర్‌లు లేదా సామాజిక కార్యకర్తలను నియమించడం, ఆత్మహత్యల నివారణకు ప్రభుత్వ జాతీయ పాలసీలు ఉపయోగించుకోవడం, ఆత్మహత్యలను పరిష్కరించే విస్తృత కార్యక్రమాలను రూపొందించడం వలన ఆత్మహత్యల రేటును తగ్గించవచ్చు.

# ప్రమాదంలో పడుతున్న 'జంతుహక్కులు'

రామ కిష్టయ్య సంగన భట్ల

వాస్తవానికి మనిషికంటే ముందే జంతువులు భూమి మీద జీవించాయని సైన్స్ చెబుతోంది. అయితే భూమి ఆవిర్భవించిన తరువాతపుట్టిన చాలా జంతు జాతులు ఇప్పుడు లేవు. ఈ ఆధునిక యుగంలోనూ మనకు తెలిసిన ఎన్నో జంతు జాతులు కనుమరుగై పోతున్నాయి. ఇలా జంతువుల జాతులు అంతరించి పోకుండా, వాటిని పరిరక్షించడమే 'ప్రపంచ జంతు దినోత్సవం' ముఖ్యోద్దేశం. యేటా అక్టోబర్ 4న ఈ జంతు దినోత్సవాన్ని అంతర్జాతీయంగా నిర్వహిస్తున్నారు. మానవ మనుగడకు అనివార్యమైన జంతు సంపదను పరిరక్షించడం, వృద్ధిచేయడం, జంతువుల హక్కులను కాపాడటం ఈ దినోత్స ప్రధాన లక్ష్యం. ప్రపంచ వ్యాప్తంగా వన్యప్రాణుల మనుగడ ప్రశ్నార్థకమవుతున్న నేపథ్యంలో వాటి సంరక్షణ ప్రాధాన్యతను గుర్తుచేస్తూ ప్రతీ యేటా అన్ని దేశాలు దీన్ని ప్రపంచ జంతు దినోత్సవంగా జరుపుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా వన్యప్రాణుల జిమ్మెర్మాన్ ప్రారంభించాడు. ఆయన మొదటి ప్రపంచ జంతు దినోత్సవాన్ని 24మార్చి 1925న జర్మనీలోని బెర్లిన్‌లోని స్పోర్ట్ ప్యాలెస్‌లో నిర్వహించాడు. దీనికి 5,000మందికిపైగా ప్రజలు హాజరయ్యారు. అనంతరం ఇది 1929లో అక్టోబరు4కు మార్చబడింది. ప్రారంభంలో అతను జర్మనీ, ఆస్ట్రియా, స్విట్జర్లాండ్ మరియు చెకోస్లోవేకియాలో మాత్రమే పాటించారు. చివరగా, మే 1931లో ఫ్లోరెన్స్ ఇటలీలో జరిగిన ఇంటర్నేషనల్ యానిమల్ ప్రొటెక్షన్ కాంగ్రెస్ సమావేశంలో, అక్టోబర్4 ప్రపంచ జంతు దినోత్సవాన్ని సార్వత్రికం చేయాలన్న ఆయన ప్రతిపాదనను ఏకగ్రీవంగా అంగీకరించి తీర్మానంగా ఆమోదించారు. హీన్రిచ్ జిమ్మెర్మాన్ చేసిన కార్యక్రమాల, ప్రచారం కారణంగా 1931, మే నెలలో ఇటలీలోని ఫ్లోరెన్స్ జరిగిన అంతర్జాతీయ జంతు రక్షణ సదస్సులో అక్టోబరు 4ను అంతర్జాతీయ జంతు దినోత్సవంగా ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. ప్రపంచ జంతు దినోత్సవం 2003 నుండి యునైటెడ్ కింగ్డమ్ ఆధారిత జంతు సంక్షేమ స్వచ్ఛంద సంస్థ నేచర్ వాచ్ ఫౌండేషన్ నేతృత్వంలోని మరియు స్పాన్సర్ చేసిన జంతు సంరక్షణ ఉద్యమాన్ని ఏకం చేసి ప్రపంచ కార్యక్రమంగా పెరుగుతోంది. జాతీయత, మతం, విశ్వాసం లేదా రాజకీయ భావజాలంతో సంబంధం లేకుండా అనేక దేశాలలో విస్తృతంగా అంగీకరించబడింది మరియు వివిధ రకాలుగా జరుపుకుంటారు. దినోత్సవం రోజున జంతు సంక్షేమ ప్రచారంతో పాటుగా జంతు పరిరక్షక శిబిరాలను ప్రారంభించడం, జంతు సంరక్షణకు నిధులు సేకరించడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. వన్యప్రాణుల సంరక్షణ కోసం మన ప్రభుత్వాలు యేటా కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నాయి. అయితే స్మగ్లర్లు, వేటగాళ్లు వన్యప్రాణులు, అరణ్యాల పాలిట శాపంలా తయారయ్యారు. వీళ్ల దెబ్బకు కీకరారణ్యాలు సైతం మైదానాలుగా మారుతున్న పరిస్థితి. పరిశ్రమల స్థాపన పేరిట పెద్ద ఎత్తున అటవీ భూముల్లో పారిశ్రామిక కార్యకలాపాలు నిర్వహిస్తుండటం కూడా వన్యప్రాణుల మనుగడకు ముప్పుగా మారింది. దీంతో గూడు చెదిరిన వన్యప్రాణుల జనారణ్యంలోకి వస్తున్న పరిస్థితి. దేశంలోని జంతు సంపదను పరిరక్షించడానికి మొట్టమొదటిసారిగా 1898లో ఆనాటి బ్రిటీష్ ప్రభుత్వం మొదటి పక్షుల అభయారణ్యాన్ని తమిళనాడులోని వేదాంతంగల్‌లో ఏర్పాటు చేసింది. ఆ తర్వాత 1935లో మొదటి వన్యప్రాణి జాతీయ పార్కు 'హేలీ'ని ఉత్తరప్రదేశ్‌లో ఏర్పాటు చేశారు. ఇదే పార్కును ఇప్పుడు జిమ్ కార్బెట్ పార్కు అని పిలుస్తున్నారు. ప్రస్తుతం దేశంలో ఉన్న మొత్తం జాతీయ పార్కుల సంఖ్య 102. ఆనాటి ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ 1972లో వన్యప్రాణుల సంరక్షణ చట్టాన్ని ప్రవేశపెట్టారు. ఈచట్టం ప్రకారం వన్యప్రాణుల వేట నిషేధం. ఈ చట్టం అమలులోకి వచ్చాక దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో 23 టైగర్ ప్రాజెక్టులను కూడా ప్రారంభించారు. ప్రస్తుతం దేశంలో 441 వన్యప్రాణి సంరక్షణ కేంద్రాలు ఉండగా వీటిల్లో 28 టైగర్ జోన్స్ ఉన్నాయి. హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ సెల్యూలార్ మాలిక్యులర్ బయాలజీ (సిసిఎంబి) పులుల మలం ద్వారా వాటిని లెక్కించే పద్ధతిని ఆవిష్కరించింది. 20వ శతాబ్దంలో ప్రపంచవ్యాప్తంగా దాదాపు లక్ష పైచిలుకు పులులు ఉండేవి అని అంచనా. 2014 లెక్కల ప్రకారం ప్రపంచంలో 3891పులులుండగా, వాటిలో 2226 మనదేశంలోనే ఉన్నాయి. భారత్‌లో 2011 లెక్కల ప్రకారం 1706, 2014 ప్రకారం 2226 ఉండగా 2018 పులుల గణన ప్రకారం మన దేశంలో 2967 పులులున్నాయి. ప్రపంచంలో ఉన్న మొత్తం పులుల్లో 70శాతానికిపైగా మనదేశంలోనే ఉన్నాయి. గడిచిన కొన్నేళ్లలో ఒక్క మధ్యప్రదేశ్‌లోనే 19 పులులు మృత్యువాతపడ్డాయి. మహారాష్ట్రలో 9, ఉత్తరాఖండ్‌లో 9 మృత్యువాత పడ్డాయి. 2016లో దేశవ్యాప్తంగా 74పులులు మరణించినట్టులెక్కలు చెబుతున్నాయి. 2006పులులను స్మగ్లర్ల బారి నుండి కాపాడటానికి టైగర్ టాస్క్ ఫోర్స్‌లను ఏర్పాటుచేశారు. మనదేశంలో పశ్చిమకనుమలు, నల్లమలకొండలు, శేషాచలంకొండలు, హిమాలయాలు, దేశ ఈశాన్య ప్రాంతం విభిన్న జంతు జీవజాలానికి నిలయంగా ఉన్నాయి.



నేడు ప్రపంచ జంతు దినోత్సవం

# వసుధైక కుటుంబం అంటే గ్లోబలైజేషనా?



డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

ప్రపంచీకరణ అనగా ఒకే భూమి ఒకే కుటుంబము ఒకే భవిష్యత్తు విజన్ తో జి20 వేదికగా ఉండడాన్ని మన ప్రధాని మోడీ సగర్వంగా సంతోషపడ్డారన్నారు. అతిథులకు బంగారు పళ్లెంలో వడ్డించారు. సదస్సు నిర్వహణ కోసం బడ్జెట్ కేటాయింపు 900కోట్లు కాగా చేసిన ఖర్చు మాత్రం నాలుగు వేల కోట్లకుపైగా ఉంది. జి20 దేశాలలో మన దేశం విద్య వైద్య ఆరోగ్యం ఉపాధి రీత్యా 18వది. వాక్ ఫ్రీ ఫౌండేషన్ ప్రకారం జి20 దేశాలలో 27 మిలియన్ల ఆధునిక పేదరికాన్ని అనుభవిం చుచుండగా, అందులో భారతీయులు 11 మిలియన్ల మంది. మన దేశంలో 530 మిలియన్ కార్మికులు ఉండగా అందులో 430 మిలియన్‌ల మంది అసంఘటిత రంగంలో వివిధ రకాల దోపిడీకి గురవుతున్నారు. విదేశాలలో వలస కార్మికులుగా మన వారు 18 మిలియన్‌ల మంది ఉన్నారు. దేశంలో నిరుద్యోగం, పేదరికం, ధరలు పెరుగుదల పొదుపు సగానికి పడిపోయి కొనుగోలు శక్తి తగ్గి అశేష ప్రజానీకం పేదరికంతో అల్లాడుతుంటే, పాలకులు మాత్రం బ్రిటన్‌ను మించి 5వ ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చెందుతున్నామని సంతోషపడిపోతున్నారు. బ్రిటన్ తలసరి ఆదాయం 49,400 డాలర్లు కాగా, మన దేశం తలసరి ఆదాయం కేవలం 2500 డాలర్లు మాత్రమే. ఈ నేపథ్యాన్ని మరచి వసుధైన కుటుంబమని ప్రపంచమంతా ఒకటేనని పాలకులు ప్రపంచీకరణ వైపు పరుగులెత్తడం చూస్తుంటే ఆనాడు కాంగ్రెస్ వాళ్లు కూడా ఇదే విధంగా ఎల్‌పిజి విధానాన్ని ఇదే విధంగా 1991లో ప్రవేశపెట్టినారు. ఎల్‌పిజి అనగా లిబరలైజేషన్ ప్రైవేటైజేషన్ గ్లోబలైజేషన్. 1991లో భారత్ ప్రణాళికబద్ధమైన పారిశ్రామిక విధానాన్ని వదిలిపెట్టి ప్రపంచంలో ఆర్థిక వ్యవస్థలన్నీ ఒకటేనని ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఒకటే కావున మన దేశానికంటూ ఒక రకమైన పారిశ్రామిక విధానం ఏంటి అని ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేశారు. అదే సమయంలో అటు అమెరికాలోగానీ, ఇటు చైనాలో గానీ ప్రభుత్వాలు ప్రభుత్వ రంగాన్ని విలాసవంతమైన రాయితీలు సౌకర్యాలతో పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేస్తుండడం మన పాలకులు ఆనాడు గమనించలేకపోయారు. 1980లో ఆర్థికవ్యవస్థల రీత్యా చైనా,ఇండియా ఒకేస్థాయిలో ఉండేవి. నేడు మన దేశ ఆర్థికవ్యవస్థ కన్నా చైనా ఆర్థికవ్యవస్థ 5 రెట్లు ఎక్కువగా ఉన్నది. దీనికి కారణం వారు పారిశ్రామికీకరణను ప్రభుత్వ రంగం ద్వారా ప్రోత్సహించడం. అందుకే నేడు చైనా పపంచ ఆర్థిక వ్యవస్థకు గ్రోత్ ఇంజిన్‌గా ఉన్నది. స్వాతంత్ర్యానంతరం మొట్టమొదటిసారిగా 1948లో పారిశ్రామిక విధానాన్ని ప్రవేశపెట్టారు. ఈ విధానం ద్వారా ప్రభుత్వ పారిశ్రామికవేత్తగా, అధికారిగా నిరంతరం పారిశ్రామికవృద్ధి సాధించేందుకు ఉద్యోగ కల్పన చేసేందుకు మానవవనరులను సక్రమంగా వినియోగించుకొనుటకు మన దేశం ప్రపంచ మార్కెట్లో పెద్ద భాగస్వామిగా ఉండేందుకు పారిశ్రామికీకరణ జరగాలని 1948లో తీర్మానం ఉద్దేశం. 1951-61 మధ్యకాలంలో ఐదు ఐఐటిలను స్థాపించగా అవి వెనువెంటనే ప్రపంచస్థాయిలో ఉన్నతవిద్య ప్రమాణాలతో మేటిగా నిలిచాయి. 1961లో రెండు ఐఐఎం స్థాపించారు. 1951-61 మధ్యకాలంలో అనేక ప్రభుత్వ రంగ సంస్థలను స్థాపించి వాటి ద్వారా స్టీల్ ఫెర్టిలైజర్స్ మిషన్ టూల్స్, ఎలక్ట్రిక్ టూల్స్, డ్రగ్స్, పెట్రో కెమికల్స్ మొదలగు ఉత్పత్తులను గణనీయంగా పెంచుకోగలిగాము. ఫలితంగా ప్రైవేట్ రంగం కూడా ఫార్మా క్రిటికల్స్ ఐటి రంగాన్ని అభివృద్ధిపరిచాయి. అలా అలా ఎదిగిన భారత్ వ్యవ సాయ రంగంలో గానీ, పారిశ్రామిక రంగంలో గానీ ఐటి రంగంలో గానీ ప్రపంచ ఆర్థికవ్యవస్థలో తన స్థానాన్ని నిలబెట్టు కోగలిగింది. 2014లో కేంద్ర ప్రభుత్వం స్వదేశీ పారిశ్రామికీకరణ జరగాలని, మాస్ ఉత్పత్తులు జరగాలని, ఉద్యోగకల్పన జరగాలని, నెలకు ఒక మిలియన్ యువతకు ఉద్యోగాలు కల్పించాలని స్వదేశంలోనే వస్తు ఉత్పత్తి జరగాలని పిలుపునివ్వడం జరిగింది. దేశం స్వయం సమృద్ధి సాధించాలన్న ఉద్యోగాలు కల్పించాలన్న జాతీయ ఆదాయాన్ని పెంచాలని దేశం పారిశ్రామికీకరణ త్వరితగతిగా జరగాలి. యువత ఎక్కువగా పారిశ్రామిక రంగంలో గానీ, సేవల రంగంలో గానీ పని చేయాలని కోరుకుంటున్నారు. అయితే మన యువతకు పరిశ్రమల సేవారంగాలతో జీవనోపాధి దొరక్క వ్యవసాయరంగంలోనే బతకవలసి వస్తున్నది దీనికి ప్రధాన కారణం. పారిశ్రామికీకరణ లేక ఉన్న పరిశ్రమలు కూడా ప్రైవేటుపరం చేయడం దేశంలో పెట్టుబడులు పెంచేందుకు ప్రభుత్వ మౌలికపరమైన రోడ్లు, రైల్వేలు, ఆయిల్ అండ్ గ్యాస్ శక్తి, టెలికం స్టేడియంలో తదితర వాటిని బాడుగకు విచ్చేయాలని ప్రభుత్వ పెద్దలు 1991 నుంచి ఆలోచిస్తున్నారు. వీటిని నిరర్థక ఆస్తులనే ముద్రవేసి ఈ ప్రభుత్వ ఆస్తులను అమ్మేసే కార్యక్రమాన్ని చేపట్టారు. దేశాభివృద్ధికి తోడ్పడే అవస్థాపక సౌకర్యాలు అమ్మేయడం, లీజుకి ఇవ్వడం ప్రైవేట్ పరం చేయడం నేరం కాదా? ఇలాచేస్తే వచ్చే ఆదాయంతో ఆర్థిక వ్యవస్థను పునర్జీవనం చేయించడం అవుతుంది. అలాకాకుండాప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలలో 39వ అధికరణలో స్పష్టంగా పొందుపరిచారు. నేడు మరల ప్రపంచ సంపద కేంద్రీకృతం అయ్యేవిధంగా వసుధైవ కుటుంబమని ప్రపంచీకరణని ప్రపంచ నాయకులు జి20 సదస్సులో తీర్మానాలు చేస్తున్నారు.

# ఢిల్లీలోని 'న్యూస్‌క్లిక్' జర్నలిస్టుల ఇళ్లలో తనిఖీలు



## చైనా నుంచి అక్రమంగా నిధులు అందాయని ఆరోపణలు

## సీతారాం ఏచూరి నివాసంలోనూ సోదాలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 3:** దేశ రాజధాని ఢిల్లీలో పలువురు జర్నలిస్టుల ఇళ్లల్లో ఢిల్లీ పోలీసులు తనిఖీలు నిర్వహించడం కలకలం రేపుతోంది. ప్రముఖ మీడియా పోర్టల్ 'న్యూస్ క్లిక్'కు సంబంధించిన జర్నలిస్టులు, ఉద్యోగుల నివాసాల్లో మంగళవారం ఉదయం నుంచి ఢిల్లీ పోలీసు ప్రత్యేక విభాగం సోదాలు చేపట్టింది. ఏకకాలంలో ఢిల్లీ, నోయిడా, ఘజియాబాద్‌లోని 100 చోట్ల ఆకస్మిక దాడులు నిర్వహిస్తోంది. న్యూస్‌క్లిక్ సంస్థకు చైనా నుంచి అక్రమంగా నిధులు అందాయన్న ఆరోపణల నేపథ్యంలో ఈ సోదాలు జరుపుతోంది.

ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు జప్తు కాగా, ఈ తనిఖీల్లో జర్నలిస్టులు, ఉద్యోగులకు సంబంధించిన ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్లుసహా ఎలక్ట్రానిక్స్ సాక్ష్యాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేంద్ర దర్యాప్తు సంస్థ అయిన ఎన్‌ఫోర్సుమెంట్ డైరెక్టరేట్ (ఇడి) అందించిన సమాచారం ఆధారంగా ఢిల్లీ పోలీసులు ఈ సోదాలు నిర్వహిస్తున్నారు. న్యూస్‌క్లిక్ వ్యవస్థాపకుడు చీఫ్ ఎడిటర్ ప్రబీర్ పుర్కాయస్థసహా కొంతమంది జర్నలిస్టులను లోధీ రోడ్‌లోని స్పెషల్ సెల్ కార్యాలయానికి తీసుకవచ్చి విచారిస్తున్నారు. అయితే ఇప్పటి వరకూ దీనికి సంబంధించి ఎవరినీ అరెస్టు చేయలేదని అధికారులు తెలిపారు.

**భారీగా విదేశీ నిధులు:** ఇక న్యూస్‌క్లిక్ సంస్థ మూడేళ్ల స్వల్ప వ్యవధిలోనే రూ. 38.05 కోట్ల విదేశీ నిధులను మోసగించినట్లు ఇడి దర్యాప్తులో వెల్లడించింది. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డిఐ) ద్వారా రూ. 9.59 కోట్లు, సేవల ఎగుమతి ద్వారా రూ. 28.46 కోట్లు విదేశీ రెమిటెన్స్ వచ్చినట్లు గుర్తించినట్లు తేటతెల్లమైంది. అలా వచ్చిన నిధులను గౌతమ్ నవ్లాఖా, హక్కుల కార్యకర్త తీస్తా సెతల్వాద్ సహా పలువురు వివాదాస్పద జర్నలిస్టులకు పంపిణీ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ సొమ్మును దేశ వ్యతిరేక కార్యకలాపాలకు వినియోగిస్తున్నట్లు ఇడి ఆరోపించింది.

**సీతారాం ఏచూరి నివాసంలోనూ సోదాలు:** న్యూస్‌క్లిక్‌కు సంబంధించి సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అధికారిక నివాసంలోనూ ఢిల్లీ పోలీసులు సోదాలు నిర్వహించారు. సిపిఎం ఉద్యోగి శ్రీనారాయణ్ ఇంటిపై కూడా తనిఖీలు చేపట్టింది. కాగా, నారాయణ్ కొడుకు న్యూస్‌క్లిక్‌లో పనిచేస్తున్నాడు. అయితే సిపిఎం అధికార నివాసాన్ని పార్టీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి పేరిట కేటాయించారు. తన నివాసంలో జరిగిన దాడులపై ఏచూరి స్పందించారు.

**మీడియా నోరు నొక్కేందుకే:** పోలీసులు తన నివాసానికి వచ్చారని, అక్కడ తనతోపాటు నివసిస్తున్న సహచరుడి కుమారుడు న్యూస్‌క్లిక్‌లో పనిచేస్తున్నాడని తెలిపారు. అతడిని విచారించేందుకు పోలీసులు వచ్చినట్లు చెప్పారు. అతని ల్యాప్‌టాప్, ఫోన్‌ను తీసుకున్నారని అయితే పోలీసులు ఏ కేసులో ఈ దర్యాప్తు చేస్తున్నారో తకు తెలియదని ఏచూరి పేర్కొన్నారు. ఒకవేళ ఇది మీడియా నోరు నొక్కేందుకు జరుగుతున్న ప్రయత్నమైతే..దీని వెనకున్న కారణాన్ని దేశమంతా తెలుసుకోవాలని ఆయన అన్నారు.

**తప్పు చేస్తే దర్యాప్తు చేస్తారు : కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్:** ఢిల్లీ పోలీసుల సోదాలపైన కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ స్పందిస్తూ.. దీనిని సమర్థించాల్సిన అవసరం లేదన్నారు. ఎవరైనా ఏదైనా తప్పు చేస్తే దర్యాప్తు సంస్థలు నిర్ణీత మార్గదర్శకాల ప్రకారం విచారించే స్వేచ్ఛ ఉంటుందని తెలిపారు. మరోవైపు న్యూస్‌క్లిక్‌తో సంబంధం ఉన్న జర్నలిస్టులు, ఉద్యోగల నివాసాలపై దాడులు చేపట్టడంపై ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.

**చైనా నుంచి నిధులు:** న్యూస్‌క్లిక్‌కు చైనా నుంచి నిధులు అందుతున్నట్లుగా ఇటీవల ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. గతంలోనూ ఈ మీడియా సంస్థకు చెందిన కార్యాలయాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సోదాలు జరిపింది. ఈ క్రమంలో న్యూస్‌క్లిక్ సంస్థకు చెందిన కొంతమంది ఉద్యోగులు చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడినట్లు అనుమానిస్తూ.. చట్టవ్యతిరేక కార్యకలాపాల విచారణ చట్టం (ఉపా) కింద సదరు సంస్థపై ఆగస్టు 17న కేసు నమోదైంది. దీని ఆధారంగానే పోలీసులు తనిఖీలు చేస్తున్నారు.

కాగా, చైనా అనుకూల ప్రచారాన్ని వ్యాప్తి చేయడానికి అమెరికన్ బిలియనీర్ నెవిల్లే రాయ్ సింఘమ్ నుంచి నిధులను పొందిన గ్లోబల్ నెట్‌వర్క్‌లో ఈ సంస్థ కూడా భాగమని న్యూయార్క్ టైమ్స్ గతంలో పేర్కొంది. ఈ ఆరోపణలు న్యూస్‌క్లిక్‌కు వ్యతిరేకంగా జరుగుతున్న పరిశోధనలు, చర్యలకు మరింత ఊతమిచ్చాయి.


# హిందువులను విభజించేందుకే కాంగ్రెస్ కులగణన జపం

## ప్రధాని నరేంద్ర మోడీ విమర్శలు



**చత్తీస్‌గఢ్, అక్టోబరు 3:** ఎక్కువ మంది జనాభా ఉన్న వారికి ఎక్కువ హక్కులుండాలని, దేశవ్యాప్తంగా కులగణన జరపాలని కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీ నేత రాహుల్ గాంధీ చేస్తున్న డిమాండ్‌పై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విరుచుకుపడ్డారు. హిందువులను విభజించడం ద్వారా దేశాన్ని ధ్వంసం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తోందని తప్పుపట్టారు. ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ జిల్లా జగదల్‌పూర్‌లో మంగళవారం జరిగిన ర్యాలీలో ప్రధాని మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ కొత్త పలవి అందుకుందన్నారు. జనాభాల్లో ఎక్కువ శాతం ఉన్న వారికి ఎక్కువ హక్కులుండాలంటూ కాంగ్రెస్ నేతలు కొత్త ట్యూన్ అందుకున్నారు. దేశంలో పేదల జనాభానే ఎక్కువని నేను చెప్పదలచుకున్నాను. దేశంలో ఎక్కువ జనాభా ఎవరైనా ఉన్నారంటే వాళ్ల పేదలే. వాళ్ల సంక్షేమమే నా లక్ష్యం అని మోడీ అన్నారు. దేశ వనరుల్లో తొలి హక్కు మైనారిటీలకేనని, అందులో ముస్లింలకే తొలి రైట్ అని మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అనేవారని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ జనాభా ప్రాతిపదికగానే హక్కులు, వాటాలు అంటోందని ఆయన తెలిపారు. ఆ ప్రకారం మైనారిటీల హక్కులను ఊడలాక్కోవాలని కాంగ్రెస్ కోరుకుంటోందా? జనాభా ఆధారంగానే హక్కులు నిర్ణయించాల్సి వస్తే అన్ని హక్కుల కోసం అత్యధిక జనాభా కలిగిన హిందువులు ముందుకొస్తారా? అని మోడీ ప్రశ్నించారు. కాంగ్రెస్‌పార్టీని కాంగ్రెస్ వ్యక్తులు నడపడంలేదని, సీనియర్ నేతలు మిన్నకుంటున్నారని, ఇదేమిటలని ప్రశ్నించడంలేదని, కనీసం మాట్లాడే ధైర్యం కూడా చేయడం లేదని అన్నారు. కాంగ్రెస్ ఇప్పుడు ఔట్‌సోర్సింగ్ బాట పట్టిందని విమర్శించారు.

# రామసేతు వద్ద గోడ నిర్మించాలని పిల్




**న్యూఢిల్లీ, అక్టోబరు 3:** రామసేతును జాతీయ వారసత్వ స్మారక చిహ్నంగా ప్రకటించడంతోపాటు ఆ ప్రాంతంలో గోడ నిర్మించాలని కోరుతూ సుప్రీం కోర్టులో సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలయింది. తాజాగా దీనిని పరిశీలించిన సుప్రీం ధర్మాసనం విచారించేందుకు నిరాకరించింది. ఇవి కేవలం పాలనాపరమైన అంశాలని పేర్కొన్న సుప్రీం ధర్మాసనం పిటిషన్‌ను తోసిపుచ్చింది. రామసేతు ప్రాంతంలో గోడ నిర్మాణం చేపట్టేలా ప్రభుత్వానికి ఆదేశాలివ్వాలని కోరుతూ హిందూ పర్సనల్ లా బోర్డు అధ్యక్షుడు అశోక్ పాండే సుప్రీంకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. ఇప్పటికే బిజెపి నేత సుబ్రహ్మణ్యస్వామి దాఖలు చేసిన పిల్ పెండింగ్‌లో ఉందని గుర్తుచేసిన ఆయన ఆ పిటిషన్‌తో దీన్ని కూడా జతచేయాలని కోరారు. తాజా పిటిషన్‌ను జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, జస్టిస్ సుధాన్షు దులియా ధర్మాసనం పరిశీలించింది. గోడ నిర్మించాలని కోర్టు ఎలా ఆదేశిస్తుంది. ఇది పాలనాపరమైన వ్యవహారం. దీన్ని మేమెందుకు చూడాలి అని పేర్కొంది. అంతేకాకుండా జాతీయ వారసత్వ స్మారక చిహ్నంగా ప్రకటించాలని దాఖలైన పిల్‌తో దీన్ని జతచేయాలని పిటిషనర్ కోరినప్పటికీ, అందుకు కూడా సుప్రీం ధర్మాసనం నిరాకరించింది. రామసేతును జాతీయ వారసత్వ స్మారక చిహ్నంగా ప్రకటించేలా మార్గదర్శకాలు జారీ చేయాలని కోరుతూ కేంద్ర మాజీ మంత్రి సుబ్రహ్మణ్యస్వామి సుప్రీంకోర్టులో గతంలోనే ఓ పిల్ దాఖలు చేశారు. స్మారక చిహ్నమా? కాదా అనే విషయాన్ని తేల్చకుండా కేంద్రం ఏళ్లతరబడి నాన్చుతోందని తన పిటిషన్‌లో ఆక్షేపించారు. గతేడాది నవంబరులో దీన్ని పరిశీలించిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివైచంద్రచూడ్, జస్టిస్ హిమాకోహ్లీ, జస్టిస్ జేబీ పార్థీవాలాల ధర్మాసనం దీనిపై కేంద్ర ప్రభుత్వం కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. ఇక అడమ్స్ బ్రిడ్జ్‌గా పిలిచే ఈ రామసేతుకు సంబంధించి అనేక అంశాలపై చాలా కాలంగా వివాదం కొనసాగుతున్న విషయం తెలిసిందే.

# షార్ ఆధ్వర్యంలో నేటి నుంచి ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు

## - ఎంఆర్ కురుప్ప ఆడిటోరియంలో ప్రారంభోత్సవం

**శ్రీహరికోట (తడ), అక్టోబర్ 3 ప్రభాతవార్త:** శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం (షార్) శాస్త్రవేత్తల ఆధ్వర్యాన ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు 2023 బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. శ్రీహరికోటతో పాటు వివిధ దక్షిణాది రాష్ట్రాలలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బుధవారం స్థానిక ఎంఆర్ కురుప్ప ఆడిటోరియంలో అంతరిక్ష వారోత్సవాలను ప్రారంభించనున్నారు. షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బుధవారం మధ్యాహ్నం మొబైల్ వాహనంలో అంతరిక్ష ప్రగతిని తెలియజేసే ప్రదర్శనలు మొదలు కానున్నాయి. గురువారం కూడా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా సంగం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఈ కార్యక్రమాలు జరగనున్నాయి. అనంతరం శ్రీహరికోటలో వివిధ పాఠశాలల విద్యార్థుల కోసం వివిధ ప్రాంతాలను వీక్షించే అవకాశం కల్పిస్తున్నారు. శుక్రవారం ఈ సందర్భంగా షార్‌లో ఎక్కువమంది వస్తారని అంచనా వేస్తున్నారు. అనంతరం తిరుపతి జిల్లా చింతవరంలో ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు జరపనున్నారు. తిరుపతిలోని శ్రీగోవిందరాజులు హైస్కూలులో, సూళ్లూరుపేటలోని జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో, డిఒఎస్ కాలనీలో, వరదయ్యపాలెం జిల్లా పరిషత్ హైస్కూలు వద్ద కూడా పలు స్పేస్ ఎగ్జిబిషన్ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ నెల 9న మళ్లీ శ్రీహరికోటలోని వివిధ అంతరిక్ష పరిశోధన ప్రదేశాలను పాఠశాల విద్యార్థులు నేరుగా చూసే సౌకర్యం కల్పిస్తున్నారు. ఈ నెల 10న షార్‌లోని ఆర్‌హెచ్ 200 మినీ రాకెట్ ప్రయోగం విద్యార్థుల సమక్షంలో జరపనున్నారు. 500 మంది హైస్కూలు విద్యార్థులకు తిరుపతి, నెల్లూరు జిల్లాల నుంచి ఈ సౌకర్యం ఏర్పాటు చేశారు. ఈ నెల 10న ముగింపు ఉత్సవాలు, విజేతలకు బహుమతుల ప్రదానోత్సవం కూడా షార్‌లో ఏర్పాటు చేస్తున్నారు. ఈ వారోత్సవాల సందర్భంగా సూళ్లూరుపేట, పరిసర ప్రాంతాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి ఈ బహుమతులు అందజేస్తారు. ఈ సారి అంతరిక్షంలో భారత కీర్తిపతాకను చంద్రయాన్-3 రెపరెపలాడించిన కారణంగా ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలకు విశేష ప్రాధాన్యత ఏర్పడింది.



# దేశంలో కరోనా తాజా కేసులు -42

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్3:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 42 కేసులు నమోద య్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,98,916కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,66,458మంది కోలుకోగా 426మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,32,032కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.82 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,71,632కి చేరగా, 80,22,933మంది వరకు కోలుకున్నారు.1,48,561 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,311కి చేరింది.అందులో 68,35,249మంది కోలుకున్నారు.72,043 మరణించారు.

# నేటి నుంచి దసరా పండుగ ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 3 ప్రభాతవార్త** రానున్న దసరా, దీపావళి, ఛార్ పండుగల సీజన్‌ను పురస్కరించుకుని, ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే పండుగ ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ నెల 04 నుంచి నవంబర్ 29 వరకు ప్రతి బుధవారం సికింద్రాబాద్ నుంచి రాగ్జువల్‌కు నెంబర్ 07007 తొలి సర్వీసు బయల్దేరుతుండగా, ఈ నెల 06 నుంచి డిసెంబర్ 01 వరకు ప్రతి శుక్రవారం రాగ్జూవల్ నుంచి సికింద్రాబాద్‌కు నెం.07008 ఎక్స్‌ప్రెస్ బయల్దేరుతుంది. అలాగే ఈనెల 04 నుంచి, నవంబర్ 29 వరకు ప్రతి బుధవారం ఖాజీ పేట నుంచి దాదర్‌కు బయల్దేరే నెంబర్ 07195 ఎక్స్ ప్రెస్, ఈ నెల 05 నుంచి నవంబర్ 30 వరకు ప్రతి గురువారం దాదర్ నుంచి ఖాజీపేటకు బయల్దేరే నెంబర్ 07196 ఎక్స్‌ప్రెస్, ఈ నెల 05 నుంచి నవంబర్ 25 వరకు ప్రతి శనివారం ఖాజీపేట నుంచి దాదర్‌కు బయల్దేరే మరో రైలు సర్వీసు నెంబర్ 07197 ఎక్స్‌ప్రెస్, ఈ నెల 08 నుంచి నవంబర్ 26 వరకు ప్రతి ఆదివారం దాదర్ నుంచి ఖాజీ పేట బయల్దేరే నెంబర్ 07198 ఎక్స్‌ప్రెస్, ఈ నెల 07 నుంచి నవంబర్ 25 వరకు ప్రతి శనివారం హైదరాబాద్ నుంచి రాగ్జువల్‌కు బయల్దేరే నెంబర్ 07051 ఎక్స్‌ప్రెస్, ఈ నెల 10 నుంచి నవంబర్ 28 వరకు ప్రతి మంగళవారం రాగ్జువల్ నుంచి హైదరాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07052 ఎక్స్‌ప్రెస్, ఈ నెల 07 నుంచి నవంబర్ 25 వరకు ప్రతి శనివారం సికింద్రాబాద్ నుంచి దాణాపూర్‌కు బయల్దేరే నెంబర్ 07419 ఎక్స్‌ప్రెస్, ఈ నెల 09 నుంచి నవంబర్ 27 వరకు ప్రతి సోమవారం దాణాపూర్ నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07420 ఎక్స్‌ప్రెస్, ఈ నెల 11 నుంచి నవంబర్ 29 వరకు ప్రతి బుధవారం సికింద్రాబాద్ నుంచి రామనాధాపురంకు బయల్దేరే నెంబర్ 07695 ఎక్స్‌ప్రెస్, ఈ నెల 13 నుంచి నవంబర్ 24 వరకు ప్రతి శుక్రవారం మామనాధాపురంకు బయల్దేరే నెం.07696 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 15 నుంచి నవంబర్ 26 వరకు ప్రతి ఆదివారం తిరుపతి నుంచి సాయినగర్ షిర్డికు బయల్దేరే నెంబర్ 07637 ఎక్స్‌ప్రెస్, ఈ నెల 16 నుంచి నవంబర్ 27 వరకు ప్రతి సోమవారం సాయినగర్ షిర్డి నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07638 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 16 నుంచి నవంబర్ 27 వరకు ప్రతి సోమవారం కాచిగూడ నుంచి మధురైకు బయల్దేరే నెంబర్ 07191 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 18 నుంచి నవంబర్ 29 వరకు ప్రతి బుధవారం మధురై నుంచి కాచిగూడకు బయల్దేరే నెం.07192 ఎక్స్‌ప్రెస్, ఈ నెల 13 నుంచి నవంబర్ 25 వరకు ప్రతి శుక్రవారం నాందేడ్ నుంచి ఈరోడ్‌కు బయల్దేరే నెంబర్ 07189 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 15 నుంచి నవంబర్ 26 వరకు ప్రతి ఆదివారం ఈ రోడ్ నుంచి నాందేడ్‌కు బయల్దేరే నెంబర్ 07190 ఎక్స్‌ప్రెస్, ఈ నెల 13 నుంచి నవంబర్ 24 వరకు ప్రతి శుక్రవారం కాచిగూడ నుంచి నాగర్ కోయిల్‌కు బయల్దేరే నెంబర్ 07435 ఎక్స్‌ప్రెస్, ఈ నెల 15 నుంచి నవంబర్ 26 వరకు ప్రతి ఆదివారం నాగర్ కోయిల్ నుంచి కాచిగూడకు బయల్దేరే నెంబర్ 07436 పండుగ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు వెల్లడించాయి.



# 14న అమెరికాలో భారీ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ



**వాషింగ్టన్, అక్టోబరు 3:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని అమెరికా నిర్మించి ఆవిష్కరణకు సిద్ధం చేశారు. ఆయన సిద్ధాంతాలు ప్రతిబింబించేలా 19 అడుగుల విగ్రహాన్ని రూపొందించారు. మేరీల్యాండ్‌లోని అకోకీక్ నగరంలో 13 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో భాగంగా ఈ విగ్రహాన్ని నిర్మించారు. ఈ స్మారక చిహ్నం అంబేద్కర్ బోధనలు, సిద్ధాంతాలను వ్యాప్తి చేసే ఉద్దేశంతో దీన్ని ఏర్పాటుచేశారు. అంతేకాకుండా సమానత్వం, మానవ హక్కులకు చిహ్నంగా దీన్ని చూస్తున్నట్లు ఎఐసి వివరించింది. స్టాట్యూ ఆఫ్ ఈక్వాలిటీగా నామకరణం చేసిన ఈ విగ్రహాన్ని అక్టోబరు 14న ఆవిష్కరించనున్నారు.

ఈ కార్యక్రమానికి అమెరికాతో పాటు ప్రపంచ ప్రతినిధులు హాజరుకానున్నట్లు ఎఐసి తెలిపింది. ప్రముఖ విగ్రహ రూపశిల్పి రామ్ సుతార్ రూపొందించారు. గతంలో ఆయన గుజరాత్‌లోని సర్దార్ పటేల్ విగ్రహాన్ని కూడా డిజైన్ చేశారు.



సిద్దిపేట - సికిందరాబాద్ మార్గంలో మంగళవారం రైలు సర్వీసును ప్రధాని మోడీ వర్చువల్‌గా ప్రారంభించిన దృశ్యం

# ప్రభుత్వం సిఐడిని బెదిరించి చంద్రబాబు అరెస్టుతో పగ, ప్రతీకారం చూపిస్తోంది

## - టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య

**అమరావతి, అక్టోబర్ 3, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రతిపక్షనేత చంద్రబాబును అరెస్టు చేయించి ఆయనపై తనకున్న పగ, ప్రతీకారం, ఈర్ష్య, ద్వేషం, అసూయను జగన్‌రెడ్డి చూపించు కున్నారని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ధ్వజ మెత్తారు. వైకాపా సోషల్ మీడియాలో యువతీ యువకుడి మధ్య జరిగే ఫోన్ సంభాషణలకు సంబంధించిన ఆడియో ఒకటి ప్రచారంలోకి వచ్చిందని అందంతా అభూత కల్పనే అని అన్నారు. మంగళవారం పార్టీ జాతీయ కార్యాలయంలో రామయ్యమీడియాతోఈ విషయాలను ప్రస్తావించారు.. గత 25 రోజులుగా తమ అధినేత చంద్రబాబును రాజమహేంద్రవరం జైల్లో ఉంచటం చాలా దురదృష్టకరమని వ్యాఖ్యానించారు.. తెదేపా అధినేత తప్పుచేశారు అనటానికి ఈ ప్రభుత్వం వద్దగానీ, సిఐడి వద్దగానీ ఎలాంటి ఆధారాలు, సాక్ష్యాలు లేవని, అయినా కూడా ఆయన తప్పుచేశారని ప్రజల్ని నమ్మించటానికి జగన్‌రెడ్డి అనుచులు, ముఖ్యంగా ఆయన పార్టీకి చెందిన సజ్జల భార్గవనరెడ్డి నేతృత్వంలో పనిచేసే వైకాపా సోషల్‌మీడియా ,ఐప్యాక్ సహకారంతోతప్పుడు సాక్ష్యాలు సృష్టికి ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. వైకాపా సోషల్‌మీడియాలో యువతీయువకుడి మధ్య జరిగే ఫోన్ సంభాషణలకు సంబంధించి అందులో సదరు యువతీ, యువకుల మాట్లాడుకుంటున్నట్లు చిత్రీకరించిన వైకాపా సోషల్‌మీడియా చంద్రబాబు తప్పుచేశాడు.. అనేలా వారి సంభాషణలను తయారు చేసిందన్నారు. యువతకు చంద్రబాబు అన్యాయం చేశారన్నట్లు, వైకాపా సోషల్‌మీడియానే అభూతకల్పనలతో ఒక ఆడియోను సృష్టించి సోషల్ మీడియాలో దాన్ని నిస్సిగ్గుగా వైరల్ చేస్తున్నారని అన్నారు. అవతలివారిని ఇబ్బంది పెట్టటమే తమ లక్ష్యమన్నట్టుగా సైబర్ నేరానికి పాల్పడి, మరీ జగన్‌రెడ్డి , ఆయన పార్టీకి చెందిన సోషల్‌మీడియా ఆయన పరివారం పథకం ప్రకారం ఒక విషప్రచారాన్ని జనంలోకి చొప్పించే యత్నం చేస్తున్నారన్నారు.. నిరుద్యోగుల్లాగా ఇద్దరిని నియమించి, వారు మాట్లాడుకున్నట్టుగా సంభాషణలను రికార్డుచేసి, చంద్రబాబు రూ.371 కోట్లు కొట్టేసినట్టు. యువతలో ఒక అభద్రతా భావం సృష్టించటం ఎంత దుర్మార్గం అని నిల దీశారు.. వైకాపా సోషల్‌మీడియా నిర్వాహకుడు భార్గవరెడ్డి పాల్పడిన ఈ చర్య రెండు పార్టీల మధ్య వైషమ్యాలు రాజేయటం కాదా? అని అనాననరు. రెండు వర్గాలు, రెండుల కులాల మధ్య విద్వేషాలు పెంచటం కాదా? అని ప్రశ్నించారు. చంద్రబాబు తప్పుచేసే వ్యక్తి కాదని, ప్రపంచ వ్యాప్తంగా నిరసనలు, ధర్నాలు, దీక్షలు చేపడుతున్న సంగతి తెలిసిందే అన్నారు.



# కేరళను ముంచెత్తిన భారీ వర్షాలు

## విద్యాసంస్థలు మూసివేత, అలర్ట్ జారీ చేసిన ఐఎండి

**తిరువనంతపురం, అక్టోబరు 3:** రాష్ట్రాన్ని భారీ వర్షాలు ముంచెత్తాయి. గత నాలుగు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు వరద పోటెత్తింది. లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి భారీగా వరద నీరు వచ్చి చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు భారీ వర్షం నేపథ్యంలో అప్రమత్తమైన ప్రభుత్వ యంత్రాంగం వరద ప్రభావిత ప్రాంతాల్లోని పాఠశాలలు, కళాశాలలను మూసివేసింది. కొట్టాయం, వైకోమ్, చంగనస్సేరి, అలప్పుజాలోని చేర్యాల, చెంగన్నూర్‌సహా పలు ప్రాంతాల్లో విద్యాసంస్థలకు జిల్లా యంత్రాంగం సెలవు ప్రకటించింది. ఆయా ప్రాంతాల్లో వరదల కారణంగా 17 సహాయక బృందాలను ఏర్పాటు చేశారు. వాటిల్లో సుమారు 246 మంది వరద బాధితులు ఆశ్రయం పొందుతున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇదిలా ఉండగా కేరళలోని తిరువనంతపురం, కొల్లాం, పతనంతిట్ట, అలప్పుజా, కొట్టాయంజిల్లాల్లో ఈ రోజు ఒకటి రెండు చోట్ల తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అంచనావేసింది. ఈ మేరకు నాలుగుజిల్లాలకు అలర్ట్ ప్రకటించింది. తిరువనంతపురం, కొల్లాం, పతనంతిట్ట, అలప్పుజ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా హై రేంజ్‌లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ కోరింది.



# సనాతన ధర్మం ఒక్కటే మతం

## మిగతావన్నీ వర్గాలు, పూజా విధానాలే.. యోగి ఆదిత్యనాథ్

**లక్నో, అక్టోబరు 3:** తమిళనాడు మంత్రి, డిఎంకె నేత ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యలతో సనాతన ధర్మం అంశంపై ప్రస్తుతం దేశవ్యాప్తంగా వివాదం నడుస్తున్న విషయం తెలిసిందే. ఇలాంటి సమయంలో సనాతన ధర్మంపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సనాతన ధర్మం ఒక్కటే మతమని, మిగతావన్నీ వర్గాలు, పూజా విధానాలేనని అన్నారు. గోరఖ్‌నాథ్ ఆలయంలో ఏడు రోజుల పాటు జరిగిన శ్రీమద్ భాగవత్ కథా జ్ఞానయాగం ముగింపు కార్యక్రంలో యోగి ఆదిత్యనాథ్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ సనాతన ధర్మం ఒక్కటే మతం, మిగిలివన్నీ వర్గాలు,పూజా విధానాలు, సనాతన ధర్మం మానవత్వం అనే మతం. దానిపై దాడి చేస్తే ప్రపంచవ్యాప్తంగా మానవాళికి సంక్షోభం అని వ్యాఖ్యానించారు.

# ఉత్తరాదిని వణికించిన భారీ భూకంపం

## ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీసిన జనం

**న్యూఢిల్లీ, అక్టోబరు3:** ఉత్తరాది రాష్ట్రాలను భారీ భూకంపం వణికించింది. మంగళవారం మధ్యాహ్నం దేశ రాజధాని ఢిల్లీ, ఎన్సీఆర్ సహా పంజాబ్, యూపి, హర్యానా, ఉత్తరాఖండ్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాల్లో భూమి కంపించింది. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 4.6గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ వెల్లడించింది. పొరుగున ఉన్న నేపాల్‌లో భూమికి 10 కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రాన్ని గుర్తించినట్లు తెలిపింది. ఢిల్లీ ఎన్సీఆర్ ప్రాంతంలో దాదాపు నిమిషం పాటు భూమి కంపించింది. భూ ప్రకంపనల ధాటికి ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఇళ్ల, కార్యాలయాల్లో నుంచి ఒక్కసారిగా బయటకు పరుగులు తీశారు.

# భూమివైపు గంటకు 30వేల కి.మీ. వేగంతో దూసుకొస్తున్న భారీ గ్రహశకలం!

**న్యూఢిల్లీ, అక్టోబరు 3:** అంతరిక్షంలో లక్ష్యం లేకుండా విశాలమైన భారీ గ్రహశకలం తిరుగుతున్నది. దీనికి స్థిరమైన మార్గం, గమ్యం లేదని, గురుత్వాకర్షణ శక్తి కారణంగా కాస్మిక్ నో మాడ్ పలుమార్లు ఇతర అంతరిక్ష వస్తువులు, గ్రహాలకు సమీపంగా వస్తుందని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. అయితే అంతరిక్ష పరి శోధనా సంస్థ ఆస్టరాయిడ్ లపై నిఘా ఉంచేందుకు ప్రోగ్రామ్‌ను అభివృద్ధి చేసింది. తద్వారా మనగ్రహం విపత్తు నుంచి సురక్షితంగా ఉంచేందుకు ప్రయత్నిస్తుంది. నాసా భూమికి అతి సమీపంలోకి వెళ్లే గ్రహశకలాలను జాబితా చేస్తూ ప్రత్యేక పేజీని సైతం రూపొందించింది. ఆ జాబితాలో ఆస్టరాయిడ్ 2023 ఎస్ఎన్6 భూమివైపుగా వస్తున్నట్లు నాసా శాస్త్రవేత్తలు గుర్తించారు. విమానం పరిమాణం ఉన్న ఖగోళ రాయి ఈ నెల 4న 4.8 మిలియన్ కిలోమీటర్ల దూరంలో భూమిని దాటుతుందని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఈ గ్రహశకలం గంటకు 30,564 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తోందని నాటా డేటా పేర్కొంది. అయితే ఈ గ్రహశకలం కారణంగా భూమికి ఎలాంటి ప్రమాదం లేదని సెంటర్ ఫర్ నియర్ ఎర్త్ ఆబ్జెక్ట్ స్టడీస్ పేర్కొంది. ఆస్టరాయిడ్ భూమికి సమీపంలో ఉన్న అపోలో గ్రహశకలాలకు చెందింది. 1862లో అపోలో గ్రహశకలాల సమూహాన్ని జర్మన్ ఖగోళ శాస్త్రవేత్త కార్ల్ రీన్‌ముత్ 1930లో కనుగొన్నారు. సౌరవ్యవస్థ ఏర్పడినప్పటి నుంచి గ్రహశకలాలు తిరుగుతుంటాయి.





# యువత మార్గదర్శకానికి దివ్యఖురాన్ పఠనంపై శిక్షణ



**శ్రీకాళహస్తి,అక్టోబర్ 3 ప్రభాతవార్త** దారి తప్పిన యువతను సన్మార్గంలో నడిపే దివ్యగ్రంథం దివ్యఖుర్ ఆన్ పఠనానికి చైతన్యపరుస్తూ శిక్షణ ఇవ్వటానికి జమియతుల్ ఉలమ చొరవ చూపింది. ఈ నేపథ్యంలో తిరుపతిలో నెల నుంచి కలకత్తాకు చెందిన మత గురువు అతావుల్లా సారథ్యంలో శిక్షణ ఇవ్వబడుతుంది. తిరుపతిలో సుమారు మూడువేల మందికి వివిధ మసీదుల్లో శిక్షణ ఇస్తున్న మత గురువు అతావుల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలోని యువతీ యువకులతో పాటు మధ్యవయస్కులకు కూడా దివ్యఖుర్ ఆన్ పఠనంపై శిక్షణ ఇవ్వాలని జమియతుల్ ఉలమ నిర్ధారించింది.ఈ మేరకు జమియతుల్ ఉలమ నిర్వాహకులు ముఫ్తీ నయిం సాహెబ్, జామియా మస్‌జిద్ పేష్ఇమాం హాఫీజే ఖుర్ ఆన్ రేహాన్ సాహెబ్ చొరవతో శ్రీకాళహస్తిలో కూడా శిక్షణ ఇవ్వటానికి ప్రణాళిక రూపొందించారు. ఈ నెల 5 గురువారం నుంచి వివిధ మసీదుల్లో శిక్షణ కార్యక్రమాలను రూపకల్పన చేసినట్లు నిర్వాహకులు వివరించారు. రెండు వారాల నుంచి వివిధ మసీదుల్లో పిలుపు నిచ్చారు.గురువారం వేకువ జాము ఉదయం నమాజు తరువాత ఉదయం 6గంటలకు గాంధీవీధిలోని నూర్ మస్‌జిద్‌లో శ్రీకారం చుడతారు. పక్కనే ఉన్న మహిళల మదరసాలో మహిళలకు శిక్షణ ఇస్తారు. అలాగే మధ్యాహ్నం నమాజు తరువాత మస్‌జిదే ఖుబాలోనూ, తరువాత అక్కడే ఉన్న మహిళల మద్రసాలో శిక్షణ ఇవ్వటానికి నిర్ణయించారు. రాత్రి 9గంటల నుంచి 10.30వరకు జామియా మస్‌జిద్‌లో శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేసారు.

**రోజులో ఒక గంట: 21రోజుల్లో శిక్షణ:** కలకత్తా నుంచి వచ్చిన మత గురువు అతాఉల్లా సాహెబ్ సారథ్యంలో రోజూ ఒక గంట పాటు అరబ్బి అక్షరాలు ఎలా దిద్దాలి, ఎలా చదవాలి? ఎలా రాయాలి? అనే అంశాలపై శిక్షణ ఇస్తారు. 21 రోజుల్లో అక్షరాలు నేర్చుకొని చదవటం నేర్చుకుంటే తరువాత దివ్యఖుర్ ఆన్‌ను ఎలా పఠించాలనే అంశంపై సుశిక్షితుల్ని చేయటానికి ఈ ప్రణాళిక రూపొందించారు. శ్రీకాళహస్తిలో సుమారు 15వేల మంది ముస్లిం జనాభా ఉన్నారు.కానీ అరబ్బి చదువుకున్న వారి సంఖ్య తక్కువ.దాంతో దివ్యఖుర్‌ఆన్‌పై అవగాహన లేదు. దాంతో మనమతం ఏం చెబుతుంది. ఎలా నడుచుకోవాలంటుంది. మన జీవిత రహస్యం ఏమిటి? అల్లాహ్ మనల్ని ఎందుకు పుట్టించాడు.మనిషి జీవిత పరమార్థం ఏమిటి అని తెలుసుకోలేక తాత్కాలికమైన జీవితంలో విలాసాలకు అవకాశం కల్పిస్తూ నష్టపోతున్నారని కాబట్టి దివ్యఖుర్‌ఆన్‌పై అవగాహన ఉంటే ప్రతి ఒక్కరి జీవితం సన్మార్గంలో నడుస్తుందని దాని ద్వారా కుటుంబాల్లో శాంతి సౌఖ్యం ఉంటుందని వివరిస్తూ శిక్షణ ఇవ్వనున్నారు. ఈ సదవకాశాన్ని శ్రీకాళహస్తి ముస్లింలు సద్వినియోగం చేసుకోవాలని జమియతుల ఉలమ ముఫ్తీ నయిం సాహెబ్ వివరించారు.

# చంద్రబాబుకు బెయిల్ రాకుండా జగన్ కుయుక్తులు

## ములాఖత్ అనంతరం మీడియాతో మాజీ మంత్రి చిన రాజప్ప



**ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా బ్యూరో,అక్టోబర్ 3, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకు బెయిల్ రాకుండా సీఎం జగన్ కుయుక్తులు పన్నుతున్నారని మాజీ మంత్రి నిమ్మకాయల చిన రాజప్ప ఆరోపించారు. జగన్‌కు ఓటమి భయం పట్టుకుందని అన్నారు. రాజమహేంద్రవరంలోని కేంద్ర కారాగారంలో చంద్రబాబు నాయుడుతో నారా భువనేశ్వరి, బ్రాహ్మణితో కలిసి చిన రాజప్ప మంగళవారం ములాఖత్ అయ్యారు. అనంతరం కారాగారం బయట మీడియాతో మాట్లాడుతూ అక్రమ కేసులతో చంద్రబాబు జైల్లో ఉన్నా రాష్ట్రం నాశనం అవుతుందనే బాధలోనే ఉన్నారన్నారు. రాష్ట్రంలోని ప్రజలు, కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని చంద్రబాబు చెప్పారని తెలిపారు. న్యాయ పోరాటం చేద్దాం న్యాయంగానే గెలుద్దాం అని చంద్రబాబు అన్నారని, చంద్రబాబు ధైర్యంగా ఆరోగ్యంగానే ఉన్నారన్నారు. అరాచక పాలనపై మరింతగా పోరాడాలని చంద్రబాబు సూచించారని, రాష్ట్రమంతటా చంద్రబాబుకు ప్రజలు స్వచ్ఛందంగా మద్దతిస్తున్నారని, 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఇలాంటి పరిస్థితులు చంద్రబాబు ఏనాడూ చూడలేదని రాజప్ప ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు మంచి చేయాలనే చంద్రబాబు తపన పడుతున్నారని, ప్రజలంతా చంద్రబాబుకు అండగా ఉండి వచ్చే ఎన్నికల్లో జగన్‌ను ప్రజలు ఓటమితో తరిమి కొట్టాలని రాజప్ప అన్నారు. మాజీ మంత్రి బండారు సత్యనారాయణను అన్యాయంగా అరెస్టు చేసి గుంటూరుకు తరలించారని కనీసం మందులు కూడా ఇవ్వనీయకుండా పోలీసులు నిర్దయగా వ్యవహరిస్తున్నారన్నారు. వైసిపికి పోలీసులు తొత్తులా వ్యవహరిస్తున్నారని శాంతి భద్రతలు బాగుంటనే రాష్ట్రం బాగుంటుందని, భువనేశ్వరి చేపట్టిన సత్యమేవ జయతే దీక్షకు జనం వేలాదిగా వచ్చి మద్దతు తెలిపారన్నారు. జగన్ పతనం ప్రారంభమైందని నారా కుటుంబం నుండి ప్రజల్లో నిత్యం ఒకరు ఉండాలనే భువనేశ్వరి పోరాడుతున్నారని జనసేన–టిడిపి నాయకులతో కలిసి త్వరలో ఉమ్మడి కమిటీ ఉంటుందని చెప్పారు. అందర్ని సమన్వయం చేసుకుని ముందుకు సాగాలని చంద్రబాబు మాకు ఆదేశించారని చిన రాజప్ప వెల్లడించారు.

# నర్సాపూర్-బెంగళూరు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లు నవంబర్ వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 3 ప్రభాతవార్త** రాష్ట్రం మీదుగా నర్సా పూర్-బెంగుళూరు-నర్సా పూర్‌ల మధ్య తిరుగుతున్న నెంబర్ 07153/54 నర్సా పూర్ ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ప్రయాణికుల సౌకర్యార్థం నవంబర్ ఆఖరు వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ప్రతి శుక్రవారం నర్సా పూర్ నుంచి బెంగుళూరుకు బయల్దేరే నెంబర్ 07153 వారాంతపు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 13 నుంచి నవంబర్ 29 వరకు పొడిగించారు. తిరుగు ప్రయాణంలో ప్రతి శనివారం బెంగుళూరు నుంచినర్సా పూర్ బయల్దేరే నెంబర్ 07154 వారాంతపు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 14 నుంచి నవంబర్ 30 వరకు పొడిగించామన్నారు.

# ఎస్వీబిసి ట్రస్టుకు రూ.11లక్షలు విరాళం



**తిరుమల,అక్టోబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఎస్వీబిసి ట్రస్టుకుదాత 11లక్షలు రూపాయలు చెక్కు విరాళంగా అందించారు. మంగళవారం మహారాష్ట్ర అమరావతికి చెందిన రిద్ధి సిద్ధి ట్రేడర్స్ అధినేత విపుల్ వెనిశ్యామ్ అగర్వాల్ 11లక్షలు విరాళాలను ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్‌కు అందజేశారు.

# మీడియాలో ప్రసారాలతో కిడ్నాప్ చేసిన బాలుడిని అప్పగించిన మహిళ

## - తిరుపతిలో వీడిన తమిళనాడు పిల్లాడి అపహరణ కేసు

**తిరుపతి క్రైం, అక్టోబర్ 3, ప్రభాతవార్త:** తిరుమలకు వచ్చి తిరుగుప్రయాణంలో తిరుపతి ఆర్టీసి బస్టాండులో తల్లిదండ్రులతో కలసి నిద్రిస్తున్న బాలుడ్ని అపహరించుకెళ్ళిన ఘటనపై మీడియాలో ప్రసారం కావడంతో నిందితురాలైన మహిళ బాబును పోలీసులకు అప్పగించి నిజాయితీ చాటుకుంది. దీంతో బాబు అపహరణకు గురైన కొన్ని గంటల్లోపే తిరుపతి పోలీసులు ఏర్పేడు పోలీసుల సహకారంతో కేసును చేధించి నిందితుడ్ని అరెస్టు చేశారు. మంగళవారం తెల్లవారు జామున 2.12 గంటల ప్రాంతంలో తిరుపతి ఆర్టీసి బస్టాండులో చెన్నై బస్ ప్లాట్ ఫామ్ రిజర్వేషన్ టికెట్ కౌంటర్ దగ్గర చెన్నై పురసువాకంకి చెందిన అరుల్ మురుగన్(02)తన తల్లిదండ్రులు మీనా, చంద్రశేఖర్, అన్న మోఘన వసంత్ (08)తో నిద్రిస్తుండగా ఆ బాలుడు కనిపించకుండా పోయినట్లు తల్లిదండ్రుల నుంచి పోలీసులకు ఫిర్యాదు అందింది. తిరుపతి డిఎస్పి ఎ. సురేంద్ర రెడ్డి, రాత్రి డ్యూటీలో ఉండిన తిరుపతి సిసిఎస్ డిఎస్పి రవి కుమార్, ఈస్టు సిఐ మహేశ్వర్ రెడ్డి తమ సిబ్బందితో గాలింపు చేపట్టారు. అప్పటికే మీడియాలో బాలుడి అపహరణ కేసు వివరాలు రావడంతో బాబును ఎత్తుకెళ్ళిన అవిలాల సుధాకర్ , అతనిని తీసుకుని ఏర్పేడు మండలం మాధవమాల గ్రామంలో ధనమ్మ అనే మహిళ వద్ద వదిలిపెట్టాడు. సిసిటివి ఫుటేజ్‌ల ద్వారా తప్పిపోయిన బాలుడిని ముద్దాయి అవిలాల సుధాకర్ అపహరించినాడని గుర్తించి, పోలీసు బృందం ఆమె వద్దకు వెళ్లి బాలున్ని క్షేమంగా తీసుకువచ్చి తల్లిదండ్రులకు అప్పగించినట్లు ఎస్‌పి పరమేశ్వరరెడ్డి తెలిపారు.



కిడ్నాప్‌కు గురైన బాలున్ని క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగిస్తున్న ఎస్పి పరమేశ్వర రెడ్డి

# మేధావులపై కేంద్ర ప్రభుత్వ ఎన్ఐఏ అనుచిత చర్యలను నిరసించాలి

## మాజీ ఎమ్మెల్సీ డా.గేయానంద్

**అనంతపురం, అక్టోబర్ 3 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం పౌర సమాజంలో ఒక ముఖ్యమైన గుర్తింపు కలిగిన మేధావులు- మాజీ ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, ప్రఖ్యాత లాయర్ రసూల్‌పై అనుచితంగా, అన్యాయంగా ఎన్ఐఎ కేసులలో చేర్చాడాన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను అని అనంతపురం మాజీ ఎమ్మెల్సీ గేయానంద్ ఒక ప్రకటనలో తప్పుబట్టారు. నిన్న ఉదయానే , వారిద్దరి ఇళ్లకు వెళ్లిన బెంగుళూరు ఎన్ఐఏ పోలీసులు, ఇళ్లను సోదా చేశారు. వాళ్లకు మాములు పుస్తకాలు తప్ప ఇంకేమీ దొరకలేదు అని చెప్పారు. వారిద్దరూ సాధారణజీవితం గడుపుతున్న వారు. సామాన్యుల వైపు, రాజ్యాంగం ఇచ్చిన హక్కులవైపు నిలబడి, అన్యాయాన్ని అసమానతలను ప్రశ్నిస్తున్న వాళ్లు అని చెప్పారు. వాళ్ల జీవితం అంతా బహిరంగమే. విభిన్న అభిప్రాయాలు ఉన్న మేమంతా వారితో కలిసి పని చేస్తున్నామన్నారు. ఒక గౌరవనీయమైన స్థానంలో ఉన్న వారిని, సంబంధం లేని కేసులో చేర్చడం ద్వారా మేధావులను సామాజిక కార్యకర్తలను భయపెట్టవచ్చని అనుకోవడం మూర్ఖత్వం అని ఆయన ఖండించారు. చట్ట విరుద్ధం. నిజానికి ఇప్పటికే ఈ విషయం ఎన్ఐఏకు అర్థమయ్యే ఉంటుంది. చంద్రశేఖర్‌పై, రసూల్‌పై ఎన్ఐఎ పెట్టిన తప్పుడు కేసులను ఉపసంహరించుకోవాలని నేను డిమాండ్ చేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని కోరుతున్నట్లు ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఆనాడు రాక్షస పాలన అంతమొందించింది మహిసాసుర మర్ధని ఈనాడు జగన్ పాలనను అంతమొందించేది టిడిపినే

## బండారు సత్యానందరావు



**ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా బ్యూరో,అక్టోబర్ 3, ప్రభాతవార్త :** రాక్షస పాలనను అంతమొందించింది మహిసాసుర మర్ధిని రూపంలో అమ్మవారు అని రాష్ట్రంలో జగన్ పాలనను అంత మొందించేది తెలుగుదేశం పార్టీనేనని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్త పేట నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ బండారు సత్యానందరావు అన్నారు. చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టును నిరసిస్తూ రావులపాలెం నందు 21వ రోజు క్లస్టర్ -9 ( మడికి, చెముడులంక, బడుగువాని లంక, చొప్పెల్ల, మూలస్థానం, నర్సిపూడి, మోదుకూరు, నవాబుపేట గుమ్మిలేరు) గ్రామాల ఆధ్వర్యంలో సాంస్కృతిక విభాగం వారు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఆనాడు దేవతలు చేసిన చిన్న చిన్న తప్పిదాల వల్ల రాక్షసుల పాలనలో దేవతలే అనేక ఇబ్బందులు పడ్డారని, ఒక్క ఛాన్స్ అని గద్దెనెక్కిన జగన్మోహనరెడ్డి పాలన రాక్షస పాలనను మించిపోయిందని ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ దుర్భరమైన , ఘోరమైన రాక్షస పాలన అంతమోందాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఖచ్చితంగా ఉందని సత్యానందరావు అన్నారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక విభాగం, కొత్తపేట నియోజకవర్గ నాయకులతో పాటు రాష్ట్ర కార్యదర్శి, కొత్తపేట నియోజకవర్గ పరిశీలకులు వాసిరెడ్డి రాంబాబు పాల్గొన్నారు.



# ఆయన ఆరోపణలు బాధించాయి

## -బండారు వ్యాఖ్యలపై మంత్రి రోజా ఆవేదన

**తిరుపతిరూరల్, అక్టోబర్ 3 ప్రభాతవార్త:** మహిళ మంత్రి పట్ల టిడిపి మాజీ మంత్రి బండారు సత్యనారాయణ ఆరోపణలు, వ్యాఖ్యలు తనను ఎంతగానో బాధించాయని రాష్ట్ర మంత్రి ఆర్‌కె రోజా ఆవేదన వ్యక్తం చేశారు. ఓ దశలో రోజా బండారు వ్యక్తిగత వ్యాఖ్యలపై కలతచెంది కన్నీటిపర్యంతమయ్యారు. మంగళవారం సాయంత్రం తిరుపతిలోని ఆమె నివాసముంటున్న విల్లాస్‌లో మీడియా సమావేశం ఏర్పాటుచేసి బండారు వ్యాఖ్యలపై విరుచుకుపడ్డారు.సత్య నారాయణ సంస్కార హీనంగా, అసభ్య పదజాలంతో చిత్రహింసలకు గురి చేయడం సబబు కాదన్నారు. సత్యనారాయణ తన కుటుంబ సభ్యులైన తన భార్య, కూతురు గురించి కూడా ఇలానే మాట్లాడతారా అని ప్రశ్నించారు. వైకాపాలో ఉండే మహిళలకు కుటుంబాలు లేవా అని నిలదీశారు. బండారు సత్య నారాయణ తనపై చేసిన ఆరోణలను టిడిపి నేతలు సమర్థించడం సరికాదని ఆమె ఖండించారు.మహిళపై అసభ్యకర, అభ్యంతకర ఆరోణలు చేస్తే బండారు కుటుంబం, టిడిపి ఖండించకుండా ఆయనకు మద్దతు ఇస్తోందని మండిపడ్డారు. మహిళలు నచ్చినట్టుగా బ్రతకమని సుప్రీంకోర్టు కూడా చెప్పిన విషయాన్ని ఆమె గుర్తు చేసారు.

# చంద్రబాబు అక్రమ అరెస్టుపై ప్రజల్లోకి వెళ్తాం

## - రేపటితో ముగియనున్న రిలే నిరాహార దీక్షలు

## - మాజీ శాసనసభ్యులు వైకుంఠంప్రభాకర్ చౌదరి

**అనంతపురం, అక్టోబర్ 3 ప్రభాతవార్త బ్యూరో** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుపై ప్రజల్లోకి వెళ్లాలని పార్టీ నిర్ణయించినట్లు అనంతపురం మాజీ శాసనసభ్యులు వైకుంఠంప్రభాకర్‌చౌదరి పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు పార్టీ అధ్యక్షుడు అచ్చంన ఆయుడుతో మంగళగిరి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేవంలో వైకుంఠం ప్రభాకర్‌చౌదరి పాల్గొన్నారు. సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. రిలే నిరాహార దీక్షలు బుధవారంతో ముగించాలని నిర్ణయించారు. గ్రామ, బూతు, వార్డు స్థాయికి చంద్రబాబు అక్రమ అరెస్టు అంశం తీసుకెళ్లాలని, అక్కడే సమావేశాలు రచ్చబండ కార్యక్రమాలు నిర్వహించాలని, వచ్చే ఎన్నికల్లో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని నిర్ణయించినట్లు తెలిపారు. సమావేశంలో మాజీ మండలి చైర్మన్ షరీప్, ఎమ్మెల్సీ అశోక్‌బాబు, దేవళ్ల మురళీ, పార్టీ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి

# ఎపి ఓటర్ల జాబితాలో అక్రమాలు

## సిఎఫ్‌డి కార్యదర్శి నిమ్మగడ్డ రమేష్



**విజయవాడ,అక్టోబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ఓటర్ల జాబితాలో అక్రమాలు జరిగాయంటూ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి(సీఈవో)కి సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ(సీఎఫ్‌డి)ఫిర్యాదు చేసింది.సీఎఫ్‌డి కార్యదర్శి నిమ్మగడ్డ రమేష్‌కుమార్ సీఈవోకు వినతిపత్రం సమర్పించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను అధ్యాపకులకు ఇవ్వాలని కోరారు.ఈ ప్రక్రియను గ్రామ,వార్డు,సచివాలయ సిబ్బంది చేపట్టారని సీఈవో దృష్టికి తీసుకెళ్ళారు.సిబ్బందికి అనుభవలేమి,బూత లెవెల్ అధికారుల అనుభవ రాహిత్యంతో జాబిత ాలో తప్పులు దొర్లుతునా్న యని స్పష్టం చేసారు.వారి తప్పిదాలతో ఓటర్లు రైట్ టూ ఓట్' అంశాన్ని కోల్పోతున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు.ఓటర్ల జాబితాలో అక్రమాలు, భారీగా ఓట్ల తొలిగింపు జరిగినట్లు తమ దృష్టికి వచ్చిందని సీఎఫ్‌డీ వినతి పత్రంలో పేర్కొంది.గ్రామ,వార్డు సచివాలయ సిబ్బంది.వాలంటీర్లపై రాజకీయ నేపథ్య ఆరోపణలు ఉన్నాయని,ఈ క్రమంలో వారిని ఎన్నికల ప్రక్రియ నుంచి దూరంగా ఉంచాలని కోరింది. ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో ఉపాధ్యాయులకు అపార అనుభవం ఉందన్న సీఎఫ్‌డీ.,అనుభవం గల టీచర్లు ఎన్నికల ప్రక్రియను అప్పగించాలని సీఎఫ్‌డి ఎన్నికల అధికారికి విజ్ఞప్తి చేసింది.

## కెసిఆర్ ఎన్డీయేలో చేరాలనుకున్నది నిజమని తేలింది: మాణిక్‌రావు ఠాకరే

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** జిహెచ్ఎంసి ఎన్నికల తరువాత సిఎం కెసిఆర్ ప్రధానమంత్రిని కలిసి ఎన్డీఏ లో చేరుతామని చెప్పడం ఇన్నాళ్ళు బిజెపి బిఆర్ఎస్ ఒక్కటే అని మేం చెబుతున్న మాటలు వాస్తమని ప్రజలు గుర్తించాలని ఎఐసిసి ఇన్‌చార్జీ మాణిక్‌రావుఠాకరే అన్నారు. మంత్రి కెటిఆర్‌ను ముఖ్యమంత్రిని చేయడానికి కెసిఆర్ ఈ నిర్ణయం తీసుకున్నారని ఇది రెండేళ్ళుగా టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి చెబుతున్న మాటలు నరేంద్రమోడీ నిజామాబాద్ వ్యాఖ్యలు ప్రబల నిదర్శనమన్నారు.

# ఆ మూడు ప్రధాన హామీలు ఏమయ్యాయి?

## ప్రధానికి మంత్రి కెటిఆర్ సూటి ప్రశ్న

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** ప్రధాన మంత్రి నరేంద్రమోడికి మంత్రి కెటిఆర్ మూడు హామీల సంగతేమిటి అంటూ ప్రశ్నించారు. మా ఖాజీపేట కోచ్ ఫ్యాక్టరీకి ప్రాణం పోసేదెప్పుడు, మా బయ్యారం ఉక్కు కర్మాగారం నిర్మించేది ఎప్పుడు? మా పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా దక్కేదెప్పుడు అంటూ ప్రశ్నించారు. మూడు రోజుల వ్యవధిలో రెండోసారి మోడి వచ్చారని, మరి ఆ మూడు విజభన హక్కులకు దక్కేది ఎప్పుడు అంటూ ప్రశ్నించారు. పదేళ్ల నుంచి పాతరేసి ఎంతకాలం ఈ అబద్దాల జాతర? మీ మనసు కరిగేదెప్పుడు తెలంగాణ గోస తీరేదెప్పుడు? గుండెల్లో గుజరాత్‌ను పెట్టుకుని తెలంగాణ గుండెల్లో గునపాలా? కోచ్ ఫ్యాక్టరీ, ఉక్కు కర్మాగారం ఊపిరి తీశారన్నారు. లక్షల ఉద్యోగాలిచ్చే ఐటిఐఆర్‌ను ఆగం చేశారు. మా ప్రాజెక్టుకు జాతీయ హోదా హామిని తుంగలో తొక్కారన్నారు. దశాబ్దాలపాటు దగాపడిన పాలమూరుకు ద్రోహం చేసి వెళ్లిపోయారన్నారు. మీ పదేళ్ల పాలనలో 4 కోట్ల తెలంగాణ ప్రజలను కాదు, 140 కోట్ల భారతీయులను మోసం చేశారన్నారు. 2022 నాటికి రైతుల ఆదాయం డబుల్ అన్నారు. దేశంలో ప్రతి ఒక్కరికి సొంత ఇళ్లు అన్నారు. యేటా రెండు కోట్ల ఉద్యోగాలిస్తామన్నారు. పెట్రోల్ ధరలను నియంత్రిస్తామన్నారు. మీ దోస్తుకు ఇచ్చిన హామీలు తప్ప, దేశ ప్రజలకు ఇచ్చిన ఒక్క మాటను నెరవేర్చరా అంటూ ప్రశ్నించారు. మీ పసుపు బోర్డు ప్రకటన కూడా మహిళా రిజర్వేషన్ మాదిరిగానే ఉందన్నారు. ఎన్నికల వేళ హంగామా ఇప్పుడు మరి అది అమలు అయ్యేది ఎప్పుడో అన్నారు. ప్రధానిగా మీ పదేళ్ల పాలనలో ఆదానీకి తప్ప అమ్ ఆద్మీకి దక్కిందేంటి అంటూ ప్రశ్నించారు. మా మూడు ప్రధాన హామీలు నెరవేర్చకకకపోతే వచ్చే ఎన్నికల్లో బిజెపి గూడు చెదరడం పక్కా అన్నారు. మళ్లీ వంద స్థానాల్లో మీ డిపాజిట్లు గల్లంతవ్వడం గ్యారెంటీ అంటూ ట్వీట్ చేశారు.

# రాష్ట్రంలో బిసి కుల గణన చేపట్టాలి

## సిఎం కెసిఆర్‌కు లేఖ రాసిన టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 3,ప్రభాతవార్త:** సుదీర్ఘకాలంగా డిమాండ్ చేస్తున్న బిసి కులగణను తెలంగాణ రాష్ట్రప్రభుత్వం వెంటనే చేపట్టాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావుకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి లేఖరాస్తూ కోరినారు. కులగణన తోనే బిసి వర్గాలకు న్యాయం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగం ఆర్టికల్ 15,16 ప్రకారం విద్యా ఉద్యోగాలలో బిసిలకు కల్పించిన రిజర్వేషన్ మరింత కట్టుదిట్టంగా అమలు చేసే అవకాశం ఉంటుంది అని లేఖలో పేర్కొన్నారు. కేంద్రంలో బిజెపిప్రభుత్వం బిసి గణన పట్టించ ుకోవడంలేదని బిసి అని చెప్పుకొనే మోది బిసిల న్యాయమైన డిమాండ్ పట్టించుకోవడంలేదని ఆయన ఆక్షేపించారు.మీ ప్రభుత్వం కూడా బిసిల సంక్షేమం గాలికి వదిలేసిందని ఆయన దుయ్యబట్టారు.

బిసిలకు ఎంతో చేశామని చెప్పుకోవడమే కానీ చేసింది శూన్యమని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. బిసి సంక్షేమం కోసం కొత్త పాలసీ తెస్తామని చెప్పినమాటలు ఉత్తముచ్చటగానే మిగిలింది,.బిసి కులగణ సర్వేతోపాటు కుటుంబ సమగ్రసర్వేను బయట పెట్టాలని అపుడే సామాజికంగా రాజకీయంగా బిసిలకు న్యాయం దక్కుతుందని ఆయన తెలిపారు. మహిళా బిల్లు ఆమోదించిన సమయంలో రాహుల్‌గాంధీ బిసి జనాభాగణన చేసి వెనుకబడిన తరగతుల రాజకీయ సామాజిక అభ్యున్నతి చేపట్టాలని కోరారని గుర్తుచేశారు,.కేంద్రంలో బిజెపి సర్కార్ ఎన్ని అడ్డంకులు సృష్టించినా బీహార్ బిసి కులగణన విజయవంతంగా చేసింది అని కీర్తించారు. బిసి కులగణనకు కాంగ్రెస్ మద్దతు వుంటుందని ఆయన తెలిపారు. బిసిసంఘాల ఆందోళనకు మద్దతు ఇస్తామని తెలిపారు.

# ఓటుకు నోటు కేసులో రేవంత్‌కు చుక్కెదురు

## 'అవినీతి నిరోధక చట్టం పరిధిలో చూడాలి': సుప్రీం

## రేవంత్ పిటిషన్ గతంలో తిరస్కరించిన హైకోర్టు

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త :** ఓటుకు నోటు కేసులో టిపిసిసి అధ్యక్షుడు రేవంతర్‌రెడ్డికి సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. ఓటుకు నోటుకేసు అవినీతి నిరోధక చట్టం పరిధిలోకి రాదంటూ రేవంత్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను దేశ సర్వోన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. పిటీషన్‌పై జస్టిస్ సంజీవ్‌ఖన్నా జస్టిస్ ఎస్వీఎన్ భట్టీలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం మంగళవారం విచారణ జరిపింది. ఈ కేసును గతంలో హైకోర్టులో కొట్టి వేయడంతో రేవంత్‌రెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ కెసును సుప్రీంకోర్టు కూడా డిస్మిస్ చేయడంతో రేవంత్‌రెడ్డికి మరోసారి భంగపాటు తప్పలేదు. తెలుగు రాష్ట్రాలలో ఓటుకు నోటు కేసు సంచలనం సృష్టించింది. తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపికి అనుకూలంగా ఓటు వేయాలని ఎమ్మెల్సీ స్టీఫెన్‌సన్‌ను ప్రలోభాలకు గురిచేసిన వీడియో కూడా ప్రసారమాధ్యమాల్లో చక్కర్లు కొట్టాయి. రేవంత్‌రెడ్డి భారీ మొత్తం నగదుతో స్టీఫెన్‌సన్ ఇంటికి వెళ్ళారు.2021లో మే నెలలో సుప్రీం కోర్టు ఈ కేసును విచారణ జరిపింది. రేవంత్ దాఖలు చేసిన పిటీషన్‌పై ఐదు వారాల్లో నిర్ణయం తీసుకోవానలి మే 28, 2021లో న్యాయమూర్తులు బిఆర్ గవాయి సూర్యకాంత్‌లు ఆదేశించారు. ఈ కేసులో నారా చంద్రబాబు నాయుడిని కూడా ముద్దాయిగా చేర్చాలని ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి న్యాయపోరాటం చేస్తున్న క్రమంలో నేడు సుప్రీంలో విచారణకు వచ్చింది.ఓటుకు నోటు కేసు వ్యవహారంలో ఐదుగురు సాక్షులను ఒకేసారి క్రాస్ ఎగ్జామిన్ చేయడానికి అవకాశం కల్పించాలని రేవంత్‌రెడ్డి చేసిన పిటీషన్‌పై సుప్రీమ్ కోర్టు విచారణ ముగించింది. హైకోర్టు నిర్ణయం తీసుకోవాలని ఇప్పటికే ఉత్తర్వులు ఇచ్చినందున ఇకపై ఈ కేసు విచారణ సుప్రీంకోర్టులో అవసరంలేదని ధర్మాసనం అభిప్రాయవ్యక్తం చేసింది. పిటిషన్‌పై తదుపరి నిర్ణయం హైకోర్టు పరిధిలో ఉంది కాబట్టి విచారణ ముగిస్తున్నట్లు జస్టిస్ సంజీవ్‌ఖన్నా ,జస్టిస్ ఎస్‌విన్ భట్టీ ధర్మాసనం ప్రకటించింది. దీనితో ఓటుకు నోటుకేసు విచారణ హైకోర్టులో జరుగనుంది.

# మనోహార్‌రెడ్డి లక్ష్యం నెరవేరింది..

## నా తరపున అభినందనలు చెప్పండి: ప్రధాని మోడీ

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** ఇందూరు గర్జన సభలో పసుపు బోర్డు ఉద్యమ నాయకుడు మనోహార్‌రెడ్డి గురించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బండి సంజయ్‌కుమార్‌ను వివ రాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా మనోహార్‌రెడ్డి గురించి వివరించారు. పసుపు బోర్డు కోసం చెప్పులు లేకండా తిరిగిన కార్యకర్త పేరు ఏమిటని వివరాలు ఆరా తీశారు. సార్ ఆ రైతు పేరు మనోహార్‌రెడ్డి పసుపుబోర్డు కోసం ఎన్నో సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నారని వివరించారు. పసుపుబోర్డు వచ్చే వరకు కాళ్లకు చెప్పులు వేసుకోబోనని శపథం చేసి 2011 నవంబరు 4వ తేది నుంచి చెప్పులు లేకుండా తిరుగుతున్నాడని బండి సంజయ్ వివరించారు. ఆయన లక్ష్యం నెరవేరింది. ఆయనకు నా అభినందనలు చెప్పాలని మోడి పేర్కొన్నారు.

**పిఎం మోడీ సభకు డుమ్మా కొట్టిన కీలక నేతలు**

ప్రధానమంత్రి నరేంద్రమోడి తెలంగాణలో పర్యటిస్తున్నారు. ఈ సమయంలో మోడి పర్యట నలో పలువురు కీలక నేతలు ఎక్కడా కనిపించలేదు. రాష్ట్రంలో పార్టీకి సంబంధించిన కీలక నేతలు కనిపించడకపోవడంపై పలురకాల అనుమానాలు కలుగుతున్నాయి. పాలమూరు సభతో పాటు నిజామాబాద్‌లలో కూడా నేతలు దూరంగా న్నారు. మాజీ ఎంపి విజయశాంతితో పాటు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఏనుగు రవీందర్‌రెడ్డిలు దూరంగా ఉన్నారు. కొంత కాలం గా పార్టీ తీరుపై అసంతృప్తితో ఉన్నారు. ప్రధాని తెలంగాణ వచ్చిన సందర్భంగ మాజీ ఎంపి వివేక్ ఢిల్లీలో ఉన్నారు.

# అరకొర మధ్యంతర భృతితో ఉద్యోగులను అవమానపరచడం తగదు

## సిఎం కెసిఆర్‌కు భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి లేఖ

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** పిఆర్‌సి గడువు ముగిసి మూడు నెలలు కావొస్తున్న తరుణంలో అరకొరగా ఐదు శాతం మధ్యంతర భృతి (ఐఆర్) ప్రకటించి ఉద్యోగులను అవమానపరిచారని భువనగరి ఎంపి కొమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్యమంత్రికి లేఖ రాస్తూ నిందించారు. తెలంగాణ ఉద్యమకాలంలో తమ ఉద్యోగాలనడు పక్కనపెట్టి పోరాటం చేసిన ఉద్యోగులకు చివరకు మొండిచెయ్యి మిగిలిందని ఆవేదన చెందారు, సకల జనుల సమ్మెలో పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో మీ ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఐఆర్ ఒక్కటి కూడా ఇవ్వలేదని ఆయన దుయ్యబట్టారు. పిఆర్‌సి సమయంలో మూడు నెలల క్రితమే ముగిసిన కూడా ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో కమిటీ వేయడం సిగ్గుచేటని స్టార్‌కాంపైనర్ వేంకటరెడ్డి దుయ్యబట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాజశేఖర్‌రెడ్డి 2004 8శాతం ఐఆర్,2009లో 22శాతం ఇచ్చారు. కిరణ్‌రెడ్డి 27శాతం ఇచ్చారు. మీరు 2018 లో 0 ఐఆర్ ఇచ్చారు. ఉద్యోగుల పోరాటం వల్లే తెలంగాణ సాధ్యమైందని మీరు మరిచిపోయారు అని నిందించారు. ఉద్యోగులు సంఘటమై పోరాడి వారి న్యాయమైన డిమాండ్ సాధించుకోవాలని ఆయన కోరారు. ఉద్యోగులు కూడా గుండెల మీద చెయ్యివేసుకొని ఆలోచించాలి. ఉద్యోగ వ్యతిరేక ప్రభుత్వంపై తిరుగుబాటు చేయాలి.రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే ఐఆర్ పిఆర్‌సి డిఎ ప్రకటించి అందరికి లాభం చేస్తామని ఆయన తెలిపారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
బుధవారం, 4 అక్టోబర్, 2023



11లో

### జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు

# సద్వినియోగం చేసుకోండి

ప్రజల ఆరోగ్యమే సీఎం లక్ష్యం -ప్రత్యేక వైద్యులతో వైద్యపరీక్షలు -రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమం వైద్య విద్య శాఖా, జిల్లా ఇంచార్జి మంత్రి రజని

# సీఎం జగన్‌పై చెక్కు చెదరని అభిమానం

ఇప్పటికిప్పుడు ఎన్నికలొస్తే 25 సీట్లు మావే ... చంద్రబాబు అరెస్టు తర్వాత టైమ్స్ నౌ సర్వేలో వెల్లడి



విశాఖపట్నం, అక్టోబర్3, ప్రభాతవార్త ప్రతినిధి

ఎన్నికలకు ముందు నిర్వహించిన అన్ని సర్వేల్లోనూ ఫ్యాన్ ప్రభంజనం సృష్టిస్తోందని, ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే వైసీపీకి 25 ఎంపీ సీట్లు గెలుచుకుంటుందని రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి చెప్పా రు. ప్రముఖ టీవీ ఛానెల్ టౌమ్స్ నౌ సర్వేలో వెల్లడైందని ఆయన తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియావేదికగా మంగళవారం పలు అంశాలపై ఆయన స్పందించారు. ఇటీవల చంద్రబాబు అరెస్టు తర్వాతటైమ్స్ నౌ సంస్థ నిర్వహించిన తాజా సర్వేలో సీఎం జగన్ సారథ్యంలో వైకాపాకు ప్రజలు అందలమెకి ్కంచారన్నారు. వైకాపాకు 51.10శాతం ఓటర్లు మద్ధతు పలుకుతుండగా, ప్రతిపక్షపార్ీ టీడీపీకి 36.4 శాతం మాత్రమే ఓట్లు వస్తాయని సర్వే వెల్లడించిందని అన్నారు. స్కిల్‌డవలప్‌మెంట్ మిగతా 11లో

# ప్రజల ఆరోగ్య సంరక్షణే సీఎం లక్ష్యం : బూడి


11లో



# చంద్రబాబు ఉదయించే సూర్యుడిలా తిరిగొస్తారు

-మాజీమంత్రి గంటా శ్రీనివాసరావు వెల్లడి






11లో

### జీవిఎంసీ 3,4 జోన్ల పరిధిలో

# ప్రమాదకరమైన హోర్డింగ్‌ల తొలగింపు

జీవీఎంసీ డిప్యూటీ సిటీ ప్లానర్ పద్మజ



విశాఖపట్నం, అక్టోబర్ 3, ప్రభాతవార్త

విశాఖపట్నం నగర పాలక మూడు నాలుగు జోన్లలో ప్రమాదకరమైన హోర్డింగలను తొలగించడం జరిగిందని జివిఎంసీ డిప్యూటీ సిటీ ప్లానర్ పద ్మజ మంగళవారం ఒక ప్రకటనలో తెలియ జేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రోడ్ సేఫ్టీ సమావేశము యొక్క నిర్ణయం మేరకు జివిఎంసీ కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మ ఆదేశాలతో మూడు నాలుగు జోన్ల పరిధిలో పాదచారుల నడక మార్గమునకు అడ్డంగా ఉన్న ప్రమాదకరమైన అభ్యంతరమైన హోర్టింగ్లను జివిఎంసీ పట్టణ ప్రణాళిక ప్రకటన విభాగం ఆధ్వర్యంలో తొలగించడం జరిగిందని ఆమె తెలిపారు.

### విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శిగా

# కోమటి శ్రీనివాసరావు నియామకం

రాష్ట్ర సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా కమిటీ నియామకం


11లో

# అందరూ ఆరోగ్యంతో ఉండాలన్నదే జగనన్న లక్ష్యం



మాజీమంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు -భీమిలి నియోజకవర్గం -రూరల్-అర్బన్‌లో పర్యటన

11లో

# గిరిజన నిరుద్యోగ యువతకు సివిల్స్ శిక్షణ



10లో

7వ తేదీ సాయంత్రం వరకు దరఖాస్తులు స్వీకరణ -15న మొదటి దశ పరీక్ష 18 ఫలితాలు వెల్లడి -22న రెండవ దశ పరీక్ష... రెండవ దశలో నెగిటివ్ మార్కులు -24న ఫలితాలు వెల్లడి... 27, 28 తేదీల్లో ఇంటర్వ్యూలు -50 మందిని ఎంపిక చేసి 9 నెలలు సివిల్స్ శిక్షణ - అరకు కాఫీకి ఫైన్ కప్ అవార్డు : ఐటిడిఏ పీఓ వి.అభిషేక్

### పలు చోరీ కేసుల్లో

# ఏడుగురు అరెస్టు

- సుమారు 68 గ్రాముల బంగారు నగలు స్వాధీనం

11లో



# 8న మిసెస్ వైజాగ్ -2023 పోటీలు



11లో

### గోవిందపాలెం, తంతటి పరిధిలో

# జగనన్న ఆరోగ్య సురక్ష

ఎలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు


11లో

### రైతునేస్తం పురస్కారానికి

# బంగారు థ్సానీ ఎంపిక

విజయవాడలో ప్రదానం చేయనున్న మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య -వెల్లువెత్తుతున్న ప్రశంసల వర్షం


11లో

## పేదవిద్యార్థులకు పాదరక్షలు అందజేత



నక్కపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త

నక్కపల్లి మండలం వేంపాడు జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో బిగ్‌హెల్పుఫర్ ఎడ్యుకేషన్ సంస్థ పాఠశాలలో చదువుతున్న 20మంది పేదవిద్యార్థినీ విద్యార్థులకు ఆగష్టునెలకు సంబంధించి ఒక్కొక్కరికీ 300రుపాయలు విలువైన పాదరక్షలను అందించారు. ఈకార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ఎంనర్సింగరావు, మోహన్‌రావు, రత్నకళ, గుర్నాదం, గోవిందరావు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన జిల్లాస్థాయి హాకీ అకాడమీ ఎంపికలు

నక్కపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త



కడపజిల్లా పులివెందులలో రాష్ట్రప్రభుత్వం ఏర్పాటుచేసిన గేమ్స్ టెన్నిస్, హాకీ, వాలీబాల్, బ్యాట్‌మెంటన్, బాస్కెట్‌బాల్ బాయ్స్ విభాగంలో అకాడమీ ప్రారంభించిన సంధర్భంగా పైన పేర్కొన్న 5క్రీడా అంశాలలో జిల్లాస్థాయిలో ఎంపిక లు 3నుండి 5వతేదీవరకూ జరగనున్నట్లు తెలిపారు. అందులో భాగంగా నేటిరోజు క్రీడా అంశం జిల్లాస్థాయిలో హాకీ క్రీడా ప్రాంగణం నక్కపల్లిలో చేసారు. ఈరోజు జిల్లాస్థాయిలో 30మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈఎంపికలలో భాగంగా శారీరక దారుడ్యపరీక్షలు అలాగే క్రీడానైపుణ్యత పరీక్షలు నిర్వహించారు. ఇందులో ఎంపికైన వారు ఈనెల 10వతేదీనుండి పులివెందులలో జరిగే ఎంపికలలో పాల్గొనడం జరగనుందని జిల్లాక్రీడా ప్రాధికారసంస్థ ముఖ్యశిక్షకులు ఎల్‌విరమణ తెలియచేసారు. ఈకార్యక్రమంలో హాకీకోచ్‌లు జిరాంబాబు, పీవీనాగేశ్వరరావు, ఎంఎస్‌కెరహమాన్, ఏమినెంట్ స్పోర్ట్సుపర్సన్ రమేష్, బిఎస్ హాకీఫౌండర్ సూరిబాబు, అధ్యక్షులు చిన్నఅప్పారావు, కార్యదర్శి తాతాజీ, రామచంద్రరావు, కొల్నాటిరంజిత్, కొల్నాటి నానాజీ, ప్రసాద్, ఆకేటిరమణ తదితరులు పాల్గొన్నారు.

## 3వ సెగ్మెంట్‌లో బాబుతో నేను కరపత్రాలు పంపిణీ



పాయకరావుపేట, అక్టోబర్ 3 ప్రభాతవార్త

పాయకరావుపేట పట్టణ 3వసెగ్మెంట్‌లో ఎంపీటీసి గుల్లాదివ్య సమక్షంలో మంగళవారం టిడిపి నాయకులు బాబుతోనేను కార్యక్రమం పేరిట కరపత్రాలను ఇంటింటికీ అందచేసారు. మాజీముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరెస్టు అమానుషం అంటూ తెలియచేసారు. ఈకార్యక్రమంలో పేటటిడిపి మండలపార్టీ అధ్యక్షులు పెదిరెడ్డిచిట్టిబాబు, పట్టణపార్టీ అధ్యక్షులు పెదిరెడ్డిశ్రీను, పల్లావిలియంకేరి,అచ్చిరాజు, గుల్లానాగరాజు, జూరెడ్డిప్రసాద్, వేములపూడిఅప్పారావు, బోడపాటిశ్రీను, కురందాసుశివ, లక్ష్మీనారాయణ, చిరుకూరిపేర్రాజు, పెదిరెడ్డిపండు, మలిపెద్దివెంకటరమణ, లెక్కలగోవిందు, పెన్నింటిసూరిబాబు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## బాబుకడిగిన ముత్యంలా బైటకు రావాలి!!

పాయకరావుపేట, అక్టోబర్ 3 ప్రభాతవార్త



అరట్లకోటగ్రామంలో వేంచేసిఉన్న గ్రామదేవత శ్రీశ్రీశ్రీఓరుగుంటాలమ్మతల్లి ఆలయం వద్ద అరట్లకోటకు చెందిన తెలుగుదేశం గ్రామశాఖ అధ్యక్షులు కట్టాశ్రీను అధ్యక్షతన టిడిపి మాజీముఖ్య మంత్రి చంద్రబాబు అక్రమ అరెస్టుపట్ల నిరసన తెలియచేస్తూ చంద్రబాబు కడిగిన ముత్యంలా బైటకు రావాలని అలాగే ఆయన ఆరోగ్యం బాగుండాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు ఆచరించారు. ఈకార్యక్రమంలో ముఖ్యఅతిధిగా మండల పార్టీఅధ్యక్షులు పెదిరెడ్డిచిట్టిబాబు, పట్టణపార్టీ అధ్యక్షులు పెదిరెడ్డిశ్రీను, ఎస్సీసెల్ జిల్లాప్రధాన కార్యదర్శి పల్లావిలియంకేరి, బొందుకాశీవిశ్వనాధ ం, జూరెడ్డిప్రసాద్, చిరుకూరిపేర్రాజు, వేములపూడి అప్పారావు, ప్రసాద్, చౌదరి, కోనేకొండబాబు, కుమార్, నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## గాంధీజి ఆశయాలనుఆచరణలో పెట్టింది జగనన్నే

**గాంధీ జయంతి వేడుకల్లో పాడేరుఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మి**



పాడేరు,అక్టోబర్2,ప్రభాతవార్త:

గాంధీజీ ఆశయాలను ఆచరణలో పెట్టిన వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు.గాంధీ జయంతి సందర్భంగా పాడేరు మెయిన్ రోడ్డులో ఉన్న గాంధీజీ విగ్రహానికి ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పూలదండ వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఇప్పటి వరకూ గాంధీజి కలలు కన్న గ్రామ స్వరాజ్యందిశగా జగనన్న పాలన కొనసాగిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ భారత దేశ స్వాతంత్ర సంగ్రామంలో గాంధీ పోషించిన పాత్ర చాలా గొప్పదని ఎమ్మెల్యే అన్నారు.గాంధీ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లే విషయంలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే పిలుపు నిచ్చారు.గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్య ఆశయం ఆచరణలోకి తీసుకువచ్చిన వ్యక్తి సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే అన్నారు.అందులో భాగంగా ఈరోజు ఏర్పాటు అవుతున్న గ్రామ సచివాలయాలు,రైతు భరోసా కేంద్రాలు,వెల్నెస్ కేంద్రాలు,మౌలిక సదుపాయాలు కల్పనలో భాగంగా పాఠశాలలు నిర్మాణం ఇవన్నీ కూడా గ్రామస్వరాజ్యం దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వేస్తున్న అడుగులన్నారు.గాంధీ ఆశయసాధనకు అనుగుణంగానే సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విద్యా వ్యవస్థలో సమూల మార్పులను తీసుకువచ్చారన్నారు.రాష్ట్రంలో అమలు జరుగుతున్న పథకాలు ప్రక్క రాష్ట్రాల్లో అమలు చేయడానికి ఆలోచనలు చేస్తున్నారంటే పాలనా విధానంలో సమూల మార్పులను తీసుకువచ్చి ప్రజలకు చేరువ చేసే విధానాన్ని ప్రవేశ పెట్టిన వ్యక్తి వైఎస్ జగన్ అన్నారు.రాజ్యాంగంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పొందు పరిచిన బడుగు,బలహీన వర్గాల వారికి ఆర్థిక ,సామాజిక,రాజకీయ అవకాశాలు కల్పించాలని అంశాలను ఆచరణలోకి తీసుకువస్తున్నటువంటి దేశంలో ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే అన్నారు.నాడు బ్రిటీష్ వారిని తరిమి కొట్టడంలో గాం ధీ మల్లుదొర,గాం గంటందొర,పండుపడాల్,వీరన్నపడాల్ తదితరులతో ఏ మాదిరిగా పోరాటం చేసారో ఆ మాదిరిగానే ఈరోజు గిరిజన ప్రాంతంలో ప్రజలకు మౌలిక సౌకర్యాల వారి అవసరాలు తీర్చేవిషయంలో గానీ అంతా ఐక్యంగా పనిచేయాలని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో వైసిపి మండల పార్టీ అధ్యక్షులు సీదరి రాంబాబు,ఎంపిపి కూతంగి సూరిబాబు,సర్పంచులు ఫోరం అధ్యక్షులు వనుగు బసవన్నదొర,మండల పార్టీ ఉపాధ్యక్షులు పసుపుల సత్యనారా యణ, జి.మాడుగుల వైస్ ఎంపిపికుమారులు సత్యనారాయణ,ఎంపిటిసీలు సల్లా విట్టమ్మ,లకే రామకృష్ణ పాత్రుడు,కుంతూరు సత్యనారాయణ,సర్పంచులు వంతాల రాంబాబు,లకే పార్వతమ్మ, గొల్లూరి నీలకంఠం,గల్లేలి లింగమూర్తి,జిల్లా పార్టీ కార్యనిర్వాహకకార్యదర్శి సిరగం దశమూర్తి, సచివాలయ కన్వీనర్లు వంతాల నరేష్,కోడా సుశీల,మాదల ప్రసాద్,లకే సత్యవతి,గొల్లోరి ఈశ్వరరావు,మాజీ సర్పంచ్ మినుములు కన్నా పాత్రుడు,సీనియర్ నాయకులు మోదాబాబురావు, జర్సింగి సూర్యనా రాయణ,కొండపల్లి సాయి,సెగ్గె పోతురాజు,బిసి సెల్ అధ్యక్షులు శివరాత్రి నాగేశ్వర రావు,రొబ్బి శంకరరావు వైసిపి నాయకులు,ఇ.ఒ.కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గాంధీజీ విగ్రహానికి సర్పంచులు వినతి పత్రం

పాడేరు,అక్టోబర్2,,ప్రభాతవార్త:

మహాత్మగాంధీ జయంతి సందర్భంగా గాంధీజీ విగ్రహానికి 2సర్పంచులు పూలదండలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం గాంధీజీ విగ్రహానికి వినతి పత్రం అందజేసి పంచాయితీ నిధులు దారిమళ్లించిన రాష్ట్ర ప్రభుత్వం నుండి పంచాయి తీలకు నిధులు ఇప్పించేలా చేయాలని వినతి పత్రం అందజేసారు.ఈ సందర్భంగా ప్రస్తుత పంచాయితీ రాజ్ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యాక్షులు బొర్రా నాగరాజు మాట్లాడుతూ పంచాయితీ నిధులు దారి మళ్లించి ప్రభుత్వ పంచాయితీల అభివృద్ధికి శూన్యం చేసిందని తక్షణమే నిధులు పంచాయితీలకు రా ష్ట్ర ప్రభుత్వం కేటాయించాలని నాగరాజు డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో పాడేరు సర్పంచ్ కొట్టగుళ్ల ఉవవంబొజిపారాణి,కొట్టగుళ్లి సుబ్బారావు, దుంబేరి విశ్వనాధం తదితరులు పాల్గొన్నారు.

## 21 నుంచి పాడేరులో శ్రీవిజయదశమి మహోత్సవాలు

పాడేరు,అక్టోబర్3,ప్రభాతవార్త:



ఈ ఏడాది పాడేరు మెయిన్ రోడ్డులో శ్రీశ్రీశ్రీ విజయదశమి మహోత్సవాలు ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని నూతనంగా ఎన్నికైన ఉత్సవ కమిటీ అధ్యక్షులు శివరాత్రి నాగేశ్వరరావు పేర్కొన్నారు.ఈనెల 21వ తేదీ నుంచి 24వ తేదీ వరకూ ఘనంగా నిర్వహించనున్న సన్నాహాలు చేస్తున్నామన్నారు.25వ తేదీన బుధవారం దుర్గాదేవి విగ్రహంతో పాడేరు పట్టణంలో భారీ ఊరేగింపు నిర్వహిస్తామ అనుమ చేయనున్నామని ఉత్సవ కమిటీ అధ్యక్షులు శివరాత్రి నాగేశ్వరరావు తెలిపారు.ఈ సమావేశంలో ఉత్సవ కమిటీ కార్యదర్శి బొజ్జ నాగు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## లడ్డు ప్రసాదాన్ని వేలంలో దక్కించుకున్న కోడా సింహాద్రి

అరకులోయ, అక్టోబర్ 3, ప్రభాతవార్త

అరకులోయ కంఠబొంగుగుడ కాలనీలో వినాయక మహోత్సవాలు సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక మండపంలో 11 రోజులు పాటు స్వామి వారితో పాటు ప్రత్యేక పూజలు అందుకున్న లడ్డూ ప్రసాదాన్ని, వినాయక నిమజ్జనంలో ఏర్పాటు చేసిన వేలం పాటలో వైసిపి నాయకుడు , ఆదివాసి జేఏసి కోఆర్డినేటర్ , గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు కోడా సింహాద్రి 10 వేల వదహారు రూపాయిలకు దక్కించుకున్నారు.

## ఎంపిడిఒగా బాధ్యతలు స్వీకరించిన సాయి నవీన్

పాడేరు,అక్టోబర్3,ప్రభాతవార్త:

శిక్షణ పూర్తి చేసుకుని పాడేరు మండల పరిషత్అభివృద్ధి అధికారిగా కె.సాయి నవీన్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.గతంలో పాడేరు ఎంపిడిఒగా బాధ్యతలు నిర్వహించి ఆరు నెలలు పాటు శిక్షణ నిమిత్తం1 వెళ్లి శిక్షణ పూర్తి చేసుకుని మళ్లీ పాడేరు ఎంపిడిఒగా సాయి నవీన్ బాధ్యతలు స్వీకరించారు.దీంతో ఎంపిడిఒ కార్యాలయం సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు.

## ప్రధాని మోడీ విధానాలతో కార్మిక వర్గంకు నష్టం

అరకులోయ, అక్టోబర్ 3, ప్రభాతవార్త:




కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మోడి అనుస రిస్తున్న విధానాల వలన కార్మిక వర్గం కు తీవ్ర నష్టం వాటిల్లుతుందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జె భగత్ రాం అన్నారు. మంగళవారం అరకులోయ మండల కేంద్రంలో దేశ వ్యాప్తంగా కార్మిక సంఘాల ఆద్వర్యంలో నిర్వహించిన బ్లాక్ డే కార్య క్రమంలో బాగంగా కార్మికులు తమ నిరసనను తెలియజేసారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జె భగత్ రాం మాట్లాడుతూ కార్మిక చట్టాలు మార్పులు చేసి యాజమాన్యానికి అనుకూలంగా చట్టాలు చేస్తున్నారని ఆరోపించారు. పోరాడి సాదించుకున్న హక్కులకు విఘాతం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేసారు. ధరలు పెరుగుతున్నా జీతాలు మాత్రం పెంచడం లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలు కు వ్యతిరేకంగా భవిష్యత్ లో ఐక్యంగా పోరాడాలని పిలుపు నిచ్చారు. ఈ కార ్యక్రమం లో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సింహాద్రి, రామ చందర్, పద్మ, కమంద్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి విడదల రజిని కి ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ ఘన స్వాగతం

అరకులోయ, అక్టోబర్ 3, ప్రభాతవార్త:

అల్లూరి జిల్లా పర్యటనలో బాగంగా మంగళవారం అరకులోయ నియోజకవర్గం కు విచ్చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి విడదల రజిని కి అరకులోయ శాసన సభ్యులు చెట్టి ఫాల్గుణ ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రివెన్టివ్ హెల్త్ కేర్ లో నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టిన సంగతి విదితమే. రాష్ట్ర వ్యాప్తంగా 45 రోజులు పాటు కొనసాగనున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో బాగంగా అరకులోయ నియోజకవర్గం పరిదిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను ప్రారంబించడానికి వచ్చేసిన మంత్రి విడదల రజని, పర్యటన లో బాగంగా ముందుగా అనంతగిరి మండలం కు చేరు కున్నారు. అనంతగిరి పర్యాటక శాఖ అతిది గృహం వద్ద అరకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ మంత్రి విడ దల రజిని కి పుష్పగుచ్చం అందించి సాదర స్వాగతం పలికారు. అనంతరం అరకులోయ కు చేరు కుని ఇక్కడి సందర్శిత ప్రాంతాలను తిలకించారు. ఎమ్మెల్యే తో పాటు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## శారదా నికేతన్ పాఠశాలలో కంప్యూటర్లు ఏర్పాటు

అరకులోయ, అక్టబర్ 3, ప్రభాతవార్త:



సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న విశాఖ కు చెందిన లైన్స్ క్లబ్ ఆఫ్ చారిటబుల్ ట్రస్ట్ సహకారం తో అరకులోయ శారదా నికేతన్ పాఠశాలలో ఆరు కంప్యూటర్ల తో కూడిన ల్యాబ్ ను ఏర్పాటు చేసారు. ఈ మేరకు మంగళవారం శారదా నికేతన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ చిరంజీవులు మాట్లాడుతూ తమ పాఠశాలలో విశాఖకు చెందిన లైన్స్ క్లబ్ ఆఫ్ చారిటబుల్ ట్రస్టు సహకారంతో ఆరు కంప్యూటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే లైన్స్ క్లబ్ ప్రొపెసర్ ఎన్‌వియన్ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో పేద విధ్యార్దుల సౌకర్యార్ధం కంప్యూటర్ సెంటర్ ను ప్రారంభిం చినట్లు చెప్పారు. గిరి విధ్యార్ధులు ఉన్నత శిఖరాలను అధిరోహించడమే తమ లక్ష్యమన్నారు. తమ ఆద్వర్యంలో విద్య, వైద్యం, రక్తదాన శిబిరాలు వంటి క్యాంపులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాగా శారదా నికేతన్ పాఠశాలలో కంప్యూటర్లు ఏర్పాటుకు సహకరించిన లైన్స్‌క్లబ్ ఆఫ్ చారిట బుల్ ట్రస్టు నిర్వాహకులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ చిరంజీవులు, స్కూలు డెవలప్‌మెం ట్ కమిటీ సభ్యులు వి ఉమామహేశ్వరావు లు ఈ సందర్భంగా దన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్య క్రమంలో డైరెక్టర్ గవర్నర్ లైన్ డి సూర్య ప్రకాష్, వైస్ డైరెక్టర్ గవర్నర్ లైన్ పి చంద్రశేఖర్, మేనేజింగ్ ట్రస్టీ లైన్ దుర్గ, ఆనంద్, జోన్ చైర్మన్ లైన్ వివి నాయుడు, సెక్రటరీ లైన్ ఎం రామారావు తదితరులు పాల్గొన్నారు.

## కుట్టులో శిక్షణ పొందిన 100 మందికి ధృవపత్రాలు అందజేత



అరకులోయ, అక్టోబర్ 3, ప్రభాతవార్త:

విశాఖ రోటరీ క్లబ్ సహకారంతో కుట్టు మిషన్ లో శిక్షణ పొందిన 100 మంది మహిళలకు మంగళవారం స్థానిక గిరిజన సంఘం భవనం లో దృవపత్రాలు అందజేసారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షులు డిఎం రావు మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ముందుంటున్నారన్నారు. అయితే ఉన్నత విధ్యనభ్యసించలేని మహిళలకు ఉపాది నిమిత్తం ఇటువంటి శిక్షణలు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. వీటిని మహిళలు సద్వినియోగించుకోవాలని కోరారు. కుట్టు మిషన్ లో మెళుకవులను మహిళలు తెలుసుకోవాలని చెప్పారు. అలాగే కంప్యూటర్, ఇంగ్లీషు వ్రాయడం వంటివి నేర్చుకోవాలని, దీనికి తమ వంతు సహకారం అందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న రోటరీ క్లబ్ కమ్యూనిటి చైర్మన్ మణిమాల మాట్లాడుతూ మహిళలు 33 శాతం రిజర్వేషన్లు సాదించుకుంటున్నారని, మహిళలు తలుచుకుంటే ఏదైనా సాదిస్తారని అన్నారు. కుట్టు మిషన్ లో శిక్షణ పొందడం అభినందనీయ మన్నారు. అలాగే పెయింటింగ్, మట్టి కళాఖండాలు చేయడం వంటి ఇతర రంగాల్లో కూడా శిక్షణ పొంది ఉపాది పొందాలన్నారు. కాగా ఈ కార్యక్రమం గిరి బాల నేస్తం క్లబ్ జిల్లా కన్వీనర్ వివి జయ అధ్యక్షతన జరగగా, కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు అశోక్, జైయిన్, ట్రైయినింగ్ టీచర్ కిల్లో భాగ్యవతి, సభ్యులు కౌసల్య, నిర్మల, వసంత, రాధిక, రమాలక్ష్మి , సహనాబి తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా అరకులోయకు విచ్చేసిన రోటరీ క్లబ్ ప్రతినిధులకు స్థానికంగా ఘన స్వాగతం లభించింది.

## కలెక్టర్, ఐటిడిఏ పిఓ, ఏఎస్పీతో మంత్రి రజిని సమావేశం

అరకులోయ, అక్టోబర్ 3, ప్రభాతవార్త:



అల్లూరి జిల్లా పర్యటనలో బాగంగా మంగళవారం అరకులోయ కు విచ్చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి విడదల రజిని స్థానిక రైల్వే అతిది గృహం వద్ద జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, పాడేరు ఐటిడిఏ పిఓ వి అభిషేక్, ఏఎస్పీ ధీరజ్ తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. పర్యటనలో బాగంగా ముందుగా అనంతగిరి మం డలంకు చేరుకున్నారు. అక్కడ నుండి నేరుగా అరకులోయ రైల్వే గెస్ట్ హౌస్ కు చేరుకుని ఉన్నతా ధికారులతో సమావేశం అయ్యారు. జిల్లా లో అమలు జరుగుతున్న సురక్ష కార్యక్రమం గురించి కలెక్టర్ మంత్రికి ఈ సందర్భంగా వివరించారు. కార్యక్రమంలో అరకులోయ ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి జానపద నృత్యాల పోటీల్లో గెలుపొందిన విజేతలకు అభినందనలు

అరకులోయ, అక్టోబర్ 3, ప్రభాతవార్త:



పాడేరు లో ఇటీవల జరిగిన జిల్లా స్థాయి యువజనోత్స వాల్లో నిర్వహించిన జానపద నృత్యాల పోటీల్లో పాల్గొని గెలుపొందిన సా ్థనిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విధ్యార్థినీలను మంగళవారం కళాశాలకు చెందిన ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ రామకృష్ణ, కోఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ డాక్టర్ భరత్ కుమార్ నాయక్, వైస్ ప్రిన్సిపాల్ పట్టాసి చలపతిరావు, అద్యాపక బృందం అభినందించారు. ఈ మేరకు కళాశాలలో జరిగిన అభినందన సభలో విధ్యార్థినీ లను అభినందించి, మాట్లాడారు. విధ్యార్థులు విధ్యతో పాటు ఇటువంటి పోటీల్లో ఉత్తమ ప్రతిభను కనభరచాలన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓ లు పి నాగబాబు, వై విజయలక్ష్మి కళాశాల సిపిడిసి సభ్యులు రామరాజు చటారి, భోదన సిబ్బంది, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## క్లెయిమ్ సెటిల్ అగ్రగామిగా ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ఇన్స్యూరెన్స్

జగదాంబ, అక్టోబర్ 3, ప్రభాతవార్త

జీవిత భీమాకు సంబంధించి క్లెయిమ్ సెటిల ్మెంట్ చేయడంలో ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్స్యూరెన్స్ ఈ సెటిల్మెంట్‌లో అగ్రస్థానంలో ఉందని ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. అందుకున్న క్లెయిమ్లలో 97.9 శాతం సెటిల్ చేసి అత్యుత్తమ కస్టమర్ సర్వీస్‌ను అందచేస్తుందని చూపిస్తుందన్నారు. కస్టమర్‌లు,వారి కుటుంబాలకు చేసిన వాగ్థానాలను సంస్థ నెరవేరుస్తుందని ఈ సంఖ్యలు రుజువు చేస్తున్నాయి. కంపెనీ యొక్క 'క్లెయిమ్ ఫర్ ష్యూర్' కార్యక్రమం ద్వారా అవసరమైన అన్ని పత్రాలు సమర్పించిన తర్వాత ఒకరోజులో అర్హతగల డెత్‌క్లెయిమ్‌లు పరిష్కరించబడతాయని నిర్ధారిస్తుందన్నారు.క్లెయిమ్ ఫర్ ష్యూర్' సేవా కార ్యక్రమంతో,కుటుంబ సభ్యుడిని కోల్పోవడంవల్ల కుటుంబాలకు కలిగే ఆర్థి ఇబ్బందులను తగ్గించాలని ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్స్యూరెన్స్ కంపెనీ లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు.

## శరభవరంలో జగనన్న ఆరోగ్య సురక్షకు అనూహ్యస్పందన

రాజవొమ్మంగి, అక్టోబరు 3, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం శరభవరం గ్రామ యంపియుపి స్కూల్ వద్ద మంగళవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్షను యంపిపి గోము వెంకటలక్ష్మి, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతిలు జ్యోతిప్రజల్వన చేసి ప్రారంబించారు. వైద్యులు డా. అప్రీజ్, డా.యామినిప్రియ, డా.లిఖితలు ఐక్యంగా 176 మంది రోగులకు వైద్యపరీక్షలను చేసారు. 53 మంది కంటి పరీక్షలను చేసారు. గర్భవతులు, బాలింతలు కలిపి 14 మంది పరీక్షలను నిర్వహిం చి వారిలో ఒకరిని రిఫర్ చేసారు. జగన్నన ఆరోగ్య సురక్షకు అనూహ్యస్పందన వచ్చింది. ఐసిడియస్ సిడిపిఓ యల్ దేవమణి పర్యవేక్షణలో అంగన్‌వాడీ వర్కర్లు పోషకాహార వస్తువుల స్టాల్స్‌ను ఏర్పాటు చేయగా సర్పంచ్ రాజ్యలక్ష్మి, యంపిపి, జెడ్‌పిటిసిలు పరిశీలించారు. ఈకార్య క్రమంలో సర్పంచులు లోతా రా.్యలక్ష్మి, కుంజం జగన్నాధం, యంపిటిసి సుంద్రు లోవలక్ష్మి, వైసిపి జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు, యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి కిషోర్, సిడిపిఓ యల్.దేవమణి, జగన్నన సురక్ష మండల కన్వీనర్ కొంగర మురళీకృష్ణ, పప్పుల పైడమ్మ, కోటం వెంకటేష్,వైద్యసిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, అంగన్వడీలు, వలంటీర్లు పాల్గొన్నారు.

## జీవీయంసీ 88వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



గాజువాక,సెప్టెంబర్2,ప్రభాతవార్త

నియోజకవర్గంలోని జీవీయంసీ 88వ వార్డు మంగళపాలెం సచివాలయం పరిధిలో అప్పయ్యనగర్ నుంచి సంధ్యానగర్ వరకు గల రహదారి నిర్మాణం పనులకు శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమానికి గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ముఖ్యఅతిథిగ పాల్గొని మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం వైకాపాతోనే సాధ్యం అని అన్నారు. సుమారు రూ.19.80లక్షల జీవీయంసీ నిధులతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఇది త్వరిత గతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించినట్లు ఎమ్మెల్యే నాగిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ మొల్లి ముత్యాలనాయుడు, వార్డు వైకాపా ఇంచార్జ్ కనకమహాలక్ష్మినాయుడు, వార్డు వైకాపా అధ్యక్షుడు దాడి నూకరాజు, సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు, జీవీయంసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేసినవారికి తగిన ప్రాధాన్యతనిస్తుంది

ములగాడ,సెప్టెంబర్3,ప్రభాతవార్త



వైకాపా బలోపేతానికి, గెలుపుకు కృషి చేసిన వారికి పార్టీ తప్పకుండా గుర్తించి తగిన ప్రాధాన్యత నిస్తుందని 59వ వార్డు వైకాపా ఇంచార్జ్, విశాఖ పశ్చిమ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు పుర్రె సురేష్ యాదవ్ అన్నారు. మంగళవారం విశాఖ పశ్చిమ నియోజకవర్గం కొత్తనక్కావానిపాలెంలోని వైకాపా పార్టీ కార్యాలయంలో గృహసారధులకు ఇన్సురెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో పార్టీ గెలుపుకు కృషి చేయాలని, ప్రతి పక్షపార్టీ ఎత్తుగడలను చిత్తుచేసి, జగనన్నకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెసిఎస్ కన్న బాబు, సోషల్ మీడియా ప్రతినిధి సంపత్, మహిళా నాయకులు సంఘంరెడ్డి అమరా వతి, సరోజ, బొబ్బిలి లక్ష్మి, మడక రమణ, ఖలీషా,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సారా బట్టీపై పోలీసులు దాడులు

రాజవొమ్మంగి, అక్టోబరు 3, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం శరభవరం గ్రామశివారున మంగళవారం రాజవొమ్మంగి పోలీస్‌స్టేషన్ ఎస్ఐ జాన్‌కుమార్ ఆద్వర్యంలో సారాబట్టీపై దాడులను పోలీసులు నిర్వహించారు. 20 లీటర్లు బెల్లం ఊటను ద్వంసం చేసి 5లీటర్లు సారాతో శరభవరం గ్రామానికి చెందిన ఉశెట్టి సత్యనారాయణ (44)సం. ను 5లీటర్లు నాటుసారాతో పట్టుకుని అరెస్టు చేసి అడ్డతీగల కోర్టులో హాజరుపర్చగా రిమాండ్ విధించారని జాన్‌కుమార్ తెలిపారు.

## గైనిక్‌వార్డులోని నిరుపేద గర్భిణులకు 'హిమ' చీరలు,పండ్లు పంపిణి

జగదాంబ, అక్టోబర్ 3, ప్రభాతవార్త



కెజిహెచ్ గైనిక్‌వార్డులోని నిరుపేద గర్భిణులకు 'హిమ హ్యూమానిటేరియన్' సంస్థ,శ్రీలక్ష్మి గణపతి సప్లయర్స్ సంస్థల సంయుక్త ఆద్వర ్యంలో చీరలు, పండ్లు పంపిణి కార ్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా కెజిహెచ్ సూపరిం టెండెంట్ డాక్టర్ పి.అశోక్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ హిమ,హ్యూమానిటేరియన్ సంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమాలు ఇతరులకు ఆదర్శనీయంగా నిలుస్తాయన్నారు.హిమ సంస్థ చైర్మన్ బిఎన్ మూర్తి మాట్లాడుతూ కోవిడ్ సమయంలో కెజిహెచ్‌కు ఎన్నోసార్లు కోవిడ్‌కిట్లు,మాస్కులు, శానిటైజర్లు అందచేసారన్నారు.గత 30ఏళ్లుగా గ్రామీణ,ఏజెన్సీ ప్రాంతాల్లోనిమురికివాడ ప్రాంతాల్లో నిస్వార్థ సేవలందించడం అభినందనీయమన్నారు. ఇటువంటి సేవా కార్య క్రమాలకు సహాయసహ కారాలు అందిస్తున్న ఇన్‌ఫ్రా ప్రైవేట్‌లిమిటెడ్ అధినేత డాక్టర్ సరగడం సరేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలోశ్రీలక్ష్మిగణపతి సప్లయిర్స్ అధినేతలు ఎన్.రవి,వెంక, కె.వెంకటరమణ, బిటి.మూర్తి, హిమ ఫౌండర్ టివిడిదాస్, లక్ష్మణ్‌సింగ్,జివి.హరి పాల్గొన్నారు.అనంతరం 70 మంది ప్రతిభ చూపిన ఉద్యోగులకు సర్టిఫికేట్లు, మెడల్స్‌తో ముఖ్య అతిధి చేతుల మీదుగా డాక్టర్ అదీప్‌కుమార్ అందచేసి సత్కరించారు.

## చంద్రబాబు సంపూర్ణ ఆరోగ్యంకోసం మహిళల పూజలు

జగదాంబ, అక్టోబర్ 3, ప్రభాతవార్త




చంద్రబాబునాయుడు సంపూర్ణ ఆరోగ్యంకోసం మహిళల పూజలను మంగళవారం సాయంత్రం 6 గంటలకు ఉషోదయ జంక్షన్ సెక్టార్ 12వద్ద రాష్ట్రతెలుగుదేశంపార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి చోడే వెంకటపట్టాభిరాం ఆద్వర్యంలో ఆయన కార్యాలయం వద్ద రాష్ట్ర మాజీముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడి మహిళా అభిమానులు సుందరాకాండ పారాయణం చదివి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు.చంద్రబాబునాయుడు ఆరోగ్యం బాగుండాలని, త్వరితగతిన ఆయన నిర్ధోషిగా విడుదల అవ్వాలనిపూజలునిర్వహించారు. ఈ కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు, చోడేవెంకటపట్టాభిరాం ,బైరెడ్డిపోతన్న, నెక్కంటిసత్తిబాబు, జి.వి. రామచంద్రరావు,చినిపిల్లి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు,

## 7న ఘంటసాల గీతాలకు నృత్య రూపకం

**-శివమణిడ్రమ్స్‌వాద్య ప్రదర్శన**

**-హాజరుకానున్న పురందేశ్వరి,మండలి బుద్ధప్రసాద్**




జగదాంబ,అక్టోబర్ 3, ప్రభాతవార్త

గాన గంధర్వుడు స్వర్గీయ ఘంటసాల శత జయంతోత్స వాల సందర్భంగా ఈ ఎల 7వ తేదీన ఘంటసాల పాడిన గీతాలతో నృత్య రూపక ప్రదర్శన జరగనుందని ఘంటసాల కోడలు, కళాప్రదర్శిని డైరెక్టర్ పార్వతీ రవి తెలిపారు. మంగళవారం ఉదయం ద్వారకా నగర్ పౌరగ్రంధాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూఈనెల 7నమద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో సాయంత్రం 5.45 నిమిషాలకు మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో భరతనాట్యం, కూచిపూడినృత్యకారిణిగా అంతర్జాతీయ గుర్తింపు పొందినతనవద్ద నృత్యంలోతర్ఫీదు గుర్తింపు పొందిన తనవద్ద నృత్యంలో తర్ఫీదుపొందిన విద్యార్థులు, ఇక్కడి కళాకారులతో నృత్యరూపక ప్రదర్శన,ప్రఖ్యాత కళాకారుడు శివమని డ్రమ్స్ వాయిద్యం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందన్నారు. వేలాది సినీ గీతాలు పాడడమే కాకుండా క్విట్ ఇండియాఉద్యమంలో పాల్గొని 18నెలలు జైలు జీవితం అనుభవించిన ఘంటసాలకు భారతరత్న ప్రకటించాలనికేంద్రప్రభుత్వాన్ని కోరారు.ఈ సందర్బంగా వివిధ కళా అంశాలలో సేవలందిస్తున్న డా.మీగడ రామలింగస్వామి,ఎబి బాలకొండలరావు,వేదాంతం రామలింగస్వామిలకు కళాప్రదర్శిని ఘంటసాల స్మారక పురస్కారాలు అతిధుల చేతుల మీదుగా అందచేస్తామన్నారు.జాన్స్ మ్యూజిక్ అకాడమి అధినేత ఎఎస్ జాన్ సంగీత నిర్వహణలో ఘంటసాల సినీసంగీత విభావరి ఏర్పాటుచేసామన్నారు.ముందుగా ఘంటసాల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సమావేశంలో ప్రముఖ ఫ్లూటిస్ట్ ఎఎస్‌జాన్, ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్‌వ్యవస్థాపక కార్యదర్శి చెన్నా తిరుమలరావు, స్వరమాధుర్యం అధ్యక్షులు ఎంవిఆర్‌నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పోర్టు పరిధిలో స్వచ్ఛభారత్ పై స్పెషల్ క్యాంపెయిన్ 3.0 ప్రారంభం



విశాఖపట్నం, అక్టోబర్ 3, ప్రభాతవార్త

విశాఖ పోర్టు అధారిటి పరిదిలో స్వచ్ఛభారత్ పై స్పెషల్ క్యాంపెయిన్ 3.0ను విశాఖ పట్టణం పోర్టు ఆధారిటి ప్రారంభించింది ప్రధానమంత్రి నరేంద్రమోడీ పిలుపు మేరకు ఏక్ తారీఖ్ ఏక్ గంటా ఏక్ సాత్ కార్యక్రమాన్ని అక్టోబర్ ఒకటవ తేదీన విశాఖపట్నం పోర్టు ఆధారిటీలో నిర్వహించారు. భారీ ఎత్తున నిర్వహించిన ఈ స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పోర్టు అధికారులు ఉద్యోగులు సిబ్బంది ప్రైవేటు సిబ్బంది విదేశి షిప్పుల నుంచి వచ్చిన సిబ్బంది పాల్గొన్నారు. స్వచ్ఛభారత్ స్పెషల్ క్యాంపెయిన్ 3.0 ను ఘనంగా నిర్వహించటం పట్ల విశాఖ పోర్టు ఆధారిటీ యాజమాన్యాన్ని సిబ్బందిని పోర్టులు షిప్పింగ్ జల రవాణా శాఖ సహాయ మంత్రి శంతనూ ఠాకూర్ ట్విట్టర్ వేదికగా అభినందించారు. మంత్రిత్వ శాఖ ఆదేశాలను అనుసరించి నెల రోజులపాటు పోర్టు పరిసరాలలోస్వచ్ఛభారత్ కార్యక్ర మాన్ని నిర్వహించేందుకు పోర్టు యాజమాన్యం ప్రణాళికలు రూపొందించింది. స్పెషల్ క్యాంపెయన్ లో భాగంగా పరిశుభ్ర కార్యక్రమాలను చేపట్టాల్సిన ప్రదేశాలను గుర్తించడం కార్యాలయాల సుందరీకరణ సమర్ధవంతంగా కార్యాలయంలో స్థల వినియోగం తుకు కి నిరుపయోగమైన వస్తువులను నిబంధనల మేరకు తొలగించడం పెండింగ్ లో ఉన్న పార్లమెంట్ సభ్యుల సూచనలు రాష్ట్ర ప్రభుత్వ సూచనలు క్యాబినెట్ నోట్లు మూడు నెలల కంటే ఎక్కువ సమయం పెంగిండ లో ఉన్న పార్లమెంటరీ హామీలు ప్రధాన మంత్రి కార్యాలయం సూచనలు పబ్లిక్ గ్రీవెన్స్ లు రికార్డుల నిర్వహణ వంటి అంశాలను ప్రధానంగా చేపట్టనున్నారు. పోర్టులో ఏడాది అంతా స్వచ్ఛంగా పరిశుభ్రంగా ఉంచడంతోపాటు మంచి పని వాతావరణాన్ని కల్పిండంలో విశాఖపట్నం పోర్టు యాజమాన్యం ఎప్పుడు సంసిద్ధంగా ఉంటుంది.

# అంబేద్కర్ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులుగా పేడాడ నియామకం



విశాఖపట్నం, అక్టోబర్ 3, ప్రభాతవార్త

విశాఖపట్నం మాధవధార లో శ్రీకాకుళం అంబేద్కర్ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులుగా వైసీపీ సీనియర్ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి నియమితులైన సందర్భంగా గ్రామ పెద్దలు కళింగ సేవా సమితి సుజాత నగర్, కాంగ్రెస్ నాయకులు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు కోలా గురువులు సాంస్కృతిక కమిటీ రీజినల్ కో ఆర్డినేటర్ మారుతీ ప్రసాద్ కళింగ సేవా సమితి సుజాత నగర కమిటీ సభ్యులు కాంగ్రెస్ నాయకులు సుబ్బా రావు జిల్లా అధికార ప్రతినిధి యతిరాజుల నాగేశ్వరరావు, పైడి ప్రతాప్ పప్పల లక్ష్మణ్ ఉపేంద్ర పైలా వెంకటరమణ, ఆర్మీ మేజర్ జెనరల్ పైడి హరినారాయణ , అచ్యుత్, డిలేశ్వర్‌రావు పాల్గొన్నారు.

# బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఛాంపియన్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్ హర్షాత్సాహంతో నిర్వహణ

విశాఖపట్నం, అక్టోబర్ 3, ప్రభాతవార్త




బ్యాంక్ ఆఫ్ ఇండియా విశాఖ జోన్ ఆధ్వర్యంలో ఛాంపియన్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్ వైఎస్ఆర్ స్టేడియం , బి గ్రౌండ్ లో హర్షోత్సా హంతో జరు పబడింది ఈ టోర్నమెంట్‌లో ఆడుటకు జోన్‌లో అనేక బ్రాంచి ల నుంచి క్రీడాకా రులు పాల్గొనటం జరిగింది. 6టీమ్స్ పాల్గొన్న ఈ టోర్ నమెట్ లో హోరాహోరీ ఇరువురి మధ్య బిఓఐ హంటర్ స అండ్ బిఓఐ స్టార్స్ ఫైనల్స్‌కి చేరుటం జరిగింది. ఫైనల్స్‌లో బిఓఐ హంటర్స్ గెలుపొందగా బిఓఐ స్టార్ స రన్నర్ అప్‌గా నిలిచినారు. ఈ టోర్నమెంట్‌లో బెస్ట్ బ్యాట్ స మెన్ మేన్ ఆఫ్ ది టోర్నమెంట్ గా నవీన్ అవార్డు నందుకోనగా సురేష్, (సామర్లకొట బ్రాంచ్) బెస్ట బౌలర్ అవార్డు అందుకున్నారు. జోనల్ మేనేజర్ కె శ్రీనివాస్ భవిష్యత్తులో కూడా ఇటువంటి క్రీడా కార్యక్రమాలు జరుపుటకు ప్రణాళిక చేయగలరని తెలియపర్చారు డిప్యూటీ జోనల్ మేనేజర్ ఎన్ జేజేశ్వరరావు క్రీడాకారులను క్రీడాస్ఫూర్తిని అభినందిస్తూ అవార్డులు ప్రధానం చేశారు.

# కాశ్మీరీ యువత యూత్ ఎక్స్ఛేంజ్ కార్యక్రమం ప్రారంభోత్సవం

విశాఖపట్నం అక్టోబర్ 3, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వ క్రీడలు యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ , నెహ్రూ యువ కేంద్ర విశాఖపట్నం సంయుక్త నిర్వహణలో అక్టోబర్ 2వ తేదీ నుంచి 7వ తేదీ వరకు విశాఖపట్నంలో జరుగుతున్న కాశ్మీరీ యువత యూత్ ఎక్స్ఛేంజ్ కార్యక్రమంలో భాగంగా వుడా చిల్డ్రన థియేటర్ లో ప్రారంభోత్స వ కార్యక్రమం జరిగింది. నెహ్రూ యువ కేంద్ర తెలంగాణ ఆంధ్రరాష్ట్రాల డైరెక్టర విజయరావ్ వ్యవహరించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. యుఖ్య అతిథి విజయరావ్ ప్రసంగిస్తూ దేశ సంపద యువత అని అన్నారు. దేశాన్ని యువత ప్రగతి పదములో నడిపిస్తుందని అన్నారు. 132మంది కాశ్మీరీ యువత విశాఖ విచ్చేసి వారం రోజులు ఈకార్యక్రమంలో పాల్గొంటారని ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులను స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను కోరారు. ఈసందర్భంగా రాజీవ్ గాంధీ మానవసేవ జాతీయ అవార్డు గ్రహీత రూపాకుల రవికుమార్ శాలువా కప్పి, పుష్పగుచ్ఛము మేమెంటో ఇచ్చి ఘనంగా సత్కరించారు ఈకార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర యువ సమన్వయ అధికారి జి మహేశ్వరరావు , నెహ్రూ యువ కేంద్ర ప్రతినిధి ఏ రామప్రసాద్ మొదలగు పెద్దలు పాల్గొన్నారు.

# గీతం వేదికగా యూత్ కాన్‌క్లేవ్ 2023

## నవంబర్ 3, 4, తేదీలలో జాతీయ స్థాయిలో నిర్వహణ



విశాఖపట్నం, అక్టోబర్ 3, ప్రభాతవార్త

భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగంకు అనుబంధంగా గల సైన్స్ అండ్ ఇంజనీరింగ్ రీసెర్చి బోర్డు (సెర్బ్) ఇండియన్ నేషనల్ అకాడమి ఆఫ్ ఇంజనీరింగ సంయుక్తంగా జాతీయ స్థాయి యువ సమ్మేళనం యూత్ కాన్‌క్లెవ్ 2023 ని ఏడాది నవంబర్ 3, 4 తేదీలలో గీతం డీమ్డ విశ్వవిద్యాలయం వేదికగా నిర్వహించను న్నారు. దీనికి సంబందించిన ప్రచార పోస్టర్ ను గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ విశ్వవిద్యాలయం వేదికగా నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన ప్రచార పోస్టర్ ను గీతం వైస్ ఛాన్ స లర్ దయానంద సిద్దపట్టం మంగళవారం ఆవిష్కరించారు గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి గుణశేఖరన్ రీసెర్చి డవలప్‌మెంట్ సెల్ డైరెక్టర్ ప్రొపెసర్ రాజాపప్పు గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నాగేంద్రప్రసాద్ డీన్ ప్రొఫెసర్ విజయశేఖర్‌మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి ప్రొఫెసర్ వి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. గీతం రీసెర్చి డవలప్‌మెంట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ రాజాపప్పు మాట్లాడుతూ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ ఫర్ గ్లోబల్ ఛాలెంజస్ పేరుతో జరుగుతున్న ఈ యువ సమ్మేళనంలోపరిశోధకులు యువ ఇంజనీర్లు స్టార్టప్ పై ఆసక్తి గల యువత జాతీయ స్థాయిలో పాల్గొనున్నారని తెలిపారు. ఆరోగ్యరంగం అంతరిఠ రంగం రోబోటిక్స్ గ్రీన్ ఎనర్జీ స్టోరేజ్ స్మార్ట్‌సిటీ అర్బన్ ప్లానింగ్ బయోమెడికల్ ఇంజనీరింగ్ వంటి రంగాలపై నిర్వహించే పోటీలలో విజేతలకు ప్రథమ బహుమతిగా 25వేల రూపాయలు ద్వితీయ బహుమతిగా 15వేల రూపాయలు తృతీయ బహుమతిగా 10వేల రూపాయలు అందజేస్తామన్నారు. అక్టోబర్ 15వతేదీ లోగా తమ పేర్లును నమోదు చేయించుకోవాలని సూచించారు. మరింత సమాచారం కోసం ప్రత్యేక వెబ్‌సైట్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఇన్ఏ.గీతం.ఇడు సందర్శించవచ్చునన్నారు.






# జిఎస్‌టి రహితంగా ప్లాట్‌ఫారమ్

ఆరిలోవ, అక్టోబర్ 3, ప్రభాతవార్త

మీషో ఇ-కామర్స్ జి యస్టి యేతర విక్రేతల కోసం ప్లాట్‌ఫారమ్‌ను రూపొందించినట్లు ప్రకటించిదని మీడియా ప్రతినిధి తెలిపారు. ప్లాట్‌ఫారమ్ గణనీయమైన సాంకేతిక అనుసరణలను చేసిందని దీని వలన జిఎస్‌టి యేతర విక్రేతలు అక్టోబర్ 1, 2023 నుండి ప్లాట్‌ఫారమ్‌లో విక్రయాలను ప్రారంభించేలా చేస్తుందని జిఎస్‌టీ కౌన్సిల్ ఇటీవల చేసిన ప్రకటనకు ప్రతిస్పందనగా ఇ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లను నాన్-బోర్డ్‌లో ఉంచడానికి అనుమతిస్తుందన్నారు. 40 లక్షల వరకు టర్నోవర్ కలిగిన జిఎస్‌టి విక్రేతలు. పరిశ్రమ అంతర్దృష్టుల ఆధారంగా, జిఎస్‌టి అవశ్యకాల కారణంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ప్రతి ఏడాది 1.2 మిలియన్ల మంది అమ్మకందారులు తప్పుకుంటున్నట్లు గమనించబడిందని ప్రభుత్వం యొక్క ఈ పరివర్తనాత్మక చర్య డిజిటల్ వాణిజ్య విప్లవంలో చేరడానికి వివిధ రంగాలు , భౌగోళిక ప్రాంతాలు విభిన్న ఉత్పత్తుల ఎంపికల నుండి వ్యవస్థాపకులు వ్యాపారాలను శక్తివంతం చేస్తుందన్నారు.

# రాష్ట్ర బిజెపి ఎగ్జిక్యూటివ్ ప్రత్యేక ఆహ్వానితుడిగా తోట నియామకం

జగదాంబ , అక్టోబర్ 3, ప్రభాతవార్త

రాష్ట్ర భారతీయ జనతాపార్టీ ప్రత్యేక ఆహ్వానితుడిగా తోట నగేష్‌గా నియమితులయ్యారు. అనకాపల్లి నుంచి తోట నగేష్‌ను పార్టీ ఎగ్జిక్యూటివ్ స్పెషల్ ఇన్విటర్‌గా నియమిస్తున్నట్లు రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరీ మంగళవారం నియమాక ఉత్తర్వులు జారీ చేశారు.ఇదే విధంగా రా ష్ట్రంలో అన్ని జిల్లాల నుంచి పార్టీ స్పెషల్ ఇన్విటర్స్‌ను, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ పర్మినెంట్ ఇన్విటర్స్‌ను నియమించారు.

# స్కోడా ఆటో పండుగ ఆపర్లు

ఆరిలోవ, అక్టోబర్ 3, ప్రభాతవార్త

భారతదేశంలో అత్యంత సురక్షితమైన కార్ల ఉత్పత్తిదారుగా ప్రస్థానాన్ని కొనసాగిసుతున్న స్కోడా ఆటో ఇండియా అద్భుతమైన ఉత్పత్తులను వినియోగదారులకు అందించి ఆదరణను స్కోడా ఆటో ఇండియా పొందిందని మీడియా ప్రతినిధి తెలిపారు. ఇప్పుడు పండుగ సీజన్ కోసం విస్తృతమైన పోర్ట్ పోలియా రూపంలో, ఆకర్షణీయమైన కొత్త
సరికొత్త స్లానియా మ్యాట్ ఎడిషన్ ను అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా పోర్ట్ పోలియోపై స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ పెట్రో సాల్క్ మాట్లాడుతూ స్కోడా కుటుంబంలోకి ఎక్కువ మంది వినియోగాదారులను స్వాగతించడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నామని దేశంలో పండుగ స్ఫూర్తి సమానంగా ఉంటుందన్నారు. సురక్షితమైన ఫ్యామిలి కార్లు, కస్టమర్ - కేంద్రీకృత సేవలను మా వినియోగదారులకు అందించేందుకు ఎల్లప్పుడూ మా ప్రయత్నం జరుగుతూనే ఉంటుందని ఈ పండుగ ఆపర్లు మా ఉత్పత్తులలో మెరుగుదలలు ఈ రంగాల్లో అందిస్తామని వినియోగదారులకు అద్భుతమైన విలువను అందిస్తాయన్నారు.

# 7వ తేదీ వరకు అమేజాన్ ఫ్రెష్ సూపర్‌వేల్యూడేస్

జగదాంబ, అక్టోబర్ 3, ప్రభాతవార్త

ప్రపంచ కప్ సీజన్, పండుగలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఈనెల 7వ తేదీ వరకు అమెజాన్ సూపర్ వేలూ ్యడేస్‌తో తాజా పండ్లు, కూరగాయలతో, ప్యాంట్రీ అవసరాలతో ఎన్నో స్నాక్స్, ప్రతే ్యకంగా రూపొందించబడిన వంటకాలతో అందుబాటులోకి తీసుకు వచ్చింది. గేమ్-నైట్ సమావేశాన్ని నిర్వహిస్తున్నామన్నా, లేదా మీకు ఇష్టమైన టీమ్ సోలోను ప్రోత్సహిస్తున్నా, గొప్పఆఫర్స్‌కి మీరు ఖచ్చితమైన గేమ్-టైమ్ చిరుతిండ్లు ఉన్నాయి. పర్సనల్‌కేర్, బేబి మరియుపెట్‌కేర్ ఉత్పత్తులుపై 45 శాతం వరకు తగ్గింపు పొందవచ్చు. కస్టమర్లు నెలవారీ నితా ్యవసర వస్తువులను నిల్వచేసుకోవచ్చు. క్యాచ్ ఏరియల్, డాబర్, ఐటిసి, టాటా వంటి ప్రముఖ బ్రాండ్‌లపై తాజా ఆఫర్‌లను ఒకే ఆన్‌లైన్ గమ ్యస్థానం నుండి అనుకూలమఃన డెలివరీ ఎంఫికలలో ఫొందవచ్చు?క్రికెట మానియా షోర్‌తో హర్ ఘర్ మే స్టేడియం కస్టమర్స్‌కోసం ఉత్తమమైన కాలక్షేపం రిఫ్రెష్‌మెంట్స్ గా పనిచేస్తుంది.తాజాదనంకలిగించే పానీయాలు, మిఠాయిలకోసం వెతుకుతుంటే, మీకు ఇష్టమైన స్నాక్స్, పానీయాలపై 60శాతంవరకు తగ్గింపునిస్తుందన్నారు.

# దేశ వ్యాప్తంగా బీసీ కులగణను నిర్వహించాలి

విశాఖపట్నం, అక్టోబర్ 3, ప్రభాతవార్త

బీహార్ ముఖ్యమంత్రి తన రాష్ట్రంలో కుల గణనను న్విహించడానికి మందుకు వచ్చారు. అటువంటి కసరత్తు రిజర్వేషన్ విధానాలను పున:సమీక్షించడానికి ఆసక్తిని కలిగిస్తుంది జ్యోతిరావు పూలే ఆల్ ఇండియా ఏబీసీ అసోసియేషన్ నితీష్‌కుమార్‌ను హృదయపూర్వకంగా అభినందించింది ముందుగా కుల గణనకు మద్దతు ఇవ్వాలని సంఘం పలు రాజకీయ పార్టీల నేతలకు వినతిపత్రాలు సమర్పించింది. రాహుల్ గాంధీ ప్రోత్సాహకరంగా స ్పందించారు. అటువంటి జనాభా గణన ఆవిశ్యకతను వినిపించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించినందుకు మోడీ ప్రభుత్వాన్ని అభినందిస్తూ అఖిల భారత జ్యోతిరావు పూలే ఏబిసి అసోసియేషన్ వివిధ కులాల జనాభా ఖచ్చితమైన గణాంకాలను తెలుసుకోవడానికి కుల గణనకు మద్దతు ఇవ్వాలని చేపట్టాలని ప్రధానమంత్రి అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులను కోరింది. నిజమైన సామాజిక న్యాయం ప్రబలేందుకు వీలుగా వారి రిజర్వేషన్ల వాటాను లెక్కించండి సమాజంలో ఇంతవరకు పట్టించుకోని వర్గాల దుస్థితిని దేశం పట్టించుకోదు అని అన్నారు.

# ఘనంగా యేసువా వర్షిప్ సెంటర్లో దైవసేవకుల సదస్సు

## -ముఖ్యఅతిథిగా డా.బొల్లవరపు జాన్‌వెస్లీ

జగదాంబ, అక్టోబర్ 3, ప్రభాతవార్త



కృష్ణాజిల్లా గన్నవరం నియోజకవర్గం తేలప్రోలులోని యేసువా వర్షిప్ సెంటర్లో దైవసేవకుల సదస్సు ఘనంగా జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డా.బొల్లవరపు జాన్‌వెస్లీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణాజిల్లా దైవసేవకుల ద్వారా జరుగుతున్న దేవునిసేవ,సామాజికసేవలను పాస్టర్లకు అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని బట్టి అభినందించారు. మనిసి జీవితం మట్టితో ప్రారంభమై చివరికి మట్టిలోనే కలిసిపోతాడనిఆత్మ మాత్రమే పరలోకానికి చేరుతుందని,పుట్టుకకు, చావుకు మద్యలో మనంచేసే పనులే స్వర్గానికి వెళ్తామా, నరకానికి వెళ్తామా అనేది నిర్ణయిస్తాయని తెలిపారు.మనుషుల పాపాల కోసం దేవుడు మరణించాడని, అలాంటి విశిష్టతకలిగిన మతమే క్రైస్తవ్యం అన్నారు.సభకు రెవరెండ్‌జాన్‌పాల్ అద ్యక్షతవహించారు. దైవసేవ లకులు అందరూ ఐకమత్యంతో పనిచేయాల్సిన అవసరం ఉందనిఅన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి క్రైస్తవులకు ఎన్నో మంచి కార్యక్రమాలు చేస్తున్నా రని,మరోసారి జగన్‌మోహన్‌రెడ్డికి రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా నిలపాలని కోరారు. అనంతరం ముఖ్యఅతిథి డా.జాన్‌వెస్లీని కార్యక్రమ నిరా ్వహకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా క్రైస్తవ ఆధ్యాత్మిక గీతాలను క్వయర్ వారు మధురంగా ఆలపించారు.

# పోలీసులు తీరు తెలుగుదేశం పై అమానుష్యం

## -బుద్ధ నాగజగదీష్



అనకాపల్లి, అక్టోబర్ 3, ప్రభాతవార్త

చట్ట ప్రకారం పనిచేయవలసిన జిల్లా పోలీసు యంత్రాంగం జగన్‌రెడ్డికి సకల శాఖామంత్రి సజ్జల రామకృష్ణరెడ్డి ఆదేశాలతో తమకు నచ్చని వారిపై అక్రమకేసులు బనాయించి అరెస్టు లు చేయడం ఒక ఆనవాయితీగా పెట్టుకోవడం చూస్తే పోలీసులపై 2029 వరకు ఉన్న నమ్మకం సన్నగిల్లినట్లుగా ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా చర్చ జరగడం దౌర్భాగ్యమని అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగజగదీష్‌రావు పార్లమెంట్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో పోలీసులపై విరుచుకుబడ్డారు పోలీస్ స్టేషన్ కి ఒక ఫిర్యాదు దారుడు ఫిర్యాదు చేస్తే దర్యాప్తు చేసి ముందస్తు నోటీస్ ఇవ్వడం గానీ డైరెక్టగా పిలిపించి మాట్లాడడం గాని పోలీస్ చర్యలో భాగంగా నిత్యం జరుగుతున్న ప్రక్రియను పక్కన పెట్టి ఒంటెద్దు పోకడగా ఒక్క తెలుగుదేశం పార్టీ జనసేన శ్రేణులపై నాయకులపై అధికార పార్టీకి తొత్తుగా వ్యవహరించి ప్రతిపక్షాలపై అక్రమ కేసులు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టడం అరెస్టు తర్వాత థర్డ డిగ్రీ ప్రయోగించడం అలాగే అధికార పార్టీ మంత్రులు రోజాఅంబటి రాంబాబు మెరుగు నాగార్జున స్పీకర్ తమ్మినేని సీతారాం మాజీ మంత్రి కోడాలి నాని కొడిగుడ్డు మంత్రి గుడివాడ అమర్నాథ్ రెచ్చగొట్టే ఉపన్యాసాలు వ్యక్తిగత దూషణలు చేయడం బూతులు మాట్లాడడం చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యులను సభ్య సమాజం తలదించుకునే విధంగా మాట్లాడటం ఇవి ఏమి పోలీసు యాం త్రాంగానికి కనపడకపోవడం ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోకపోవడం కేవలం ఏకపక్షంగానే పోలీసు యంత్రాంగం పనిచేస్తుందని మండిపడ్డారు. టీడీపీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తిని ఎటువంటి నోటీస్ ఇవ్వకుండా పైగా అర్ధరాత్రి అరెస్టు చేయడానికి రావడం ఏమిటని 40సంవత్సరాలుగా రాజకీయాలు చేస్తూ ప్రజల మధ్యనే ఉండే ప్రజాస్వామ్యవాదులను తీవ్రవాదులు బందిపోట్లు అరాచక శక్తులు, వ్యవహరించిన తీరులో అనకాపల్లి పోలీసులు బండారు సత్యనారాయణమూర్తి పట్ల వ్యవహరించడం ఇది ముమ్మాటికి అన్యాయమని రాజ్యాంగ విరుద్ధంగా ఈ సమాజంలో పోలీసులు ప్రవర్తిస్తున్న తీరు మహిళలు ప్రశ్నించే పరవాడ మండలం వెన్నెల పాలెం లో కల్యారాచాసామని అన్నారు.

# 22న జర్నలిస్టుల దసరా సంబరాలు

## -ఇల్లు స్థలాలు కేటాయించాలని ముఖ్యమంత్రికి నివేదిక



విశాఖపట్నం, అక్టోబర్ 3, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ ల సారథ్యంలో ఈనెల 22న జర ్నలిస్టుల దసరా సంబంరాలను అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి రాష్ట్ర కార్యదర్శి రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు అర్బన్ అధ్యక్షులు పి నారాయణ్‌లు తెలిపారు. మంగళవారం ఇక్కడ డైమండ్ పార్క్ సమీపంలో ని ఒక ప్రయివేటు హోటల్ లో అర్బన్ కార్యవర్గ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను సభ్యులు ప్రస్తావించారు. అలాగే భవిష్యత్తు కార్యచరణకు సంబంధించి రాష్ట్ర జాతీయ నాయకత్వాల దృష్టికి పలు అంశాలను తీసుకువెళ్లాలని నిర్ణయించారు. సమావేశం అనంతరం జాతీయ కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు అర్బన్ అధ్యక్షులు పి నారాయణ్ లు మాట్లాడుతూ ప్రతీ ఏటా మాదిరగానే ఈ ఏడాది కూడా నగరంలో దసరా సంబరాలను అత్యంత ఘనంగా నిర్వహిస్తామన్నారు 22ఉదయం అల్పాహారంతో సంబరాలు ప్రారంభమువుతాయని పలు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. మధ్యాహ్నం విందుబోజనంతో పాటు లక్కీడిప్ కూడా ఏర్పాటు చేస్తామన్నారు. కావున జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు ఆయా సంబరాల్లో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, ఇతర అంశాలను సంబంధించి తమ రాష్ట్ర కార్యవర్గం ముఖ్యమంత్రికి ఇప్పటికే పలు మార్లు నివేదించడం జరిగిందన్నారు. త్వరలోనే మరోసారి కలసి సమస్యలు తెలియజేస్తామన్నారు. నవంబర్ 5న ఫెడరేషన్ ఆవిర్భావదినోత్స వము ఘనంగా నిర్వహించాలని నిర్ణయించామన్నారు జర్నలిసుల సభ్యుల సంఓఏమమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. అందుకే తమ రెండు సంఘాలకు గతములో నే ప్రభుత్వం గుర్తింపు లభించదన్నారు. ఈసమావేశంలో డి రవికుమార్, ఇరోతి ఈశ్వరరావు, కె మురళీకృష్ణ ఉదయ్ ఎన్ రామకృష్ణ శివప్రసాద్ రంగధామం కృష్ణమూర్తి ప్రకాష్, చింతా ప్రభాకరరావు, శేషు, గొడబ రాంబాబు, నగేష్ కామన్న తదితరులు పాల్గొన్నారు.

# డర్హమ్ లో ఘనంగా వినాయక ఉత్సవాలు

విశాఖపట్నం, అక్టోబర్ 3, ప్రభాతవార్త




దర్హం తెలుగు అసోసియేషన్ కల్చరల్ అసోసియేషన్ ఆఫ్ జిటిఏ సంయుక్త ఆధ్వర్యంలో వినాయక ఉత ్సవ వేడుకలు ఓషావాసిటీలో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఉత్స వాలకు ముఖ్య అతిధిగా ఇండియా హై కమిషనర్ సంజయ్ కుమార్ వర్మ దంపతలు పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వమించారు. అలాగే ఈ పూజా కార్యక్రమాలకు గౌరవ అతిధులుగా విడ్ బిఎంపీ ర్యాన్ టరు ్బల్,ఓషావా ఎంపీ కోలిన్ క్యారీహాజరయ్యారు. అయితే ప్రతి ఏటా ఈ ఉత్స వాలకు జన సంఖ్య పెరుగుతూ వస్తుందని ఈ ఉత్స వాలకు ప్రతిరోజే 1500నుంచి2వేల మంద సభ్యులు హాజరైనట్లు కార్యక్రమా నిర్వహకులు తెలిపారు. ఈసందర్భంగా కెనడా ధోల్ కార్యక్రమం అందరినీ ఎంతగానో ఆకట్టుకుంది కెనడాలోని భారతీయులందరూ కలసి ఉండాలని ఉద్దేశంతోనే ఈ తరహా కార్యక్రమాలను ఘనంగా జరిగాయన్నారు. ఈ ఏడాది అన్ని రకాల ఉత్స వాలను కూడా వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దర్హం తెలుగు అసోసియేషన్ ప్రెసిడెంట్ స్వాతి మిరియాల, వైస్ ప్రెసిడెంట్ హరీష్ పన్నాల, జనరల్ సెక్రటరీ జనార్ధన్, హెడ్ శివమాధవిలత, అసిస్టెంట్ ప్రియా వడ్డే కమ్యూనికేషన్ అండ హెడ్ శ్రీభార్గవి జిటిఏ ప్రెసిడెంట్ నితిన్ వర్షిని, ట్రెజరర్ భానుప్రియ, పిల్లలమర్రి ఆపరేషన్ హెడ్ గౌతమి ఎర్రంశెట్టి కల్చరల్ సెక్రటరీ భార్గవి అరుకొండ, లాజిస్టిక్ అండ్ టెక్నికల్ హెచ తేజ సాంస్కృతిక కార్యదర్శి ప్రెసివ్స్ కలియ, సోషల్ మీడియా హెడ్ అనూషలత పాల్గొన్నారు.

# నూకాలమ్మ దేవాలయానికి ఆర్థికసహాయం

అనకాపల్లి, అక్టోబర్ 3, ప్రభాతవార్త

దేవుడు లేదా దేవత ఉండే ప్రదేశం గనుకనే ఆ ప్రదేశాన్ని దేవాలం అని పిలువ బడుతుందని ప్రముఖ వ్యాపా రవేత్త, ఆధ్యాత్మికుడు ముత్యాల వెంకటేశ్వర రావు (ఎంవిఆర్)పేర్కొ న్నారు. మండలంలో ని రామాపురంపంచాయతీపరిధిలో వేంచేఉ్న శ్రీశ్రీశ్రీ నలమారమ్మ తల్లి దేవాలనిర్మానకమిటి సభ ్యలు మంగళ వారం పట్టనంలోని ఎంవిఆర్ కార్యాలయంలో కలిశారు. ఈ మేరకు ఆలయ పునర్ణిర్మాణం కోసం తన వంతుగా లక్షరూపాయల ఆర్థిక సహాయం చేసారు. ఈ సందర భంగా ఎంవిఆర్ మాట్లాడుతూ హిందూ ధర్మాణ్ని కాపాడుతూ భవిష్యత్ తరాల వారికి ఉపయో గపడేవి ధంగా ఏర్పాట్లు చేసు ్తన్న మీకు ధన్యవాదాలన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికభావనతో మెలగాల న్నారు.ఐకమత్యంతో అనునకున్న పనులు సాధించు కుంటు అమ్మ వారి ఆలయాన్ని ఎంతో సర్వాంగ సుందరంగా నిర్మించాలని ఎంవి ఆర్‌కోరారు.ఈ కార్యక్రమంలో ఎంవిఆర్‌యువసేన సభ్యులు నల్లమారమ్మ తల్లి ఆలయ కమిటి సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.


యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
మహారాణిపేట బ్రాంచ్
18-01-26, కెజిహెచ్ డౌన్, మహారాణిపేట, విశాఖపట్నం-530002. ఫోన్: 0891-2546773

**స్వాధీనత ప్రకటన**

[రూల్ 8(1)] (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54/2002) ప్రకారం **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మహారాణిపేట బ్రాంచ్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002, అందలి రూలు 3 తో కలిపి చదవవలసిన సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **01/07/2023 వ తేదీన జారీచేసిన డిమాండ్ నోటీసు** మీకు నోటీసు అందిన తేది నుండి 60 రోజుల లోపు నోటీసులో పేర్కొనబడిన సదరు బకాయి **రూ. 46,77,619.52 (అక్షరాల నలభై ఆరు లక్షల డెబ్బై ఏడు వేల ఆరు వందల పంతొమ్మిది రూపాయలు మరియు యాభై రెండు పైసలు)** మొత్తమును తిరిగి చెల్లించవలసినదిగా ఋణగ్రహీత(లు)/హామీదారు(లు): **శ్రీ మణిపాత్రుని శివ కుమార్ మరియు సహ-అభ్యర్థి లేటు శ్రీ మణిపాత్రుని బుచ్చి రంగారావు యొక్క భార్య శ్రీమతి ఎమ్ హేమలత వారిని కోరుతూ డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీతలు మరియు సహ-అభ్యర్థి భార్య బకాయి మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **03/10/2023 వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీత/సహ-అభ్యర్థి భార్య వారిని హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించి ఎట్టి లావాదేవీలు జరిపిన అవి **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మహారాణిపేట బ్రాంచ్** వారికి చెల్లించవలసిన బకాయి **రూ. 46,77,619.52** + వడ్డీ మరియు ఇతర ఛార్జీలు కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సెక్షన్ 13, సబ్-సెక్షన్ (8) చట్ట ప్రకారము ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని కోరడమైనది.

**స్థిరాస్తి వివరములు:**

విశాఖపట్నం జిల్లా, జాయింట్ సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, పాత వెంకోజీపాలెం, మద్దిలపాలెం గ్రామం, ఎస్. నెం. 26/35, అసెస్‌మెంట్ నెం. 100002/91909, డి.నెం. 55-7-70/4 లోని మొత్తం 694.85 చ॥గ॥ లేదా 580.984 చ॥మీ॥ స్థలంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 38 చ॥గ॥ లేదా 31.77 చ॥మీ॥ వాటాతో "సంపంగివానం", 1వ **అంతస్తులో 1000 చ॥అ॥ (ఉమ్మడి ఏరియాలు మరియు బాల్కనీలు కలుపుకొని), స్టిల్ట్ ఫ్లోర్‌లో కారు పార్కింగ్ 80 చ॥అ॥ గల ఫ్లాట్ నెం. 202.** హద్దులు: తూర్పు: మున్సిపల్ రోడ్డు, దక్షిణం: షేక్ పాపాయమ్మ, షేక్ రహీమ్ మరియు ఒమ్మి అప్పారావు ఆస్తులు, పడమర: ఒమ్మి సన్యాసి ఆస్తి, ఉత్తరం: అశ్విని నర్సింగ్ హోమ్ & ఒ. పరదేశి ఆస్తి. **ఫ్లాట్‌కు హద్దులు:** తూర్పు: మెట్లు, లిఫ్ట్, ఉమ్మడి వరండా, దక్షిణం: శూన్యాకాశం, పడమర: ఫ్లాట్ నెం. 201, ఉత్తరం: ఉమ్మడి వరండా

తేది: 03.10.2023 నం/- ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,
ప్రదేశం: విశాఖపట్నం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఎ.యు. క్యాంపస్ బ్రాంచ్ (10561)
దత్ ఐల్యాండ్ ఎదురుగా, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530003.
ఫోన్: 9491646748, 85005 36748, ఇ-మెయిల్: ubin0810568@unionbankofindia.bank

**డిమాండ్ నోటీసు**

సర్ఫేసీ చట్టము, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడినది

To:

**(1). షహీనా పర్వీన్, భర్త: మహమ్మద్ అలీజా,** డి.నెం 45-36-2/11, ఫ్లాట్ నెం 302, శ్రీ గాయత్రి నివాస్, జగన్నాధపురం, అక్కయ్యపాలెం, విశాఖపట్నం-530016 (ఋణగ్రహీత), **(2). మహమ్మద్ అక్బర్ షరీఫ్, తండ్రి: మహమ్మద్ అలీజా,** డి.నెం 45-36-2/11, ఫ్లాట్ నెం 302, శ్రీ గాయత్రి నివాస్, జగన్నాధపురం, అక్కయ్యపాలెం, విశాఖపట్నం-530016 (సహ-అభ్యర్థి), **(3) శ్రీ కర్రి శ్రీనివాసరావు, తండ్రి: అప్పారావు,** డి.నెం. 26-14-101, వెలంపేట, విశాఖపట్నం-530001 (సహ-అభ్యర్థి) మరియు **(4) మహమ్మద్ అక్బర్ షరీఫ్, తండ్రి: మహమ్మద్ అలీజా,** ఎఫ్ఎఫ్-2, 4వ అంతస్తు, డి.నెం. 4-239/2/19, ఎ.ఎస్.టవర్స్, రవీంద్ర నగర్, గోపాలపట్నం, విశాఖపట్నం-530027.

డియర్ సర్ / మేడమ్

**విషయము: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) కార్యాచరణ ప్రకటన - మీరు మా బ్యాంకు నందు వినియోగించుకున్న ఋణ సదుపాయాలకు సంబంధించి మీ ఖాతాను NPA గా వర్గీకరించడమైనది.**

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా మీరు చెల్లించవలసిన బకాయి/వడ్డీ/వాయిదా మొత్తములు తిరిగి చెల్లించుటలో విఫలమైనందున మా ఏయు క్యాంపస్ బ్రాంచ్ నందలి **శ్రీమతి షహీనా పర్వీన్** అనే పేరున గల మీ ఖాతాను తేది **05.09.2023** న NPA ఖాతాగా వర్గీకరించబడినదని మీకు తెలియపరచడమైనది. మీ ఖాతా నందు తేది 05.09.2023 నాటికి ఈ క్రింద చూపిన విధముగా **రూ. 27,18,135.71 (అక్షరాల ఇరవై ఏడు లక్షల పద్దెనిమిది వేల నూట ముప్పై ఐదు రూపాయలు మరియు డబ్బై ఒక్క పైసలు)** బకాయి పడి ఉన్నది.

| లోన్ / ఋణం స్వభావం | లిమిట్ | తేది. 05.09.2023 నాటికి రన్నింగ్ లెడ్జర్ ప్రకారం బకాయి | తేది. 05.09.2023 నాటికి డమ్మీ లెడ్జర్ ప్రకారం బకాయిపై వడ్డీ | తేది. 30.04.2023 నాటికి బకాయి మొత్తం |
|---|---|---|---|---|
| HLPGN 105630100039948 | రూ.23,00,000 | రూ. 26,72,177.01 | రూ. 45,958.70 | రూ. 27,18,135.71 |

మేము పలుమార్లు డిమాండు చేసినప్పటికీ మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తమునకు సంబంధించి ఎలాంటి మొత్తము చెల్లించలేదు / మీ బకాయిలను చెల్లించుటలో బాధ్యతలను మీరు నిర్వర్తించలేదు. సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్టు 2002 యొక్క 13(2) విభాగం పరిధిలో మీరు చెల్లించవలసిన **రూ. 27,18,135.71 (అక్షరాల ఇరవై ఏడు లక్షల పద్దెనిమిది వేల నూట ముప్పై ఐదు రూపాయలు మరియు డబ్బై ఒక్క పైసలు)** మరియు మీరు లోన్ డాక్యుమెంట్లు నందు నిర్వర్తించిన నియమ నిబంధనల ప్రకారం ఒప్పందపు రేటు ప్రకారం నెలసరి వడ్డీ, ఛార్జీలను కలిపి ఈ నోటీసు తేదీ నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగాను మరియు మీ బాధ్యతలు నిర్వర్తించవలసినదిగాను అట్లు చేయుటలో విఫలమైనచో, మీరు బ్యాంకు పేరున సెక్యూరిటీలుగా ఇచ్చిన ఈ క్రింది ఆస్తుల సదరు చట్టంలోని ఏదైనా లేదా అన్ని హక్కులు వినియోగించుకుని స్వాధీన పరచుకొనుటకు మాకు ఎలాంటి అవరోధము ఉండదు.

**తనఖా పెట్టిన ఆస్తి వివరములు**

విశాఖపట్నం జిల్లా మరియు జివిఎమ్‌సి, గోపాలపట్నం ఎస్ఆర్ఓ, గోపాలపట్నం గ్రామం, సర్వే నెం. 32/1 భాగం, ప్లాట్ నెంలు. 3/A మరియు 3B , పట్టా నెం. 60, మొత్తం 575 చ॥గ॥ స్థలంలో 431.25 చ॥గ॥లో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 28.75 చ॥గ॥ లేదా 24.038 చ॥మీ॥ వాటాతో అందులోని "A.S. టవర్స్" 4వ అంతస్తులో ప్లింత్‌ఏరియా 1000 చ॥అ॥ మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లో 80 చ॥అ॥లు కార్ పార్కింగ్ గల **ఫ్లాట్ నెం.FF-2 శ్రీమతి మహమ్మద్ షహీనా పర్వీన్** పేరుగలదు. **హద్దులు:** తూర్పు: ఇతరుల ఇంటి ఆస్తి, పడమర: 40 అ॥ రోడ్డు, దక్షిణం: రోడ్డు, ఉత్తరం: రోడ్డు. **4వ అంతస్తులోని ఫ్లాట్ నెం. FF-2 కు హద్దులు:** తూర్పు: ఉమ్మడి వరండా మరియు ఫ్లాట్ నెం FF-1, పడమర: ఓపెన్ సెట్‌బ్యాక్ స్పేస్, దక్షిణం: ఫ్లాట్ నెం FF-3, ఉత్తరం: ఓపెన్ సెట్‌బ్యాక్ స్పేస్.

1] బకాయి మొత్తములను 60 దినములలోగా చెల్లించుటలో మీరు విఫలమైనచో మరియు చట్టం పరిధిలో అన్ని హక్కులను బ్యాంకు వినియోగించుకుంటుంది. అమ్మకం ప్రక్రియ ద్వారా వచ్చిన మొత్తం బకాయిలకు సంతృప్తికరంగా లేనిచో, మీ నుండి మిగులు బకాయి మొత్తములను రాబట్టుటకు న్యాయస్థానం / డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ నందు మీ పైన తగిన చట్టపరమైన చర్యలను మేము చేపడతాము.

2] సదరు చట్టం 13(13) విభాగం ప్రకారం, ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి పైన సూచించిన ఆస్తులకు సంబంధించి సాధారణ వ్యాపార నిర్వహణ మినహా, బ్యాంక్ వారి సమ్మతి లేకుండా అమ్మకం లేదా లావాదేవీలు జరుపుట నుండి మిమ్మల్ని నిరోధించడమైనది / నివారించడమైనది. ఇకనూ ఈ అంశములను ఏదైనా ఉల్లంఘిస్తే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కొనవలసి వస్తుందని మీరు గమనించగలరు.

3] సదరు చట్టం నందలి సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అప్పగించుట లేదా విక్రయించుట ద్వారా బదిలీచేయుట కొరకు బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లు కోరుట లేదా ప్రైవేటు ఒప్పందం కొరకు **అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకు** ముందుగా ఏ సమయంలోనైనా పైన తెలిపిన మొత్తంతో పాటు అన్ని ఖర్చులు, ఛార్జీలు అన్నింటినీ చెల్లించి మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవలసినదిగా దయచేసి గమనించగలరు.

తేది: 07.09.2023, స్థలం: విశాఖపట్నం నం/-అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



## విద్యార్థులకు ట్రాఫిక్‌పై అవగాహన

మాధవధార, అక్టోబర్ 3, ప్రభాతవార్త

కంచరపాలెం ట్రాఫిక్ పీఎస్ పరిధిలోని పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాల్స్, కరెస్పాండంట్‌లతో కంచరపాలెం ట్రాఫిక్ పోలీసుస్టేషన్లో ట్రాఫిక్ సీఐ మళ్ల అప్పారావు సమావేశం నిర్వహించారు. ట్రాఫిక్ రద్దీని నివారించుటకు ఒకే ఏరియాలో ఉన్న పాఠశాలల, కాలేజీల సమయాలను మార్చడం, పాఠశాలలో, కాలేజీలలో ట్రాఫిక్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, స్కూల్ బస్‌లు, ఆటోలలో పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించకూడదన్న విషయాలపై ప్రిన్సిపాల్స్, కరస్పాం డెంట్‌లతో కలసి కంచరపాలెం ట్రాఫిక్ సీఐ మళ్ల అప్పారావు చర్చించినారు. ఒకే సమయంలో స్కూల్స్ తెరవకుండా, విడిచిపెట్టకుండా ఉండుటకు, స్కూల్స్‌లో కాలేజీలలో ట్రాఫిక్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించుటకు ఒక కార్యాచరణను రూపొందించారు. ఎస్ఐ వాసుదేవరావు, 24 స్కూల్స్ అండ్ కాలేజెస్ ప్రిన్సిపాల్, కరెస్పాండంట్‌లు పాల్గొన్నారు.

## ఆర్సి, డ్రైవింగ్ లైసెన్స్ కార్డులు ఇకపై డిజిటల్ రూపంలో..

మాధవధార, అక్టోబర్ 3, ప్రభాతవార్త



ఇక నుండి డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సి కార్డులు పేపర్ రహిత డిజిటల్ రూపంలోనే ప్రజలకు అందుబాటులో ఉంటాయని తెలియజేయడమైనది. ఇంత వరకు కూడా డ్రైవింగ్ లైసెన్సుకు, ఆర్.సి కార్డుకు కార్డు ఫీజు రూ.200, పోస్టల్ చార్జీ రూ.25 వసూలు చేయడం జరిగింది. అయితే 29.07.2023 నుండి కార్డు ఫీజులు డ్రైవింగ్ లైసెన్స్ ఫీజులు వసూలు చేయడం ఆపి వేయడం జరిగింది. ఇక నుండి అన్ని డ్రైవింగ్ లైసెన్స్‌లో, ఆర్.సి కార్డులు డిజిటల్ విధానంలోనే జారీ చేయబడతాయి. ఇప్పటి వరకు ఫీజులు చెల్లించిన డ్రైవింగ్ లైసెన్సు, ఆర్‌సి కార్డులు, కార్డులు సరఫరా చేసిన తర్వాత దశల వారిగా నెలల వారిగా జారీ చేయబడతాయి. అంతవరకు ట్రాఫిక్ పోలీసు, రవాణా శాఖ అధికారులు తనిఖీ చేసేటప్పుడు డిజిటల్ ఫార్మాట్‌లో ఉన్న కార్డులు చూపిస్తే సరిపోతుంది మొబైల్ ఫోన్‌లో లేనివారు కారులను ప్రింట్ చేసుకొని తమతో పాటు ఉంచుకోవాల్సిన తెలియజేయడమైనదని ఉప రవాణా కమిషనర్ రాజారత్నం తెలిపారు.

### చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా

## 75వ వార్డులో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు



గాజువాక, అక్టోబర్ 3, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా 75వ వార్డులో చేపట్టిన రిలే నిరాహారదీక్షలు మంగళవారంతో 14రోజులకు చేరుకున్నాయి. రిలే నిరాహార దీక్షలో 75వ వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మిబాయి, విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకట రమణారెడ్డి, దోమ్మేటి అప్పారావు, పులి శ్రీరామ రెడ్డి, పులి పెరుమాళ్ రెడ్డి, అప్పన్న, సీముసిరీ శ్రీనివాస రావు, ఉరుకుటి వెంకట రావు,పెంటయ్య, దోమ్మేటి పెరుమాళ్, బస అప్పలరెడ్డి, సోము నాయుడు తదితరులు పాల్గొన్నారు. జనసేన నాయకులు కోన చిన అప్పారావు, ఉరుకుటి రమణయ్య, ములకలపల్లి వంశీ, రవీంద్ర రెడ్డి, నీలాపు శ్రీనివాస రెడ్డి తదితరులు సంఘీభావం తెలిపారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలి : ట్రాఫిక్ ఏడిసిపి శ్రీనివాస్

ములగాడ, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త



రోడ్డు ప్రమాదాల నివారణకు స్థానికులు సహకరించాలని, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని ట్రాఫిక్ ఎడిసిపి శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం మల్కాపురం ట్రాఫిక్ పోలీసులు ఆధ్వర్యంలో పోలీ స్టేషన్లో రోడ్డు ప్రక్కన ఉండే దుకాణదారులకు, చిరు వ్యాపాస్తులకు, తోపుడు బండ్ల వ్యాపారస్తులకు, ఆటో డ్రైవర్లుకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సదస్సులో ట్రాఫిక్ ఏడీసిపి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ ముఖ్యంగా రహదారుల సమీపంలో, నడక మార్గాలలో వ్యాపారాలు నిర్వహిస్తున్న వారు తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్గి ఉండాలని కోరారు. రహదారి ఆక్రమణకు గురై తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటి నివారణకు ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని ట్రాఫిక్ రద్దీ లేకుండా, ప్రమాదాల నివారణకుతగిన జాగ్రత్తలు తీసుకో వాలని కోరారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. నిబంధలను పాటించని వారు ఎంతటివారైన ఉపేక్షించేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్కా పురం ట్రాఫిక్ సి.ఐ.తులసీ దాస్, ఎస్సై సుదర్శనరావు, ట్రాఫిక్ పోలీసులు, స్థానిక నాయకులు, ఆటో డ్రైవర్లుచిరు వ్యాపారస్తులు, కొబ్బరిబొండాం వ్యాపారస్తులు, పండ్ల వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## దామనపల్లి సచివాలయంలో గ్రామసభ నిర్వహణ

### పంచాయితీలో సమస్యలపై ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేస్తానన్న సర్పంచ్ కుందేరి రామకృష్ణ



గూడెంకొత్తవీధి, అక్టోబర్ 3, ప్రభాతవార్త

మండలంలో దామనపల్లి సచివాలయంలో స్థానిక సర్పంచ్ కుందేరి రామకృష్ణ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో పలు సమస్యలపై సర్పంచుకు అధికారులకు ప్రజలు తెలియజేశారు. దీంతో సానుకూలంగా స్పందించిన అధికారులు ప్రజాప్రతినిధులు కొన్ని గ్రామాలలో ఉన్నటువంటి నీటి సమస్యలు త్రాగునీటి సమస్యలను ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని సర్పంచ్ రామకృష్ణ అన్నారు. గ్రామాలలో ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని అప్పుడే సమస్యలు పరిష్కారానికి ప్రజా ప్రతినిధులుగా అధికారులు దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరిస్తామన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు గ్రామస్థాయిలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలు గురించి చర్చించారు. వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్ష పథకం కోసం ప్రజలకు అవగాహన కల్పించారు. ఆలైన్ యాప్ రూపంలో అంగన్వాడీ టీచర్లు పడుతున్న ఇబ్బందుల గురించి పనికి తగిన వేతనాలు ఇవ్వడం లేదని అంగన్వాడి కార్యకర్తలు సర్పంచ్ కు వివరించారు. అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని సర్పంచ్ హామీ ఇచ్చారు. పంచాయితీ సెక్రటరీ కళ్యాణ్ కృష్ణ, డిజిటల్ అసిస్టెంట్ శేఖర్, మహిళా పోలీస్ భారతి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ యుగంధర్, సర్వేయర్ బుజ్జిబాబు, ఉపాధ్యాయులు అంగన్వాడి కార్యకర్తలు వీఆర్వోలు ప్రజలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ అవతారం ఎత్తిన జిల్లా పరిషత్ చైర్‌పర్సన్

ముంచంగిపుట్టు, అక్టోబర్ 3, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం స్థానిక జిటిడబ్ల్యు ఆశ్రమ బాలుర పాఠశాల-2లో ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర ఆకస్మిక తనిఖీ నిర్వహించిన చైర్ పర్సన్ బోధన తరగతి గదిలో విద్యార్థులతో కాసేపు ఉపాధ్యాయ అవతారం ఎత్తి తెలుగు సబ్జెక్టును బోధించి విద్యార్థుల పరిజ్ఞానాన్ని పరీక్షించారు. విద్యార్థులతో మాట్లాడుతూ గురువు చెప్పే పాఠాలు విద్యాబుద్ధులు శ్రద్ధగా విని గురువులను గౌరవించడం తల్లిదండ్రులను గౌరవించడం నేర్చుకోవాలి నేటి బాలలే రేపటి దేశానికి గట్టి పునాది వేయాలని సూచించారు. ప్రభుత్వం వారు అందించే యూనిఫామ్ పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, బ్యాగులు, బూట్లు, అమ్మ ఒడి వంటి పథకాలు అందుతున్నాయా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. చైర్పర్సన్‌తో మండల ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## ఎస్.బెడ్డ గుడలో సీతారామన్న దొర ఆత్మీయ సమ్మేళనం

అరకులోయ, అక్టోబర్ 3, ప్రభాతవార్త



అరకులోయ మండలం సుంకరమెట్ట పంచాయితీ ఎస్.బెడ్డ గుడ గ్రామాన్ని మంగళవారం ఆదివాసీ సంరక్షణ సమితి కన్వీనర్ కారం సీతారామన్న దొర (ఢిల్లీ బాబు) సందర్శించి యువత, మహిళలు గ్రామస్తులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కారం సీతారామన్న దొర (ఢిల్లీ బాబు) మాట్లాడుతూ కొండదొరల అభివృద్ధికి ప్రభుత్వం చేయూతను ఇస్తూ, ఆర్థిక బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. కొండ దొర యువత, మహిళలు రాజకీయ, సామాజిక, ఆర్థిక అభివృద్ధిని సాధించాలని కోరారు. ఎస్.బెడ్డ గుడ గ్రామానికి అత్యవసరమైన, రోడ్డు, డ్రైనేజ్, అంగన్వాడి కేంద్రం, పక్కా ఇళ్ళు, మౌలిక సదుపాయాలను సత్వరమే అందించాలని ప్రభుత్వాన్ని కోరడమైనది. పేదరికం లేని ఆదివాసీ సమాజ నిర్మాణమే తన లక్ష్యమని అన్నారు. ఏజెన్సీ ప్రాంత ప్రజా జీవన విధానంలో మార్పులు తీసుకురావడం కోసం ప్రజా క్షేత్రంలో అడుగుపెట్టి మరింత సేవ చేయాలని ఆశిస్తున్నట్లు ఈ సందర్భంగా కారం సీతారామన్న దొర(ఢిల్లీ బాబు) తెలిపారు.

## లక్ష్మీపురం గ్రామంలో సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ

### టాటా ట్రస్ట్ వారి సహకారంతో మినరల్ వాటర్ ప్లాంట్ మూడు, డస్ట్ బిన్లు అందుచేత



చోడవరం, అక్టోబర్ 3, ప్రభాతవార్త

లక్ష్మీపురం గ్రామంలో సర్పంచ్ గంగా భవాని గణపతి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. టాటా ట్రస్ట్ వారి ఆర్థిక సహాయంతో లక్ష్మీపురం గ్రామంలో మూడు అంగన్వాడి సెంటర్లకు మినరల్ వాటర్ ప్లాంట్లు డస్ట్ బిన్లు ఎంపీపీ గాడి కాసులమ్మ మండల అభివృద్ధి అధికారి శ్యాం సుందర్ చేతుల మీదుగా అందజేశారు. అలాగే గ్రామ అభివృద్ధి కోసం పలు సూచనలు చేశారు. గ్రామ సభలో వచ్చిన అంశములను రికార్డు చేసి వచ్చే గ్రామసభ నాటికి పూర్తి చేయాలని తీర్మానం చేశారు. వైస్ ఎంపీపీ జైనాకుమారి ఈశ్వరరావు టాటా ట్రస్ట్ టీం శ్రీను, బాబు పంచాయతీ వార్డు మెంబర్లు ఎంపీటీసీలు వీరన్న, రవిమాన్, రామారావు, సిహెచ్ నాగేశ్వరరావు, నక్కు వెంక అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరిజన నిరుద్యోగ యువతకు సివిల్స్ శిక్షణ

పాడేరు అక్టోబర్3, ప్రభాతవార్త

గిరిజన నిరుద్యోగ గిరిజన యువతకు సివిల్స్ శిక్షణ అందిస్తున్నామని ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ వెల్లడించారు. 50 గిరిజన కుటుంబాలలో ఉద్యోగ వెలుగులు నింపాలనేది ఆశయమన్నారు. సోమవారం ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఓ వి.అభిషేక్ మాట్లాడుతూ గత ఏడాది మాదిరిగా సివిల్స్ శిక్షణను కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈనెల 3వ తేదీ నుండి 7వ తేదీ సాయంత్రం 4గంటల వరకు సివిల్స్ శిక్షణకు దరఖాస్తులు స్వీకరిస్తామని చెప్పారు. 15వ తేదీన మొదటి దశ రాత పరీక్ష నిర్వహించి 18న ఫలితాలు వెల్లడిస్తామని తెలియ జేసారు. 22 వతేదీన రెండవ దశ పరీక్ష నిర్వహించి 2న ఫలితాలు ప్రకటిస్తామన్నారు. రెండవ దశ పరీక్షలో నెగిటివ్ మార్కులు విధానం అమలు చేస్తామన్నారు. 24 వ తేదీన ఫలితాలు వెల్లడిస్తామన్నారు. 27,28 తేదీలలో ఇంటర్వ్యూలు నిర్వహించి 50 మంది అభ్యర్థులను సివిల్ కోచింగ్కు ఎంపిక చేసి 9 నెలలు ఉచిత, వసతి, భోజన సదుపాయంతో శిక్షణ అందిస్తామన్నారు. ప్రముఖ సివిల్స్ కోచింగ్ సెంటర్ల నుండి ఫ్యాకల్టీలను తీసుకుని వచ్చి అంకిత భావంతో శిక్షణ అందిస్తమన్నారు. సివిల్స్ శిక్షణకు సుమారు రూ.60 లక్షల వరకు ఖర్చవుతుందని చెప్పారు. ఈ శిక్షణ అన్ని పోటీ పరీక్షలకు ఉపయోగ పడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 100 గ్రూప్-1 ఉద్యోగాలకు, 500 గ్రూప్ 2 ఉద్యోగాలు నోటిఫికేషన్ జారీ చేస్తోందని అన్నారు. ఈ ఏడాది ఎక్కువ మంది ఎంపికయ్యే విధంగా శిక్షణ అందిస్తామన్నారు. పాడేరు, అరకు వ్యాలీ, చింతపల్లి కేంద్రాలలో పరీక్షలు నిర్వహిస్తామన్నారు. పాడేరు ఐటిడి ఏ పరిధిలోని గిరిజన యువత డిగ్రీ పూర్తి చేసి 21 ఏళ్లు నిండిన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### అరకు కాఫీకి ఫైన్ కప్ అవార్డు....

ప్రపంచ కాఫీ పోటీలలో 12 ఏళ్ల తరువాత గిరిజన కాఫీకి అవార్డు దక్కిందన్నారు. సెప్టెంబరు 25 నుండి 29 వతేదీ వరకు బెంగుళూరులో నిర్వహించిన ఫైన్ కప్ పోటీలలో ఐటిడిఏ. జిసిసి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున కాఫీ పెవివిలియన్ ఏర్పాటు చేసామన్నారు. ఈ పెవిలియన్లో భారత దేశం నుండి కర్నాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాలు, కాఫీ సాగు చేస్తున్న 10కిపైగా ఇతర దేశాల నుండి ప్రతినిధులు పాల్గొన్నారని చెప్పారు. పెదబయలు మండలం లక్ష్మిపురం పంచాయతీ కప్పల గ్రామానికి చెందిన కిల్లో అశ్విని ఆర్గానిక్ కాఫీ సాగుచేసి కాఫీ పోటీలలో బెస్ట్ వాష్డ్ అరబికా అవార్డు ఫైన్ కప్ అవార్డు) సొంతం చేసుకున్నారని చెప్పారు. కాఫీ రైతులకు మరింత ప్రోత్సాహం అందిస్తామన్నారు. జి.కె.వీధి, జి.మాడుగుల మండలాల్లో రూ.7.50 కోట్లతో ఎకో కాఫీ పల్పింగ్ యూనిట్స్ నెలకొల్పుతున్నామని చెప్పారు. 10/10 మార్కులు సాధించేలా పది విద్యార్థులకు శిక్షణ విద్యపై ప్రత్యేక దృష్టి పెడుతున్నామ న్నారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని చెప్పారు. 122 విద్యా సంస్థలో చదువుతున్న విద్యార్థులను ఎంపిక చేసి 10 వతరగతిలో పదికి పది గ్రేడు మార్కులు సాధించేలా శిక్షణ అందించడానికి చర్యలు చేపట్టామన్నారు. వచ్చే బుధవారం పరీక్ష నిర్వహిస్తామన్నారు. 50 మందిని ఎంపిక వేసి ప్రత్యేక శిక్షణ అందిస్తామన్నారు. పదికి పది సాధించిన విద్యార్థులకు మారిక వలసలో శిక్షణ అందిస్తున్నామన్నారు. వచ్చే ఏడాది నుండి 9వ తరగతి నుండి శిక్షణ అందిస్తామన్నారు. మారిక వలస శిక్షణ పొందిన విద్యార్థులు నీట్, ఇంజనీరింగ్, లాసెట్లో మంచి ఫలితాలు సాధిస్తున్నారని చెప్పారు. ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం.వేంకటేశ్వరరావు, కాఫీ సహాయ సంచాలకులు ఎన్.అశోక్ పాల్గొన్నారు.

## జిసిసి హమాలీలను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి

### హమాలీల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు బి.బలరాం

ముంచింగిపుట్టు, అక్టోబర్ 3, ప్రభాతవార్త



గిరిజన సహకార సంస్థలో పనిచేస్తున్న హమాలీల సమస్యలు పరిష్కరించాలని, అలాగే 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని హమాలీల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు బి.బలరాం డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో గల జిసిసి గోదాము ఎదుట జెండావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. హమాలీల సమస్యలు పరిష్కరించాలంటూ నినాదాలు చేశారు. హమాలీల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు బి.బలరాం మాట్లాడుతూ జీసీసీలో పనిచేస్తున్న హమాలీలకు కనీస వేతనం లేక కుటుంబ పోషణ దారుణంగా తయా రైందన్నారు. గత 30 ఏళ్ల నుండి తాము కష్టపడుతున్నప్పటికీ నేటికీ కడుపునిండా తినడానికి సరిపడ కూలి డబ్బులు రావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, గిరిజన కార్పొరేషన్ అధికారులు స్పందించి హమాలీలను నాలుగో తరగతి ఉద్యోగులకు గుర్తించి, కనీస వేతనం 23 వేలు చెల్లించాలని, అలాగే ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి సాధారణ మరణానికి రెండు లక్షలు, ప్రమాద మరణానికి ఐదు లక్షలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కన్వీనర్ పి.సుబ్బారావు, హమా లీలు కె.శివగణేష్, డి.లైకోన్, ఎస్.దాసు, పి.ప్రసాద్, ఎం.జగన్నాధం, కె.పొదళం, కె.బిస్వనత్‌లు పాల్గొన్నారు.

## విశాఖ స్టీల్‌ప్లాంట్ అమ్మకం ఆపాలని 5న బహిరంగ సభ



ముంచంగిపుట్టు, అక్టోబర్ 3,ప్రభాతవార్త

విశాఖ స్టీల్‌ప్లాంట్ అమ్మకం ఆపాలని ఈ నెల 5న విశాఖలో జరుగు బహిరంగ సభలో పాల్గొని విజయ వంతం చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లో సురేంద్ర పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బహిరంగ సభ గోడపత్రిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. జి.నారాయణ అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లో సురేంద్ర మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ అమ్మాలని ప్రయత్నం చేస్తుంటే దానికి వ్యతిరేకంగా అక్కడ ఉద్యోగ కార్మికులు, వెయ్యి రోజులపాటు పోరాటం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చీమకుట్టినట్టు కూడా లేదు. దానితో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర ఆరు జిల్లాల్లో 1150 కిలోమీటర్లు ఉక్కు రక్షణ బైక్ యాత్ర పేరుతో విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్మకం ఆపాలని, స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలని,నిర్వాసితులకు ఉద్యోగాలు ఇవ్వలని, స్టీల్‌ప్లాంట్‌లో ఖాళీగా ఉన్న 5వేల పోస్టులు భర్తీ చేయాలని, ప్లాంట్ నిర్వహణకు రూ.5వేల కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ప్రజల మద్దతు కోరుతూ చైతన్యం చేస్తు విజయవంతంగా పూర్తి చేసిందని, ఉద్యోగులు, కార్మికులు, నిర్వాసిత కుటుంబాలు నిర్వహించే పోరాటానికి మద్దతుగా ఈ నెల 5న విశాఖలో బహిరంగ సభ జరుగుతుందని దానికి ముఖ్యతిధిగా సీపీఎం అఖిల భారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి, రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, సిహెచ్.నరసిందింగరావు, కె.లోకనాధంలతో పాటుగా ఉత్తరాంధ్ర జిల్లాల కార్యదర్శులు కార్యకర్తలు, అభిమానులు ప్రజలు పాల్గొంటున్నారు, గోడ పత్రిక అవిష్కరించారు. సీపీఎం నాయకులు కొర్ర త్రినాధ్ పి.భీమరాజు, ఎంఎం శ్రీను, శంకర్రావు, లైకోన్ పి రామదాసు కే దొంబ్ర పాల్గొన్నారు.

## హైస్కూల్లో జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర తనిఖీలు

ముంచంగిపుట్టు, అక్టోబర్ 3, ప్రభాతవార్త



ముంచంగిపుట్టు మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల-2లో ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యాబోధనను ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రతి విద్యార్థితో మాట్లాడుతూ విద్యాబోధన ఏ విధంగా జరుగుతుందనే అంశంపై ఆరా తీశారు. విద్యార్థులను పలు ప్రశ్నలు వేసి వారి విద్యాస్థాయిని అంచనా వేసే ప్రయత్నం చేశారు. అనంతరం సుభద్ర మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ విద్యా వ్యవస్థలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చిన మార్పులు మంచి ఫలితాలు ఇస్తున్నాయన్నారు. నాడు ప్రభుత్వ పాఠశాలలో పరిస్థితులు నేడు కల్పించిన సదుపాయాలను ప్రజల స్పష్టంగా గమనిస్తున్నారన్నారు. కార్పొరేట్ స్థాయికి మించి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించారని చెప్పారు. గ్లోబలైజేషన్ నేపథ్యంలో పోటీ ప్రపంచాన్ని ఎదుర్కొనేలా సర్కారు బడుల్లో చదివే విద్యార్థులు తయారు చేసే విధంగా విద్యా విధానంలో మార్పులు తీసుకొచ్చారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరిసెల సీతమ్మ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి అరబీరు జగబంధు, మండల పార్టీ ప్రెసిడెంట్ మల్లికార్జున్, సుజన కోట ఎంపీటీసీ సుబ్బలక్ష్మి, సుజన కోట సర్పంచ్ రమేష్, జోలపుట్టు సర్పంచ్ నీలకంఠం, మాకవరం సర్పంచ్ గంగాధర్, వైఎస్ఆర్సిపి నాయకులు సాధురం, రాంప్రసాద్, సన్యాసి, తిరుపతి, అప్పారావు, జయదేవ్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షతో పల్లెల్లో ఆరోగ్య విప్లవం

### ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర



ముంచంగిపుట్టు, అక్టోబర్ 3, ప్రభాతవార్త

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా పల్లెల్లో ఆరోగ్య విప్లవం ఏర్పడిందని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అన్నారు. ముంచంగిపుట్టు మండలం గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల-2 ఏర్పాటు చేశారు జగనన్న సురక్ష వైద్య శిబిరాన్ని సుభద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా సుభద్ర మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా ప్రజల చెంతకు వైద్య సేవలు తీసుకు రావడం అన్నది ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారధ్యంలోనే సాధ్యమైందన్నారు. గ్రామ సచివాలయాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాల పరిధిలో రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు నుంచి 45 రోజులు పాటు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ వైద్య శిబిరాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. గత నెల 15వ తేదీ నుంచి 30వ తేదీ వరకు వాలంటీర్లు, వైద్య ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి ఆరోగ్య సర్వే పేరిట ఎవరెవరు అనారోగ్యానికి గురయ్యారనే విషయాన్ని సేకరించారని చెప్పారు. వారు చేపట్టిన సర్వే డేటా ఆధారంగా ఈరోజు ప్రతి సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ శిబిరాలలో నామకే వాస్తు అన్నట్టు కాకుండా ప్రతి విభాగానికి సంబంధించిన వైద్యనిపుణులు హాజరై ప్రజలందరికీ అవసరమైన వైద్య సేవలు అన్నిటిని ఇక్కడే అందిస్తారని చెప్పారు. ప్రజలు ఆరోగ్య రక్షణ జగనన్న ధ్యేయమని ఈ సందర్భంగా సుభద్ర పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరిసెల సీతమ్మ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి అరబీరు జగబంధు, మండల పార్టీ ప్రెసిడెంట్ మల్లికార్జున్, సుజన కోట ఎంపీటీసీ సుబ్బలక్ష్మి, సుజన కోట సర్పంచ్ రమేష్, జోలపుట్టు సర్పంచ్ నీలకంఠం, మాకవరం సర్పంచ్ గంగాధర్, వైఎస్ఆర్సిపి నాయకులు సాధురం, రాంప్రసాద్, సన్యాసి, తిరుపతి, అప్పారావు రఘు, అధికారులు ఎంపీడీవో రమేష్, డాక్టర్ కృష్ణారావు, కిలగాడా వైద్యాధికారిని శిరీష, రమేష్, లబ్బూరు డాక్టర్ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ కలలను నెరవేరుస్తున్నది జగనన్నే

### గాంధీ జయంతి కార్యక్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర



ముంచంగిపుట్టు, అక్టోబర్ 3 ప్రభాతవార్త

స్వాతంత్ర్యం అనంతరం భారతదేశం ఎలా ఉండాలని గాంధీజీ కలగన్నారో ఆ కలను నేడు నెరవేరుస్తున్నది ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అన్నారు. ఇన్నేళ్ల పాలనలో పడని అడుగులు ఈరోజు ఆంధ్రప్రదేశ్‌లో జగనన్న సారధ్యంలో గ్రామ స్వరాజ్యం వైపు పడుతున్నాయని ఆమె పేర్కొన్నారు. ముంచంగిపుట్టు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర ముఖ్య అతిథిగా హాజరై గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అక్కడకు హాజరైన విద్యార్థులు, నాయకులను ఉద్దేశించి చైర్‌పర్సన్ మాట్లాడుతూ గాంధీ జీవిత చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని చెప్పారు. స్వతంత్ర పోరాటంలో గాంధీ పాత్ర ఎంత కీలకమో ప్రతి ఒక్కరూ అధ్యయనం చేయాలని సూచించారు. అహింస-శాంతి అనే రెండు ఆయుధాలను చేతబట్టి ఈ ప్రపంచానికే కొత్త మార్గాన్ని చూపిన మహనీయుడు గాంధీ అన్నారు. శాంతియుత పోరాటంతో అనేక సమస్యల పరిష్కారం చేసుకోవచ్చునని ఈ ప్రపంచానికి దిశానిర్దేశం చేసినటువంటి ఏకైక భారతీయుడు మహాత్మా గాంధీగా పేర్కొన్నారు. అందుకే ప్రపంచంలో ఏ మూలకు వెళ్లినా గాంధీ విగ్రహాలు కనిపిస్తాయి కనిపిస్తాయన్నారు. గాంధీ గారు స్వతంత్ర అనంతరం భారతదేశం ఏ మాదిరిగా ఉంటే బాగుంటుందని కలలగన్నారో ఆ కలలను నేడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నెరవేరుస్తున్నారన్నారు. దానిలో భాగంగానే గ్రామాల్లో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాలు, వెల్ నెస్ సెంటర్లు, పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన వంటివన్నీ కూడా గ్రామ స్వరాజ్యం దిశగా వేస్తున్న అడుగులేనని ఆమె పునరుద్ఘాటించారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని గ్రామ సచివాల వ్యవస్థల కేవలం ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే ఏర్పాటు చేశారన్నారు. 2000 మంది జనాభా ఉన్న ఒక పంచాయతీకి ప్రత్యేకంగా గ్రామ సచివాలయం, ప్రతి 50 కుటుంబాలకు ఒక వాలంటీర్‌ను నియమించి ప్రజలకు మరింత చేరవైన పాలన అందించేందుకు జగన్ మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. ఇదివరకు పాలించిన పాలకులు ఎవరికీ కూడా ఈతర ఆలోచన రాకపోవడం దురదృష్టకరమన్నారు. మహిళ ఒంటరిగా అర్ధరాత్రి పూట తిరిగినప్పుడే నిజమైన స్వతంత్రం వచ్చినట్టుగా భావించాలని ఆరోజు గాంధీ చెప్పిన విధంగానే మహిళా రక్షణ కోసం జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకున్న పరిస్థితులను వివరించారు. అసెంబ్లీలో దిశ పేరుతో చట్టం చేసి దానికి ప్రత్యేకంగా పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేసి యాప్‌ని క్రియేట్ చేసి వారికి రక్షణగా ఏ మాదిరిగా ప్రభుత్వం నిలుస్తుందన్న విషయాన్ని వివరించారు. తమకు రిజర్వేషన్లు కల్పించాలని మహిళలు ఎంతోమంది అనేక పోరాటాలు చేశారని వాటన్నింటిని దృష్టిలో పెట్టుకొని కేంద్రానికి ముందే ఆంధ్రప్రదేశ్‌లో రిజర్వేషన్లు అమలు చేసినటువంటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. కేంద్రం ఈరోజు ఆ మహిళా బిల్లును పాస్ చేసిందని దానికి ముందే ఏపీలో రావడం శుభ పరిణామం అన్నారు. ఈరోజు విద్యా వ్యవస్థలో జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చిన మార్పులను ప్రతి ఒక్కరం చూస్తున్నామన్నారు. ప్రతి పేదవా వాడు కార్పొరేట్ స్థాయిలో తమ పిల్లలను చదివించుకునే స్థాయిలో సర్కార్ బడులను తీర్చిదిద్దునటువంటి వ్యక్తి జగనన్న అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జగబందు, మండల అధ్యక్షులు మల్లికార్జున్, ఎంపీపీ సీతమ్మ, వైస్ ఎంపీపీలు సత్యనారాయణ, భాగ్యవతి, సృజన కోట ఎంపీటీసీ సుబ్బలక్ష్మి, పనసపుట్టు సర్పంచ్ తిరుపతిరావు, సృజన కోట సర్పంచ్ రమేష్, పార్టీ సీనియర్ నాయకులు జయదేవ్, ప్రసాద్ సన్యాసి, తిరుపతిరావు, పార్టీ సీనియర్ నాయకులు మత్స్యలింగం, రాజారావు, మాజీ ఎంపీటీసీ గాసీరవు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ స్టీల్‌ప్లాంట్ బహిరంగ సభను జయప్రదం చేయాలని పోస్టల్ ఆవిష్కరించిన సిపిఎం

పెదబయలు, అక్టోబర్ 3,ప్రభాతవార్త



అల్లూరి జిల్లా పెదబయలు మండలంలో సిపిఎం పార్టీ కార్యాలయంలో విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటు కారన ఆపాలని ఈనెల 5న జరుగు బహిరంగ సభ జయప్రదం చేయాలనీ మండల సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిల్లో సురేంద్ర పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు బోండా సన్నిబాబు ఆవిష్కరించారు, ఈసందర్భంగా సన్నిబాబు మాట్లాడుతూ విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను బిజెపి ప్రభుత్వం అమ్మేయ్యాలని చూస్తుందని తెలుగు ప్రజలు పోరాడి 32 మంది ప్రాణత్యాగాలతో 16 వేలమంది రైతులు 22 ఎకరాల భూమి త్యాగపాలితముతో లక్షలాదిమందికి ఉపాధి కాల్పస్తున్న విశాఖ స్టీల్ ప్లాంట్‌ను రక్షించు తిరుతామని స్టీల్ ప్లాంట్ కార్మికులు అప్రంతా ప్రజలతో వెయ్యి రోజులకు పైగా పోరాటం చేస్తున్నారన్నారు. అయినా కేంద్ర ప్రభుత్వం వైఖరిలో మార్పు లేదన్నారు. పార్లమెంట్ సాక్షిగా కేంద్రమంత్రి బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. ఆలస్యం అవుతున్న కొద్దీ ప్రజలు కార్మికులు నీరసపడి పోయి ఉద్యమాన్ని ఆగిపోతుందని మోడీ ప్రభుత్వం ఆలో చిస్తుందన్నారు. అంచనాలకు మించి భిన్నంగా రెట్టింపు ఉత్సాహంతో ప్రజలు పోరాడుతున్నారన్నారు. మన రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల మద్దతులభిస్తుందన్నారు. సిపిఎం పార్టీ ఆది నుండి ఈ పోరా టంలో తన వంతు కీలకపాత్ర పోషిస్తుందన్నారు. సెప్టెంబర్ 20 నుండి అక్టోబర్ 5 వరకు ఉత్తరంధ్ర బైక్ యాత్ర చేపట్టిందన్నారు. 24న జీవిఎంసి స్టీల్‌ప్లాంట్ దీక్ష వద్ద యాత్ర ప్రారంభించి అక్టోబర్ 5న కుర్మానపాలెంలో ముగింపు శిబిరం వద్ద సభను జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ అఖిలభారత కార్యదర్శి కామ్రేడ్ సీతారామ్ ఎచూరి సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు రాష్ట్ర నాయకులు ఉత్తరంధ్ర జిల్లాల కార్యదర్శులు పాల్గొని ప్రసంగిస్తారన్నారు. అనంతరం 5వ తేదీ కార్యక్రమం జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు.

## చంద్రబాబు కడిగిన మృతుంజయుడిలా బయటికొస్తారు



అరకులోయ, అక్టోబర్ 3, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా బయటకొస్తారని టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు సివేరి దొన్ను దొర, పెదలబుడు సర్పంచ్ పెట్టెలి దాసుబాబు అన్నారు. మంగళవారం చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు సివేరి దొన్నుదొర ఆధ్వర్యంలో దీక్షా చేపట్టారు. దొన్ను దొర, దాసుబాబు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుని అరెస్టు చేసిన తీరును ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగుజాతి అంతా ఖండిస్తుందన్నారు. నిజాయితీపరుడు, దార్శనికుడు అయిన చంద్రబాబు నాయుడుపై అవినీతి మరకలు అంటించాలని జగన్మోహన్ రెడ్డి చేస్తున్న విషయాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రజలంతా గమనిస్తున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రజా ఆదరణ కోల్పోయి నేపథ్యంలో వస్తున్న విమర్శల నుంచి దారి మళ్లించడం కోసం జగన్ చంద్రబాబు నాయుడుపై అక్రమంగా కేసులు బనాయించి అరెస్టు చేశారన్నారు. 2024లో జనసేన, టిడిపి కలిపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నాయన్నారు. చంద్రబాబు నాయుడు మద్దతుగా నిలుస్తున్న ప్రజలందరికీ ఈ సందర్భంగా గిరిజనుల తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుర్జ లక్ష్మి, కొర్ర నీరజ, బొరి బొరి లక్ష్మి, హారతి, వార్డ్ మెంబర్ త్రినాధ్, పాడి చందు, రాజు, ఎంపీటీసీ కుమార్, జగన్ తదితరులు పాల్గొన్నారు

## ఆర్టీసీ కాంప్లెక్స్‌లో నాణ్యమైన తినుబండారాలు అమ్మాలని సిపిఐ డిమాండ్

చోడవరం, అక్టోబర్ 3,ప్రభాతవార్త



భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా ఆర్టిసి డివిజన్ మేనేజర్‌కి ఆర్టీసీ కాంప్లెక్స్‌లో తినుబండారాలు నాణ్యమైనవి అమ్మట్లేదని కాలం చెల్లిన సామాగ్రి పెట్టి అధిక ధరలకు విక్రయిస్తా ఉన్నారని ఆర్టీసీ అధికారులకు తెలియజేసిన చర్యలు చేపట్టకుండా ప్రయాణికుల ప్రాణాలతో చలగాటం ఆడడం సరైనది కాదని అధికారులు స్పందించి వ్యాపారస్తులు పైన చర్యలు చేపట్టాలని అదేవిధంగా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ కూడా ఆర్టీసీ కాంప్లెక్స్‌లో వ్యాపారం చేస్తున్న వ్యాపారులపై చర్యలు చేపట్టాలని ప్రయాణికులకు నాణ్యమైన తినిబండారాలను అమ్మాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజానా దొరబాబు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో ఆర్టీసీ అధికారులకు వింత పత్రం ఇచ్చి వెంటనే చర్యలు చేపట్టాలని లేని పక్షంలో ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద రిలే నిరాహార దీక్షకార్యక్రమం చేపడతామని అన్నారు. వియ్యపు రాజు ఏవైఎఫ్ జిల్లా నాయకులు రైతు సంఘం జిల్లా నాయకులు నరాల శెట్టి సత్యనారాయణ, పొంగలపాకు సత్తిబాబు వియ్యపురమణ, జీవీ రావు వేచలపు కాసుబాబు, ప్రయాణికులు పాల్గొన్నారు.

## ఆటలు అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకోవాలి : ఐటిడిఎ పీఓ

రంపచోడవరం, అక్టోబర్ 3, ప్రభాతవార్త



ఏజెన్సీలోని చదువుతున్న విద్యార్థులు చదువుతోపాటు ఆటలు అభివృద్ధి చేసే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అరంపు చోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గానోరే పేర్కొన్నారు. మంగళవారం సాయంకాలం ప్రాజెక్ట్ అధికారి వారి చాంబర్లో ఎవరెస్ట్ శిఖరం అవరోధించుటకు ముందుగా హిమాచల్ ప్రదేశ్ లోని కులుమ నీలిలో 15 వేల అడుగుల పర్వత శిఖరాన్ని అవరోధించుటకు అటల్ బీహార్ వాజ్పేయి నేషనల్ స్పోర్ట్స్ ఆఫ్ అకాడమీకి అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి ఏకలవ్య మోడల్ రెసిడెన్ స్కూల్ బాలికల పాఠశాల నుండి కుంజాం సుస్మిత. కుర్ల సౌజన్య పర్వత శిఖరాన్ని ఎవరో దించి జాతీయస్థాయిలో గుర్తింపు పొందారు. అదేవిధంగా త్వరలో ఎవరిస్టు పర్వతాన్ని మన ఏజెన్సీ ప్రాంతం నుండి పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చి ఎవరెస్ట్ శిఖరాన్ని ఆరోదించే విధంగా తగుచర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. హిమాచల్ ప్రదేశ్‌లోని కులుమనీలి 15 అడుగుల శిఖరాన్ని అవరోహించినందుకు అటల్ బీహార్ వాజ్పేయి నేషనల్ స్పోర్ట్స్ ద్వారా సర్టిఫికెట్ పొందిన వారిని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గానోరే రంపచోడవరం జిల్లా ఫారెస్ట్ అధికారి జిజి.నరేంద్ర రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సల్ రంపచోడవరం అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ జగదీష్ ఆడాలి అభినందించి సర్టిఫికెట్ అందజేశారు. అదేవిధంగా జావిలిన్ త్రో నేషనల్‌కు మడకం నాగలక్ష్మి ఎంపికైనందుకు ఇరువురు కలిసి అభినందించారు. అదేవిధంగా ఈ విద్యార్థులకు స్పోర్ట్స్‌పై దూడ ప్రమోద్ పిఈటి ఎప్పటికప్పుడు స్పోర్ట్స్‌పై మేలుకోలు శిక్షణ ఇచ్చుచున్నారు. ఈ కార్యక్రమంలో ఈఎంఆర్ఎస్ ప్రిన్సిపాల్ అరుణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు ఉదయించే

# సూర్యుడిలా తిరిగొస్తారు

విశాఖపట్నం, అక్టోబర్ 3, ప్రభాతవార్త

జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నిరసనగా మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు మంగళవారం విశాఖ ఉత్తర నియోజకవర్గం 42వ వార్డులో రైల్వే న్యూ కాలనీ వినాయకుని గుడి వద్ద ఆ వార్డుసీనియర్ నాయకులు, కార్పొరేటర్ అభ్యర్ధి జిల్లా తెలుగుదేశం పాఈర్త పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అక్కిరెడ్డి జగదీష్ వార్డు ప్రెసిడెంట్ కన్నం వెంకటరమణరావు సెక్రటరీ ముక్కి రామకృష్ణ అధ్యక్షతన రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనదగా గత కొద్దిరోజులుగా నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నది నిరసన కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం 42వ వార్డులో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్న అందరికీ ధన్యవాదాలు తెలిపారు. అక్రమంగా పెట్టిన కేసులు చేస్తున్న అరెస్టులు పెడుతున్న ఇబ్బందులు ప్రజలందరికీ తెలిసినవేనని ఎక్కడా అవినీతి అక్రమాలు చేయని చంద్రబాబునాయుడు పై జగన్ తాను అవినీతికి పాల్పడి 16 నెలలు జైలు శిక్ష అనుభవించి బయటకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి అయ్యి కేవలం రాజకీయ కక్షతో దురద్దేశంతో చంద్రబాబు నాయుడు తో అక్రమ కేసులు పెట్టి అన్యాయంగా జైలు పాలు చేశారని తప్ప ఇందులో ఎటువంటి ఈ కేసులో స్కిల్ డెవలప్మెంట్ కేసులు ఎటువంటి విషయం లేదు అన్నారు. సూర్యుడికి అప్పుడప్పుడు మేఘాలు కప్పి కనుమరుగైనట్లు చం ద్రబాబు నాయుడు కి కూడా ఈ అక్రమ కేసుల వలన ఇప్పుడు తాత్కాలికంగా ఇబ్బంది పడొచ్చు గానీ మళ్లీ ఉదయించే సూర్యుడిలా చంద్రబాబు నాయుడ తిరిగి వస్తారని మళ్లీ ముఖ్యమంత్రి అయి తీరుతారని అన్నారు. కేవలం చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, బెంగళూరు, ఢీల్లిలోనే కాక దేశ విదేశాల్లో లండన్, అమెరికా లాంటి సుమారు 70దేశాల్లో మేము సైతం అంటూ మద్దతు తెలుపుతూ రేకీయాలకు అతీతంగా అక్రమ అరెస్టులను నిరసిస్తూ అక్రమ అరెస్టును ఖండిస్తూ మద్దతు తెలిపి సంఘీభావం తెలుపుతున్నారు. అంతేకాక విదేశాలల్లో ఇక్కడ ఐటీ రంగంలో ఉత్తీర్ణులై విదేశాల్లో స్థిరపడి బాగా సంపాదించుకుంటున్న తెలుగు వాళ్ళందరూ ఈ యొక్క స్కాం 300 కోట్లకి జరిగిందంటూన్నారు సదరు ఆ 300కోట్ల రూపాలయలనొఇ మా జీతాల్లో భరిస్తాము చంద్రబాబునాయుడు వదిలేయండి అని కూడా వాళ్ళు కోరవడం జరుగిందన్నారు. ఇంతకు పూర్వం మంత్రులు ముఖ్యమంత్రులు అరెస్టు అయినప్పుడు ఇంత పెద్ద ఎత్తున నిరసన తెలపలేదని ఇదే మొదటిసారి ఇది చంద్ర బాబు నాయుడు గొప్పతనం ఏంటో తెలియపరుస్తుందని అన్నారు. ఎప్పుడైనా ఏదైనా విదేశాలకు వెళితే మేము ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చామని చెబితే అక్కడ వారందరూ మీకే మంచిది మంచి నాయుకుడు చంద్రబాబునాయుడు లాంటి వ్యక్తి మీకు నాయుడిగా ఉండడం మీ అదృష్టం అని అంటుంటారు. స్కిల్ డెవలప్మెంట్ స్కాం అనేది కేవలం కల్పింతమేనని, ప్రభుత్వం ఏదైనా స్కీము ప్రవేశపెట్టేముందు ఆ సంబంధిత శాఖ సెక్రటరీ ప్రపోజ్ తయారుచేసి మంత్రికి ఇస్తే మంత్రి క్యాబినెట్ల ప్రవేశపెట్టి క్యాబినెట్ లో ఆమోదం తెలిపిన తర్వాత అమలు చేసే సిస్టం అనేది ఉంది కేవలం సిస్టంతో కూడుకున్న పథకాలని కార్యక్రమాల్ని ముఖ్యమంత్రికి సంబంధం ఉండదు అటువంటిది చంద్రబాబునాయుడు కి సంబంధం ఉందని అక్రమ కేసు పెట్టడం అన్యాయం. చంద్రబాబునాయుడు ఈ కేసులో బెయిల్ అడగలేదు కేవలంస్క్వాష్ కు అనుమతి కోరుతున్నారు. అంటే చంద్రబాబు నాయుడుకి ఈ కేసులో ఎంతటి మనోధైర్యం ఉన్నదో తెలుస్తుంది అని తెలిపారు. చంద్రబాబు నాయుడు మనసా వాచా కర్మణా తాను చేయబోయే మంచి పనుల గురించి ఆలోచన తప్ప ఏనాడు చెడుకు గాని తప్పుడు పనులు గాని ప్రనోత్సహించడం కానీ తాను చేయడం కానీ జరగలేదన్నారు. భువనేశ్వరమ్మ మొన్న మాట్లాడుతూ ఈ పోరాటం నాకోసం మాకుటుంబ కోసం కాదని రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసమని రాష్ట్రాన్ని ఏ విధంగా అభివృద్ధి పరచాలని ఆలోచనతోనే 24గంటలు ఉండే వారిని తాను ఎప్పుడూ మాట్లాడిన రాష్ట్ర భవిష్యత్తు కోసమే చర్చించే వారిని తెలిపారు. బ్రాహ్మణి కూడా మాట్లాడుతూ ఇంత కష్టం అయినా సరే చంద్రబాబునాయుడు ఎక్కడ సంకోచం గాని భయం గాని లేకుండా మాకు మార్గదర్శకంగా దిశా నిర్దేశాలు చేసి మమ్మల్ని ముందుకు నడిపే ధైర్యసాలి మంచి నాయకుడని అన్నారు. అలాగే నిన్న బండారు ని అక్రమంగా అరెస్టు చేసి తీసుకెళ్లడం కేవలం ఒక ఇన్సిడెంట్ కి స్పందించి మాట్లాడినందకు ఈ రకమైన కక్ష సాధింపుగా అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయడం తగదు అన్నారు. అలాగే నిన్న బండారు ని అక్రమంగా అరెస్టు చేసి తీసుకెళ్లడం కేవలం ఒక ఇన్సిడెంట్ కి స్పందించొఇ మాట్లాడినందుకు ఈరకమైన కక్ష సాదింపుగా అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయడం తగదు అన్నారు. ఏది ఏమైనా నా య్యయమే గెలుస్తుందని చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయి తీరుతారని తప్పకుండా జగన్ బాధపడే రోజులు వస్తాయని ఎందుక అనవసరంగా చంద్రబాబుని అరెస్టు చేశానా అని కుమిలిపోయే రోజు వస్తుందని ఈసందర్భంగా చెబుతతూ మరొకసారి నాయకులు కార్యకర్తలు అందరికీ తెలియజేయనది మన నాయకుడు త్వరలో తిరిగి వస్తారని మనకు మన రాష్ట్రానికి అభ్యున్నతను అభివృద్ధి ని చేస్తారని తెలిపారు. అనంతరం చంద్రబాబుకి మద్దతుగా సంతకాలు చేశారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిశీలకులు రాజా రమేష్, నియోజకవర్గం ఇన్చార్జ్ బాబు జనసేన నాయకులు పాల్గొని మాట్లాడారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గం మహిళా ప్రెసిడెంట్ తోట శ్రీదేవి పార్లమెంటరీ పార్టీ వాణిజ్య విభాగం కార్యదర్శి దువ్వి కాళీప్రసాద్ ఎన్టీఆర్ సేవా సంఘం సభ్యులు శ్రీకృష్ణ ఎమ్ ఎల్ ఎన్ రావు, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కుట్టా కార్తీక్, జిల్లా పార్లమెంటరీ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ పార్టీ అదికార ప్రతినిధి సనపల వరప్రసాద్, జిల్లా పార్లమెంటరీ పార్టీ కార్యదర్శులు బొడ్డేపల్లి లలిత, జాన్, మాజీ కార్పొరేటర్ పొలిమరశెట్టి శ్రీనివాసరవు నియోజకవర్గం బీసీ సెల్ ప్రెసిడెంట్ కోలా రామారావు, 14వ వార్డు ప్రసిడెంట్ గొంప ధర్మారావు, 24వ వార్డు ఐటీడీపీ గంటా శ్రీను, 26వ వార్డు ప్రెసిడెంట్ ముక్కా కిషోర్, 43వ వార్డు కాళ్ళ శ్రీనివాస్, 44వ వార్డు ప్రెసిడెంట్ కాళ్ళ గౌరీ శంకర్నాయుడు, మహిళా అధ్యక్షురాలు మల్ల లక్ష్మి, సతీష్, 45వ వార్డు ప్రెసిడెంట్ భరణికాన రాజు, 46వ వార్డు ప్రెసిడెంట్ పుక్కల్ల పైడికొండ జోష్ యాదవ్, 47వ వార్డు ప్రెసిడెంట్ చెంగల శ్రీనను, సెక్రటరీ సత్యనారాయణరాజు, ఏడుకొండలు, నూకరాజు, 48వ వార్డు ప్రెసిడెంట్ గొర్లెఅప్పారావు, 42వ వార్డు కార్యకర్తలు, మహిళలు నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## 8వ మిసెస్

# వైజాగ్ 2023 పోటీలు

జగదాంబ, అక్టోబర్ 3, ప్రభాతవార్త

వైజాగ్ ఫిల్మ్‌నగర్ కల్చరల్ సెంటర్ ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీన మిసెస్ వైజాగ్-2023 పోటీలు నిర్వహించనున్నట్టు వైజాగ్ ఫిల్మ్ నగర్ క్లబ్ అడ్మినిస్ట్రేటివ్ చైర్మన్ కంటిపూడి వెంకటేశ్వరరావు చెప్పారు. మంగళవారం వైజాగ్ ఫిలిమ్స్‌నగర్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 8వ తేదీ సాయంత్రం 5 గంటల నుంచి మిసెస్ వైజాగ్ పోటీలు ప్రారంభం అవుతాయని చెప్పారు. క్లబ్ అధ్యక్షులు కాయల వెంకటరెడ్డి, డైరెక్టర్లు ఎంఎస్ఎన్ రాజు,సహాయ కార్యదర్శి ఎన ఆర్కరెడ్డికోశాధికారి గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలోఈ కార్యక్రమం జరుగుతుందన్నారు.పోటీల్లో పాల్గొనే సభ్యులకు ఎంట్రీఫీజు రూ.599, ఇతరులకు 699 రూపాయలుగా చెప్పారు.పోటీలకు విచ్చేసిన వారికి వెజ్,నాన్‌వెజ్ అన్ లిమిటెడ్ భోజన సదుపాయం కల్పించామన్నారు.హ్యాంప్‌షైర్ ఈవెంట్ మేనేజర్ వాసు మాట్లాడుతూ 8వ తేదీన జరిగేపోటీలకు 23 మందిని ఎంపిక చేసామన్నారు.ఎంపికైన వారికిహోటల్ ఎలిగెంట్‌లో గ్రూమింగ్ెషన్స్ టాలెంట్ రౌండ్ నిర్వహించామని చెప్పారు. మహిళలు వారి అందచందాలతో మన సంస్కృతి సాంప్రదాయాలను కలబోసి చేసిన నృత్యాలు అందరిని ఆకర్షిస్తాయని చెప్పారు. హ్యాంప్‌షైర్ ఈవెంట్ ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని చెప్పారు. మొత్తం 167 మంది మహిళలు ఈవెంట్‌లో పాల్గొనగా, 23 మందిని సెమిఫైనల్స్‌కు ఎంపిక చేసామన్నారు.ఈ ఈవెంట్ ఈనెల 8వ తేదీన ఫిల్మ్‌నగర్ కల్చరల్ సెంటర్‌లో గ్రాండ్ ఫినాలీ పోటీలుగా చెప్పారు.

# బంగారు ఝాన్సీ ఎంపిక

విశాఖపట్నం, అక్టోబర్ 3, ప్రభాతవార్త

ప్రతిష్టాత్మకమైన పద్మశ్రీ డాక్టర్ ఐ.వి.సుబ్బారావు రైతునేస్తం పురస్కారం దక్కడం టెర్రస్ గార్డెనిస్ట్, సాంప్రదాయక ఆర్గానిక్ ఉత్పత్తుల ప్రజావగాహన- చైతన్యం, ఆర్గానిక్ మిద్దె తోటల విస్తృత ప్రచార దీప్తి- స్ఫూర్తిగా రెండు తెలుగు రాష్ట్రాల యువ కర్షక నేస్తం ఝాన్సీ బంగారు నిలిచి మెరిసారు. నగరానికి చెందిన మిద్దె తోట నిర్వాహకురాలు బంగారు ఝాన్సీకి దక్కిన ఈ అపూర్వ గౌరవం దక్కించుకున్నారు. పద్మశ్రీ పురస్కార గ్రహీత, రైతునేస్తం ఎడిటర్ యడ్లపల్లి వెంకటేశ్వరావు విషయాన్ని ప్రకటించారు. అక్టోబర్ 14న స్వర్ణభారత్ ట్రస్ట్, అత్కూరు, గన్నవరం, కృష్ణాజిల్లాలో ఈ పురస్కారాన్ని భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు చేతుల మీదుగా బంగారు ఝాన్సీ రాణి అందుకోనున్నారు. రైతు విభాగంలో 15మంది, శాస్త్రవేత్తల విభాగంలో 14 మంది విస్తరణ విభాగంలో 15 మందిని పురస్కార గ్రహీతలుగా రైతునేస్తం వారు ప్రకటించారు. గత ఎనిమిదేళ్లుగా నగరానికి చెందిన పలువురు ప్రముఖులందరూ మిద్దె తోటను సందర్శించి ప్రశంసించారు. అలాగే పలు పత్రికలు, జాతీయ, అంతర్జాతీయ న్యూస్ ఛానెల్స్ లో కథనాలు కూడా వచ్చాయి. దీంతో అనేక మంది అమె నిర్వహిస్తున్న మిద్దె తోటను సందర్శించి ప్రోత్సహిస్తున్నారు. సేంద్రియ విధానంలో పండించే కూరగాయలు, పండ్లు ఆకుకూరలు, పువ్వులను చుట్టపక్కల వారికి అందరికీ అందించడంతో పాటు మిద్దె తోట పెంపకంపై శిక్షణ ఇస్తూ మరోవైపు పరా వ్యవరణానికి అవసరమైన పచ్చని చెట్లు పెంచుతూ వృక్షో రక్షతి రక్షితః అనే నినాదాన్ని అందరికి తెలియజేస్తున్నారామె. ఈ తరుణంలో బంగారు ఝాన్సీకి రైతునేస్తం పురస్కారం ప్రకటించడం పట్ల అభినందనలు అమెను ఉక్కిరి చేస్తున్నాయి. మరింత యశస్సు ఉషస్సులతో వెల్లువెత్తుతూ మరింత సంతృప్తితో నిండు నూరేళ్ల ఝాన్సీ వర్థిల్లాలని విశాఖ సహిత ఉత్తరాంధ్రులు తెలుగు రాష్ట్రాల ప్రజలు ఆకాంక్షించారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష

# శిబిరాలు సద్వినియోగం చేసుకోండి

విశాఖపట్నం, అక్టోబర్ 3, ప్రభాతవార్త:

ప్రతి పేదవానికి మెరుగైన వైద్యం ఉచితంగా అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టిందని రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమం వైద్య విద్యా శాఖ , జిల్లా ఇన్‌చార్జి మంత్రి విడదల రజిని తెలిపారు. మంగళవారం ఆమె 3వ జోన్ 16వ వార్డు పరిధిలోని ఇసుకతోట వద్ద వైయస్సార్ అర్బన్ సురక్ష శిబిరాన్ని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి , పార్లమెంటు సభ్యులు ఎం వి వి సత్యనారాయణ జిల్లా కలెక్టర్ డా ఏ మల్లికార్జున జివిఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కుటుంబ వైద్య పథకం ప్రవేశపెట్టి సచివాలయాల పరిధిలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల ఆరోగ్య సమస్యలు తెలుసుకుని వారి వ్యాధులను గుర్తించి వారికి తగిన వైద్యం అందిస్తుందని తెలిపారు. 30వేల జనాభా కలిగిన ప్రతి యుపిహెచ్సి పరిధిలో ఈకార్యక్రమం జరుగుతుందని అన్నారు. సెప్టెంబర్ 15వ తేదీ నుంచి ఏఎన్ఎం, ఆశాలు, గృహసారథులు, వాలంటీర్లు, ఇతర వైద్యసిబ్బంది, ఇంటింటికి తిరుగుతూ గ్రామ గ్రామాన వైద్య సేవలు అందించడానికి ఏర్పాట్లు చేశారని అన్నారు. మెడికల్ క్యాంపులు ఎప్పుడు ఎక్కడ నిర్వహిస్తారు. ఏ ఏ తేదీల్లో నిర్వహిస్తారో అనే వివరాలు ముందుగానే అందజేయడం జరిగిందని దీనికి సంబందించి డేటాబేస్ నిర్వహించడం జరుగుతుందని క్యాంపుకు 2600టోకెన్లు జారీ చేసినట్లు తెలిపారు. ఈ మెడికల్ క్యాంపు నందు దంత వైద్య సేవలు ఆర్థో కంటి వైద్యం, గైనకాలజీ జనరల్ మెడిసిన్ సేవలు అందిస్తారని అన్నారు. ఈక్యాంపుకు వచ్చే ప్రతి ఒక్కరి వివరాలు జగనన్న ఆరోగ్య సురక్ష వెబ్సైట్ నందు నమోదు చేసి రిజిస్ట్రేషన్ చేసి వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఈ యుపిహెచ్సి పరిధిలో పదివేల ఇండ్లకు తిరిగి టోకెన్లు అందించడం జరిగిందన్నారు. 45రోజు లపాటు నిర్వహిస్తారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 10,032 పీహెచ్సీలు, 542 యుపిహెచ్సిలను కవర్‌చేస్తూ శ్రీశిశు సంక్షేమ శాఖ పంచాయితీరాజ్ మొదలగు శాఖల సహకారంతో ప్రజలకు వైద్యసేవలు అందించడం జరుగుతుందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా అనేక ఆరోగ్య సమస్యలకు వైద్యం అందుతుందని ఆమె తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష లో భాగంగా రాష్ట్రావ్యాప్తంగా మొత్తం 10, 547 క్యాంపులు నిర్వహించనున్నట్లు తెలిపారు ఈనెల 30న మొదటి రోజు రాష్ట్ర వ్యాప్తంగా 611క్యాంపులు ఏర్పాటు చేశారని 1.57లక్షలు మంది క్యాంపులలో పాల్గొన్నారని 6089మందికి మెరుగైన వైద్యచికిత్సకు రిఫర్ చేశారని అన్నారు. 4వేల కిపైగా ప్రభుత్వ ప్రైవేట్ స్పెషలిస్ట్ వైద్యులు ఈ క్యాంపు ల సమయంలో పాల్గొంగారని తెలిపారు. విశాఖ జిల్లాలో మొత్తం 122క్యాంపులు జరుగుతాయని చెప్పారు. జగనన్న జరుగుతాయని చెప్పారు.1059ఉన్న ఆరోగ్య శ్రీ ప్రొసీజర్స్ ను 3050కిపెంచారని అన్నారు. వైద్యం అందించుటతో పాటు చికిత్స అనంతరం ఆరోగ్యశ్రీ ఆసరా కింద దినసరి భత్యం కూడా అందిస్తున్నారని తెలిపారు. ఈనాలుగు సంవత్సరాల కాలంలో 3600కోట్లు వైద్యసేవల నిమిత్తం ఖర్చు చేశామని అన్నారు. జగనన్న అరోగ్య సురక్ష కార్యక్రమాన్ని కి అన్ని ఏర్పాట్లు పక్కాగా చేపట్టడం జరిగిందని నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మెరుగైన వైద్య సేవలు పొందాలన్నారు.తదుపరి నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో ప్రతి పేదవానికి మెరుగైన వైద్యం అందుతుందని తెలిపారు. గత 20రోజులుగా సచివాలయ ఆరోగ్య కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల ఆరోగ్యసమస్యలను తెలుసుకొని వారి అందరినీ ఈ శిబిరంలో నిపుణలైన వైద్యులచే వైద్యం అందిస్తున్నారని తెలిపారు. పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతి పేదవానికి ఇంటివద్దకే వైద్యం అందాలనే ఉద్దేశంతో జగనన్న ఆరోగ్య సురక్ష పథఖం ప్రవేశపెట్టారని దీనిని అందరూ చేసుకోవాలని కోరారు. ఈ శిబిరంలలో నిపుణులైన వైద్యులు సహకారంతో ఎంతో ఖరీదైన వైద్యం ఉచితంగా జగనన్న అందిస్తున్నారని కొనియాడారు. జిల్లా కలెక్టర డా ఏ మల్లికార్జున మాట్లాడుతూ విశాఖజిల్లాలో నాలుగు రోజులుగా జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమాలను నిర్వహించుకుంటున్నామని జిల్లాలో మొత్తం 122ప్రాంతాలలో ఈక్యాంపులు నిర్వహించనున్నట్లు తెలిపారు ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని ఉచితంగా వైద్య సేవలు పొందాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్రముఖ్యమంత్రి ఆదేశాలు మేరకు సచివాలయాలు పరిధిలో గత 20రోజులుగా ఆరోగ్య కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై అవగాహన కల్పించారని దీనిలో ముఖ్యంగా బీపీ షుగర్, కళ్ళు, దంతాలు లాంటి ఎన్నో అనారోగ్య సమస్యలకు వైద్యం అందుతుందని తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ప్రత్యేక వైద్యులు కూడా అందుబాటులో ఉండి అవసరమైన వైద్య చికిత్సలు అందిస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో భాగంగా జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో పలువురికీ పరీక్షించి కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో జివిఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డా. రామిరెడ్డి, జీవీఎంసీ ఎడిషనల్ కమిషనర్ సనా య్యసిరావు డిఎంహెచ్వో డా పి జగదీష్‌రావు ప్రాంతీయ కంటి ఆసుపత్రి సూపరిండెంట్ విశ్వమిత్ర 16వ వార్డు కార్పొరేటర్ లక్ష్మీ ప్రజా ప్రతినిధులు జీవీఎంసీ సిబ్బంది సచివాలయం కార్యదర్శులు ప్రభుత్వ వైద్యులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పలు చోరీ కేసుల్లో

# ఏడుగురు అరెస్టు

జగదాంబ,అక్టోబర్ 3, ప్రభాతవార్త:

విశాఖ నగరంలో ఎయిర్పోర్ట్, భీమిలి,గోపాలపట్నం,ఎంవిపి,గాజువాక పోలీస్‌స్టేషన్ల పరిధిలో పలు దొంగతనాలకు పాల్పడిన నేరస్తులను క్రైమ్ పోలీసులు అరెస్టు చేసారు. వివరాలను మంగళవారం పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో క్రైమ్స్ డిసిపి నాగన్న తెలియచేసారు.

**ఎయిర్పోర్ట్ పిఎస్ పరిధిలో...**

నగరంలో ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్‌పరిధి పద్మజా టవర్స్, టెన్త్‌లైన్ విమాననగర్ హోత సంధ్యారాణి (41) నివాసం ఉంది. ఈ మేరకు ఆగస్టు 28న తన ఇంట్లోపెట్టిన బంగారం మాయం కావడంతో పోలీసులకు ఫిర్యాదు చేసారు. ఈ కేసును దర్యాప్తు చేసిన పోలీసులు నిందితులు పద్మజా టవర్, విమాన నగర్‌కు చెందిన మన్నెపల్లి హేమలత అలియాస్ సుజాత (35), వెంకోజీపాలెంకు చెం దిన కడిమి తరుణ్ లోవకుమార్ అలియాస్ తరుణ్, ఆకులచంద్ర బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.

**భీమిలి పిఎస్ పరిధిలో...**

విశాఖ నగరంలో గొల్లవీధి, తగరపువలసకు చెందిన చుక్కాగణేష్ గతనెల 4న మధ్యాహ్నం సుమారు 2.45 సమయంలో ఇంటికి తాళం వేసి, తమ పిల్లల ఫీజు చెల్లించేందుకు భార్యతోసహా తాళ్లవలసలోని తిరుమల పాఠశాలకు వెళ్ళారు.అనంతరం 3.15 గంటల సమయంలో ఇంటికి తిరిగి వచ్చి చూడగా తాళం పగులగొట్టిఉన్నట్టు, బీరువా విరగ్గొటి అందులోని బంగారు ఆభరణాలు దొంగిలింపబడినట్టు గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేసారు. అలాగే కంచరాల వరహాలమ్మ (58) అనే ఉపాధ్యాయురాలిగా (ఇంట్లో కూడా బంగారంను దొంగిలించారు. దీంతో పోలీసులు ఈ కేసులను దర్యాప్తుచేసి నిందితులు 16 ఏళ్ళ జువైనల్‌తోపాటుగా కిలిమి దుర్గ (35)ను అరెస్టు చేసారు.వారి నుంచి 31/4 తులాల బంగారు నగలను స్వాధీనంచేసుకున్నారు.

**గోపాలపట్నం పిఎస్ పరిధిలో...**

విశాఖ నగరంలోని గోపాలపట్నంకు చెందిన దండుపాటి అప్పారావు (32) గతనెల 16న సాయంత్రం ఏడుగంటలకు అతని తల్లిదగ్గరకు వెళ్ళి తిరిగి ఇంటికి వచ్చి చూడగా ఇల్లు తలుపు గడి విరగగొట్టి బీరువా తూటాల్లా బంగారు నగలను దొంగలు చోరీ చేసినట్టు గుర్తించారు. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసును దర్యాప్తు చేసి నిందితుడు శ్రీకాకుళం జిల్లాకు చెందిన సురిమిల్లి వెంకటరమణ (43) అరెస్ట్‌చేసారు. నేరస్తుడు చేదు వ్యవసనాలకు బానిసై జైలుకెళ్లి ఆగస్టునెల 15వ తేదీన జైల్ నుంచి విడుదలయ్యాడు. జైలు నుండి విడుదలయిన తర్వాత నేరుగా విశాఖపట్నం వచ్చి సింహాచలం వెళ్ళి దేవుడుని దర్శించుకుని కంచరపాలెం,శ్రీనగర్ వీధి ఏరియాలో ఒక దొంగతనం, కంచరపాలెం పోలీస్‌సేటషన్ పరిధిలో మరొక దొంగతనం చేసినట్టు దర్యాప్తులో తేలింది.

**ఎంవిపి పిఎస్‌పరిధిలో..**

నగరంలో పలు దొంగతనాలకు పాల్పడిన తూర్పుగోదావరి జిల్లాకు చెందిన మొగలి సూర్య (23)ను పోలీసులు అరెస్టు చేసారు.

## గోవిందపాలెం, తంతటి పరిధిలో

# జగనన్న ఆరోగ్య సురక్ష

విశాఖపట్నం, అక్టోబర్ 3, ప్రభాతవార్త

యలమంచిలి నియోజకవర్గం రాంబిల్లి మండలం గోవిందపాలెం సచివాలయం పరిధిలోనూ అచ్చుతాపురం మండలం తంతటి సచివాలయం పరిధిలోనూ అచ్యుతాపురం మండలం తంతటి సచివాలయం పరిధిలోను జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని శాసనసభ్యుతలు యు వి రమణమూర్తి రాజు (కన్నబాబు) మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార్ వర్మ (తేజ) ప్రారంభించారు. ఈసమావేశంలో ఎమ్మెల్యే కన్నబాబురాజు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమానికి సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రాథమిక వైద్యపరీక్షల ద్వారా అనారోగ్య సమస్యల్ని గుర్తించి వారికి ఉచితంగా వైద్యం మందులు అందించడంతో పాటు రోగులకు సలహాలు సూచనాలు ఇస్తారు కావున ప్రజలు అందరూ ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కోమటి శ్రీనివాసరావు నియామకం

విశాఖపట్నం, అక్టోబర్ 3, ప్రభాతవార్త

జిల్లా ప్రధాన కార్యదర్శిగా కోమటి శ్రీనివాసరావు నియామకం పట్ల 87వార్డు ప్రజలు అభిమానులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా కోమటి శ్రీనివాసరావు గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డిని, గాజువాక వైఎస్సార్సీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి ని జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర తిప్పల వంశీరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసందర్భంగా కోమటి శ్రీనివాసరావు కార్యదర్శిగా బాద్యతలు అప్పగించినందుకు రీజనల్ కోఆర్డినేటర్ వై వి సుబ్బారెడ్డికి గాజువాక శాసన సభ్యులు నాగిరెడ్డికి ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్‌కి విశాఖ పార్లమెంట్ సభ్యులు యం వి వి సత్యనారాయణ కి జిల్లా అధ్యక్షులు కోలా గురువులు కి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం అంకితభావంతో అహర్నిశలు పనిచేస్తానని అన్నారు. కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్స్ బలిరెడ్డి నాగేశ్వరరావు కోమటి రమాదేవి కర్ణం లక్ష్మి, కాండ్రేగుల అప్పలనాయుడు వడ్లపూడి ఈశ్వరరావు, కోనేటి సారిపల్లి కాండ్రేగుల రమణ, వండ్రాసి సన్యాసిరావు, గాలి రమణమ్మ, బుగిది రామలక్ష్మి, బొప్ప శ్రీను, చట్టి రాము, చెబోలు యశోద, సొక్కర రమణ, కర్రి అంజి, బొడ్డు సుమంత్ కాండ్రేగుల మనోహర్ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# అందరూ ఆరోగ్యంతో ఉండాలన్నదే జగనన్న లక్ష్యం ..

జగదాంబ, అక్టోబర్ 3, ప్రభాతవార్త:

ప్రజల పరిపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం భీమిలి నియోజకవర్గం శాషనసభ్యులు అయిన ముత్తంశెట్టిశ్రీనివాసరావు ఆధ్వర్యంలో వార్డులలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ పేద ప్రజలు వైద్యంకోసం ఎలాంటి ఇబ్బంది పడకుండా చేయిపట్టుకుని నడిపించి జనం ఆరోగ్య సమస్యలు తెల్సుకోవడంతోపాటు వాటిని పరిష్కరించే బృహత్తరమైన జగనన్న సురక్ష కారక్రమం ప్రభుత్వం శ్రీకారం చుట్టడం విదితమే, జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం. నిరంతర పర్యవేక్షణ అనే 5 దశల్లో నిర్వహించడం జరిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనా ఆలోచనా విధానం లో వైద్య విధానంలో దేశంలోనే మిగతా ఏ రాష్ట్ర ప్రబుత్వం కూడా ఈ తరహాలో ప్రజలు ఆరోగ్యం పై ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలతో కూడిన వైద్య కారక్రమం చేసే సాహసం ధైర్యం చేయలేదని ఇలా చేయడం ఒక్క జగనన్న ఆలోచనకే సాద్యం అయి్యందని అన్నారు. పేద మధ్యతరగతి బడుగుబలహీనవర్గాల ప్రజలుకి మంచి కార్పొరేటర్‌స్థాయి వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతోనే ఇప్పటికే రాష్ట్రంలో పల్లెపట్టణాలలోప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నిర్మాణం చేపట్టి నైపుణ్యం కలిగిన వైద్యులకు ఏర్పాటు చేసామని దీని వలన ఖరీదైన వైద్యం అందక మరణాలు పలు అయ్యేప్రతీ పేదవాడికి వైద్యం అందించామన్నారు. ఈ జగనన్న ఆరోగ్యసురక్ష శిబిరాలు ద్వారా ప్రతి ఇంటికి వెళ్ళి ఆరోగ్య పరిస్థితిని తెల్సుకుని ఉచిత వైద్య పరీక్షలు చేసి వైద్య చికిత్సతోపాటు ఉచితంగా మందులు అందివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా అన్ని చోట్లలో ఏర్పాటుచేసిన వివిధ రకాల స్టాల్‌లను సందర్శించారు.ఈ కార్యక్రమంలో వైద్యులు వైద్య బృందం వార్డుకార్పొరేటర్‌లు, వార్డు ఇన్‌చార్జిలు, మండల యంపిపిలు, జెడ్పిటిసిలు , వైస్‌యంపిపిలు, సర్పంచ్‌లు యంపిటిసిలు, సచివాలయ కన్వీనర్‌లు, గృహసారథులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్య సంరక్షణే సీఎం లక్ష్యం

విశాఖపట్నం, అక్టోబర్ 3, ప్రభాతవార్త

ప్రజల ఆరోగ్య సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించడం గొప్ప విషయం అని మంత్రి బూడి ముత్యాలనాయుడు తెలిపారు సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రజల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టారు అనేందుకు ఇదే నిదర్శనం అని అన్నారు. వాలంటీర్లు ఇంటి వద్దకు వచ్చి ప్రజల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకుంటున్నారని వివరించారు. ఆరోగ్య శిబిరాల ద్వారా పేరు నమోదు చేసుకుని ప్రతి ఒక్కరికి పలు రకాలైన వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారం దరికీ మరిగైన మందులు అం దించడం జరుగుతుం దన్నారు. ప్రతి ఒక్కరూ అరోగ్యాన్ని అశ్రద్ధ చేయకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. దేవరాపల్లి మండలంలోని కాశీపురం కె.కోటపాడు మండలంలోని గవరపాలెం గ్రామాలలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. వైద్య శిబిరాలను, అంగన్వాడీ స్టాల్‌లను సందర్శిం చారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ఎల్ వి పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నిర్వహించిన వైద్యశిబిరం ద్వారా 237 మందికిని డాక్టర్లచే ఓ పి వైద్యపరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు దీనిలో పలు వురికి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయడం జరిగిం దనీ పేర్కొన్నారు. తదుపరి చికిత్స కోసంపై స్థాయి అసుపత్రులకు సిఫార్సు చేశారని తెలిపా రు. జెడ్పీటీసీలు కర్రి సత్యం, అను రాద, ఎంపీపీ రెడ్డి, జగన్‌మోమన్ మండల పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు మండల నాయకులు, కార్యకర్తలు ఎంపిడిఒలు వైద్యాధి కారులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం జగన్‌పై చెక్కు చెదరని అభిమానం

**7వ పేజీ తరువాయి**

కేసు విచారణను ఎదుర్కొనేందుకకు తేదేపా ఎందుకు భయపడుతోందని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు అవినీతి కుంభకోణం కేసు కోర్టు లో ఉందని, అందుకు తగ్గ సాక్ష్యధారాలు ఉన్నాయన్నారు. కోర్టులో నిర్దోషిగా నిర్ణయిస్తే అతను స్వేచ్ఛగా బయటకు వస్తారని, దోషిగా తేలితే ఎమ్మెల్యేగా ఆరు సంవత్సరాలు పాటు ఎన్నికల్లో పోటీ చేయకుండా డిబార్ అవుతారన్నారు. తెలుగు రాష్ట్రాల్లో సీపీఐ, సీపీఎంలు తోకపార్టీలుగా మిగిలిపోయాన్నారు. కామ్రేడ్లలోనూ అవినీతి, బంధుప్రీతి, కులతత్వం, మతతత్వం పెరిగిపోయాయని ఆయన ఆరోపించారు. ఆయా పార్టీలను నడిపిస్తున్న రాష్ట్ర నేతలు పేదలకు దూరం చేసి పెత్తనం చేసే కులసంఘాల నేతలకు కమ్యూనిస్టు పార్టీలను దగ్గర చేశారన్నారు.

# డి.మల్లవరంలో జెడ్‌పిటిసి నిధులతో సిసి రోడ్డు పనులు

రాజవొమ్మంగి, అక్టోబరు 3, ప్రభాతవార్త:

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం తంటికొండ పంచాయతీ డి.మల్లవరం గ్రామంలో మంగళవారం రాజవొమ్మంగి జెడ్‌పిటిసి రూ.5లక్షలు నిధులుతో చేపట్టనున్న సిసి రోడ్ల పనుల ప్రారంబోత్సవ కార్యక్రమం సర్పంచ్ ఆగూరి శుభలక్ష్మి అద్యక్షతన జరిగింది. జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, యంపిటిసి నిర్మలాదేవిలు పూజలను చేసి పనులను ప్రారంబించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, సర్పంచ్ ఆగూరి శుభలక్ష్మి, యంపిటిసి ఆవుగడ్డ నిర్మలాదేవి, అంకం రవికుమార్, ఆవుగడ్డ సత్తిబాబు, గంగరాజు, రాజబాబు, ప్రవీణ్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# నేను సైతం ద్వారా వినికిడి యంత్రం పంపిణీ



రాజవొమ్మంగి, అక్టోబరు 3, ప్రభాతవార్త:

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ అడ్డతీగల మండలం గొంటువానిపాలెం గ్రామానికి చెందిన లోవరాజు వినికిడి సమస్యతో బాధపడుతున్న విషయం అరకు యంపి గొట్టేటి మాధవి దృష్టికి వెళ్ళింది. అరకు యంపి భర్త, నేను సైతం ట్రస్టు వ్యవస్థాపకులు శివప్రసాద్ స్పందించి రూ.22 వేలు విలువైన వినికిడి యంత్రాన్ని మంగళవారం లబ్ధిదారునికి ఉచితంగా అందించారు. యంపి మాధవి, శివప్రసాద్‌లకు లబ్ధిదారుల కుటుంబీకులు కృతజ్ఞతలు తెలిపారు. నేను సైతం చారిటబుల్ ట్రస్టు డైరక్టర్ కొరుప్రోలు పృద్వీరాజ్ పాల్గొన్నారు.

# కొండపల్లిలో సిసి రోడ్డు పనుల ప్రారంభోత్సవ పూజలు

రాజవొమ్మంగి, అక్టోబరు 3, ప్రభాతవార్త:



అల్లూరి సీతారామరాజు జిలాన్ల రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం కొండపల్లి గ్రామంలో మంగళవారం గడప గడపకూ మన ప్రభుత్వంలో మంజూరై రూ.8లక్షలు నిధులుతో చేపడుతున్న సిసి రోడ్డు పనులను యంపిపి గోము వెంకటలక్ష్మి, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి ప్రారంబించారు. రోడ్డు నిర్మాణానికి కృషి చేసిన ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్‌బాస్కర్, ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మిలకు గ్రామగ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కుంజం జగన్నాధం, మండల జెసియస్ కన్వీనర్ కొంగర మురళీకృష్ణ, కోటం వెంకటేస్, సన్యాసిదొర, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

# న్యాయం గెలుస్తుంది

## బాబును బాధ పెట్టిన వారికి చింతన తప్పదు : జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాసినాయుడు



(నక్కపల్లి- ప్రభాతవార్త)

టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సతీమణి భువనేశ్వరి రాజమండ్రిలో చేపట్టిన సత్యాగ్రహ దీక్షకు సంఘీభావంగా మండలంలోని ఉపమాకలో ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహ ఆవరణలో నియోజకవర్గం స్థాయి టీడీపీ నాయకులంతా రిలే నిరాహార దీక్షలు సోమవారం ఉదయం చేపట్టారు. వీరు చేపట్టిన దీక్షకు జనసేన మద్దతుగా దీక్షలో పాల్గొన్నారు. మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, జడ్పీ కో-ఆప్షన్ మాజీ సభ్యుడు కొప్పిశెట్టి కొండబాబు, ఆలయ మాజీ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి ఆధ్వర్యంలో దీక్ష చేపట్టారు. ముందుగా మహాత్మునికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దీక్షా శిబిరంలో కూర్చున్న వారికి మాజీ జెడ్పిటిసి సభ్యులు కొప్పిశెట్టి కొండబాబు, కూరందాసు నూకరాజు, కొప్పిశెట్టి బుజ్జి, దేవర సత్యనారాయణ, వైబోయిన వెంకటరమణ, గింజాల లక్ష్మణరావులతోపాటు పలువురు పార్టీ నాయకులు పూలమాలవేసి దీక్షలో కూర్చుని పెట్టారు. అనంతరం పెద్ద ఎత్తున రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ముఖ్యమంత్రి తీరును నిరసిస్తూ నినాదాలు చేశారు. టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఒక్క విజన్ ఉన్న నాయకుడని అటువంటి నాయకుడు అవినీతికి పాల్పడ్డాడు అంటే ప్రపంచవ్యాప్తంగా ఏ ఒక్కరు నమ్మడం లేదని అన్నారు. కక్షపూర్తిగా చంద్రబాబు పట్ల వ్యవహరిస్తున్న తీరు దారుణమని, న్యాయం గెలుస్తుందని రాష్ట్రంలో ఏ మూలకి వెళ్ళినా చంద్రబాబు లాంటి నాయకుడికి ఇటువంటి పరిస్థితి ఎందుకు వచ్చిందని, ఎవరు ఈ చర్యకు పాల్పడ్డారంటూ చర్చించుకుంటున్నారని న్యాయం గెలుస్తుందని అన్నారు. చంద్రబాబుకు జరిగిన అన్యాయాన్ని ప్రపంచవ్యాప్తంగా ఖండిస్తున్నారని దాన్ని బట్టి చూస్తే చంద్రబాబు లాంటి నాయకుడు ఈ రాష్ట్రానికి ఎందుకు అవసరమో అర్థమవుతుందని అన్నారు. చంద్రబాబుని ఎంత హింసించాలని చూస్తే అంత దీనిగా రాష్ట్ర ప్రజలు తిరగబడతారని ప్రజల సహనాన్ని పరీక్షించొద్దని కాశీనాయుడు అన్నారు. జగన్ నాలుగున్నరేళ్ల పాలనలో రాష్ట్ర భవిష్యత్ తలకిందులుగా మారిపోయిందన్నారు. జగన్‌కు తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలంతా సిద్ధంగా వున్నారని చెప్పారు. నియోజకవర్గం నలుమూలల నుంచి వచ్చిన టిడిపి జనసేన పార్టీల నాయకులు నల్ల రిబ్బన్లు ధరించి రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. ముందుగా ఉపమాక వెంకన్న ఆలయంలో మోకాళ్లపై ఉండి స్వామివారికి పూజలు నిర్వహించారు. తమ అధినేత చంద్రబాబు త్వరగా విడుదల కావాలంటూ వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గం టీడీపీ పెదిరెడ్డి చిట్టిబాబు, కురందాసు నూకరాజు, అమలకంటి అబద్దం, జానకి శ్రీను అల్లు నర్సింహమూర్తి, జగదీశ్వరరావు, శ్రీను, తుంపాల నాగేశ్వరరావు, మాజీ ఎంపిటిసి గొనగాల రామకృష్ణ, ఎలమంచిలి బుజ్జి, రమేష్, ఆకేటి శాంతి, అల్లాడ తాతారావు, సన్యాసిరావు, కర్రీ వెంకట సత్యనారాయణ, అల్లాడ రాము, తోలేటి శ్రీను, ఘట్టం గణేష్, మనబాలకొండ బాబు పెద్దిరెడ్డి రమేష్, జనసేన నాయకులు కురందాసు అప్పలరాజు, పాము గణేష్, పిక్కి స్వామి, తోట అప్పారావు, రాజు, చొప్ప వీరబాబు పాల్గొన్నారు.

# నక్కపల్లిలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

నక్కపల్లి, అక్టోబర్ 3, ప్రభాతవార్త



జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను మండల కేంద్రంలోని పలు కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. ఆయా సచివాలయాల పరిధిలో పంచాయితీ కార్యదర్శులు అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా నివాళులర్పించి పలు కార్యక్రమాలు నిర్వహించారు. దీనిలో భాగంగా చెత్త నుంచి సంపద తయారుచేసే కేంద్రం వద్ద అదే కాకుండా శిక్షణ కార్యాలయ ఆవరణ వద్ద ఉన్న మహాత్ముని విగ్రహానికి ఏవో దెందుకూరి సీతారామరాజు ఆధ్వర్యంలో పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల అనంతరం సర్పంచ్ నేతల జయ రత్నకుమారి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి పివిపి రాజశేఖర్, ఉప సర్పంచ్ వీసం రాజులతోపాటు ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ చూపిన సత్యం, ధర్మం, అహింసా మార్గాలు ప్రతి ఒక్కరూ అనుసరించాలని పేర్కొన్నారు. దేశ ప్రజలకు మార్గనిర్దేశం చేసి, స్వాతంత్రం కోసం పోరాడిన గాంధీజీ అడుగు జాడలలో అందరూ నడవాలన్నారు. గాంధీ అహింస మార్గంతోనే దేశానికి స్వాతంత్ర్యం సాధిం చారని, ప్రతిఒక్కరూ మహాత్ముడిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగినప్పుడే దేశం సర్వతోముఖా భివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గుడిచర్ల పిఏసిఎస్ అధ్యక్షులు పొడగట్ల పాపారావు, తోట సత్తిబాబు, తూము అప్పారావు, సీనియర్ అసిస్టెంట్ కుమార్ స్వామి, వార్డు సభ్యులు అల్లాడ కొండబాబు, గొడుగుల బంగార్రాజు, సురేష్, కొలనాటి దుర్గాప్రసాద్, నానాజీ తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే గొల్ల బాబూరావును కలిసిన వైఎస్సార్‌సీపీ జిల్లా యువజన అధ్యక్షుడు పి.సురేష్



ఎస్.రాయవరం, అక్టోబర్ 3, ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే బాబురావును కొరుప్రోలు నివాసంలో అనకాపల్లి జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు పాలిశెట్టి సురేష్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో పాయకరావుపేట నియోజకవర్గ నాలుగు మండలాల్లో యువజన విభాగం అధ్య క్షులు నియామకంపై చర్చించారు. ఎమ్మెల్యే గొల్ల బాబూరావు మాట్లాడుతూ ఒక దళిత యువకుడికి కీలకమైన జిల్లా యువజన విభాగం అధ్యక్ష పదవి ఒక దళిత సామాజ వర్గానికి రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శాలువతో సత్కరించి పార్టీలో కష్టపడి పని చేసి రానున్న రోజుల్లో జగన్ మోహన్ రెడ్డినీ మరోసారి ముఖ్యమంత్రిగా చేసేందుకు యువజన విభాగం పటిష్ఠంగా పని చేయాలని సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పాలిసెట్టి సురేష్‌రాజ్ శాసన సభ్యులు గొల్ల బాబూరావుకు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి చిత్రపటం అందజేసి శాలువాతో సత్కరించి ఎమ్మెల్యే ఆశీస్సులు పొందారు.

# భారీ అన్న సమారాధన



నక్కపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త

నక్కపల్లి పట్నంలోని కర్రీ వీధిలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమం విజయవంతంగా కమిటీ సభ్యులు నిర్వహించారు. ఉత్సవాలు ముగింపులో భాగంగా భక్తులు పెద్ద ఎత్తున స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదాల్లో పాల్గొన్నారు. నక్కపల్లి పట్నం నలుమూలల నుంచి 2000 మంది వరకు ఈ అన్న సమారాధన కార్యక్రమంలో భాగస్వాములు అయ్యారు.

# జగనన్న సురక్ష కార్యక్రమానికి హాజరైన వైద్య బృందం ...



నక్కపల్లి, అక్టోబర్ 3, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామాల వారిగా నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమానికి వైద్య సిబ్బంది హాజరవుతున్నారు. మండలంలోని డిఎల్ పురంలో బుధవారం గుడిచర్ల వైద్యాధికారి మురళీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు వైద్యులతో పాటు పంచాయితీ కార్యదర్శి నరసింగరావు, సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# డి.కుమ్మరిపుట్టులో తాగునీటి బోరుకు శంకుస్థాపన

## వైసిపి నేత జే.వి.వి.ఎన్. మూర్తి, మండల పార్టీ అధ్యక్షులు పాంగి మల్లికార్జునరావు

ముంచంగిపుట్టు, అక్టోబర్ 3, ప్రభాతవార్త



ముంచంగిపుట్టు మండలం దారెల పంచాయితీ కుమ్మరిపుట్టులో తాగునీటి బోరుకు జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర భర్త వైసీపీ సీనియర్ నాయకులు జల్లిపల్లి మూర్తి, వైసిపి మండల పార్టీ అధ్యక్షులు పాంగి మల్లికార్జునరావు మంగళవారం కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర ఆదేశాల మేరకు ఈ శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించినట్లు మూర్తి తెలిపారు. జిల్లా పరిషత్తు నిధులు రూ.లక్ష 30 వేలతో ఈ తాగునీటిబోరు వేస్తున్నట్లుగా ఆయన పేర్కొన్నారు. గతంలో ఈ గ్రామానికి వచ్చినప్పుడు గ్రామస్తులంతా తాగునీటి సమస్యను పరిష్కరించాలని జెడ్పీ చైర్పర్సన్‌ను కోరడం జరిగిందని ఆ నేపథ్యంలో ఈరోజు ఇక్కడ చేతి బోరు వేస్తున్నట్లు తెలిపారు. సుభద్ర జెడ్పీ చైర్పర్సన్‌గా బాధ్యతలు చేపట్టినప్పుడే తాగునీటి సమస్య పరిష్కారానికి తొలి ప్రాధాన్యం ఇస్తానని చెప్పారని, గిరిజన ప్రాంతంలో తాగునీటి సమస్య పరిష్కారానికి ఈ రెండేళ్లుగా ఆమె సాయశక్తులా కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షులు పాంగి మల్లికార్జునరావు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర చొరవతో జిల్లా పరిషత్ నిధులు లక్ష 30 వేల రూపాయల వ్యయంతో బోరుబావి పనులు ప్రారంభించడం జరిగిందని గ్రామ మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు పనులు పూర్తయితే గ్రామంలో త్రాగునీటి సమస్య తీరుతుందని ఆయన అన్నారు. అలాగే గ్రామంలో డ్రైనేజ్ వ్యవస్థ మెరుగుపరిచేందుకు గ్రామంలో డ్రైనేజ్ స్థల పరిశీలన చేశామని త్వరలోనే నిధులు మంజూరు అయితే డ్రైనేజ్ సమస్య సైతం తీరుతుందని మల్లికార్జున రావు పేర్కొన్నారు. స్థానిక ఎంపిటిసి మల్లికార్జున్, గౌరీ, పుర్సో, జయదేవ్, జయరామ్, హనుమంతు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ గిరి గ్రామస్తులు పాల్గొన్నారు.



నక్కపల్లి సచివాలయం వద్ద జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పిస్తున్న రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, సర్పంచ్ నేతల జయ రత్నకుమారి, కార్యదర్శి పివిపి రాజశేఖరులు ఉన్న దృశ్యం... (నక్కపల్లి- ప్రభాతవార్త)

# అన్యాయాలు, అక్రమాలు రాష్ట్రంలో రాజ్యమేలుతున్నాయి

## రంపచోడవరంలో చంద్రబాబు నాయుడుపై పెట్టిన అక్రమ అరెస్టుకి 21వ రోజుకి చేరుకున్న రిలే నిరాహార దీక్షలు



రంపచోడవరం, అక్టోబర్ 3, ప్రభాతవార్త

రంపచోడవరంలో తెలుగుదేశం పార్టీ క్యాంప్ కార్యాలయం నందు మంగళవారం నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ వెంటనే నారా చంద్రబాబునాయుడు విడు దల చేయాలని బాబు కోసం మేము సైతం అంటూ మాజీ శాసనసభ్యురాలు టీడీపీ ఇన్‌ఛార్జి వంతల రాజేశ్వరి ఆధ్వర్యంలో 21వ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సీతంశెట్టి వెంకటేశ్వరరావు స్థానిక తెదేపా నేతలతో కలిసి దండలను వేసి దీక్షను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో హింసాత్మక పరిపాలన కొనసాగుతోంది. చంద్రబాబు నాయుడు, లోకేష్ అరెస్ట్ చేస్తే టీడీపీ శ్రేణులు భయభ్రాంతులకు గురవుతారని వైసిపి పార్టీ వారు కుతంత్రాలు చేస్తున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌కు తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలు ఎదురు చూస్తున్నారనీ చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా బయటికి వస్తారని అన్నారు. నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల ఓట్లను కుట్రపూరితంగా తొలగిస్తున్నారని అప్రమత్తంగా ఉండాలని పరిపాలన చేయడం చేతగాక జగన్మోహన్ రెడ్డి చతికిల పడ్డాడని అధికారంలోకి వచ్చిన వైసీపీ పాలకులు గడిచిన నాలుగేళ్లలో లక్షల కోట్లు దోచుకున్నారన్నారు. చంద్రబాబు నాయుడుని జైల్లో పెట్టి వైసీపీ పొందేది తాత్కాలిక ఆనందమే... ఎలాగూ ఓడిపోతున్నాం టీడీపీపై బురదజల్లి పోవాలన్నది వైసీపీ యోచనఅని సత్యమేవ జయతే ధర్మ పోరాటంలో న్యాయమే గెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కారం సురేష్‌బాబు, ప్రధాన కార్యదర్శి పెంటపాటి అనంత మోహన్, ఈక నరసన్న దొర, జె.ఎస్.నగేష్, గొల్ల చంటిబాబు, అడబాల బాపిరాజు, వై.నిరంజనిదేవి, తీగల ప్రభ, తైలం గంగాధరరావు, కారం సింహాచలం, దిడ్డి జనార్ధన్, కురుసం సత్యనారాయణ, సిద్ధ వెంకన్న దొర, కుంజం బాపన్న దొర,బొడ్డేటి వీరబాబు, కారం పోచమ్మ, చక్రపాణి, దారా వెంకన్న, వైఎస్ బోస్, సాధల సత్యవతి, మడకం పండు దొర, కోసు నాగన్న దొర, పెదకాపు, కంగల అబ్బాయి దొర, బొట్టా కృష్ణ, కర్రీ రాజీవ్, సురేష్ తదితర నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

# రైతులకు వాతావరణ మార్పులపై అవగాహన

రంపచోడవరం, అక్టోబర్ 2, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా అడ్డతీగల మండలం రాయపల్లి గ్రామంలో వారాహ క్లమేట్ ఆగ్ ఆధ్వర్యంలో గిరిజన మిత్రా ద్వారా రైతులకు వాతావరణ మార్పులకోసం వ్యవసాయ అభివృద్ధి కోసం వగాహహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆగ్రో ఫారెస్ట్రీ ద్వారా గిరిజన వర్గాల చిన్న కారు రైతుల జీవిన ఉపాధిని కార్బన్ ఫైనాన్స్ ప్రాజెక్ట్ ద్వారా మెరుగు పరచడం అభివృద్ధికి పెట్టుబడి అవసరం లేకుండా నమోదు చేసుకున్న రైతులందరికీ ఈ ప్రాజెక్ట్ అదనపు ఆదాయ వనరులుగా డబ్బు, రూపంలో ఉపయోగ పడుతుంది. ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రోడ్ డెవలప్మెంట్ డైరెక్టర్ బత్తుల సత్యనారాయణ సర్పంచ్ చెదల విశ్వనాధం గిరిజన మిత్రా ఫౌండేషన్ డా.ఉదయ్ శ్రీనివాస్ వారాహ టీమ్ లీడర్ శివకుమార్ సిబంది అరవిందుకుమార్ కార్తిక్ ఆపన్నమంగ్గి రెడ్డి నాగేశ్వరవు లింగబాబు శివ బుల్లి దొర గిరిజన రైతులు పాల్గొన్నారు.

# టిడిపి 22వ రోజు నిరసన దీక్షలు



యలమంచిలి, అక్టోబర్ 3,ప్రభాతవార్త

యలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టులపై జరుపుతున్న రిలే నిరాహార దీక్ష మంగళవారం అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు దీక్ష శిబిరంలో పాల్గొనీ తమ నిరసన తెలియజేశారు. ఈ దీక్షలో పాల్గొన్న మాజీ ఎంపీ పప్పల చలపతిరావు మాట్లాడుతూ రాజకీయ చరిత్రలో జరగని నిరంకుశ పాలన నేటి ప్రభుత్వం చేస్తుందని, ఆధారాలు లేకుండా అరెస్టులు చేసి అధికారంని అణగ తొక్కుకుంటుందన్నారు. ప్రజలే బుద్ధి చెప్పే రోజుల దగ్గర పడ్డాయని చలపతిరావు అన్నారు. పట్టణ పార్టీ అధ్యక్షులు గొర్ల నానాజీ, కార్యదర్శి ఆడారి రమణబాబు, పార్లమెంటు ఉప ధ్యక్షులు కొలకలూరు విజయబాబు, సర్పంచ్ సన్యాసినాయుడు, కౌన్సిలర్ రామకృష్ణ, బీసీ సెల్ అధ్యక్షులు కసిరెడ్డి ప్రసాద్, మాజీ జెడ్పిటిసి రాజనారాయణమ్మ, టిడిపి నాయకులు కొట్టారు సాంబ, ఆడారి ఆదిమూర్తి, నాగేశ్వరరావు, వెంకనాయుడు, కరణం రవి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు టిడ్కో గృహ సముదాయం

యలమంచిలి, అక్టోబర్ 3,ప్రభాతవార్త



యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో రామ్‌నగర్‌లో ప్రభుత్వ నిర్మించిన టిడ్కో గృహ సముదాయం రెండు నెలల క్రితం రాష్ట్ర మంత్రి చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. లబ్ధిదారులు ఎన్నో సంవత్సరాలుగా వేచి చూస్తున్నా తమ కలలు సహకారం అయ్యాయని సొంత ఇంటికి చేరుకోవాలని ఉద్దేశంతో గృహప్రవేశాలు నిర్వహించుకుని ఇళ్లల్లోకి దిగారు. అకస్మాత్తుగా కాంట్రాక్టర్ నీటి సరఫరా చేసే విద్యుత్ ఫీజులను తీసుకుని ఆ గదికి తాళం వేసుకుని వెళ్లిపోవడం జరిగింది. దీంతో టిడ్కో గృహాల్లో నివసిస్తున్న వారికి నీటి కొరత ఏర్పడిందని దీనిపై మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ డిఈ సంప్రదించగా కాంట్రాక్టర్ తన నిర్మాణ కాలపరిమితి ముగియడంతో ఫీజులు తీసుకెళ్లి పోయారని అధిక సంఖ్యలో బిల్లులు రావడమే దీనికి కారణమని మున్సిపల్ తరపున కరెంటు మీటర్‌కు దరఖాస్తు చేశామని రెండు మూడు రోజుల్లో కరెంటు మీటర్ కూడా వస్తుందని అంతవరకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తామని తెలిపారు.

# పర్యావరణ సమతుల్యతలో జంతు జీవరాసుల పాత్ర బహు కీలకం

## నేడు ప్రపంచ జంతు సంక్షేమ దినోత్సవం



వి.ఆర్.పురం, అక్టోబర్ 3, ప్రభాతవార్త

పర్యావరణ సమతూల్యతలో జంతు జీవరాసుల పాత్ర చాలా కీలకమైనది. మానవ జాతి మనుగడలో ఎంతో కీలకమైన జంతువుల ఆవశ్యకతను గుర్తించిన, ప్రపంచ జంతు ప్రేమికులు, వాటిని పరిరక్షించు కోవటం కోసం ఒక ప్రత్యేకమైన దినాన్ని కేటాయించాలని భావించారు. అందులో భాగంగా అక్టోబర్ 4వ తేదీని ప్రపంచ జంతు సంక్షేమ దినోత్సవంగా ప్రకటించారు. అన్ని దశాల్లోనూ జంతువుల పరిరక్షణ కోసం ప్రత్యేక చట్టాలను చేశారు. ఇక ఈ రోజున ప్రపంచ వ్యాప్తంగా జంతువుల ఆవశ్యకత, వాటి పరిరక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించి, అమలు చేస్తారు. 1931లో భూమిపై ఉనికి కోల్పోతున్న జంతువుల కోసం ప్రారంభమై భూమిపై ఉనికి కోల్పోతున్న అరుదైన జంతు జీవరాసుల పరిరక్షణకై 1931లో తొలుత ఈ దినోత్సవాన్ని అమల్లోకి తీసుకొని వచ్చారు. మనషులతో మమేకమై జీవిస్తున్న, జంతువులు, జంతు జీవరాసులతో మానవుడికి ఉన్న ఉపయోగం, పర్యావరణ సమతుల్యతలో జంతువుల పాత్రను గుర్తించి, 1960 నుండి ప్రపంచ వ్యాప్తంగా, ప్రపంచ జంతుసంక్షేమ దినోత్సవాన్ని జరుపుతున్నారు.

### 1950 నుండే ఆంధ్రప్రదేశ్‌లో అమల్లో ఉన్న జంతు బలి నిషేధం.........

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1950 నుండే మూఢనమ్మకాలను అడ్డుకునేందుకు జంతువులు, పక్షుల బలి నిషేదంలో ఉంది. ఈ చట్టం 1960లో చేయబడి 26.12.1960 నుండి అమల్లోకి వచ్చింది. ఇక అప్పటి నుండి మన దేశంలో బహిరంగంగా జంతు బలికి అనుమతి లేదు. ఈ చట్టం ప్రకారం ఎవరైనా ఉద్దేశ పూర్వకంగా జంతువులను హింసించినా, బంధించిన, బలిచ్చిన శిక్షించబడతారు.

### భూమిపై మిలియన్ల కొద్ది జీవరాసులు.........

ప్రపంచ వ్యాప్తంగా భూమిపై మిలియన్ల కొద్ది జంతు, జీవరాసులున్నాయి. ఈ జీవరాసులన్ని ప్రకృతి సమతూల్యతలో భాగస్వాములే. భూమిపై మానవుడి మనుగడలో జంతు, జీవరాసులు ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ తోడ్పడుతున్నాయి. అందుకే పక్షులు, జంతు జీవరాసులను పరిరక్షిచుకోవాల్సిన బాధ్యత మానవుడిపై ఉంది. నేడు ప్రపంచ జంతు సంక్షేమ దినోత్సవం సందర్భంగా నేను సైతం అంటూ మనము, మన వంతుగా పక్షి లేక జంతువు ఏదోఒక మూగజీవిని సాకుదాం! జీవరాసుల అభివృద్ధి, పరిరక్షణకు పాటుపడదాం!! అరుదైన జీవరాసులను కాపాడుకుందాం !!!భావితరాలకు పక్షి, జంతు జీవరాసులను అందిద్దాం!!!!

# సోములగూడెం హాస్టల్‌ను సందర్శించిన ఎం.పి.పి, సర్పంచ్

వి.ఆర్.పురం, అక్టోబర్ 3, ప్రభాతవార్త



మండలంలోని సోములగూడెం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను మంగళవారం ఎంపిపి కారం లక్ష్మి, స్థానిక సర్పంచ్ కారం బుచ్చమ్మ, సిపిఎం నాయకులు సందర్శించి, విద్యార్థులను అడిగి సమస్యలను తెలుసు కున్నారు. బాలికలు హాస్టల్లో నైట్ వాచ్‌మెన్ లేదని, సంవత్సరం నుంచి మినరల్ వాటర్ ప్లాంట్ పనిచేయటం లేదని చెప్పారు. అదేవిధంగా 6,7 తరగతి చదువుతున్న పిల్లల హాస్టల్ గదుల్లో కరెంటు లేదని, దీంతో దోమలు స్వైర విహారం చేస్తున్నాయని విద్యార్థినిలు వాపోయారు. హాస్టల్లో 271 మంది ఉన్నామని, ఎవరికైనా జ్వరాలు వస్తే, ప్రాథమిక చికిత్స అందించేందుకు నర్సు లేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. తక్షణమే హాస్టల్‌లో ఒక నర్సును నియమించాలని వారు ఎంపిపి, సర్పంచ్‌లను కొరారు. బాలికల సమస్యలను తెలుసుకున్న ఎంపిపి, సర్పంచ్ సమస్యలను తక్షణమే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కారానికి పాటుపడ తామన్నారు. ఉప సర్పంచ్ భాగ్యలక్ష్మి, మాజీ సర్పంచ్ ఆసు లక్ష్మయ్య, సిపిఎం మండల నాయకులు వడ్లాది రమేష్, రంగాచారి తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంను సద్వినియోగం చేసుకోండి...

## జెడ్పీటిసి పోతురాజు బాలయ్య, ఎంపిపి అనుషాదేవి



చింతపల్లి,అక్టోబర్ 3, ప్రభాతవార్త

జగనన్న ఆరోగ్య సురక్ష అనే కార్యక్రమం మంచి కార్యక్రమమని దీన్ని అందరూ సద్వినియోగం ఎంపిపి అనూషదేవి, జెడ్పిటిసి పోతురాజు బాలయ్యలు అన్నారు. మం గళవారం మండలంలోని పెద్ద బరడ పంచాయతీలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పంచాయితీ కార్యదర్శి పూర్ణ చంద్రరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా రక్త హీనత, బిపి, షుగరు మలేరియా, టైఫాయిడ్ డెంగ్యూ మొదలైన వ్యాధులను వైద్యాధికారులు పరిశీలించి తగిన మందులి స్తారన్నారు. అలాగే నేడు ప్రజా రోగ్యం కోసం మన ప్రియతమ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఈ మంచి కార్యక్రమాన్ని చేపట్టి దీనిని ప్రారంభించడం మన అదృష్టంగా భావిస్తున్నా మన్నారు. ఈ మధ్య కాలంలో పథకాలు అందని ప్రతి పేదవాడికి పథకాలు అందేదానికి జగనన్న సురక్ష అనే కార్యక్రమం ద్వారా అందరికీ పథకాలు అందుతున్నాయని, అదేవిధంగా అందరూ ఆరోగ్యంగా ఉండాలనే భావనతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. నేడు పాడేరులో మెడికల్ కళాశాల ఏర్పాటు చేయడం జరిగిందని, ఇది అభినందించవలసిన విషయమని వారన్నారు. అలాగే చింతపల్లిలో వంద పడకల ఆసుపత్రిని నిర్మించడం జరుగుతుందని, ఇది పూర్తయితే ఈ ప్రాంత ప్రజలకు చాలా ఉపయోగ కరంగా ఉంటుందని వారు కొనియాడారు. అలాగే గత కొన్ని నెలల క్రితం చింతపల్లిలో సదరన్ క్యాంపు నిర్వహించడం వలన అనేకమంది దివ్యాంగులు ఈ కార్యక్రమంలో పాల్గొని సదరం సర్టిఫికెట్లు పొంది ఈరోజు పెన్షన్లు తీసుకుంటున్నారన్నారు. దీనికి అన్ని విధాల తోడ్పడిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, పాడేరు ప్రాజెక్టు అధికారి అభిషేక్, శాసన సభ్యురాలు భాగ్యలక్ష్మి, సచివాలయ కమిషనర్ వికాస్, స్థానిక ఏఎస్పి ప్రతాప్ కిషోర్‌లను ఈ ప్రాంత ప్రజలు ఎన్నటికీ మరువలేరని వారు కొనియాడారు. ఇటీవల చింతపల్లిలో ది ఎబిలిటీ అనే స్వచ్ఛంద సేవా సంస్థ విశాఖపట్నం వారిచే దివ్యాంగులకు వారికి అనువైన పరికరాలు అందజేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి గిరిజనుల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, వాటిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో 225 మంది వివిధ రోగులను వైద్యులు పరీక్షించారు. అనంతరం ఐసిడిఎస్ వారు నిర్వహించిన టాల్స్ ప్రారంభించి వాటిలో పోషకాహారాలను పరిశీలించి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సర్పంచ్ సమితి గోపాల్, ఎంపీటీసీ లోవరాజు, ఉప తహశీల్దార్ రాజ కుమార్, సచివాలయ కన్వీనర్, ఈఓపిఆర్ డి.శ్రీనివాసరావు, మండల విద్యాశాఖాధికారి బోడం నాయుడు, స్థానిక ఆశ్రమ పాఠశాల ప్రధానచార్యులు బాలన్న, ఐసిడిఎస్ పిఒ, పార్టీ నాయకులు రవి, మెడికల్, సచివాలయ, అంగన్ వాడి సిబ్బంది, వాలంటరీలు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ సర్వే

పీఎం పాలెం, అక్టోబర్ 3, ప్రభాతవార్త



జగనన్న ఆరోగ్య సురక్ష అనే ప్రతిష్టాత్మకంగా ఆరోగ్య శిబిర కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 30 సెప్టెంబర్ నుండి ప్రారంభించారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం ప్రజల వద్దకే వైద్యం. ప్రతి వార్డ్‌లో ప్రతి గ్రామంలోని ఆశా వర్కర్స్ ఏఎన్ఎంలు ఇంటింటికీ వెళ్లి సర్వే చేసి ప్రతి కుటుంబంలో ఎవరెవరికి ఏ ఆరోగ్య సమస్యలు ఉన్నవో వారిని గుర్తించి తేదీ 30 నుండి 30వరకు రాష్ట్ర వ్యాప్తంగా జరిగే వైద్య శిబిరాలకు తీసుకొని వస్తారు. విశాఖ జిల్లాలో 122 కేంద్రాల్లో వైద్య శిబిరాలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. ఈ కేంద్రాల్లో స్పెషలిస్ట్ డాక్టరులచే వైద్యం అందించే విధంగా ఏర్పాట్లు చేశారు. దానిలో భాగంగా వైఎస్ఆర్ కంటి వెలుగు వైద్య శిబిరాలను జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్య శాల సూపరింటెండెంట్ డా.పి.విశ్వ మిత్ర ఆధ్వర్యంలో జిల్లాలో 122 కేంద్రాల్లో ప్రైమరీ హెల్త్ సెంటర్లు, సచివాలయంలలో నేత్ర వైద్య నిపుణులను నేత్ర వైద్య సహాయకులను కంటి పరీక్షలకు సంబంధంచిన ఎక్విప్మెంట్‌ను ఆయా కేంద్రాల్లో ఏర్పాటు చేసి వైద్యం అందించటం జరుగుతుందని దానిలో భాగంగా ఈ నెల 3న ఇసుకతోట అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజనీ విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ డాక్టర్ వైఎస్ ఆర్ కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించి అక్కడ అందుతున్న నేత్ర వైద్య సేవలు గూర్చి వైద్యులతోను వచ్చిన రోగులతోను మాట్లాడారు. ఈ శిబిరాల్లో అన్ని వయసుల వారికీ కంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించి అవసరం అయిన వారికి వయసుతో సంబంధం లేకుండా కంటి అద్దాలను ఉచితంగా అందజేస్తారు. అదే విధంగా ఇంతకు మునుపు ప్రభుత్వ పాఠశాలల్లో కంటి పరీక్షలు నిర్వహించిన స్కూల్ విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలను మంత్రి విడదల రజనీ చేతుల మీదుగా ఇప్పించడం జరిగింది. ఇంకా ప్రతి రోజూ నిర్వహించే ఈ శిబిరాల్లో కంటి ఆపరేషన్ అవసరం అయిన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేస్తామని ఈ సదవకాశాన్ని ప్రజలు అందరూ వినియోగించుకోవాలని నేత్ర వైద్యశాల సూపరింటెండెంట్ డా.పి.విశ్వమిత్ర తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.ఏ.మల్లికార్జున, జీవీఎంసీ కమిషనర్, మేయర్ జీవీ హరికుమారి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు, దీసీ హెచ్ డాక్టర్ రమేష్ కిషోర్ పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్షను వినియోగించుకోండి : ఎమ్మెల్యే ఫాల్గుణ



హుకుంపేట, అక్టోబర్ 3, ప్రభాతవార్త

నిరుపేదలందరికీ వైద్య సౌకర్యం కల్పించేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని స్థానిక ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ కోరారు. మండలంలోని శోభకోటలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష మెగా మెడికల్ క్యాంప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం ద్వారా ప్రతి గడపగడపకు వెళ్లి ఎవరైతే అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారిని గుర్తించి వారికి మెరుగైన సేవలు అందించేందుకుగాను ఈ పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ ఉన్నవారికి హెల్త్ కార్డును అందించి ప్రత్యేక వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఈ శిబిరంలో 466 మంది వ్యాధిగ్రస్తులు పాల్గొనగా వారికి బిపి, షుగర్, టెల్ స్ట్రోక్‌తో పాటు వివిధ రకాల సంబంధించిన వ్యాధులపై ప్రత్యేక వైద్య అధికారులు వ్యాధిగ్రస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు. ఈ పథకంలో భాగంగా గ్రామాల్లో మండల స్థాయి అధికారులతో పాటు వైద్య సిబ్బంది, గ్రామ వాలంటీర్లుతో ప్రతి ఇంట తిరిగి, సుమారు 1332 మంది వరకు వ్యాధిగ్రస్తులను గుర్తించారు. వీరందరూ వైద్య శిబిరానికి హాజరు కావలసి ఉంది. కానీ కేవలం మంగళవారం జరిగిన శిబిరంలో 466 మంది మాత్రమే హాజరయ్యారు. సచివాలయ సిబ్బంది, వ్యాధిగ్రస్తులను శిబిరానికి తరలించడంలో పూర్తిగా బాధ్యతలు తీసుకోకపోవడంతో శిబిరంలో ఓపి సంఖ్య తగ్గింది. ఈ కార్యక్రమంలో జిల్లా క్షయ అధికారి డాక్టర్ విశ్వేశ్వర నాయుడు, ఎంపీపీ కూడా రాజుబా బు,జేడ్పీటిసి రేగం మత్యలింగం, ఎంపీడీవో వెంకటరావు, ఎంఈఓ చెల్లయ్య, ఈవోపీఆర్డి అశోక్ కుమార్, స్థానిక వైద్యాధికారి డా.శివమణి సాయి, డా.దేవిప్రసాద్, డా.జగనాధం, డా.ప్రశాంత్, ఐసిడిఎస్ సిడిపిఓ బాలచంద్రమణి దేవి, ఎంపిహెచ్ఎస్ సాంబశివరావు, జిల్లా వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి ఓంటుబు శామ్యూల్, జెసిఎస్ మండల ఇన్‌చార్జి రామకృష్ణ, ఐసిడి సిబ్బంది, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# 51వ వార్డులో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

మాధవధార, అక్టోబర్ 3, ప్రభాతవార్త



51వ వార్డులో మాధవస్వామి కళ్యాణ మండపంలో జరగ బోయే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం కోసం ముందస్తుగా మహత్ కాలనీ అంగన్వాడి కేంద్రంలో యుపిహెచ్‌సి డా.సిహెచ్ వెంకటేష్ ఎం.ఓ (మెడికల్ ఆఫసర్) వారి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 51వ వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకట రమణ ముఖ్యఅతిథిగా హాజరై అనంతరం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం కోసం ఆశా వర్కర్లు, ఏ.ఎన్.ఎంలకు, వాలంటీర్లకు, ప్రతి ఒక్క ఇంటికి వెళ్లి బీ.పీ, షుగర్, రక్తపరీక్షలు వంటి చెకప్పులు చేసి వారికి ఇంకా ఏమైనా ప్రాబ్లమ్స్ ఉంటే 16న మాధవ స్వామి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేయబోతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి వారిని తీసుకుని వచ్చి దగ్గరుండి టెస్ట్‌లన్నీ చేయించాల్సిందిగా అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మని టిబి సూపర్‌వైజర్, జేపాల్ టిబి సూపర్‌వైజర్, ప్రసాద్ డిస్టిక్ కోఆర్డినేటర్, సచివాలయం హెల్త్ సెక్రటరీలు, వెల్ఫేర్ భవాని, అంగన్వాడి టీచర్ బీబీ అలాగే కరిమిరెడ్డి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# టైమ్ బాండ్ ప్రమోషన్స్ సమస్య పరిష్కారానికి కృషి : ఎంపీ జీవీఎల్




గాజువాక, అక్టోబర్ 3, ప్రభాతవార్త

విశాఖ ఉక్కు స్టీల్ యువ ఎగ్జిక్యూటీవ్స్ అందరికీ తగిన న్యాయం జరుగుతుందని భాజపా ఎంపీ (రాజ్యసభ) జీవీఎల్ నరసింహారావు అన్నారు. గాజువాక లయన్స్ క్లబ్ హాల్లో స్టీల్ ఎగ్జిక్యూటివ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన ఇంట్రాక్షన్ విత్ యంగ్ మేనేజర్స్ అనే కార్యక్రమానికి ఎంపి జీవీఎల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జీవీఎల్ మాట్లాడుతూ యంగ్ ఎగ్జిక్యూటీవ్స్‌కు టైమ్ బాండ్ ప్రమోషన్స్‌ను వివిధ కారణా లతో ఆర్ఐఎన్ఎల్ ఆపేసిందని ఈ విషయమై స్టీల్ సెక్రటరీతో చర్చించానని, దీనికి ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. అలాగే మిగతా ఎగ్జిక్యూటివ్స్‌కి పాత పాలసీ ప్రకారం ప్రమోషన్ ఇవ్వాలని ఈ విషయంలో కూడా ఆర్ఐఎన్ఎల్ తాత్కారం చేస్తుందన్న విషయాన్ని సెక్రటరీకి తెలిపాన న్నారు. పబ్లిక్ సెక్టార్ కంపెనీల్లో ఒక్కో సంవత్సరంలో లాభాలు వచ్చినా రాకపోయినా పరిశ్రమ కోసం కష్టపడుతున్న వారికి తగిన ప్రాధాన్యత కల్పించాలన్నారు. వ్యతిరేక నిర్ణయాలు తీసుకోవడం వలన వాళ్ల భవిష్యత్తు అంధకా రంలోకి వెళ్లటమే కాక వాళ్ళ కెరియర్ కూడ నాశనం అవుతుందని అన్నారు. ఈ విష యాలన్నింటి పైన త్వరలోనే కేంద్ర ఉక్కు మంత్రిని కలిసి క్లుప్తంగా వివరించి సమస్య పరిష్కారం అయ్యే దిశగా కృషి చేస్తానన్నారు. గాజువాక బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు, మండల అధ్యక్షులు నాగేశ్వరరావు, సీ కమిటీ తరపున ప్రసాద్, శ్రీకాంత్, మల్లికార్జునరావు, గూటూరు శంకరరావు, బాటా శ్రీను, పేర్ల అప్పారావు, గరికిన పైడిరాజు, జీలకర్ర రమణ, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# క్లెయిమ్స్‌తక్షణమే పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్

విజయనగరం అర్బన్, అక్టోబర్ 3 ప్రభాతవార్త



జిల్లాలో ఓటర్ల సవరణలో భాగంగా ఫారం 6,7,8 కింద వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. నోటీసులు జారీ చేసే ప్రక్రియ ఈ శుక్రవారంలోగా పూర్తి కావాలని సూచించారు. అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ , జేసి మయూర్ అశోక్, డిఆర్ఓ అనిత తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. బుధవారం నుంచి ఈవిఎంల వెరిఫికేషన్ చేపట్టి 14 లోగా పూర్తి చేస్తామని కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులతో మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ల సవరణ జాబితా క్యాక్రమంలో రాజకీయ పార్టీలు సమర్పించిన క్లెయిమ్స్ ను అభ్యంతరాలు అనోమలీస్, చనిపోయిన, డూప్లికేట్, బదిలీ చేయబడిన, నకిలీ ఓటర్ల జాబితాల వెరిఫికేషన్, ఎపిక్ కార్డు జనరేషన్, తదితర ఆన్‌లైన్‌లో పెండింగ్ ఉన్న అంశాలను వెంటనే డిస్పోజ్ చేయాలని అన్నారు. నియోజకవర్గ స్థాయిలో ప్రతి వారం రాజకీయ ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి జరుగుతున్న కార్యక్రమాలను వివరించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రిటర్నింగ్ అధికారులు పద్మలత, సుదర్శనదొర, వెంకటేశ్వరరావు, నూకరాజు, అప్పారావు, శేషశైలజ, డిటిలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఆర్థిక ప్రగతికి నేషనల్ లైవ్ స్టాక్ పథకంపై అవగాహన

విజయనగరం అర్బన్, అక్టోబర్ 3 ప్రభాతవార్త



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్త సారథ్యంలో అమలు చేస్తున్న నేషనల్ లైవ్‌స్టాక్ పథకం రైతుల ఆర్థిక ప్రగతికి ఎన్నో విధాలుగా దోహదం చేస్తుందని, సరళీకృత వాణిజ్య, వ్యాపార విధానాలను అలవర్చుతుందని వ్యవసాయ అనుబంధ రంగాల ఉన్నతాధికారులు, సహకార సంఘాల ఛైర్మన్లు, సబ్జెక్టు నిపుణులు పేర్కొన్నారు. నేషనల్ లైవ్‌స్టాక్ పథకం అమలు తీరు తెన్నులు, ప్రయోజనాలు తదితర అంశాలపై జిల్లాలోని రైతులకు విస్తృత అవగాహన కల్పించే నిమిత్తం పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం జిల్లా స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ గేదెల వెంకటేశ్వరరావు, పశుగణాభివృద్ధి సంస్థ ఛైర్మన్ బెల్లాన బంగారునాయుడు, గొర్రెలు, మేకల పెంపకం దారుల జిల్లా సహకార యూనియన్ ఛైర్మన్ మన్యాల కృష్ణ, ఆయా సంఘాల సభ్యులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పశుసంవర్ధకశాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ ఎ.విశ్వేశ్వరరావు పథకం తాలూకు ప్రయోజనాలను, విధివిధానాలను, ఒక్క రోజు శిక్షణ ముఖ్య ఉద్దేశాలను, లక్ష్యాలను వివరించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల ప్రయోజనార్థం అందుబాటులోకి తీసుకొచ్చిన నేషనల్ లైవ్‌స్టాక్ పథకం ద్వారా పేదరికం నుంచి బయటపడి ఆర్థిక ఫలాలు అందజేయడమే లక్ష్యంగా కార్యాచరణ రూపొందించామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. 2026-27 వరకు ఈ పథకం అమల్లో ఉంటుందని రూ.20 లక్షల నుంచి రూ.కోటి వరకు యూనిట్లు కొనుగోలుకు, వ్యాపార నిర్వహణకు ప్రభుత్వం యాభైశాతం రాయితీతో కూడిన ఆర్థిక సహాయం అందిస్తుందని తెలిపారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ గేదెల వెంకటేశ్వరరావు, పశుగణాభివృద్ధి సంస్థ ఛైర్మన్ బెల్లాన బంగారునాయుడు, గొర్రెలు మేకలు పెంపకం దారుల జిల్లా సహకార యూనియన్ ఛైర్మన్ మన్యాల కృష్ణ రైతులను ఉద్దేశించి మాట్లాడారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా మరింత ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధకశాఖ జెడి డాక్టర్ ఎ.విశ్వేశ్వరరావు, డీడీ డాక్టర్ వై.వి రమణ, ఎల్డీఎం శ్రీనివాసరావు, పశువైద్యులు డాక్టర్ లీలయ్య, డాక్టర్ దామోదర్, డాక్టర్ మహాలక్ష్మి, యువ శాస్త్రవేత్త సతీష , వ్యవసాయ అనుబంధ శాఖాధికారులు వివిధ సంఘాల సభ్యులు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# 340 మందికి ఆరోగ్య తనిఖీలు

కొత్తవలస, అక్టోబర్ 3 ప్రభాతవార్త



మండలంలోని వి.ఎం.పేట పిహెచ్‌సి పరిధిలో గల వీరభద్రపురం సచివాలయంలో జగనన్న సురక్ష ఉచిత మెగా వైద్య శిబిరంలో 340 మందికి తనిఖీలు చేసినట్లు వైద్యాధికారి డాక్టర ఇ.గోపాలకృష్ణ తెలిపారు. డాక్టర్ వైఎస్సార్ కంటి వెలుగు కళ్లద్దాలు ఐదు మందికి నెక్కలనాయుడుబాబు అందించారు. జనలర్ ఓపి 161 మంది, గైనిక్ 61 మంది, చిన్నపిల్లలు 53 మందికి కంటి తనిఖీలు 65 మందికి చేసినట్లు తెలిపారు. ఈ మెగా వైద్యశిబిరానికి ముఖ్య అతిథిగా నెక్కలనాయుడు బాబు, ఎమ్మార్వో శ్రీనివాస్‌మిశ్రా, ఎంపిడిఒ వై.పద్మజ, మాజీ ఎంపిపి గొరపల్లి శివ, వైసిపి మండల నాయకులు ఓ నాయుడు, వెంకటరావు, సర్పంచ్ రాములమ్మ, త్రినాథమూర్తి, వైస్ సర్పంచ్ కె.నరసింగరావు, గైనిక్ డాక్టర్ ఎ.సుప్రజ తదితరులు పాల్గొన్నారు.

# లారీ ఢీ కొని మహిళ మృతి

శృంగవరపుకోట, అక్టోబర్ 3 ప్రభాతవార్త



లారీ ఢీ కొని ఒక మహిళ మృతి చెందిన సంఘటన మంగళవారం మండలంలోని బొడ్డవర పంచాయతీ విశాఖ-అరుకు ప్రదాన రహదారిలో భవానీనగర్ జంక్షన్ వద్ద చోటు చేసుకుంది. ఇందుకు సంబందించి వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన దొడ్డి అచ్చియ్యమ్మ (57) తెల్లవారు జామున జంక్షన్ వద్ద నడుస్తూ రోడ్డు దాటుతుండగా బొడ్డవర నుంచి ఎస్.కోట వైపు వెళుతున్న లారీ హఠాత్తుగా అచ్చియ్యమ్మను ఢీ కొనడటంతో ఆమె రోడ్డుపై పడి తలకు తీవ్రంగా గాయమైన లారీ డ్రైవర్‌తోపాటు క్లీనర్ కూడా లారీని వదిలి సంఘటన ప్రాంతం నుంచి పరారైనట్లు సమాచారం. మృతురాలు అచ్చియ్యమ్మకు ముగ్గురు పిల్లలు ఉనానరు. అచ్చియ్యమ్మ అరుకు ఏజన్సీ ప్రాంతంలో జరుగుతున్న వారపు సంతలకు వెళుతూ అరటిపండ్ల వ్యాపారం చేసుకుంటూ జీవిస్తుంది. మృతురాలు భర్త తాతారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్.ఐ లోవరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తండ్రి బాటలోనే తనయా

విజయనగరం అర్బన్, అక్టోబర్ 3 ప్రభాతవార్త




మానవసేవయే మాదవ సేవ అన్న లక్ష్యంతో పని చేస్తున్నామని చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు మజ్జి సిరిసహస్ర అన్నారు. మంగళవారం జిల్లా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రోగుల సౌకర్యార్థం తన తాత స్వర్గీ మజ్జి నరసింగరావు జ్ఞాపకార్థం ఎమర్జెన్సీ బెడ్‌ను బహూకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆసుపత్రిలో ఎంత మంది సిబ్బంది పని చేస్తున్నారు. ఆసుపత్రికి ఏ విధమైనటువంటి సౌకర్యాలు ఉన్నది ఉన్న దాంట్లో రోగులకు ఏ విధంగా వైద్యం అందజేస్తున్నారన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఎప్పుడైనా ఆసుపత్రికి తమ వంతు సహయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తన తండ్రి అయిన మజ్జి శ్రీనివాసరావు జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా కొనసాగుతున్నారని ఆయన అడుగుజాడల్లో సేవా కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు చిన్నశ్రీను సోల్టజర్స్ అనే సంస్థను స్థాపించి మరిన్ని సేవా కార్యక్రమాలను చేసేందుకు తమవంతు సహయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చిన్న శ్రీను సోల్జర్స్‌తో పాటు తోట వాసు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలి

## ఎంఎల్ఏ బడ్డుకొండ అప్పలనాయుడు

నెల్లిమర్ల, అక్టోబరు 3 ప్రభాతవార్త



జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎంఎల్ఏ బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని రామతీర్థంలో మంగళవారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సైతం నాణ్యతతో కూడిన వైద్యాన్ని అందించాలనే ఉద్దేశంతో ప్రభుత వ్ం ఈ శిబిరాలను ఏరా ్పటు చేసిందని అన్నారు ప్రతి వ్యక్తి సంపూర్ణ ఆరోగ్యంతో ఉండేందుకు ప్రయత్నించాలని అన్నారు.ఈ కార్యక్రమానికి మంచి స్పందన లభించింది. సుమారు 400మంది రోగులు వైద్య సేవలు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ అంబళ్ల సుధారాణి, జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు,దక్షిణ మధ్య రైల్వే సలహా మండలి సభ్యుడు అంబళ్ల శ్రీరాములునాయుడు, డిసిసిబి వైస్ ఛైర్మన్ చనమల్లు వెంకటరమణ , రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, సర్పంచ్ కంచరాపు సూర్యకళ, మాజీ సర్పంచ్ కంచరాపు రాము, ఎంపీటీసీ తర్లాడ జయమ్మ, పార్టీ నాయకులు తర్లాడ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు జీవితం ప్రజలకే అంకితం : గొంపకృష్ణ

శృంగవరపుకోట, అక్టోబర్ 3 ప్రభాతవార్త




టీడీపీ అధినేత చంద్రబాబు తన రాజకీయ జీవితమంతా ప్రజలకే అంకితం చేశారని రాష్ట్ర టీడీపీ కార్యదర్శి గొంప కృష్ణ తెలిపారు. చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ గొంపకృష్ణ ఆధ్వర్యంలో ఎస్.కోటలోని ఆకులడిపో వద్ద నిర్వహిస్తున్న నిరసన రిలే నిరాహారదీక్షల కార్యక్రమం మంగళవారంతో 21 రోజులకు చేరుకంది. ఈ కార్యక్రమంలో గొంపకృష్ణ మాట్లాడుతూ చంద్రబాబు గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధికి ఎనలేని కృషి చేశారని తెలిపారు. జాతీయస్థాయిలో చంద్రబాబుకు మంచి పేరు ప్రఖ్యాతలు ఉన్నాయని అలాంటి వ్యక్తిపై లేనిపోని అక్రమ కేసులు పెట్టి అక్రమ అరెస్టులకు సైకో సీఎం జగన్ పాల్పడటం ఇది ఎంత వరకు సమంజసమన్నారు. చంద్రబాబుపై ఎన్ని అక్రమ కేసులు పెట్టిన ఆయన జైల్లో నుంచి నిజాయితీగా బయటకు వస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జామి టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు లగుడు రవికుమార్, కొత్తవలస మండల పార్టీ అధ్యక్షుడు గొరపల్లి రాము, వేపాడ మండల పార్టీ అధ్యక్షుడు గొంప వెంకటరావు, నియోజకవర్గ టీడీపీ నేతలు, కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష దేశానికి ఆదర్శం : పొట్నూరు

గుర్ల, అక్టోబర్ 3 ప్రభాతవార్త



జగనన్న ఆరోగ్య సురక్ష దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పొట్నూరు సన్యాసినాయుడు, జడ్పీటీసీ శీర అప్పలనాయుడులు వెల్లడించారు. మంగళవారం జమ్ము సచివాలయంలో ఆరోగ్య సురక్ష క్యాంపు ప్రారంభోత్సవం చేశారు. గ్రామ సర్పంచ్ జమ్ము నరసింహ మూర్తి అద్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా రాష్ట్రంలోని పేద ప్రజలందరికీ ఆరోగ్య భరోసా దక్కుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఇంటిలో ఉన్న ప్రతి ఒక్కరినీ ఆరోగ్య సమస్యలు ప్రభుత్వ వైద్య సిబ్బంది అడిగి తెలుసుకుంటారని అన్నారు, తరువాత వైద్య శిబిరాల్లో పరీక్షలు చేసి అవసరమైన వారికి మెరుగైన వైద్యాన్ని అందిస్తారనానరు. ఆరోగ్య సమస్యలు తలెత్తితే పెద్దవి కాకుండా, ముందుగానే గుర్తించి వైద్యం అందించి ఆరోగ్య వంతులుగా చేయడం సీఎం జగన్ చేపట్టిన ఆరోగ్య సురక్ష ముఖ్య ఉద్దేశ్యమన్నారు. డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం సేవలను కూడా వివరించారు. అవసరమైన వారు ఈ పథకం కింద ఉచిత వైద్య సేవలను ఏ విధంగా పొందాలో తెలియజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు గ్రామ పెద్దలు అధికారులు పాల్గొన్నారు.

# బకాయి జీతాలు ఇవ్వాలి

రామభద్రపురం, అక్టోబర్ 3 ప్రభాతవార్త



మండలంలోని ఉన్న గ్రీన్ అంబాసిడర్స్ అందరికీ బకాయి జీతాలు ఇవ్వాలని కోరూతూ విజయనగరం జిల్లాలోని గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్న గ్రీన్ అంబాసిడర్స్ 10-14 నెలలుగా జీతాలు ఇవ్వకుండా వెట్టి చాకిరి ప్రభుత్వం చేయించుకుంటుంది. సకాలంలో జీతాలు రాకపోవడం వల్ల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందితో సతమతమవుతున్నాయి. దీనికి ప్రభుత్వమే కారణం ఇదే పద్దతిలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తే చాలా మంది ఇదే మాదిరిగా ఆత్మసైర్థ్యం కోల్పోయే పరిస్థితుల్లోకి వెళ్లటానికి అవకాశం ఇచ్చేనట్లే, వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదరిశ బలస శ్రీనివారావు, పోల్‌రాజు, పరమేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సిహెచ్‌డబ్ల్యు ఉద్యోగాల నియామకాల్లో అవకతవకలు

సాలూరు, అక్టోబర్ 3 ప్రభాతవార్త



మండలంలోని బాగువలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నూతనంగా సి.హెచ్ డబ్ల్యు ఉద్యోగ నియామకాలపై సమగ్ర విచారణ జరపాలని మంగళవారం ఆదివాసి గరిఇజన సంఘం ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్‌కు వినతి పరతం అందజేశారు. అనంతరం ఆదివాసీ గిరిజన సంఘం మండల అధ్యక్షుడు వంతల సుందరరావు మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నూతనంగా ఇటీవల కాలంలో సిహెచ్‌డబ్ల్యు నియామకాలు చట్ట విరుద్ధంగా జరిగాయని, మంజూరైన సిఎస్‌డబ్ల్యు పోస్టులు ఒకే పంచాయతీ చెందిన నాలుగు గ్రామాలకు చెందిన పది మందిని ఎంపిక చేశారని ఆరోపించారు. ఇది సరికాదని పెదపదం పంచాయతీ పెదపదం, బాగువలస, మిర్తివలస పాల మామిడివలస గ్రామాల వారిని మాత్రమే ఎంపిక చేసి మిగిలిన గ్రామాలను వదిలేశారని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కాకుండా అదనంగా మరో నాలుగు సబ్‌సెంటర్లు ఉన్నాయి ఇవేమీ పట్టించుకోకుండా ఇష్టానురాజ్యంగా ఒకే పంచాయతీలో ఉన్నవారికి ఇవ్వడం దారుణమన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు విచారణ జరిపి అవసరం ఉనన అన్ని గ్రామాలకు సిహెచ్‌డబ్ల్యు పోస్టులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కూనేటి చినబాబు, తాడంగి గాసి చిక్కుడు బింగు బర్ల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి సేద్య కషాయాల తయారీ

పాచిపెంట, అక్టోబర్ 3 ప్రభాతవార్త



మండలంలో గురువునాయుడుపేట పంచాయతీలో గల గోగాడవలస గ్రామాల్లో ప్రకృతి సేద్య కషాయాలు తయారు చేస్తుననట్లు మండల వ్యవసాయాధికారికి కె.తిరుపతిరావు తెలిపారు. శపత్ర పంచ పాత్ర జిల్లేడు కషాయం, ఆవుపేట గోత్రం, మూత్రం ఇంగువ ద్రావణాలను మిశ్రమం చేసి ప్రకృతి సేద్య కషాయాలు తయారు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన వ్యవసాయాధికారి కె.తిరుపతిరావు మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో పర్యావరణానికి ఎలాంటి హాని జరగకుండా చీడపీడలను నివారించుకునేందుకు ప్రకృతి సేద్య కషాయాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. దశ పత్ర, పంచపాత్ర కషాయాలు అనిన పంటపై అన్ని రకాల ఆకు తినే, కాయి తినే పురుగులను నివారించడానికి ఉపయోగపడుతుందని అన్నారు. దశపత్ర, పంచపాత్ర కషాయాలు అనిన పంటలపై అన్ని రకాల ఆకు తినే, కాయి తినే పురుగులను నివారించడానికి ఉపయోగపడుతుంద న్నారు. ఈ తయారు చేసిన ప్రకృతి సేద్య కాషాయం ఆరు నెలల పాటు నిల్వ ఉంటుందని తెలిపారు. రసాయన పోటాష్ ఎరువుకు ప్రత్యామ్నాయంగా జిల్లేడు ద్రావణం ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లేడు ఆకులలో ఉన్న లేటెక్స్‌లో ఎన్నో పోషకాలు ఉంటాయని దీనిని కేవలం ఆవు మూత్రంలో నానబెట్టి 24 గంటలు తరువాత వడగట్టి పిచికారి చేసుకోవాలని, ఆవుపేట మూత్రం ఇంగువ ద్రావణం అనిన రకాల తెగుళ్ళకు అన్ని రకాల పంటలపై సర్వరోగ నివారణగా ఉపయోగపడుతుందన్నారు. అనంతరం పాంచాలి, గురువునాయుడుపేట గ్రామాలను ప్రకృతి సేద్య గ్రామాలుగా 2023రబీ సీజన్ నుంచి పరిగి నుంచి కార్యక్రమాలపై విస్తరణ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విఎఎ శ్రీను, ఐసిఆర్‌పిలు రైతులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ విగ్రహానికి తెలుగుదేశం వినతి పత్రం

పార్వతీపురం, అక్టోబర్ 3 ప్రభాతవార్త



తెలుగుదేశంపార్టీ జాతీయ అ ద ్య క ్ ు ల ు నారాచంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ నిరసనలో భాగంగా నియోజకవర్గ ఇన్‌చార్జి బోనెల విజయ్‌చంద్ర, మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్ ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణుల ప్రభుత్వ ఆసుపత్రి కూడలి వద్ద అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేశారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ ఇచ్చిన భారత రాజ్యాంగానికి విలువ ఇవ్వకుండా ఒక నియంతల ప్రవరిస్తున్న జగన్ నుంచి రాజ్యాంగాన్ని రాష్ట్రాన్ని కాపాడాలని ప్రవర్తిసు ్న్న జగన్‌రెడ్డి నుంచి రాజ్యాంగాన్ని, రాష్ట్రాన్ని కాపాడాలని రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ దగ్గర కోరుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్‌చార్జి బమోనెల విజయ్‌చంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో వైకాపా ఆరాచక పాలన సాగిస్తుందని ఎవరైనా ఎదిరిస్తే వారిపై అక్రమ కేసులు బనాయించి, అరెస్టులు చేస్తూ దాడులు దౌర్జన్యాలు చేయడమే పనిగా పెట్టుకుందన్నారు. తమ అదినాయకుడిని అక్రమంగా అరెస్టు చేసి జైల్లో పెట్టారని, రాష్ట్ర మంత్రులు నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని అన్నారు. ఆనాడు గాంధీజీ చెప్పిన సిద్ధాంతం ప్రకారం అన్యాయం ఎప్పటికీ గెలవలేదని చివరికి సత్యమే గెలుస్తుందన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైకాపాకు అంతిమ ఘడియలు ప్రారంభమయ్యాయని జగన్‌కి భస్మాసుర హస్తమని తన పతకాన్ని తానే కోరి తెచ్చుకున్నాడని అన్నారు. రాష్ట్ర ప్రజలందరూ తమ అదినాయకుని అక్రమ అరెస్టు, కక్ష సాధింపు చర్యలను గమనిస్తున్నారని త్వరలోనే వైసిపి ప్రభుత్వం జగన్ దీనికి మూల్యం చెల్లించాల్సి వస్తుందని అన్నారు. రాష్ట్రం బాగుపడుతుందని రాబోయే రోజుల్లో తెలుగుదేశం జనసేన ఉమ్మడి ప్రభుత్వం వస్తుందని దానికి తగ్గట్టుగా నాయకులు కార్యకర్తలు పోరాడాలని పిలుపునిచ్చారు. తమ ఈ నిరసన కార్యక్రమానికి ప్రజలందరూ మద్దతు తెలిపారన్నారు. రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వాన్ని ప్రజలు తరిమి తరిమి కొట్టే రోజు అతి దగ్గరలోనే ఉందన్నారు. తమ అదినాయకుడిని వెంటనే విడుదల చేయాలని ఆయన విడుదలయ్యేవరకు నాయకుడికి కొండంత అండగా నిలబడ్డారని వారందరికీ ధన్యవాదాలన్నారు. ఈ కార్యక్రమంలో గొట్ట వెంకటనాయుడు, చందక దేశాలు, జెజపి నాయుడు, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

# రూ. 63 లక్షలతో రహదారి విస్తరణ పనులు

## శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి

కురుపాం, అక్టోబర్ 3 ప్రభాతవార్త



కురుపాం నియోజకవర్గంలో రహదారులకు పెద్దపీట వేస్తున్న ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి మండలంలో మరో అడుగు ముందుకు వేశారు. మంగళవారం మండలంలో ఉదయపురం పంచాయతీలో 63 లక్షల రూపాయలతో సుమారు 7.5 కిలోమీటర్ల మేర రహదారి నిర్మాణం పనులకు శ్రీకారం చుట్టారు. కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శెట్టి పద్మావతి, జడ్పీటీసీ గొర్లె సుజాత, మాజీ జడ్పీటీసీ అందరవరపు కోటేశ్వరరావు, మండల పార్టీ కన్వీనర్ గౌరి శంకరరావు, మాజీ ఎంపిపి ఇందిరా తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగానే విద్యుత్ లైన్ల మంజూరు

మక్కువ, అక్టోబర్ 3 ప్రభాతవాం



విద్యుత్ అధికారులు నిబంధనలకు లోబడే పనులు జరిపిస్తామంటూ పలికేవారు ఆశించినంత రీతిలో రైతులు మూల్యం చెల్లిస్తే నిబంధనలన్నీ తుంగలో తొక్కేసి పనులు జరిపిస్తారని ఆరోపణలు వెల్లివెత్తుతున్నాయి. అవినీతి దాహానికి ఎందరో రైతులు బలవుతూ వస్తున్నా తప్పనని పరిస్థితి రైతులది. వివరాల్లోకి వెళితే దబ్బ గడ్డ పంచాయతీ పరిధిలోని బోరింగ్‌వలస గ్రామానికి చెందిన గిరిజన రైతు సీదరపు గోద్రు తన పొలంలో విద్యుత్ కనెక్షన్ వేయాలని పలుమార్లు వినతులు పెట్టుకున్న ఫలితం లేకపోయింది. గిరిజనులకు ఎక్కడా విద్యుత్ కనెక్షన్‌లో సబ్సిడీ ప్రభుత్వం ఇవ్వలేదంటూ తెలపడంతో విద్యుత్‌శాఖ అధికారులను ఆశ్రయించారు. తన ఎనిమిది ఎకరాల పొలానికి విద్యుత్ కనెక్షన్లు రెండు ఇవ్వాలని అభ్యర్థించాడు. అప్పటికే పొలంలో ఒక బోరు బావి కూడా తీసి ఉంచాడు. దీనిని పరిశీలించిన విద్యుత్‌శాఖాధికారులు చాలా దూరం నుంచి విద్యుత్ లైన్ తేవాల్సి ఉందని దానికి చాలా ఖర్చు అవుతుందని తెలిపారు.దీంతో గోద్రు తన కుమారుడు రామారావుతో కలిసి రెండు కనెక్షన్లు కోసం సుమారు రెండు లక్షల పది వేల రూపాయలకు విద్యుత్‌శాఖాధికారులతో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ తతంగమంతా గత ఏడాది జూన్, జూలై కాలంలో చోటు చేసుకుంది. అయితే ఇదే కాలంలో ఒప్పందం కుదుర్చుకున్న విద్యుత్‌శాఖ అధికారికి బదిలీ కావడంతో సంబంధిత రైతుకు మరోక బోరు లేకుండానే విద్యుత్ లైను వేసి పరిస్థితి ఏర్పడింది. మండలలో చాలా వరకు ముందుగానే వసూలు చేసి తరువాత విద్యుత్ కనెక్షన్లు వేసే సాంప్రదాయకం కొనసాగుతూ వస్తుందని ఈ వ్యవహారంలో దిగువస్థాయి సిబ్బంది నుంచి ఎగువ స్థాయి ఉద్యోగుల వరకు అంతా వారి వారి శాతాన్ని దృష్టిలో పెట్టుకుని మామూలుగా పనులు కానిస్తారనన ఆరోపణలు ఉన్నాయి.

### పర్యవేక్షణ మామూలే ...

విద్యుత్‌శాఖలో జరుగుతున్న ప్రతి పనిని పరిశీలించి పారదర్శకంగా జరిపించాల్సిన అధికారులు మామూలు మత్తులో జోగుతూ చూసి చూసిచూడన్లు వ్యవహరిస్తుండటంతో ఇలాంటి పనులు రుగుతూ వస్తున్నాయని ఆరోపణలు ఉన్నాయి పనులు తీరును పరిశీలించి లోపాలు జరిగితే సరిదిద్దాల్సిన అధికారులు కూడా వారి కావడంతో ఎలాంటి తప్పులు చేసిన ఫర్వాలేదనన దీమాతో కిందిస్థాయి అధికారుల ఇష్టారాజ్యానికి అందే లేకుండా పోతుందని పలువురు విమర్శిస్తున్నారు. రైతులు అవసరాలను ఆసరాగా చేసుకుని అందిన కాడికి దోచుకుంటున్న పట్టించుకునే వారి లేరని కంచే చేను మేసి విధంగా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు తీరు కూడా ఉందని పలువురు ఆరోపిస్తున్నారు. క్వాలిటీ విజిలెన్స్ వంటి పేరుతో వచ్చే అధికారులు హంగామా తప్ప చేపట్టిన చర్యలేవీ కానరావడం లేదని విమర్శలు వినవస్తున్నాయి. విచారణ చేపడుతున్న అధికారులు పారదర్శకంగా వ్యవహరించి పరిశీలిస్తే మరెన్నో అక్రమాలు వెలుగు చూసి ఆస్కారం కూడా లేకపోలేదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# జగన్ రాజకీయ పతనం ఆరంభం

## టిడిపి నియోజక వర్గ ఇన్‌చార్జ్ బంగార్రాజు

నెల్లిమర్ల, అక్టోబరు 3 ప్రభాతవార్త



రాష్ట్రంలో అనైతిక పాలన సాగిస్తున్న సిఎం జగన్ రాజకీయంగా పతనం ఆరంబమయిందని నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు. చంద్రబాబు అరెస్టు, రిమాండ్‌లను నిరసిస్తూ నెల్లిమర్లలో పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో తలపెట్టిన రిలే నిరాహార దీక్ష శిబిరం 21వ రోజుకు చేరుకుంది. మంగళవారం ఈ శిబిరంలో నగర పంచాయితీ పరిధిలోని 12.13,5వ వార్డులకు చెందిన వందలాది మంది మహిళలు, కార్యకర్తలు, అభమానులు దీక్షల్లో కూర్చున్నారు. శిబిరాన్ని ఉద్దేశించి బంగార్రాజు మాట్లాడుతూ రానున్న ఎన్నికలను దృష్టితో పెట్టుకుని సిఎం జగన్ అక్రమ మార్గంలో మళ్లీ సిఎం పీఠం దక్కించుకునేందుకు ఈ తరహా కుటిల ఎత్తుగడలు వేస్తున్నారని ఆరోపించారు. ప్రజా కోర్టులో జగన్ ఎత్తుగడలు చిత్తు కాకతప్పదని నారాయణస్వామినాయుడు బంగార్రాజు విమర్శించారు. ఈ కార్యక్రమంలో సువ్వాడ రవిశేఖర్, కడగల ఆనంద్‌కుమార్‌తో పాటు పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మహంతి చిన్నంనాయుడు, మాజీ ఎంపిపి కంది చంద్రశేఖరరావు, మాజీ జెడ్‌పిటిసి పతివాడ అప్పలనారాయణ, భోగాపురం, పూసపాటిరేగ మండల కమిటిల అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ, మహంతి శంకరరావు,ఆయా వార్డుల కౌన్సిలర్లు మజ్జి అన్నపూర్ణ, ముడిమంచి లక్ష్మి, వార్డుల నాయకులు మజ్జి ఆదినారాయణ, ముడిమంచి లక్ష్మణరావు, రాజగిరి వాసు,రాజగిరి హారిక,జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, ఎస్‌సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, నగర పంచాయితీ ప్రధాన కార్యదర్శి అవనాపు సత్యనారాయణ, రైతు విభాగం నాయకుడు తాడ్డి సత్యనారాయణ, పద్మశాలి సాధికారిత కమిటి జిల్లా కన్వీనర్ వానపల్లి వీరభద్రరావు,పసుపులేటి గోపి, అట్టాడ శ్రీధర్ (బుజ్జి), తెలుగు యువత మండల అద్యక్షుడు నల్లం శ్రీనివాసరావు, మండల అధికార ప్రతినిధి దన్నాన రామ్మూర్తి, రెడ్డి వేణు,కాళ్ల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి అధినేత చంద్రబాబును తక్షణమే విడుదల చేయాలి :మండల అధికార ప్రతినిధి దన్నాన రామ్మూర్తి

నెల్లిమర్ల, అక్టోబరు 3 ప్రభాతవార్త



టిడిపి అధినేత చంద్రబాబునాయుడును తక్షణమే విడుదల చేయాలని టిడిపి మండల అధికార ప్రతినిధి దన్నాన రామ్మూర్తి డిమాండ్ చేశారు.పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం మండలంలోని ఒమ్మి గ్రామంలో రామ్మూర్తి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా రామ్మూర్తి మాట్లాడుతూ సిఎం జగన్మోహనరెడ్డి చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయించారని అన్నారు. న్యాయం, ధర్మం చంద్రబాబువైపే ఉన్నాయని అన్నారు. త్వరలోనే చంద్రబాబు నాయుడు బేషరతుగా బయటకు వస్తారని అన్నారు. సిఎం కుహనా రాజకీయాలకు భయపడేది లేదని రామ్మూర్తి స్పష్టం చేశారు. రాష్ట్రంలో సిఎం జగన్ నియంత పాలన సాగిస్తున్నారని అన్నారు. ప్రజలు గమనించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

VMRDA విశాఖపట్నం మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ

పత్రికా ప్రకటన

Online No. 1167/0020/LP/VMRDA/2023, తేది. 22-09-2023

ఇందుమూలముగా యావన్మందికి తెలియచేయునదేమనగా M/s Sri Sai KB Developers, Rep.by its Managing Partner శ్రీ కొనరీ చంద్రశేఖర్ మరియు ఇతరులు, విజయనగరం జిల్లా, ద్వారపూడి మండలం మరియు గ్రామం నందలి సర్వే సంఖ్యలు 92/3 Part, 92/4, 92/7 Part, 93/1 Part, 93/2 లో ఎకరములు 5.6188 సెంట్లు గల భూమిని లేఔట్ అనుమతి నిమిత్తము దరఖాస్తు చేసియున్నారు. సదరు దరఖాస్తు ఈ కార్యాలయం ఫైల్ ఆన్‌లైన్ నెం. 1167/0020/LP/VMRDA/2023 నందు పరిశీలన నిమిత్తమైయున్నది.

కావున పైన తెలిపిన లేఔట్ అనుమతి నిమిత్తమై ఎవరికైనను అభ్యంతరములు / సలహాలు కలిగియున్న యెడల ఈ ప్రకటన జారీచేసిన తేదీ నుండి 7 రోజులలోపు వి.ఎం.ఆర్.డి.ఏ కార్యాలయమునకు వ్రాతపూర్వకముగా తెలియజేయవలెను. లేని యెడల ఎట్టి అభ్యంతరములు / సలహాలు లేవని భావించి సదరు దరఖాస్తుపై తదుపరి చర్య తీసుకొనబడునని తెలియచేయుటమైనది.

సం/- మెట్రోపాలిటన్ కమీషనర్, వి.ఎం.ఆర్.డి.ఏ

# ముఖాన్ని మెరిపించే ఫేషియల్ !




ముఖాన్ని అందంగా మెరిపించడానికి వివిధ రకాల ఫేషియల్స్‌కు ప్రయత్నించడం తెలిసిందే ఈ క్రమంలో బాగా ప్రాచుర్యం పొందిన ఫేషియల్స్‌లో ఆక్సిజన్ ఫేషియల్ కూడా ఒకటి. తక్కువ సమయంలో మోమునకు మెరిపించు కోవడానికి ఉపయోగపడే ఈ విధానం ద్వారా చర్మానికి చేకూరే ప్రయోజనాలు కూడా చాలానే ఉన్నాయంటున్నారు నిపుణులు.

**అసలేంటీ ఫేషియల్ ...** అతి తక్కువ సమయంలోనే చర్మానికి మెరుపును అందించడానికి తోడ్పడే వివిధ రకాల ఫేషియల్స్‌లో ఆక్సిజన్ ఫేషియల్ కూడా ఒకటి. ఇందులో భాగంగా గాఢత ఎక్కువగా ఉండే ఆక్సిజన్ పరమాణువులను ముఖం, మెడ వంటి బయటకు కనిపించే భాగాలపై స్ప్రే చేస్తారు. విటమిన్లు, ఖనిజాలు, అత్యవసర పోషకాలు. వివిధ మొక్కల సారం.. వంటి వాటితో కూడిన ఈ స్ప్రే చర్మాన్ని మృదువుగా మార్చడంతో పాటు ముఖం ఆకర్షణీయంగా కనిపించేలా చేస్తుంది. అంతేకాదు చర్మంలోని ప్రది కణానికి ఆక్సిజన్‌ను అందించి లోపలి నుంచి మెరుపును అందిస్తుంది అంటున్నారు నిపుణులు.

**ప్రయోజనాలెన్నో.....** ఎలాగైతే స్వచ్ఛమైన ఆక్సిజన్ మనకు ఆరోగ్యాన్ని అందిస్తుందో.. అలాగే ఆక్సిజన్ ఫేషియర్ కూడా చర్మ ఆరోగ్యాన్ని పెంచి మోముకు అందాన్ని చేకూర్చుతుంది. లైట్, సీరం, మసాజ్.. ఇలా మూడంచెల విధానం ద్వారా చేసే ఈ సౌందర్య చికిత్స వల్ల ఇంకా చాలా ఉపయోగాలే ఉన్నాయట.



- చర్మ సౌందర్యాన్ని పెంపొందించడంలో కొలాజెన్ పాత్ర ఎంత కీలకమో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇది చర్మానికి సాగే గుణాన్ని అందించి వయసు పైబడిన ఛాయలఉ దరిచేరకుండా కాపాడుతుంది. అయితే ఇలా అందాన్ని పెంపొందించుకోవాలంటే చర్మంలో కొలాజెన్ ఉత్పత్తి సక్రమంగా జరగాలి. అందుకు ఆక్సిజన్ ఫేషియల్ ఎంతగానో దోహదం చేస్తుంది.
- ఆక్సిజన్ ఫేషియల్ చర్మంపై పేరుకున్న, జిడ్డు, మలినాలు, మృతకణాలు వంటివి తొలగించడంలో సహాయపడుతుంది. అంతేకాదు.. ఇది మూసుకుపోయిన చర్మరంధ్రాలను తెరిచి చర్మ ఛాయను రెట్టింపఉ చేస్తుంది. అలాగే ఈ పద్ధతి చెంపలకు సహజసిద్ధమైన ఫేష్‌లా కూడా పనిచేస్తుంది.
- కాలుష్యం, వాతావరణ మార్పులు, వంటి వాటి వల్ల చర్మం తేమను కోల్పోవడం సహజమే. ఫలితంగా వివిధ రకాల సౌందర్య సమస్యలు తలెత్తే అవకాశం కూడా ఉంటుంది మరి. అలా జరగకుండా చర్మం తిరిగి తేమను సంతరించుకోవాలంటే అది ఆక్సిజన్ ఫేషియల్‌తోనే సాధ్యపడుతుంది. ఇది చర్మం లోపలలి పొరలకు తేమనఉ అందించడంతోపాటు చర్మపు పిహెచ్ స్థాయుల్ని అదుపులో ఉంచుతుంది. తద్వారా ఎలాంటి సౌందర్యపరమైన సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తపడవచ్చు.
- చాలామంది అమ్మాయిలు ఎదుర్కొనే సౌందర్యపరమైన సమస్యలోన్ల మొటిమలు ప్రధానమైనవి మరి. ఈ సమస్య నుంచి బయటపడేందుకు కూడా ఆక్సిజన్ ఫేషియల్ ఒక చక్కటి మూర్గం.



- . ఎలాంటి చర్మ సమస్యలైన త్వరగా నయం చేసే గుణం ఈ ఫేషియల్‌కు ఉందనడంలో ఎలాంటి సందేహం లేదు.

**ఫేషియల్ తర్వాత ఈ జాగ్రత్తలు....** సాధారణంగా ఫేస్‌ప్యాక్, ఫేషియల్ చేసుకున్నప్పుడు కొన్ని జాగ్రత్తలు పాటించాలి. అప్పుడే సరైన సౌందర్య ప్రయోజనాలను పొందగలుగుతారు. అలాగే ఆక్సిజన్ ఫేషియల్ చేయించుకున్న తర్వాత కూడా కొన్ని జాగ్రత్తలు పాటించాలి.

- . ఆక్సిజన్ ఫేషియల్ చేయించుకున్న తర్వాత చర్మానికి ఎండ తగలకూడదు. కాబట్టి, బయటకు వెళ్లినప్పడఉ చర్మాన్ని వస్త్రంతో కవర్ చేసుకోవాలి. కుదరకపోతే సన్‌స్క్రీన్‌ను అప్లై చేసుకోవచ్చు. అలాగే చర్మంపై డస్ట్ పడకుండా జాగ్రత్త పడాలి.
- . ఈ ఫేషియల్ తర్వాత కనీసం 6 నుంచి 7 గంటల వరకు రోజువారీ స్కిన్ కేర్‌కు దూరంగా ఉండాలి. ఒక రోజు వరకు చర్మానికి బ్లీచ్ ఉపయోగించకూడదు.
- కొన్ని సందర్భాల్లో జుట్టు ముఖానికి తగులుతుంది. దీనివల్ల కూడా ఫేషియల్ ప్రయోజనాలు దక్కవు. కాబట్టి, జుట్టు ముఖానికి తగలకుండా ముడి వేసుకోవాలి. అలాగే కొన్ని గంటల వరకు ఎలాంటి మేకప్ వేసుకోకూడదు.
- పడుకునేటప్పుడు శాటిన్ పిల్లో కవర్లను ఉపయోగించడం మంచిది. ఇవి మృదువుగా ఉండడం వలన్ల చర్మంతోపాటు జుట్టుకు పలు ప్రయోజనాలు చేకూతాయి. ఇక కొన్ని రోజుల వరకు కెవమికల్ పీల్ ఉపయోగించక పోవడం ఉత్తమం. ❑

# వినూత్న బోధనతో జాతీయ అవార్డు

**జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా భారత ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు అందించడం పరిపాటే ప్రతి సంవత్సరంలాగే ఈ ఏడాది కూడా ఈ పురస్కారానికి 75 మందిని ఎంపిక చేశారు. ఈ అవార్డు గ్రహీతల్లో 21 మంది మహిళా టీచర్లున్నారు. వారిలో ఎపి, తెలంగాణల నుంచి ఒక్కొక్కరికి చొప్పున మహిళా ఉపాధ్యాయులు ఈ అవార్డు అందుకున్నారు.**

**పాఠాలే పాటలుగా..** సాధారణంగా పిల్లలకు టీచర్ అంటే ఒక రకమైన భయం ఉంటుంది. ఈభయంతోనే టీచర్ వస్తుందనగానే తరగతిలో ఎక్కడి వాళ్లక్కడ కూర్చుండిపోతారు. కానీ మురహరరావు ఉమాగాంధీ అనే టీచర్ మాత్రం స్కూల్లోకి అడుగుపెడుతుందనగానే..పిల్లలంతా ఆమె చుట్టూ చేరిపోతారు. ఎందుకో తెలుసా.. ఆమె ఆసక్తిగా చెప్పే పాఠాలు నేర్చుకోవడానికి! ఆమె అన్నా, ఆమె వినూత్న విద్యాబోధన అన్నా విద్యార్థులకు అంత ఇష్టం మరి! ప్రస్తుతం విశాఖపట్నం లోని జివిఎంసి శివాజీనగర్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తోన్న ఆమె. పాఠాల్ని పిల్లలకు ఇష్టమైన పాటలుగా మార్చి విద్యా బోధన చేస్తున్నారు. పిల్లలు చేసే అల్లరి పనులు, చిలిపి చేష్టల్ని గమనిస్తూ.. వాటిని పాటలుగా మార్చి పిల్లలు ముందు పాడి వినిపిస్తున్నారు. ఈ క్రమంలోనే చిన్నారుల్లో పాఠాలు నేర్చుకోవాలన్న ఆసక్తి పెరగడం గుర్తించారామె. గత 12 ఏళ్లగా ఇదే తరహాలో విద్యా బోధన చేస్తోతన్న ఉమాగాంధీ 2014లో జిల్లా స్థాయిలో 2019లో రాష్ట్ర స్థాయిలో 'ఉత్తమ ఉపాధ్యాయురాలి'గా అవార్డులు అందుకున్నారు. ఇప్పుడు 'జాతీయ ఉత్తమ ఉపాధ్యాయురాలి' పురస్కారం కూడా ఆమెను వరించింది. మా నాన్న స్ఫూర్తితో టీచర్ వృత్తిలోకి వచ్చాను. ఆయన కూడా పిల్లలకు ఆసక్తికరంగా విద్యాబోధన చేసేవారు. నేనూ అలాగే పిల్లలకు పాఠాలు చెప్పాలనుకున్నా. సీరియస్‌గా పాఠాలు చెప్తే వాళ్లు వినరు. అందుకే వాటిని పాటల రూపంలోకి మార్చి పాడి వినిపిస్తున్నా. ఇలా పుసనతకంలోని పాఠాలే కాదు. స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవాలు. జాతీయ వేడుకలు, వంటి ప్రత్యేక సందర్భాల్నీ పాటలుగా మలిచి విద్యార్థులకు వాటి గురించి సులభంగా అర్థమయ్యేలా చేసునతన్నా. మరోవైపు విద్యార్థులు చురుగ్గా, ఆరోగ్యంగా ఉండేందుకు వారితో యోగా, ధాన్యం చేయిస్తున్నా.. అంటోన్న ఉమాగాంధీ..పిల్లల కోసం పలు పుస్తకాలఉ కూడా రాశారు.

2010లో ఎంఫిల్ చేసి గోల్డ్ మెడల్ అందుకున్న ఆమె. 2016లో డాక్టరేట్ పొందారు. పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నిషేధంపై ప్రజల్లో చైతన్యం కలిగించేలా పాటలు, రాసి, పాడిన ఆమెను.. జీవిఎంసి గతేడాది స్వచ్ఛ పురస్కా రంతో సత్కరించి గౌరవించింది.



**బాలికల సంఖ్యను పెంచి...** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధన ఉండదనేది చాలామంది భావన. ఈ ఆలోచనను తుడిచి పెట్టేస్తున్నారు నూగూరి అర్చన. మంచిరాలయల జిల్లా రెబ్బెనపల్లి ప్రాథమిక ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా పనిచేస్తోన్న ఆమె. స్కూల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడంలో సఫలీకృతురాలయ్యారు. ఉన్నట్లుండి బడి మానేస్తోన్న చిన్నారుల సమస్యల్ని తెలుసుకొని.. వాటిని పరిష్కరించడంలో పాటు, ఆయా పిల్లల తల్లిదండ్రుల్ని ఒప్పించి.. విద్యార్థుల్ని తిరిగి పాఠశాలలకు రప్పిస్తున్నా రామె. ఇలా 34 మంది పిల్లలున్న ఆ పాఠశాల విద్యా ర్థుల సంఖ్యను 275 మందికి పెంచారు అర్చన. వీరిలో 103 మంది బాలికలు న్నారు.



2000 నుంచి ఇదే స్కూల్లో టీచర్‌గా పనిచేస్తోన్న ఆమె. తన జీతం నుంచి 25 శాతం గిరిజన పిల్లల అభివృద్ధికి కేటాయిస్తున్నారు. ఈ క్రమంలో కరాటే, డ్యాన్స్, పెయింటింగ్.. వంటి అంశాల్లో పట్టున్న నిపుణులతో తమ స్కూల్ విద్యార్థులకు ఆయా మెలకకువలు నేర్పించడంతో పాటు.. రోడ్డు, రవాణా సదుపాయాల్లేక బడి మూనేస్తోన్న గిరిజన చిన్నారఉల కోసం ప్రత్యేకంగా ఆటోలు ఏర్పాటుచేసి.. వారి చదువుకు ఊతమిస్తు న్నారు. తమ స్కూల్లో చదివిన పిల్లలు. ప్రభుత్వ బోర్డింగ్ స్కూళ్లు. జవహర్ నవోదయ విద్యాలయాల్లో సీటు సంపాదించేందుకు వీలుగా.. ముందు నుంచే వారికి సంబంధిత శిక్షణను ఇప్పిస్తున్నారు అర్చన. ప్రస్తుతం పిహెచ్‌డి చేస్తోన్నారు ఆమె. ❑

## చెలి చిట్కా



ఎంత ముచ్చటపడి చేయించు కున్నా.. కప్ బోర్డులు కొద్ది కాలానికే కళ తప్పినట్లుగా తయారవు తాయి కదా! ఒక గిన్నెలో కొబ్బరి నూనె తీసుకుని, వస్త్రంతో తుడవండి. మళ్లీ కొత్తవాటిలా మెరిపి పోతాయి. ❑

# మంచే అయినా మించొద్దు !

ఆరోగ్యంపై ఆసక్తి.. ఇన్‌ఫ్లుయెన్సర్ల ప్రభావం వెరసి రకరకాల విత్తనాలు డైట్‌లో చేసుకోవడం ఇప్పుడు మామూలైంది. తినడం మంచిదే! అయితే మోతాదు మించితే అనారోగ్యాలకి దారితీస్తాయంటారు నిపుణులు.

**అవిసెలు :** వీటిల్లోని ఫైటో ఈస్ట్రోజెన్ హార్మోనుల్లో అసమతుల్యతను సరిచేస్తుంది నెలసరి తేడాలు, అధిక బరువు, గర్భధారణ సమస్యల్ని క్రమబద్ధీకరిస్తుంది. అయితే వీటిని స్పూనుకి మించి అతీసుకోకూడదు. లేదంటే వీటిలో కొద్ది పరిమాణంలో ఉండే సయానోజెనిక్ గ్లైకోసైడ్స్ మెటబాలిజంను దెబ్బతీస్తాయి.

**పొద్దుతిరుగుడు ...** వీటటిలోని ఒమెగా 6 ప్యాటటీ యాసిడున్ల శరీరానికి ఎంత మేలు చేస్తాయో మోతాదు పెరిగితే రక్తపోటుకి కారణమవుతాయి. వీటినీ మితంగానే తినాలి.

**నువ్వులు :** నెలసరి మొదలయ్యాక అమ్మాయిలకు ఎక్కువ ఇచ్చే వాటిలోన్ల ఇదీ ఒకటి. దీనిలోని ఒమెగా 6 ఫ్యాటీ యాసిడ్‌లకు కాలిషి యం అందిస్తాయి. మెగ్నీషియం, ఇతర మిటమిన్ల రక్తవృద్ధికి సాయపడతాయి. నెలసరి సమయంలో ఇచ్చే అజీర్తికీ మంచి మందు తక్షణ శక్తినీ ఇస్తాయి. వీటిని రోజూ ఒకటిన్నర స్పూను వరకూ తతీసుకోవచ్చు ❑



# చదువుతుంటే నిద్రొస్తుందా..

పిల్లలు ఎంతసేపైనా అల్లరి చేస్తారు. పుస్తకం తీయమంటే మాత్రం నిద్ర వస్తోందని చెబుతారు. పుస్తకంపైనే తూలిపడుతుంటారు. మీ ఇంట్లోనూ ఇదే పరిస్థితా? అయితే ఈ చిట్కాలు చూడండి.

- చదివేటప్పుడు నిటారుగా కూర్చోవాలి. దేనికీ చేరబడకూడదు. మంచం. సోఫాల మీద కూర్చోని చదివితే ఆ సౌకర్యానికి తెలియకుండానే నిద్రొచ్చేస్తుంది. అందుకే వవారు చదువుకునే స్థలం వీటికి దూరంగా ఉండాలి. ప్రత్యేకంగా ఓ బల్లను కానీ, చదువుకునే గదిని కానీ కేటాయిస్తే మంచిది.
- టివి శబ్దాలు, ఫోన్లు, ల్యాప్‌టాప్‌ల దగ్గరగా పుస్తకం పట్టుకుని కూర్చోనివ్వొద్దు. ఒక్క పది నిమిషాలు మమ్మీ అని మిమ్మల్ని ఒప్పించి రోజంతా వాటికి అతుక్కు పోతారు. అందుకే వీటికంటూ ప్రత్యేకంగా సమయానినన పెట్టుకో మనండి.



- రాత్రి పూట బోరింగ్ అనిపించే అంశాలు, సబ్జెక్టులు ఆసక్తిగా ఉండవు. అదే నచ్చిన వాటిని ఎంపిక చేసుకుని పుస్తకం పట్టుకుంటే ఎక్కువసేపు చదవొచ్చు.
- వేరే పుస్తకం పక్కన పెట్టుకుని రన్నింగ్ నోట్స్ రాసుకుంటే చదివింది గుర్తుంటుంది. రాయడం ఎక్సర్‌సైజ్ వల్ల నిద్రా దరిచేరదు. అందుకే ఈ అలవాటు తప్పనిసరి చేయాలి.
- చదివేటప్పుడు కునుకు రాకుండా ఉండటానికి ప్రొటీన్ బార్లు, చాక్లెట్లు, నట్స్ అందుబాటులో ఉంచండి. వీటివల్ల శరీరం తొందరగా నిసరదావస్థలోకి జారకోదు. వీటిని తినడం వల్ల శక్తి లభిస్తుంది. నిద్రపోయే ముందు తప్పకుండా బ్రష్ చేసుకోమనండి. ❑

# ఈ కాలంలో తినాల్సిన పండ్లు

**వర్షాకాలంలో** వచ్చే వ్యాధుల్ని ఎదుర్కొనేందుకు వ్యాధి నిరోధక శక్తిని పెంచే కొన్ని ప్రత్యేక పండ్లు తినాలి. చాలా మంది వర్షాకాలం వచ్చిందంటే చాఆ గరం గరం సమోస, మిర్చి బజ్జీలు లాగించాలి అనిపిస్తుంది. అయితే వర్షాకాల సీజన్‌లో రోగనిరోధక శక్తి పెంచుకునేం దుకు కొన్ని ప్రత్యేక పండ్లు తినాలి వర్షాకాలంలోవచ్చేవ్యాధులనుదూరంగాఉంచేందుకు మనకు అందుబాటులో ఉండే ఈ పండ్లు దోహదపడుతాయి

**నేరేడు :** వర్షాకాలంలో ఎక్కువగా దొరికేవి నేరేడు పండ్లు. నేరేడును పండ్లలో రాజు అని కూడా అంటారు. ఇందులో కేలొరీలు తక్కువగా ఉంటాయి. ఇనుము, ఫోలేట్, పొటాషియం విటమిన్లు అధికంగా ఉంటాయి. బరువు తగ్గాలనుకునే వారు నేరేడును తీసుకోవాలి. అజీర్తి సమస్యను ఇవి తగ్గిస్తాయి.

**దానిమ్మ :** రోగనిరోధక శక్తి పెంచడంలో దానిమ్మ కీలక పాత్ర పోషిస్తుంది. పిల్లల నుంచి పెద్దల వరకూ అందరూ రోజూ ఓ పండు తింటే ఆరోగ్యంగా ఉంటారు.



**యాపిల్:** వర్షాకాలంలో జీవక్రియల రేటు కాస్త నిదానంగా ఉంటుంది. దీంతో శరీరం కూడా చురుగ్గా ఉండదు. కావున యాపిల్ ముక్కలు తింటే ఆరోగ్యంగా, చురుగ్గా కూడా ఉంటాం.

**అరటి :** అరటిలో విటమిన్లూ, మిన రల్స్ అధికంగా ఉంటాయి. జీర్ణ వ్యవస్థ ను శుభ్రం చేసే శక్తి అరటికి ఉంది. అజీ ర్తి సమస్య ఉండదు. పిల్లలకు రోజూ ఓ పండు తిని పించాలి. దీంతో శరీ రానికి శక్తి అందడమే కాదు. పొట్ట నిండిన భావన కూడా కలుగుతుంది.

**బొప్పాయి:** విటమిన్ 'సి' అధికంగా లభించే బొప్పాయి కూడా రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. వానాకాలంలో వచ్చే అనారోగ్య సమస్యలను దూరం చేస్తుంది. ఇందులో పీచు ఎక్కువ. అయితే బొప్పాయిని మితంగా తీసుకుం టేనే మంచింది. ❑

# అష్ట మహిషులు



శ్రీకృష్ణునికి అష్ట మహిషులు భార్యలు. అష్ట అంటే ఎనిమిది మంది. వీరి ఎనిమిది మంది గురించి పురాణాలలో ప్రస్తావన ఉంది. కృష్ణునికి అష్టమహిషులే కాక వారితో కలిపి పదహార వేల నూట ఎనిమిది (16108) మంది భార్యలు కలరు. వీరందరితోనూ శ్రీకృష్ణుడు సమానమైన భాగమును పంచుకున్నాడు. తన దైనందిన జీవితంలో ఎవరికీ, ఎప్పుడూ ఏ కష్టం రాకుండా లాలించి, పాలించిన శ్రీకృష్ణుడు ఒక్కడే. ప్రధానమైన విషయాలు అష్టమహిషులతో చర్చించినా అందరిని సమానంగా చూశాడు. అష్టమహిషులు ఎవరనగా 1.రుక్మిణి, 2. సత్యభామ, 3. జాంబవతి, 4 నాగ్నజితి, 5. కాళింది, 6. లక్ష్మణ, 7. మిత్రవింద, 8. భద్ర. వీరందరికి సంతానం కలిగినా, మిగిలిన పదహారు వేల నూరు మందికి కూడా ఒక్కొక్కరికి పదిమంది పుత్రులు కలరు. శ్రీకృష్ణుడు ఆత్మ సంతృప్తుడు. ఆయన ఎవరికి లోబడి ఉండలేదు. ఆదర్శ ప్రాయుడైన భర్తగా ప్రవర్తిస్తూ అందరిని అలరించుచుండెను. శ్రీకృష్ణుని ప్రతి ఒక్కరూ తమకే విధేయుడని తలంచుచుండిరి. కానీ శ్రీకృష్ణునికి ఎవరి పట్ల ఆకర్షణ లేదు. అందరితోనూ సమ యోచితముగా లౌక్యంగా మసలుకొనే వారు.



ఏకకాలంలో అందరి హృద యాలలోను తిష్టవేసి ఆదరాభి మానా లు పొందారు. శ్రీకృష్ణుని భార్య లకు దాసీలున్ననూ, శ్రీకృష్ణుడు వారి గృహ ములకు వెళ్ళినప్పుడు వారి భార్యలే కృష్ణునికి ఘనస్వాగతమిచ్చి ఆదరించి, ప్రేమించేవారు. అందరి స్వాగతసత్కార ములను ప్రీతితో అందుకుని పదహారు వేల నూట ఎనిమిది మందిని సంతుష్టులను చేసింది. శ్రీకృష్ణ పరమాత్ముడే ఆయన అష్టమ హిషులకే భర్త అనడం సరికాదు. ❑

ఆధ్యాత్మికం

# షాపింగ్‌కు వెళుతున్నారా..

**అవసరం ఉన్నప్పటి కన్నా, బోర్ కొట్టినప్పుడు సరదాగా షాపింగ్ అంటూ కాలు బయటపెడుతుంటాం. ఈ అలవాటుతో అనవసర ఖర్చుల బారిన పడతాం.** ఇలా జరగకుండా ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. ఇంటికి కావలసిన లేదా వ్యక్తిగత, పిల్లల అవసరాలకు షాపింగ్ చేయాలను కుంటే ముందుగా ఓ పట్టిక తయారుచేయాలి. అందులో అతనయవసరమైన వాటికి ప్రాధాన్యం ఇవ్వాలి. వచ్చే నెలలో కూడా తీసుకోవచ్చు. అనే వాటిని పట్టిక నుంచి కొట్టేయాలి. దాంతో కొనాల్సిన వస్తువుల సంఖ్యతోపాటు అదనపు ఖర్చుకు కళ్లెం వేయొచ్చు. అలాగే పట్టికలోని వస్తువులన్నీ ఒకేచోట దొరికితే మరీ మంచిది. పదిచోట్ల తిరుగఉతున్నప్పుడఉ కొత్త మోడల్స్ దుస్తులు లేదా యాక్సరీస్ వంటివి. అప్పటికి అనవసరమైనవి మనలలినన ఆకర్షిస్తాయి. దాంతో వాటినీ కొనాలనిపిస్తుంది. ఇదది ఖర్చును పెంచుతుంది. ముఖ్యమైన వాటిని మిస్ అవుతాం.



**బడ్జెట్‌తో...** బజారుకెళ్లేటప్పుడు బడ్జెట్ తప్పనిసరి. దానిని దాటకుండా జాగత్తపడుతూ షాపింగ్ చేయగలగాలి. ప్రతి నెలా ఆదాయం నుంచి ఇంటికి, పిల్లలకు కావాల్సిన వస్తువుల కోసం తీసిన నగదు నుంచి కొంత వీలైతే పొదుపు చేయాలి. ఇందుకు 50-30-20 నియమాన్ని పాటించాలి. 50% సామాన్లకు, 30 శాతాన్ని పిల్లలఽకు కావాల్సినవవి ఇప్పించడంతో షాపింగ్ ముగించాలి. బయటి ఆహారం కాకుండా వీలైనంత ఇంటి భోజనానినన పిల్లలఽకు అలవాటు చేస్తే ఆరోగ్యం సొంతమవుతుంది. ఖర్చు కూడా తగ్గుతుంది. మొత్తంపై 20 శాతాన్ని మిగల్చగలిగితే అనుకోకుండా ఎదురయ్యే అత్తయవసరాలకు వాటిని వినియోగించొచ్చు. లేదా పొదుపు ఖాతాలో చేర్చొచ్చు. నెలనెలా కట్టేయొచ్చనే ఆలోచనతో క్రెడిట్ కార్డు వంటివి వినియోగించకపోవడం మేలు. అప్పటికి అవసరం తీరినా, ఆ తర్వాత కార్డులో చెల్లించాల్సిన నగదుపై వడ్డీ, ఇతర చార్జీలు భారంగా మరే ప్రమాదం ఉంది. ❑

## జి.పి.డి.పి తయారు చేయుటకు గ్రామసభ : ఏపీఎం పైడి కూర్మారావు

ఆమదాలవలస, అక్టోబర్ 3 ప్రభాతవార్త



మండలంలో గల అన్ని గ్రామ పంచాయతీల్లో షెడ్యూలు ప్రకారం సర్పంచ్ అధ్యక్షతన జరుగుతున్న గ్రామ సభలలో ఎక్కువ మంది మహిళలు, ఉపాధిహామీ కూలీలు, చిన్న, సన్నకారు రైతులు భాగస్వామ్యంతో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు తయారు చేస్తున్నట్లు వైఎస్సార్ క్రాంతి పదం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. మంగళవారం చిట్టివలస గ్రామ పంచాయతీలో సర్పంచ్ ప్రతినిధి గుజ్జల లక్ష్మణరావు అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామ పంచాయతీలో పారిశుధ్యం, త్రాగునీరు, వీధి దీపాలు, మురుగునీటి యాజమాన్యం, మంచినీటి చెరువులు, పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, ఆరోగ్య కేంద్రం దేవాలయం మొదలగు ప్రజా ఉపయోగ కేంద్రాలకు సౌకర్యాల కల్పనతో పాటు మానవ వనరుల అభివృద్ధి కోసం సామాజిక కార్యక్రమాలపై అవగాహనతో పాటు ప్రభుత్వ పథకాలు వాటికి సంబంధించిన అర్హతలు గురించి వివరించారు. సర్పంచ్ లక్ష్మణరావు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో అందరి సహకారంతో కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ లీడర్ బమ్మిడి అచ్యుత్, పంచాయతీ కార్యదర్శి రాంబాబు, రైతు సంఘాల కోఆర్డినేటర్ రామప్పుడు, ఫీల్డ్ అసిస్టెంట్ రామారావు, విఓఎ గురుమూర్తి, గ్రామ సంఘం ప్రతినిధులు, ఉపాధిహామీ కూలీలు, రైతులు పాల్గొన్నారు.

## రామచంద్రాపురంలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం

ఆమదాలవలస, అక్టోబర్ 3 ప్రభాతవార్త



ఆమదాలవలస మండలం రామచంద్రాపురంలో ఆర్బిఐ ఆదేశాల మేరకు యూనియన్ బ్యాంక్ సౌజన్యంతో ఎస్ఎస్టి వారి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం జరిగింది. సైబర్ మోసాల కోసం టోల్ఫ్రీ నెంబరు 1930, పిఎంజెజెవై, పిఎంఎస్బివై ఇన్సురెన్సుల కోసం బ్యాంక్ ఇంటిగ్రేటెడ్ అంబుడ్స్మన్ టోల్ఫ్రీ నెంబర్ 14448 నెంబర్కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎటిఎం కార్డ్స్ వలన కలిగే ఉపయోగాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం టి.కూర్మారావు, సీసీ రామప్పుడు, సిసి ఉమాలక్ష్మి, సిఎఫ్ గాయత్రి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని సిఎఫ్ఎల్ సిబ్బంది సిహెచ్.వెంకటేష్ (చిన్ను), రామారావు నిర్వహించారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం

ఆమదాలవలస, అక్టోబర్ 3 ప్రభాతవార్త



జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు వరంలా మారుతుందని ఎంపిడిఓ ఎస్.వాసుదేవరావు అన్నారు. మండలంలో కలివరం గ్రామంలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో 232 మంది వైద్య పరీక్షలు నిమిత్తం టోకెన్లు జారీ చేయగా 312 మంది వైద్య పరీక్షలకు హాజరయ్యారు. రోగులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. మెరుగైన వైద్యం కోసం 11 మంది రోగులను రిఫర్ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామాల్లో నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను రోగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్పొరేట్ తరహా వైద్య సేవలు ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు మెట్ట స్రవంతి, బాలచందర్, ఈఓపిఆర్డి డి.గోవిందరావు, పంచాయతీ కార్యదర్శి హరీష్ పాల్గొన్నారు.

## ప్రజారోగ్యంపట్ల అత్యంత శ్రద్ధ జగనన్న లక్ష్యం

పాతపట్నం, అక్టోబర్ 3 ప్రభాతవార్త



ప్రజారోగ్యం పట్ల అత్యంత శ్రద్ధ జనగన్న లక్ష్యమని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలం బూరగాం, సీతారాంపల్లి, బోరుభద్ర గ్రామ సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ అత్యంత ఖరీదైన వైద్యం, వైద్య పరీక్షలు ఇంటి వద్దకే అందించే విధానం అద్భుతమని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, మండల సచివాలయ కన్వీనర్ ఏనుగుతల సూర్యం, వైసీపీ విభాగం ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు గురాడి అప్పన్న, వీవర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మంచు చంద్రయ్య, సర్పంచ్ ప్రతినిధులు సవిరిగాన శ్రీనివాసరావు, ధర్మాన కుమార్రెడ్డి, ఎంపీటీసీ అప్పో, ప్రహ్లాద పొలై, ఎం.తాతయ్య మాస్టర్, తహశీల్దార్ రవికుమార్, వైద్యులు డాక్టర్ సదాశివ, ఎంపీడీఓ జయంతి ప్రసాద్లతో పాటు సచివాలయం సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులు భూసారా పరీక్ష తప్పనిసరిగా చేయించుకోవాలి

పాతపట్నం, అక్టోబర్ 3 ప్రభాతవార్త



ప్రతి రైతు తన పొలంలో భూమి సారాన్ని పరీక్ష చేయించుకోవాలని సెంచూరియన్ యూనివర్సిటీ వ్యవసాయ విభాగం విద్యార్థులు తెలిపారు. మండలం సీతారాంపల్లి గ్రామంలో జరుగుతున్న మినీ కిషన్ మేళా కార్యక్రమంలో రైతులకు భూసార పరీక్షలు గూర్చి అవగాహన కల్పించారు. పరీక్ష ద్వారా పంట సేద్యం సమయంలో ఎరువులు ఏ మోతాదులో వేయాలి, ఎటువంటి ఎరువులు వేయాలి, ఏ పంటలు వేసుకోవాలి అనే విషయాన్ని తెలుస్తుందని తద్వారా తక్కువ ఖర్చుతో తక్కువ దిగుబడి రైతు పొందవచ్చని రైతులకు మౌనిక, హేమ, పావని, వేణు, ఉమాలక్ష్మీ, అనూష, వైదేహి, స్రవంతి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, సెంచూరియన్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కలమటకు హౌస్ అరెస్ట్

పాతపట్నం, అక్టోబర్ 3 ప్రభాతవార



తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా సోమవారం జిల్లా కేంద్రంలో పార్టీ ఆదేశాల మేరకు చేపట్టనున్న నిరసన ర్యాలీకి వెళ్లనీయకుండా పాతపట్నం మాజీ శాసనసభ్యులు కలమట వెంకటరమణమూర్తిని మాతలలో కొత్తూరు పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు.

## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకులంలో జిల్లా సమన్వయాధికారి ఆకస్మిక తనిఖీ

పాతపట్నం, అక్టోబర్ 3 ప్రభాతవార్త



పాతపట్నంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకులంను మంగళవారం జిల్లా సమన్వయ అధికారి బాలాజీ నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. విద్యార్థినులు యొక్క భోజనాలను పరిశీలించడం జరిగింది. 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడి రానున్న పబ్లిక్ పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. అదే విధంగా ఉపాధ్యాయుల యొక్క త్రైమాసిక పరీక్ష పేపర్ల మూల్యాంకన తీరును సమీక్షించడం జరిగింది. 10వ తరగతి విద్యార్థిని బేబీ సైలు ఇంట్రాక్టివ్ పానల్ బోర్డు ఉపయోగించి హృదయం గురించి వివరించగా సబ్జెక్ట్ ఎక్స్పెర్ట్ బమ్మిడి అప్పారావుతో కలిసి పరిశీలించి విద్యార్థినిని ప్రశంసించడం జరిగింది. ఉపాధ్యాయులందరూ సిలబస్ పూర్తి చేసి 10వ తరగతి, ఇంటర్మీడియెట్ నందు మెరుగైన ఫలితాలు వచ్చే విధంగా కృషి చేయాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. ప్రిన్సిపాల్ ఆర్.వి.కృష్ణతార, కంచిలి ప్రిన్సిపాల్ బి.అప్పారావు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష బృహత్తర కార్యక్రమం : ఎమ్మెల్యే రెడ్డి శాంతి

హిరమండలం, అక్టోబర్ 3 ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ప్రజారోగ్య సంక్షేమానికి ప్రతి ఇంటికి వైద్య సేవలు అందించే బృహత్తర కార్యక్రమమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అని పాతపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మంగళవారం మండలంలోని గులుమూరు పంచాయతీ గుమూరు సచివాలయం ఆవరణలో జగనన్న వైద్య ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెడ్డి శాంతి వైద్య శిబిరంను అంగన్వాడీ స్టాల్స్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శాంతి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్షను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని, విద్య, వైద్యం మొదటి ప్రాధాన్యతగా జగనన్న ప్రభుత్వం ప్రజల మన్ననలు పొందుతుందని తెలిపారు. ఎమ్మెల్యే వెంట అధ్యక్షులు మీసాల వెంకటరామకృష్ణ, పిఎసిఎస్ అధ్యక్షులు అందవరం వెంకటసురేష్, ఎంపీటీసీ బెవర గంగాధర్, బి.సాయిమోహన్, సర్పంచ్ సుంకరి కోటేశ్వరరావు, ఉపసర్పంచ్ కలమట శ్రీదేవి, సర్పంచ్లు ఎం.చిన్నయ్య, వంజరాపు చిరంజీవి, వారణాసి సింహాచలం, కె.ఫాల్గుణరావు, పాండ్రింకి మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## ఓ..! ఆదివాసి..! నీకు రాజ్యాంగ రక్షణ ఎక్కడ..?

పాతపట్నం, అక్టోబర్ 3 ప్రభాతవార్త



పాతపట్నం మండల కేంద్రంలో గల పాతపట్నం ఆదివాసి భవనంలో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో ఆదివాసీ గిరిజన చైతన్య వేదిక మండల అధ్యక్షులు జన్ని సంజీవ్, గిరిజన ఐక్యవేదిక మండల అధ్యక్షులు బరండి గోపాలరావు, జిల్లా ఏజెఎసి, ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో మంగళవారం అన్ని ఆదివాసీ సంఘాల నాయకులు, వివిధ శాఖల ఉద్యోగులు, ఆదివాసీ రాజకీయ నాయకులు సమావేశం జరిపి అసెంబ్లీలో బోయ, వాల్మీకి తీర్మానంపై అభిప్రాయాలు వ్యక్తం చేయుటకు పాతపట్నం గిరిజన భవన్లో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో ఉన్న అన్ని జిల్లా, మండల ఆదివాసీ సంఘాల నాయకులు, ఆదివాసీ మేధావులు, రాజకీయ ప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సమాజాన్ని ప్రభావితం చేసే అంశాలు ఏ రాజకీయ పార్టీలు తీసుకున్న దానిని వెనక్కి తీసుకోవాలని, అలాగే జీఓ నెంబర్ 469 వెంటనే రద్దు చేయాలని కోరారు. నేటి వైసీపీ ప్రభుత్వానికి రెండుసార్లు నీ వెంట ఆదివాసులు ఉంటే, ఇదేనా మీరు ఆదివాసీలకు ఇచ్చే ప్రాధాన్యత అని సంఘాల నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. జిల్లా ఉండే ఆదివాసులతో త్వరలో జిల్లా స్థాయి రాజకీయ సంబంధించిన సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వాలు ఆదివాసీలకు చేస్తున్న అన్యాయాలను ఎండగడతామని, అలాగే చీమల దండులా గ్రామ గ్రామాలకు, గడపగడపకు వెళ్లి నేడు వైసీపీ ప్రభుత్వం ఆదివాసులు చేస్తున్న అన్యాయంపై తెలియజేసి ఆదివాసులు అండగా ఉండే ప్రభుత్వాన్ని ఎన్నుకుంటామని ఆదివాసీ సంఘాల నాయకులు మేధావులు వివిధ పార్టీల రాజకీయ ప్రతినిధులు చర్చించడం జరిగింది.

## అగ్ని అస్త్రం తయారీ విధానంపై ప్రకృతి వ్యవసాయ రైతులకు అవగాహన

కొత్తూరు, అక్టోబర్ 3 ప్రభాతవార్త



కొత్తూరులోని సారిపల్లి వీధిలో గల ఎన్పిఎం షాపు వద్ద మంగళవారం మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ ఆధ్వర్యంలో పలువురు ప్రకృతి రైతులకు అగ్ని అస్త్రం తయారీ విధానంపై అవగాహన కల్పించారు. ఈ మేరకు 20 లీటర్ల అగ్ని అస్త్రాన్ని తయారు చేసినట్లు ఎంటి సూర్యనారాయణ స్థానిక విలేకర్లకు తెలిపారు. ప్రస్తుతం వంగ, చిక్కుడుకు కాయ తొలుచు పురుగు ఉన్నట్లు రైతులు మాస్టర్ శిక్షకులు సూర్యనారాయణకు తెలియజేశారు. అయితే వాటి నివారణకు అవసరమైన అగ్నిఅస్త్రాన్ని తయారీకి అవసరమైన ముడి పదార్థాలు, వాటి ఉపయోగాలు గురించి రైతులకు ఆయన వివరించారు. ముందుగా 20-30 లీటర్లు సరిపడా పాత్రను తీసుకుని అందులో సుమారు 10-15 లీటర్ల గో మూత్రాన్ని వేసి 3 కేజీల వేపాకు, కేజీ పొగాకు కాడలు, అరకేజీ వెల్లుల్లి, అరకేజి పచ్చిమిర్చి వేసి నాలుగు పొంగులు వచ్చేంత వరకు ఉడకబెట్టాలని రైతులకు సూచించారు. ఇలా తయారైన ద్రావణాన్ని చల్లార్చి ఒక ట్యాంక్ నీటిలో అర లీటరు అగ్ని అస్త్రం వేసుకుని పిచికారి చేసుకోవాలని ఆయన రైతులకు వివరించారు. యూనిట్ ఇన్చార్జ్ చిన్నమ్మి, ఐసిఆర్పిలు శ్రీలత, రమణమ్మ, ఫార్మర్ శాస్త్రవేత్త సుహాసిని, రైతులు పాల్గొన్నారు.

## బలదలో 'జగనన్న ఆరోగ్య సురక్ష'

కొత్తూరు, అక్టోబర్ 3 ప్రభాతవార్త



మండలంలోని బలద గ్రామంలోని సచివాలయ ఆవరణలో స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆధ్వర్యంలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగ పర్చుకోవాలని అన్నారు. ఇంటింటా వైద్య సిబ్బంది సందర్శించి ఆరోగ్య తనిఖీలు చేపట్టే కార్యక్రమం దేశంలో ఎక్కడా లేదన్న సంగతిని ఆమె గ్రామస్తులకు వివరించారు. రాష్ట్రంలో ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా ఉంటేనే రాష్ట్రమంతా ఆరోగ్యం ఉంటుందని ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ఆకాంక్ష అని ఆమె స్పష్టం చేశారు. కావున ప్రతి ఒక్కరూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఉపయోగించుకుని రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్గా మార్చడానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి వెంట బలద సర్పంచ్ సారిపల్లి భారతి, ఎఎంసి అధ్యక్షులు సారిపల్లి మండల వైకాపా అధ్యక్షులు సారిపల్లి ప్రసాదరావు, పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, జిల్లా వైకాపా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు, కొత్తూరు ఎంపీటీసీ ప్రతినిధి గండివలస ఆనందరావు, లోతుగెడ్డ తిరుపతిరావు, సారిపల్లి తిరుపతిరావులతో పాటు పలువురు వైకాపా నేతలు, కార్యకర్తలు, కురిగాం వైద్యాధికారులు డాక్టర్ సందీప్కుమార్, డాక్టర్ రాంబాబు, డాక్టర్ విద్యాసాగర్, డాక్టర్ మాధవి, పిహెచ్సి ఈఓ పక్కి బుజ్జిబాబు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## విక్రమపురం గ్రామానికే వన్నె తెచ్చిన రాంబాబు మాస్టర్ : సర్పంచ్ మాచర్ల మహేశ్వరరావు

వీరఘట్టం, అక్టోబర్ 3 ప్రభాతవార్త



ఇటీవల రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డును అందుకున్న సాకేటి రాంబాబు మాస్టారు విక్రమపురం గ్రామానికే వన్నె తెచ్చారని గ్రామ సర్పంచ్ మాచర్ల మహేశ్వరరావు అన్నారు. మంగళవారం మండలంలోని విక్రమపురం గ్రామంలో ఆయన్ని ఘనంగా సన్మానించిన సందర్భంగా మాట్లాడారు. తమ గ్రామానికి చెందిన మాస్టారు ప్రస్తుతం చిట్టపుడివలస గ్రామ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పని చేస్తున్నారని ఆయన అన్నారు. అయితే ఈయన క్రమశిక్షణ గల ఉపాధ్యాయునిగా ఉండడమే కాకుండా ఈయన హయాంలో నవోదయ, రెసిడెన్షియల్ పాఠశాలలకు వందలాది మంది విద్యార్థులను తయారు చేసి ఎంట్రన్స్ పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యే విధంగా ప్రత్యే తర్ఫీదునిచ్చి అందరు ప్రశంసలను అందుకున్నారన్నారు. ఇంతటి ఘన చరిత్ర కలిగిన రాంబాబు మాస్టారు తమ గ్రామానికి చెందిన వారుగా ఉండడం తాము ఎంతో గర్విస్తున్నామని ఆయన ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయనను దుశ్శాలువతో సన్మానించి మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు మాచర్ల వెంకటరమణ, మాచర్ల నందీశ్వరరావు, వీరఘట్టం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మాచర్ల కుమారస్వామి, రిటైర్డ్ హెచ్ఎం ఎం.హరినారాయణ, రిటైర్డ్ హిందీ పండిట్ ఎం.సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎంపీడీఓ కార్యాలయంలో 'జగనన్నకు చెబుదాం'

రాజాం అక్టోబర్ 3 ప్రభాతవార్త

రాజాం మండల పరిధిలో జగనన్నకు చెబుదాం కార్యక్రమంను బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహిస్తున్నామని స్థానిక ఎంపీడీఓ బాసూరి శంకరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మండలంలో ఉన్న యావన్మంది ప్రజలు తమ సమస్యలను అర్జి రూపంలో స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవల్సిందిగా కోరారు.

## సృజనధార పనులను పరిశీలించిన తాతారావు

మందస, అక్టోబర్ 3 ప్రభాతవార్త



పలాస నియోజకవర్గంలో ప్రముఖ అంతర్జాతీయ కంపెనీ మెగా ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ వారి ఆహ్వానం మేరకు పలాసలో జరుగుతున్న సృజనధార పనులను ప్రముఖ సామాజికవేత్త జుత్తు తాతారావు పరిశీలించారు. తాతారావు మాట్లాడుతూ ఉద్దానం ప్రాంతంలో ఎంతో మంది కిడ్నీ వ్యాధులతో బాధ పడుతున్నా ప్రస్తుత ప్రభుత్వం స్పందించే తీరు తనకు ఎంతో తీవ్ర ఆవేదనకు గురి చేస్తుందని, కిడ్నీ వ్యాధితో మరణించిన వ్యక్తులకు ప్రభుత్వం పది లక్షల రూపాయలు నష్టపరిహారం అందించి వారి కుటుంబాలను ఆదుకోవాలని, ఉద్దానం ప్రాంతంలో అతి పిన్న వయస్సులో యువత ప్రాణాలు కోల్పోతుండడం తీవ్ర ఆందోళన కలిగిస్తుందని ప్రభుత్వాలు మానవతా ధృక్పదంతో ఆలోచించి కిడ్నీ వ్యాధి నిర్మూలనకు తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ డిమాండ్ చేయడం జరిగింది. జెటిఆర్ యువసేన, మత్స్యకార నాయకులు పాల్గొన్నారు.

## క్లెయిమ్ సెటిల్మెంట్ల కోసం రూ.33 కోట్లు చెల్లించిన స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్

సరుబుజ్జిలి, అక్టోబర్ 3 ప్రభాతవార్త

భారతదేశంలోని ప్రముఖ స్టాండలోన్ ఆరోగ్య బీమా సంస్థ అయిన స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ విశాఖపట్నంలో గత 15 నెలలుగా అంటే ఏప్రిల్ 22-జూన్ 23 మధ్య క్లెయిమ్ సెటిల్మెంట్ పరంగా అసాధారణమైన ప్రదర్శనను కనబర్చినట్లు ప్రకటించింది. ఈ ప్రాంతంలో కంపెనీ రూ.33 కోట్ల క్లెయిమ్లను సెటిల్ చేసింది. తద్వారా తమ కస్టమర్ల సంతృప్తి మరియు ఆర్థిక భద్రత పట్ల తమ నిబద్ధతను మరింత పటిష్టం చేసుకుంది. కంపెనీ నెట్వర్క్ ఆసుపత్రులకు క్లెయిమ్ సెటిల్మెంట్ల రూపంలో రూ.30 కోట్లు మరియు రీజియన్లోని నాన్ నెట్వర్క్ ఆసుపత్రులకు రూ.3కోట్లకు పైగా క్లెయిమ్ సెటిల్మెంట్లను చెల్లించింది.

## సత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు

ఇచ్ఛాపురం, అక్టోబర్ 3 ప్రభాతవార్త



స్థానిక జ్ఞానభారతి సీనియర్ సెకండరీ స్కూల్లో సత్యసాయి సేవాసంస్థ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు.8 నుంచి 10 తరగతుల విద్యార్థులకు ఆచార్యదేవో భవ. ప్లస్ 11, 12 తరగతులకు ప్రకృతి ఉత్తమ గురువు అనే అంశంపై పోటీలు నిర్వహించారు. 80 మంది విద్యార్థులు పోటీలో పాల్గొన్నారు. సెక్రటరీ జోహార్ఖాన్, ట్రస్టీ రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఐబి పండా, ఏఓ ప్రేమ్‌సత్తాజ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## దిలీప్ కుటుంబానికి పరామర్శ

ఇచ్ఛాపురం, అక్టోబర్ 3 ప్రభాతవార్త



ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో రత్తకన్నకు చెందిన చిడిపోతు దిలీప్ మృతి చెందారు. ఎల్మ్యాక్స్ థియేటర్ వద్ద ఎదురెదురుగా రెండు బైక్లు ఢీకొనడంతో దిలీప్ తీవ్రంగా గాయపడ్డాడు. పరిస్థితి విషమించడంతో విశాఖపట్నం తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ చొరవ చూపి మృతదేహాన్ని అంబులెన్స్ లో రత్తకన్నకు తీసుకు వచ్చారు. ఆ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అలాగే మండపల్లి సర్పంచ్ ప్రతినిధి పిట్ట మామయ్య చికిత్స పొంది ఇంటికి చేరడంతో ఆయనను కూడా పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, ఆశి పురుషోత్తం, సాలిన ఢిల్లీ, ఉప్పాడ రాజారెడ్డి, దక్కత నూకయ్యరెడ్డి, తప్పన నాగరాజు, చిడిపోతు జగన్నాయకులు, ఆదిరెడ్డి, చిట్టిబాబు, కాళ్ల సత్యరాజు యాదవ్, బచ్చు జగన్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం తేలుకుంచిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు నర్తు నరేంద్రయాదవ్, ఎంపీపీ బోర పుష్ప, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష 95 శాతం సర్వే పూర్తి

ఇచ్ఛాపురం, అక్టోబర్ 3 ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష 95 శాతం సర్వే పూర్తయ్యిందని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అన్నారు. సచివాలయం కార్యదర్శులు, హెల్త్ కార్యదర్శులు, వలంటీర్లు, ఆర్పిలతో సమావేశం నిర్వహించారు. ఈ నెల 5 నుంచి 15 వార్డులకు పంజావీధి పాఠశాలలో, 1 నుంచి 4, 16 నుంచి 23 వార్డులకు బాలికోన్నత పాఠశాలలో సురక్ష శిబిరాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మెడికల్ ఆఫీసర్ అఖిల్, కమీషనర్ ఎన్.రమేష్ పాల్గొన్నారు.

## నిరాహారదీక్షలో ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్

ఇచ్ఛాపురం, అక్టోబర్ 3 ప్రభాతవార్త



చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా చేపడుతున్న 21వ రోజు రిలేనిరాహారదీక్ష శిబిరంలో స్వేచ్ఛావతి ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు. అధ్యక్షులు రంగాల శ్రీనివాస్‌రెడ్డి, కాయ శ్రీను, బచ్చు దొర, తిప్పన తిరుమల, వడ్డిన దుర్యోధన, శ్రీనివాస్‌పండిట్, గిలాయి లక్ష్మి, వడ్డిన మురళి, రవిబెహరా, తదితరులు పాల్గొన్నారు.



## కిడ్నీ మహమ్మారితో యువకుడు మృతి

ఇచ్ఛాపురం, అక్టోబర్ 3 ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధి 3వ వార్డు ఏఎస్‌పేటకు చెందిన బొబ్బిలి రాహుల్ (కిట్టు) అనే 34 ఏళ్ల యువకుడు కిడ్నీ వ్యాధి బారిన పడి మృతి చెందాడు. గత కొద్ది రోజులుగా కవిటి, శ్రీకాకుళం, తదితర ప్రాంతాల్లో డయాలసిస్ చేసుకుంటున్నాడు. ఇతని మృతితో కుటుంబం రోడ్డున పడింది. ఇటీవల తల్లి కూడా మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకన్నాయి.

## జగనన్న ఆరోగ్య శిబిరంను పర్యవేక్షించిన ఎంపీపీ మేనక

హిరమండలం, అక్టోబర్ 3 ప్రభాతవార్త



ప్రజారోగ్యానికి మొదటి ప్రాధాన్యతగా సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇస్తున్నారని మండలంలోని గులుమూరు సచివాలయ ఆవరణలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంను ఎంపీపీ తూలుగు మేనక, మండల ప్రత్యేక ఆహ్వానితులు తూలుగు తిరుపతిరావు అనుచరులతో మంగళవారం ఉదయం ఎంపీపీ మేనక మాట్లాడుతూ ఆరోగ్యాం ధ్రప్రదేశ్ సాధనే మన జగనన్న ప్రభుత్వ సంకల్పమని ప్రతి ఇంటిని జల్లెడ పట్టి ప్రజలు ఆరోగ్య సమస్యలు ఆరోగ్య సిబ్బంది ద్వారా తెలుసుకుని సురక్ష కార్యక్రమం ద్వారా ఉచిత వైద్య పరీక్షలు, ఉచిత మందులు అందించే మంచి కార్యక్రమని అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఎంపీపీ వెంట వైస్ ఎంపీపీ సవర వైకుంఠరావు, సర్పంచ్ సుంకరి కోటేశ్వరరావు, ఎంపీటీసీ తట్ల శంకరరావు, సర్పంచ్ ప్రతినిధి మండ దండాసి, ఎంపీటీసీ ప్రతినిధులు కరణం గోవిందరావు, సవర లక్ష్మణరావు, మాజీ ఎంపీటీసీ చీడి వసంతరావు, గొర్లె మోహనరావు, వై.తవిటయ్య, నాగరాజు, గొందర సింహాచలం, వైద్యులు చల్ల మౌనిక, పరుక్ హుస్సేన్, తహశీల్దార్ బి.మురళి మోహన్, ఈఓపిఆర్డి ఎస్ వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు వరం

### పాలవలసలో 364 మందికి వైద్య సేవలు

బూర్జ, అక్టోబర్ 3 ప్రభాతవార్త



జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు దేవుడిచ్చిన వరమని ఎంపీపీ కర్నేన దీప, జెడ్పీటీసీ బెజ్జిపురం రామారావు అన్నారు. మంగళవారం మండలంలోని పాలవలస గ్రామంలో సర్పంచ్ జల్లు అంబుజాక్షి బలరాంనాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష మెగా శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న సురక్ష ద్వారా నిరుపేద ప్రజలకు ఉచితంగా మంచి వైద్యం అందించి తద్వారా సంపూర్ణ ఆరోగ్య వంతులుగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ఈ శిబిరంలో శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రి నుంచి ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ మాధురి, గైనిక్ డాక్టర్ జ్యోతిర్మయి, బూర్జ పిహెచ్‌సి వైద్యులు పావని, రాజశేఖర్ గుత్తావల్లి బిహెచ్‌సి డాక్టర్ రమ్య 364 మందికి వైద్య సేవలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆప్తాలమిక్ ఆఫీసర్ ప్రసాదరావు కంటి పరీక్షలు నిర్వహించారు. వైద్య శిబిరంలో సూపర్‌వైజర్ సరోజిని, హెల్త్ అసిస్టెంట్ నాయుడు, ఎఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు సహకరించారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో టిడ్కో డైరెక్టర్ ఖండాపు గోవిందరావు, డిసిఎంఎస్ డైరెక్టర్ జల్లు బలరాంనాయుడు, ఎఎంసి మ్యాజిక్ చైర్మన్ ఎంపీటీసీ గుమ్మడి రాంబాబు, ఎంపీడీఓ రవీంద్రబాబు, తహశీల్దార్ ఎస్.రమణారావు, మాజీ సర్పంచ్ జల్లు అప్పలస్వామినాయుడు, వైఎస్సార్ సిపి నాయకులు నాగేశ్వరరావు, వియ్యపు కృష్ణారావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, 104 సిబ్బంది, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడు అరెస్ట్ అన్యాయం

కోటబొమ్మాళి, అక్టోబర్ 3 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్ట్ అన్యాయమని టెక్కలి నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ నాయీ బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ పట్నాన భాస్కరరావు, అలాగే నాయీబ్రాహ్మణ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నౌగాపు నాగరాజులు అన్నారు. టీడీపీ మండల అధ్యక్షులు బోయిన రమేష్ ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ భవన్, టీడీపీ కార్యాలయ ఆవరణలో చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ టీడీపీ శ్రేణులు చేపడుతున్న రిలేనిరాహారదీక్షలో నాయీబ్రాహ్మణ సామాజికవర్గం పాల్గొని నిరసిస్తూ రిలేనిరాహారదీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా వారిరువురు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో నాయీ బ్రాహ్మణులకు ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని నాటి టీడీపీ హయాంలో నాయీబ్రాహ్మణులకు అన్ని విధాలా ఆదుకుందని వారన్నారు. అందుకు చంద్రబాబునాయుడుకు తెలుగుదేశం పార్టీకి మనమంతా మద్దతుగా ఉండాలని పిలుపునిచ్చారు. సన్నాయిలు, వాయిద్యాలు, గుండు గీయించుకుని వినూత్న నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాందాసు, శంకర్, నాలుగు మండలాలనుంచి వచ్చిన నాయీబ్రాహ్మణ కార్యకర్తలతో పాటు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు, మాజీఎంపీపీలు వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావు, తర్ర రామకృష్ణ, టెక్కలి మండల పార్టీ అధ్యక్షులు బగాది శేషు, గుండ లక్ష్మణరావు, కర్రి అప్పారావు, ఉప్పాడ జయరాం, నాళ్ల ఆదినారాయణ (చిన్ని), టిఎన్‌టియుసి టెక్కలి నియోజకవర్గం అధ్యక్షులు జి.నర్సింగరావు, హనుమంతు అప్పలరాజు, బోర నాగభూషణరావు, మహిళా నాయకులు బాడాన రమణమ్మ, మెండ దమయంతి, సకలాబత్తుల వైకుంఠరావు, కార్యకర్తలు, నాయకులు పెద్దఎత్తున రిలే నిరాహారదీక్షలో పాల్గొన్నారు.

4-10Pg10:Layout 1 1/1/02 6:30 AM Page 1






ఆసియా గేమ్స్‌లో మంగళవారం మహిళల సింగిల్స్ బ్యాడ్మింటన్ పోటీల్లో తైపేకి చెందిన వెన్‌చీ సూతో ఆడుతున్న సింధూ

# ఆసియా క్రీడల 5000 మీటర్ల పరుగులో భారత్‌కు స్వర్ణం అందించిన పారుల్ చౌదరి

**హాంగ్జౌ, అక్టోబర్ 3:** ఆసియా క్రీడల్లో భారత అథ్లెట్ల హవా కొనసాగుతోంది. భారత లాంగ్ డిస్టెన్స్ రన్నర్ పారుల్‌చౌదరి 5000 మీటర్ల పరుగులో భారత్‌కు స్వర్ణం అందించింది. 28 ఏళ్ల పారుల్ చౌదరి. జపాన్‌కు చెందిన రిరికా హిరోనకా రజతం, కజకిస్థాన్‌కు చెందిన కరోలిన్ కిప్కిరూయ్ కాంస్యం దక్కించుకున్నారు. ఈ రేసులో పసిడి కాంతులు విరజిమ్మిన పారుల్ చౌదరి 3000 మీటర్ల స్టీపుల్ ఛేజ్ అంశంలో ఇప్పటికే రజతం సాధించింది. ఇవాళ్టి 5 వేల మీటర్ల రేసులో అద్భుత ప్రదర్శన కనబరిచిన పారుల్ రేసులో చాలా వరకు వెనుక ఉండిపోయింది. అయితే ఒక్కసారిగా పుంజుకున్న ఆమె ఫినిషింగ్ లైన్‌వరకు అదే ఊపు కొనసాగించింది. జపాన్ అథ్లెట్ హిరోనకాదే స్వర్ణం అని అందరూ భావించినా, అనూహ్యరీతిలో ఆమెను అధిగమించిన పారుల్ రేసులో విజేతగా నిలిచింది. ఈ స్వర్ణంతో భారత్ ఖాతాలోకి బంగారు పతకాల సంఖ్య 14కి పెరిగింది. ఓవరాల్‌గా 68 పతకాలతో భారత్ ఈ ఆసియా క్రీడల్లో నాలుగో స్థానంలో కొనసాగుతోంది. ఆతిథ్య చైనా, జపాన్, దక్షిణ కొరియా వరుసగా తొలి మూడు స్థానాల్లో ఉన్నాయి.



# అదరగొడుతున్న భారత్ మహిళల హాకీ జట్టు



## ఆసియాక్రీడల్లో వరుసగా నాలుగో విజయం

**న్యూఢిల్లీ:** ఆసియా క్రీడలోన్ల బారత మహిళల హాకీ జట్టు తమ జోరును కొనసాగిస్తుంది. హాంకాంగ్‌తో జరిగిన చివర్ పూల్ మ్యాచ్‌లో భారత జట్టు 13-0 విజయం సాధించింది. ఇప్పటికే సెమీస్ బెర్త్‌ను ఖరారు చేసుకున్న టీంఇండియా ఈవిషయంతో తమ ఆత్మవిశ్వాసం మరింత పెంచుకుంది.

భారత జట్టులో వందనా కటారియా, దీపికా, దీప్‌గ్రేస్ ఎక్కా తలా మూడు గోల్స్‌తో అదరగొట్టారు. వీరు ముగ్గురుతోపాటు సంగీతా కుమారి రెండు గోల్స్, నవనీత్ కౌర్ ఒక్కగోల్ సాదించారు. కాగా ఫూల్ ఏలో భారత మహిళజట్టు 4విజయాలు సాధించి 10పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. కాగా ప్రతి పూల్ నుంచి మొదటి రెండు స్థానాల్లో నిలిచిన జటున్ల సెమీఫైనల్‌కు అర్హత సాదించాయి. ఇక గురువారం జరగనున్న సెమీ ఫైనల్‌లో ఫూల్‌బి రన్నరప్‌తో భారత్ తలపడనుంది.

# సచిన్‌కు అరుదైన గౌరవం

## వన్డే ప్రపంచకప్‌కు గ్లోబల్ అంబాసిడర్‌గా నియామకం



**న్యూఢిల్లీ:** క్రికెట్ దిగ్గజం, భారతరత్న సచిన్ టెండూల్కర్‌కు ఆరుదైన గౌరవం దక్కింది. రెండురోజుల్లో ప్రారంభం కాన్ను పురుషుల వన్డే ప్రకంచకప్ 2023కు గ్లోబల్ అంబాసిడర్‌గా సచిన్ నియమితుడయ్యాడు. ఈవిషయాన్ని ఐసిసి మంగళవారం ప్రకటించింది. గ్లోబల్ అంబాసిడర్ హోదాలో సచిన్ అక్టోబర్ 5న అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియంలో జరిగే వరల్డ్ కప్ ప్రారంభ మ్యాచ్‌కు ముందు ప్రపంచ కప్ ట్రోఫీతోపాటు మైదానంలోకి వస్తాడు. ఈసందర్భంగా సచిన్ వరల్డ్‌కప్ ప్రారంభాన్ని అధికారికంగా ప్రకటిస్తారు. ఐసిసి ప్రకటించిన వరల్డ్‌కప్ ఐసిసి అంబాసిడర్ల జాబితాలో విండీస్ దిగ్గజం విలియం రిచర్డ్స్, సౌతాఫ్రికా లెజెండ్ ఏబీ డివిలియర్స్, ఇంగ్లండ్ వరల్డ్‌కప్ విన్నింగ్ కెప్టెన్ ఇయాన్ మోర్గాన్ ,ఆస్ట్రేలియా మాజీ సారథి ఆరోన్ ఫించ్, శ్రీలంక స్పిన్ గ్రేట్ ముత్తయ్య మురళీధరన్, న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ రాస్ టేలర్, టీమిండియా మాజీ స్టార్ బ్యాటర్ సురేష్ రైనా, భారత మహిళా క్రికెట్ జట్టు మాజీ సారథి మిథాలి రాజ్, పాకిస్తాన్ ఆల్‌రౌండర్ మొహ్మద్ హాఫీజ్ ఉన్నారు.

# చరిత్ర సృష్టించిన అన్నూరాణి

## మహిళల జావెలిన్ త్రోలో స్వర్ణం

**న్యూఢిల్లీ:** ఏషియన్ గేమ్స్‌లో భారత్ జోరు కొనసాగుతుంది. మహిళల జావెలిన్ త్రోలో అన్నూరాణి స్వర్ణపతకం సాధించింది. ఫైనల్లో అన్నూ 62.92 మీటర్ల దూరం వరకు జావెలిన్ (బల్లెం) విసిరి, ఈసీజన్ అత్యుత్తమ ప్రదర్శన నమోదు చేసింది. ఆసియా క్రీడల మహిళల జావెలిన్ త్రో విభాగంలో భారత్‌కు ఇదే తొలిస్వర్ణం కావడం విశేషం. అన్నూరాణి తన నాలుగో ప్రయతననంలో ఈసూపర్‌త్రో విసింది. చైనాకు చెందిన హుయిహుయిల్యూ 61.29 మీటర్లతో కాంస్యం దక్కించుకుంది. కాగా అన్నూరాణి గెలుచుకున్న స్వర్ణంతో ఆసియా క్రీడలోన్ల భారత్ పసిడి పతకాల సంఖ్య 15కి పెరిగింది.



# వాణిజ్యం

# భారత్ ఆర్థిక వృద్ధి 6.3శాతమే: వరల్డ్ బ్యాంకు


**న్యూఢిల్లీ, అక్టోబరు 3:** భారత్ ఆర్థికవ్యవస్థ వృద్ధి అంచనాలను ప్రపంచ బ్యాంకు వెలువరించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 2023-24 6.3శాతం వృద్ధిని నమోదు కావొచ్చని పేర్కొంది. పెట్టుబడులకు అనుకూల వాతావరణం, దేశీయ డిమాండ్ ఇందుకు కారణమని పేర్కొంది. అదే సమయంలో ద్రవ్యోల్బణ అంచనాలను మాత్రం సవరించి 5.9శాతంగా నమోదు కావొచ్చని పేర్కొంది. ఈ మేరకు ప్రపంచబ్యాంకు ఓ నివేదిక విడుదల చేసింది. ప్రపంచ భౌగోళిక సవాళ్ల ఎదురవుతున్నా భారత్ వృద్ధిని నమోదు చేయగలదని ప్రపంచ బ్యాంకు పేర్కొంది. స్వల్పకాలంలో కొన్ని సవాళ్లు ఎదురైనా, కొనుగోళ్లు, ప్రైవేట్ పెట్టుబడులతో భారత్‌కు అనుకూల వాతావరణం నెలకొందని ప్రపంచ బ్యాంకు పేర్కొంది. తదుపరి రెండేళ్ల పాటు పూర్తి ఆర్థిక సంవత్సరానికి వృద్ధి 6.4శాతం, 6.5శాతం చొప్పున నమోదు కావొచ్చని పేర్కొంది. ఒకవైపు అంతర్జాతీయంగా సవాళ్లు ఉన్నప్పటికీ, జి20 దేశాల్లో వేగంగా వృద్ధి చెందుతున్న దేశంగా భారత్ నిలుస్తోందని, అభివృద్ధి చెందుతున్న దేశాల సగటు కంటే రెట్టింపు వృద్ధితో దూసుకెళ్తుతోందని తన నివేదికలో పేర్కొంది. అంతకుముందు ఏప్రిల్ నెల సమీక్షలో భారత వృద్ధి అంచనాలను ప్రపంచబ్యాంకు తగ్గించింది. 6.6శాతంగా ఉన్న అంచనాలను 6.3శాతానికి కుదించింది. ఓ వైపు వృద్ధి అంచనాలను స్థిరంగా ఉంచిన ప్రపంచ బ్యాంకు, ద్రవ్యోల్బణ అంచనాలను మాత్రం పెంచింది. ఆహార పదార్థాల ధరలు తగ్గుముఖం పట్టడం, ప్రభుత్వ చర్యల కారణంగా వస్తువుల సరఫరా మెరుగు పడుతుందని ప్రపంచ బ్యాంకు పేర్కొంది. ఏప్రిల్‌లో 5.2శాతంగా ఉన్న ద్రవ్యోల్బణ అంచనాలను తాజాగా 5.9శాతానికి పెంచింది. వర్షాభావ పరిస్థితుల కారణంగా జులైలో ఆహార పదార్థాల ధరలు పెరిగాయని, ఆగస్టులో తగ్గినప్పటికీ, మిగిలిన నెలల్లో ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు కొనసాగే అవకాశం ఉందని ప్రపంచ బ్యాంకు పేర్కొంది.



అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరల పెరుగుదల ఆందోళనకరం కానుందని పేర్కొంది. వచ్చే యేడాదికి 4.7శాతం, ఆ మరుసటి ఆర్థిక సంవత్సరంలో 4.1శాతంగా ద్రవ్యోల్బణం నమోదు కావొచ్చని ప్రపంచబ్యాంకు పేర్కొంది.

# పెరుగుతున్న డిజిటల్ చెల్లింపులు!

**న్యూఢిల్లీ, అక్టోబరు 3:** దేశ వ్యాప్తంగా డిజిటల్ చెల్లింపులు అత్యంత వేగంగా పెరుగుతున్నాయి. తాజాగా సెప్టెంబరులో ఏకంగా 1,056 కోట్ల లావాదేవీలు నమోదయ్యాయి. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) గణాంకాల ప్రకారం, ఆగస్టులో నమోదైన 1,058 కోట్ల కంటే లావాదేవీల సంఖ్య తగ్గాయి. దాంతో వరుసగా రెండవ నెల వెయ్యి కోట్ల కంటే ఎక్కువ యుపిఐ లావాదేవీలు జరిగాయి. విలువ ప్రకారం, సెప్టెంబరులో జరిగిన యుపిఐ లావాదేవీల విలువ రూ.15.80 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. అంతకుముందు ఆగస్టులో రూ.15.76 లక్షల కోట్ల కంటే స్వల్పంగా పెరిగాయి. డిజిటల్ చెల్లింపులు గణనీయంగా పెరిగేందుకు ప్రధానంగా పర్సన్-టూ-మర్చంట్ (పి2ఎం) లావాదేవీల వృద్ధే కారణమని ఎన్‌పిసిఐ అభిప్రాయపడింది. ఆగస్టు నాటికి ఎన్‌పిసిఐ డేటా ప్రకారం, ఫోన్ పే దాదాపు 500 కోట్ల యుపిఐ లావాదేవీలను నమోదుచేసింది. ఇది మొత్తం యుపిఐ లావాదేవీల్లో 47శాతం వాటాను కలిగి ఉంది. ఆ తర్వాత గూగుల్‌పే 380 కోట్లు, పేటిఎం 150 కోట్ల లావాదేవీలను కలిగి ఉన్నాయి. పిడబ్ల్యూసి ఇండియా నివేదిక ప్రకారం, దేశంలో యుపిఐ లావాదేవీలు 2026-27 నాటికి రోజుకు 100 కోట్లకు చేరుకునే అవకాశం ఉంది. ఇది దేశంలోని రిటైల్ డిజిటల్ చెల్లింపుల్లో దాదాపు 90 శాతానికి సమానం.




# ఎఫ్‌డిలపై హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వడ్డీ రేట్ల తగ్గింపు

**ముంబై, అక్టోబరు 3:** ప్రముఖ ప్రైవేట్ రంగ బ్యాంకు హెచ్‌డిఎఫ్‌సి రెండు ప్రత్యేక ఎఫ్‌డిలపై ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాలపై వడ్డీరేట్లను 5 బేసిస్ పాయింట్ల మేర తగ్గించింది. 35 నెలలు ఎఫ్‌డిపై సాధారణ డిపాజిటర్లకు అందించే వడ్డీని 7.20శాతం నుంచి 5 బేసిస్ పాయింట్లు తగ్గించింది. ప్రస్తుతం ఈ కాల వ్యవధితో చేసే డిపాజిట్లపై 7.15శాతం మాత్రమే వడ్డీని ఇకపై చెల్లించనుంది. అలాగే 55 నెలలు కాలవ్యవధితో ఉండే ఎఫ్‌డిపై అందించే వడ్డీని 7.20శాతానికి తగ్గించింది. ఇక మిగిలిన ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాలపై వడ్డీరేట్లు యధాతథంగా కొనసాగనుంది. ప్రస్తుతం యేడాది నుంచి 15 నెలల కాలం మధ్య మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డిలపై సాధారణ డిపాజిటర్లకు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 6.60శాతం వడ్డీని అందిస్తోంది. అదే సీనియర్ సిటిజన్లకు 50 బేసిస్ పాయింట్లు అధికంగా 7.10శాతం వడ్డీని ఇస్తోంది. రెండేళ్ల ఒక రోజు నుంచి 2 సంవత్సరాల 11 నెలల కాలవ్యవధి డిపాజిట్లపై సాధారణ డిపాజిటర్లకు 7.00శాతం, సీనియర్ సిటీజన్లకు 7.50శాతం వడ్డీని ఆఫర్ చేస్తోంది. మూడు సంవత్సరాల ఒక రోజు నుంచి 4 సంవత్సరాల 7 నెలల కాల వ్యవధికి గానూ 7.00 శాతం, సీనియర్ సిటిజన్లకు 7.50శాతం వడ్డీని ఇస్తోంది. ఐదు సంవత్సరాల ఒకరోజు నుంచి 10 సంవత్సరాల మధ్య మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డిలపై సాధారణ డిపాజిటర్లకు 7.00శాతం, సీనియర్ సిటిజన్లకు 7.75శాతం వడ్డీని ఇస్తోంది.


# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 3:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిసాయి. ఉదయమే ప్రతికూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లు రోజంతా అదే బాటలో కొనసాగాయి. చివరికి సెన్సెక్స్ 316.31 పాయింట్లు క్షీణించి 65,512.10 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 105.55 పాయింట్లు క్షీణించి 19,528.75 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయివిలువ రూ.83.20 వద్ద నిలిచింది. బజాజ్ ఫైనాన్స్, ఎల్‌అండ్‌టి, టైటాన్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఎస్‌బిఐ, అల్ట్రాటెక్ సిమెంట్స్, యాక్సిస్ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, హిందుస్థాన్ యూనిలీవర్ ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. మారుతి సుజుకి, ఎన్‌టిపిసి, టాటా మోటార్స్, సన్‌ఫార్మా, ఐసిఐసిఐ బ్యాంకు, హెచ్‌డి ఎఫ్‌సి బ్యాంకు, రిలయన్స్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఎంఅండ్‌ఎం, ఐటిసి, టాటా స్టీల్, నెస్లే ఇండియా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ప్రభుత్వ రంగ సంస్థ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ వివిధ ప్రాజెక్టులకు రూ.15వేల కోట్లు మంజూరు చేసినట్లు మంగళవారం ప్రకటించింది. కొత్తగా ఎయిర్ పోర్టు ప్రాజెక్టులకూ నిధులు అందిస్తున్నట్లు తెలిపింది. కంపెనీ షేరు రూ.251.75 వద్ద ఫ్లాట్‌గా ముగిసింది. ఆభరణ విక్రయశాలలు నిర్వహిస్తున్న వైభవ్ జెమ్స్ అండ్ జ్యుయెల్లర్స్ షేర్లు మంగళవారం తొలిసారి మార్కెట్లో లిస్టయ్యాయి.



# ఐదు నెలల కనిష్టానికి తయారీ రంగం

**న్యూఢిల్లీ, అక్టోబరు 3:** భారత్ తయారీ రంగ కార్యకలాపాలు సెప్టెంబరులో ఐదు నెలల కనిష్టానికి పడిపోయాయి. అయినప్పటికీ కొనసాగుతున్న మెరుగైన డిమాండ్ కారణంగా భారత్ తయారీ రంగ పర్చేజింగ్ మేనేజర్స్ సూచి (పిఎంఐ) 57.5 పాయింట్ల వృద్ధిని సాధించింది. అంతకుముందు ఆగస్టు నెలలో నమోదైన 58.6 పాయింట్ల కంటే తగ్గిందని ఎస్‌అండ్‌పి గ్లోబల్ మార్కెట్ ఇంటెలిజెన్స్ నెలవారీ సర్వే మంగళవారం వెల్లడించింది. కొత్త ఆర్డర్లు నెమ్మదించడమే ఇందుకు కారణం.అయితే డిమాండ్, ఉత్పత్తి రెండూ గణనీయంగా పుంజుకున్నాయి. అలాగే ఆసియా, యూరప్, ఉత్తర అమెరికా, పశ్చిమాసియాల్లో కొత్త వ్యాపారాల్లో లాభాలు సానుకూలంగా ఉన్నట్లు కంపెనీ పేర్కొన్నాయని ఎస్‌అండ్‌పి గ్లోబల్ మార్కెట్ ఇంటిలిజెన్స ఎకనమిక్ అసోసియేట్ డైరెక్టర్ పొలియానా డి లిమా అన్నారు. అధిక డిమాండ్ కారణంగా ఉత్పత్తి పెరిగేందుకు దోహదపడినప్పటికీ, ధరలు పెరిగేందుకు ఇది కారణంగా నిలిచిందని పొలియానా అభిప్రాయపడ్డారు. రానున్న 12 నెలలు డిమాండ్ మెరుగ్గా ఉంటుందని ఎస్‌అండ్‌పి గ్లోబల్ పేర్కొంది. సాధారణంగా పిఎంఐ సూచి 50 పాయింట్ల కంటే ఎక్కువ ఉంటే వృద్ధిగానూ, తక్కువగా ఉంటే క్షీణతగా పరిగణిస్తారు.



# ఆర్బిట్రేషన్ కేసులో 'అనిల్'కు ఊరట

**కోల్‌కతా, అక్టోబరు 3:** అంబానీ సోదరుడు అనిల్ చాలా కాలంగా ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకున్న విషయం విదితమే. ఆయనకు చెందిన అనేక వ్యాపారాలు ఇప్పటికే మూతపడడం లేదా వేరొకరికి విక్రయించడం జరిగింది. రిలయన్స్ అనిల్ అంబానీ గ్రూపులో భాగమైన రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రర్చర్‌కు భారీ ఊరట లభించింది. పశ్చిమ బెంగాల్‌కు చెందిన దామోదర్ వ్యాలీ కార్ప్(డివిసి)కి వ్యతిరేకంగా జరిగిన ఆర్బిట్రేషన్ కేసులో కోల్‌కతా హైకోర్టు అనిల్ అంబానీ సంస్థకు అనుకూలంగా తీర్పును ప్రకటించింది. దీంతో రూ.1,354 కోట్ల ఆర్బిట్రేషన్ కేసులో అనిల్ అంబానీ రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు చట్టపరమైన విజయం లభించింది. పశ్చిమ బెంగాల్‌లోని రఘునాథపూర్‌లో థర్మల్ పవర్ ప్రాజెక్టును స్థాపించడానికి రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రూ.3,750 కోట్ల విలువైన కాంట్రాక్టును దక్కించుకున్నప్పటి ఈ వివాదం ఒక దశాబ్ద కాలం కొనసాగింది. దురదృష్టవశాత్తు, ప్రాజెక్ట్ అనేక వివాదాలు, జాప్యాలను ఎదుర్కొంది. దీంతో డివిసి రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నుంచి నష్టపరిహారాన్ని కోరింది. అయితే రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అందుకు వ్యతిరేకించింది. దీంతో విషయం మధ్యవర్తిత్వానికి దారి తీసింది. చివరకు ఆర్బిట్రేషన్ ట్రిబ్యునల్ తీర్పు అనిల్ అంబానీ సంస్థకు అండగా నిలిచింది. అనేక దఫాల న్యాయపోరాటాల తర్వాత కోల్‌కతా హైకోర్టు సూచించిన విధంగా డివిసి నుంచి మిగిలిన రూ.405 కోట్లను రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ స్వీకరించే దశలో ఉంది. రిలయన్స్ అధికారిక ప్రకటన ప్రకారం మొత్తం రూ.1,35 కోట్లలో బ్యాంకు గ్యారెంటీలు, ఇప్పటి వరకు వడ్డీని పొందనుంది. రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రస్తుతం తీర్పును పరిశీలిస్తోంది. తీర్పుపై తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించింది. మొత్తానికి చాలా కాలం తర్వాత అనిల్ అంబానీ కంపెనీ పెద్ద విజయాన్ని నమోదు చేసింది.



# జెఎస్‌డబ్ల్యూ ఇన్‌ఫ్రా బంపర్ లిస్టింగ్

**ముంబై, అక్టోబరు 3:** జెఎస్‌డబ్ల్యూ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఐపిఒ మంగళవారం మార్కెట్లో ఎంట్రీ ఇచ్చింది. ఈ స్టాక్ ఎన్‌ఎస్ఇ, బిఎస్ఇలో షేర్లు అరంగేట్రం చేసింది. కంపెనీ ఐపిఒలో షేర్లను రూ.119 ధరకు విక్రయించినప్పటికీ 20.2 శాతం ప్రీమియం ధర రూ.143 వద్ద మార్కెట్లోకి ప్రీమియం ధరకు అడుగుపెట్టింది. ఈ ఐపిఒ సెప్టెంబరు 25న సబ్‌స్క్రిప్షన్ కోసం తెరవబడి సెప్టెంబరు 27న ముగిసింది. కంపెనీ షేర్ల ప్రైస్ బ్యాండ్ ధరను రూ.113-119గా నిర్ణయించిన విషయం విదితమే. జెఎస్‌డబ్ల్యూ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ఐపిఒ పబ్లిక్ఇష్యూలో 75శాతం కంటే తక్కువ కాకుండా క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ కొనుగోలుదారులకు (క్యుఐబి), 15శాతం కంటే ఎక్కువ అని సంస్థాగత పెట్టుబడిదారులకు (ఎన్‌ఐఐ), రిటైల్ పెట్టుబడిదారుల కోసం ఆఫర్‌లో 10శాతం కంటే ఎక్కువ మొత్తాన్ని విక్రయించింది. ఈ ఐపిఒ ద్వారా మర్కెట్ల నుంచి కంపెనీ రూ.2,800 కోట్లను సమీకరించింది. ఇది మొత్తం తాజా ఈక్విటీ ఇష్యూను కలిగి ఉంది. ఐపిఒ ద్వారా సేకరించిన మొత్తాన్ని కంపెనీ తన పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థలైన జెఎస్‌డబ్ల్యూ ధర్మ్‌తర్ పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్, జెఎస్‌డబ్ల్యూ జైగర్ పోర్ట్ లిమిటెడ్‌లలో పెట్టుబడి పెట్టాలని యోచిస్తోంది. దీనికి తోడు వాటి రుణాల చెల్లింపుల కోసం ఐపిఒ సొమ్మును కొంతమేర వినియోగించనున్నట్లు ప్రాస్పెక్టస్‌లో వెల్లడించింది. ఎల్‌పిజి టెర్మినల్ విస్తరణ, ఎలక్ట్రిక్ సబ్‌స్టేషన్ స్థాపనతో సహా జైగర్ పోర్ట్‌లో ప్రతిపాదిత విస్తరణ/అప్‌గ్రేడేషన్ పనుల కోసం తన పూర్తి యాజమాన్యం లోని అనుబంధ సంస్థ జెఎస్‌డబ్ల్యూ జైగర్ పోర్ట్ లిమిటెడ్‌లో పెట్టుబడి పెట్టాలని కంపెనీ యోచిస్తోంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.